థెరెసా

[ఎమిలి జోలా]

అనువాదం:
పోలవరపు శ్రీహరిరావు



ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ.

II

ఆదర్శ ప్రచురణ

తొలికూర్పు

1956

వెల: రు. 2-8-0

ముద్రణ:
లీలా ప్రెస్, విజయవాడ-2.

1

థెరెసా

మీరు- నదినుండి, రాతిరేవులమీదుగా వచ్చేటప్పుడు- "రూ-గెన్‌గాడ్" వీధి చివరిదాకా నడిచినతర్వాత, ఒక పంచపాళీ దగ్గరకు చేరుకుంటారు. అది 'రూమజారిన్' నుంచి "రూ డీ–లా–సీసే" వరకూ వుండే, ఒక రకమైన చీకటి యిరుకుగొందె. అది మహావుంటే - ముప్ఫైఅంగల పొడవూ, రెండంగల వెడల్పూ వుంటుంది. అది, నలిగిపోయిన పచ్చని బండరాళ్ళతో పరుపబడింది. ఆ రాళ్లు బదాబదలుగా పగిలిపోతున్నాయి. వాటినుంచి ద్రావకపు తేమ చెమటవలె కారుతూంటుంది. ఆ గొందెపైన, కప్పులాగా చదరపు గాజుపలకలు అమర్చబడివుంటాయి. ఆ కప్పు మీద మురికి పేరుకుని నల్లగావుంటుంది. ఆ గొందెపేరు 'పాంట్ - నూఫ్ దోవ.'

మంచి వేసంగిదినాల్లో ఉక్కబోసి సూర్యరశ్మి వీధులన్నింటినీ మండిస్తున్నప్పుడు - తెల్లనికాంతి ఆ మురికి అద్దాలగుండా పడుతూ, ఆ గొందెలో అత్యల్పప్రకాశాన్ని మాత్రమే వెదజల్లుతుంది. శీతాకాలంలో వాతావరణం బాగుండనపుడూ పొగమంచుపడుతున్న ఉదయపువేళలా- జిడ్డుగారే ఆ బండరాళ్ళమీదికి అద్దాలపలకలు చీకటిని మాత్రమే పంపుతాయి. అప్పుడు మలిన నికృష్టరాత్రివలె వుంటుంది.

ఎడమవైపున - మసగ్గా, ఎత్తు తక్కువగా, ఇరుగ్గా వుండే షాపులు వెనక్కి జంకుతున్నట్లుగా వుంటాయి. అవి నేలమాళిగల నుంచి చలిగాలిని విడుస్తూవుంటాయి. అవి పాతపుస్తకాలూ, ఆటబొమ్మలూ, అట్టపెట్టెలూ అమ్మే షాపులు. వాటిలో ప్రదర్శనార్థం అమర్చిన వస్తువులు దుమ్ము గొట్టుకుని బూడిదరంగుగా వుండి, చీకట్లో కునుకుతున్నట్లుగా అస్పష్టంగావుంటాయి. చిన్నచిన్న అద్దాలపలకలతో చేయబడ్డ ప్రదర్శనా గవాక్షాలు వ్యాపారవస్తువులమీదికి విచిత్రమైన ఆకుపచ్చని నీడల్ని వెదజల్లుతూంటాయ్. ఎప్పుడూ నీడలేవుండే ఆ షాపుల్లో - ప్రదర్శనార్థం వుంచబడిన వస్తువుల వెనుక ప్రదేశాలు అనేక చీకటిగుహల్లా కనిపిస్తాయ్. వాటిలో చోద్యమైన ఆకారాలు తిరుగాడుతుంటాయ్.

కుడివైపున - ఆ గోండెపొడవునా ఒకగోడవుంది. ఆ గోడప్రక్కను - ఎవరిషాపుకెదురుగా వాళ్ళు తమ తమ వ్యాపారసామగ్రిని ప్రదర్శనార్థం, ఇరుగ్గావుండే చెక్కబీరువాల్లో పెట్టారు. గోధుమరంగు పేహ్యంగా పూయబడిన, ఊగిసలాడే ఆ బీరువాల్లో - పేర్లులేని వస్తువులు, ప్రజలు ఇరవై సంవత్సరాల క్రితమే మర్చిపోయిన వర్తకసామగ్రి పేర్చబడింది. ఈ బీరువాల్లో ఒకదాంట్లో - ఒక స్త్రీ నకిలీ నగల వ్యాపారంపెట్టి, అతిచౌకైన వుంగరాలు అమ్ముతూంటుంది. అవి, ఒకదేవదారుపెట్టెలో, నీలిరంగు ముఖమల్ గుడ్డ మీద, సున్నితంగా అమర్చబడి వుంటాయి.

గాజుకప్పు కంటే పైకిలేచివున్న ఆ గోడ - నల్లగా, పెట్లిపోయినట్లుగా వుంటుంది. తాపీ ఆడకుండా అతికించబడిన చెక్కసున్నం - కుష్ఠురోగిలాగా, గాయాల మచ్చల అతుకుల్లాగా వుంటుంది.

పాంట్-నూఫ్ దోవ వాహ్యాళికి తగిందికాదు. చుట్టూ తిరిగి వెళ్ళకుండా, కొన్ని నిమిషాలు కలసివచ్చేందుకు మాత్రమే మీ రాదోవను వెళతారు. తొందరపనులు గల వారు-ఒకచోటికి త్వరగా, నేరుగా వెళ్ళడమే ప్రధానోద్దేశంగా ఆ దోవనువాడుకుంటారు. అక్కడ మీకగపించేది - పనులదుస్తుల్లోవుండే కొత్తశ్రమికులూ; గుడ్డలుకుట్టి తెచ్చియిస్తున్న స్త్రీలూ; చంకల్లో పొట్లాలుగల స్త్రీపురుషులూను. ఒకొక్కసారి - అద్దాలు వడకట్టగా జారే మసకకాంతిలో అతిభారంగా కాయాలనీడ్చుకుంటూ నడిచేవృద్ధులూ; బడివదలిన తర్వాత అక్కడికివచ్చి బండరాళ్ళమీద తమ కొయ్యబూట్లను టకటకలాడించుకుంటూ పరుగెత్తే పిల్లలగుంపులూ కూడా కనిపిస్తారు. పగలంతా - ఆ బండరాళ్ళమీద తపతపా, హడావుడిగా నడిచివెళ్ళే పదధ్వనులు వేళాపాళాలేకుండా వినిపిస్తూ కోపాన్ని కలిగిస్తూంటాయ్. ఎవ్వరూ మాట్లాడరు. ఎవరూఆగరు. ప్రతివ్యక్తీతలొంచుకుని, షాపులవైపు కన్నెత్తయినా చూడకుండా, తనపనిమీద చకచకా నడిచిపోతారు. ఎవరైనా - ఏ మహోత్సవంవల్లనో - తమ ప్రదర్శనశాలలముందు కాస్తఆగినట్లయితే, షాపులవాళ్ళు ఉక్కిరిబిక్కిరైనట్లుగా చూస్తారు.

ఆగొంధెలో మూడేమూడులాంతరు స్తంభాలున్నాయ్. ఆ స్తంభాలమీద దృఢమైన దీర్ఘ చతురస్రాకారపు లాంతర్లలో వెలిగే వాయుదీపాలే ఆగొంధెకు కాంతినిచ్చేవి. ఈ వాయుదీపాలు గాజుకప్పునుంచి వ్రేలాడుతూ, ఆకప్పుమీద పసుపుపచ్చనినీడల్ని సృష్టిస్తూంటాయ్. ఆ వాయుదీపాల వెలుతురు క్రింద అస్పష్టపుసున్నాలలాగ పడుతుంటుంది. ఆసున్నాలు ఊగుతూంటాయి. అప్పుడప్పుడు అవి అదృశ్యమైనట్లుకూడా కనిపిస్తుంది. అలాంటిసమయాల్లో ఆగొంధె - నిజమైన మృత్యుగహ్వరంగా, అమంగళాకారం ధరిస్తుంది. బండరాళ్ళమీద పెద్దపెద్దనీడలు పరచుకుంటాయ్. ఆవలివీధిలోనుంచి తేమగాలి సుళ్ళుసుళ్ళుగా యీగొంధెలోకి వస్తుంటుంది. మీరు ఒక శవాలనేలమాళిగలోవున్నట్లూ, అందులో శవాలకాపరి మూడుదీపాలు వెలిగించినట్లూ అనుభూతిపొందుతారు. షాపులవాళ్ళు తమప్రదర్శనాగవాక్షాలను ప్రకాశవంతంచేయడానికి -ఆ వాయుదీపాలనుండి వచ్చే హీనకిరణాలనే సాధ్యమైనంత సద్వినియోగంచేసుకుంటారు. లోపల, టోపీనంటిముసుగుగల ఒకలాంతరును వెలిగించి, అమ్మకాలబల్లకొకమూలగా పెడతారు. అందువల్ల - పగలంతాకూడా రాత్రిలాగావుండే యీ కిటికీకంతలవెనుకప్రదేశంలో ఏమున్నదీ దారేపోయేవాళ్ళు పోల్చుకోగలరు. నల్లని వరుసగావుండే యీ షాపులముందుభాగంలో - ఒక అట్టపెట్టెలదుకాణం కిటికీలుమాత్రం కాంతిలో వెలుగుతుంటాయ్. ఒక కిటికీలో రెండు షేల్ నూనె దీపాలు వెలుగుతూ- రెండు పసుపురంగుజ్వాలలతో చీకటిని తూట్లువేస్తున్నట్లుం

టాయి. మరొక కిటికీలో - ఒకలాంతరుగ్లాసులో పెట్టబడిన కొవ్వొత్తి వెలుగుతూ - నకిలీనగలపెట్టెలోని నక్షత్రాలను మినుకుమినుకుమనేట్లు ప్రకాశింపజేస్తాయి.

ఈ షాపుకు ఎదురుగా - గొందె కావలి ప్రక్కను - కొన్నేళ్ళక్రితం ఒకషాపుండేది. దాని ఆకుపచ్చని బల్ల కూర్పు యిప్పుడు ప్రతీ పగులులోనుంచీ తేమను చెమటగా కారుస్తూంది. ఆ షాపుపేరు - సన్నని పొడవాటి చెక్క మీద, నల్లని అక్షరాలతో 'చిల్లరసరుకుల వ్యాపారము' అని వ్రాసివుంది. దాని ద్వారానికిగల ఒక గాజుపలకమీద ఎర్రని అక్షరాలతో ఒక స్త్రీ పేరు - 'థరెసా రేఖిన్' అని వ్రాసివుంది. ఆ ద్వారానికి రెండువైపులాగల లోతైన ప్రదర్శనా గవాక్షాలు, నీలిరంగు కాగితా లంటించబడి, వెనక్కు ఉబ్బినట్లుగా వున్నాయి.

పగటివేళ మీకు కనిపించేది - అడ్డదిడ్డంగా అస్పష్టంగా అమర్చబడిన వ్యాపారసామగ్రి మాత్రమే.

ఒకవైపు కిటికీలో ఒక్కొక్కటీ రెండుమూడు ఫ్రాంకు లఖరీదుచేసే తురాయిలూ; మజ్లిన్ గుడ్డతో కుట్టిన కఫ్‌లూ, కాలర్లూ, స్వెట్టర్‌లూ, మేజోళ్లూ మొదలైన అలంకార సామగ్రి కొద్దికొద్దిగా వుంది. ప్రతీవస్తువూ జీర్ణమై, పసుపుపచ్చనై - తీగమేకునుంచి నిర్జీవంగా వ్రేలాడుతూంటుంది. కిటికీ ఆవిధంగా క్రిందినుంచి పైవరకూ తెల్లపేలికలతో నిండిపోయి - పారదర్శకమైన మసకవెలుగులో - శోకభరితంగా కనపిస్తుంది. కొత్తతురాయీలు మరింత తెల్లగావుండి - చెక్కలమీదవేసిన నీలికాగితాలపైన అతుకుల్లాగా డాబు

సరిగా కనిపిస్తాయి. ఒక చువ్వమీద వ్రేలాడుతూండే రంగు రంగుల మేజోళ్లు - స్వచ్ఛందమైన మస్లిన్ తెల్లదనంమీద నల్లని రేఖలను సృష్టిస్తాయి.

రెండోవైపునగల చిన్నకిటికీలో - పెద్దపెద్ద ఆకు పచ్చని పూలుబంతులూ; తెల్లఅట్టలకు కుట్టిన నల్లగుండీలూ; అన్నిరంగుల అన్నిసైజుల పెట్టెలూ; నీలికాగితపు చక్రాలపై అలంకరించబడిన ఉక్కు-పూసల జుత్తువలలూ; అల్లిక సూదులకట్టలూ; అల్లికపని నమూనాలబొమ్మలూ; రిబ్బనుల చుట్టలూ; ఏ అయిదారేళ్ళనుంచో అక్కడ కునుకుతున్న నల్లని మాసిపోయినవస్తువుల గుట్టలూ వున్నాయి. జల్లకూర్పును తినేస్తున్న మురికీ, తేమలకు అందులోని వస్తువులన్నింటిరంగులూ మురికిబూడిదరంగుగా మారిపోయినయ్.

వేసంగిలో, మధ్యాహ్నవేళ - సూర్యుడు తన తీక్ష్ణ కిరణాలతో చౌకులనూ, వీధులనూ పేల్చివేస్తున్నపుడు - అవతలి కిటికీలోని తురాయిలవెనుక; ఒక యువతియొక్క-పాలిపోయిన, గంభీర అర్ధముఖాకృతిని మీరు పోల్చుకో గలరు. ఆ షాపును నింపుతున్న నీడలమధ్యం దామె అస్పష్టంగా, ప్రత్యేకంగా కనిపిస్తుంది. చిన్నదిగా, స్పష్టంగావుండే నుదురు - పొడవుగా, సన్నగా, కొనదేలినట్లుగా వుండే ముక్కు- కెక్కువ స్థానాన్నిచ్చింది. పెదవులు పాలిపోయిన ఎరుపురంగులో రెండుసన్నని గీతల్లా వున్నాయి. పొట్టిగా, చలిస్తూవుండేగడ్డం, మెత్తనిమాంసకెరటంతో కంఠానికికలుపబడింది. శరీరం నీడల్లో కలిసిపోయి కనిపించదు. అర్ధముఖాకృతి మాత్రం - అతితెల్లగావుండి - నల్లని విశాలనేత్రంతో

చీల్చబడినట్లూ, వత్తుగా నల్లగావుండే వెంద్రుకలగుంపుతో అణగద్రొక్కబడినట్లూ కనిపిస్తుంది. అవి వేలాడుతున్న ఇనుపవూచకు, మరకలుబడిన రెండు తురాయీల మధ్యగా - ఆ అర్థ ముఖాకృతి గంటలకొలదీ నిశ్చలంగా, ప్రశాంతంగా అక్కడుంటుంది.

రాత్రివేళ, లాంతరు వెలిగించియున్నపుడు మీరు - షాపులోపలిభాగాన్ని చూడగలరు. దానిమొత్తుకంటే వెడల్పెక్కువ. ఒక చివరను వస్తువులమ్మే చిన్నబల్ల. రెండో వైపున పై అంతస్తులోని భాగానికి వెళ్ళే గుండ్రని మెట్ల వరుస. గోడలవెంట ప్రదర్శనాపేటికలూ; చిన్నచిన్న బీరువాలూ; ఆకుపచ్చని అట్టపెట్టెలవరుసలూ; నాలుగుకుర్చీలూ; ఒకమేజా- ఇవే ఆ గదిలోని గృహోపకరణాలు. ఆ ప్రదేశమంతా ఆచ్ఛాదనలేకుండా, మంచుగడ్డంత చల్లగా వుంది. వ్యాపారవస్తువులు పొట్లాలు కట్టబడి, మూలల్లో దూర్చబడి వుండడమేగాని - అక్కడా ఇక్కడా పడివుండి రంగురంగుల అడ్డదిడ్డాలతో సంతోషపెట్టడం జరగదు.

సాధారణంగా ఆ అమ్మకాలబల్ల వెనుక ఇద్దరు స్త్రీలు కూర్చుని వుంటారు. ఆ గంభీర ముఖాకృతిగల యువతీ, కునుకుతూ నవ్వే వృద్ధురాలొకతే. ఆ ముసలావిడికి అరవైయేళ్ళ వయసుంటుంది. లాంతరు వెలుగులో ఆమె లావుపాటి, ప్రశాంతముఖం తెల్లగా కనిపిస్తుంది. పులివంటి పెద్ద పిల్లి ఒకటి, అమ్మకాలబల్లమూలమీద పొంచివుండి [illegible]యే ఆమెను పరిశీలిస్తూంటుంది.

ఇంకా వెనుకగా, ఒకకుర్చీలో - ముప్ఫ దేళ్ళుదాటిన యువకు డొకడు కూర్చుని చదువుతూంటాడు. లేకపోతే ఆ యువతితో మెల్లిగా మాట్లాడుతూవుంటాడు. అతడు పొట్టిగా, బలహీనంగా, అశాంతిగా వుంటాడు. రేగిన నల్లజుట్టూ, పల్చగావున్న గడ్డమూ, మొటిమలమచ్చలముఖంతో - గారాబంగా పెంచబడి చెడిపోయిన అనారోగ్య శిసువులాగా కనపడతాడు.

పదిగంటలవడానికి కొంచెం ముందుగా ఆ ముసలావిడ మేలుకుంది. షాపు కట్టివేసి, ఆ కుటుంబమంతా పడుకు నేందుకు పై అంతస్తులోకి వెళ్ళారు. ఆ పిల్లికూడా మెట్లమీది ప్రతీ కొయ్యగుంజకూ తలనురాస్తూ, వాళ్ళ వెంట వెళ్ళింది.

పై అంతస్తులోవాళ్లుండేభాగంలో మూడుగదులున్నాయి. క్రిందినుంచి వచ్చిన మెట్లున్నగది భోజనశాలగానూ, నలుగురూ కూర్చుని మాట్లాడుకునేందుకు కూడా ఉపయోగపడుతున్నది. ఆ గదిలో ఎడమవైపుగా గల ఒక గూట్లో రాతిపొయ్యి వుంది. దాని కెదురుగా వంటసామగ్రి పెట్టుకునే చిన్నమేజా వుంది. గోడలవెంటే కుర్చీలు అమర్చబడి వున్నాయి. కుర్చీలకు దూరంగా, గదికి మధ్యగా ఒక గుండ్రబల్ల వుంది. ఆ గదిలోనే మెరిసేరంగుగల అద్దాలచెక్కల కూడ్పువెనుక చీకటివంటగది వుంది. ఈభోజనశాలకు రెండు వైపులా ఒక్కొక్క పడకగది.

ముసలావిడ కొడుకునూ, కోడలినీ ముద్దుపెట్టుకుని తనగదిలోకి వెళ్ళిపోయింది. పిల్లి వంటింట్లో ఒక కుర్చీ పడుకుంది. ఆదంపతులు తమపడకగదిలోకి వెళ్ళారు.

గదికిమరోద్వారంకూడా వుంది. అది మరొకమెట్లవరసమీదికి తెరుచుకుంటుంది. ఆ మెట్లు దిగి చీకటిగా, ఇరుగ్గావుండే వరండాగుండా పాంట్ - నూఫ్‌వోవలోకి వెళ్ళవచ్చు.

ఎప్పుడూ జ్వరంతో వణుకుతూవుండే భర్త పడుకున్నాడు. ఈలోగా ఆ యువతి బైటి కొయ్యతలుపులు వేద్దామని, కిటికీ గాజుతలుపులు తెరిచింది. గొందెకప్పుకు పైగా వున్న నల్లని కుష్ఠురోగపు గోడను చూస్తూ కొద్దినిముషాలు నుంచుంది. ఆ గోడవైపు పరధ్యానంగా చూచి, నిశ్శబ్దంగా తిరిగివెళ్ళి - తిరస్కారపూరిత నిర్లక్ష్యంతో తను కూడా ఆ పక్కమీద పడుకుంది.

2

'మేడంరేఖన్' లోగడ 'వెర్నన్'లో చిల్లరసరుకుల వ్యాపారం నడిపింది. ఆమె దాదాపు ఇరవై అయిదు సంవత్సరాలు ఆ నగరంలోని ఒక చిన్నషాపులో నివసించింది. భర్త చనిపోయినతర్వాత కొన్నేళ్ళకు తాను అమితంగా అలసిపోయినట్లు గ్రహించి, ఆ వ్యాపారాన్ని అమ్మేసింది. ఆమె నిల్వజేసిన సొమ్మూ, వ్యాపారాన్ని అమ్మగా వచ్చిందీ కలిసి నలభై వేల ఫ్రాంకులకు అధికారిణి అయింది. ఆమె ఆ మొత్తాన్ని పెట్టుబడిగాపెట్టి సాలుకు రెండువేల ఫ్రాంకుల ఆదాయాన్ని సంపాదిస్తూంది. ఈ మొత్తం తన కెక్కువ తక్కువను. ఆమెకు ఆందోళన కలిగించే ఈ లోకపు ఆనందా

లకూ విషాదాలకూ దూరంగా – ఏకాంతంగా ఆమె నివసిస్తున్నది. ఆమె తనకు తానొక శాంతిమయవిశ్వాసంతోష జీవితాన్ని యేర్పరచుకుంది.

సాలుకు నాలుగువందల ఫ్రాంకులమీద ఒకచిన్నియింటిని అద్దెకు తీసుకుంది. అది సీనేనదిఒడ్డువరకూగల ఒక తోటలో వుంది. అది – కాన్వెంటును గుర్తుకుతెచ్చేట్లు మారుమూలగా, చాటుగావుండే గృహం. పెద్దపెద్ద మైదానాలమధ్యగల యీ ఏకాంతస్థలానికి వచ్చేందుకు ఒక యిరుకురోడ్డు మాత్రమే వుంది. ఆ యింటి కిటికీలగుండా నదీ, దాని కావలగల నిర్జనపర్వతాలూ అగుపిస్తాయి. ఏభైయేళ్ళకు పైబడిన ఆ ఉత్తమయిల్లాలు యీ ఏకాంతతలో గిరిగీసుకుని వుండిపోయింది. కొడుకు 'కేమిలస్' మేనగోడలు 'థెరెసా'లు తోడుగాగల ఆయింట్లో – స్థిమితానందాల జీవితం నెలకొల్పుకుంది.

అప్పుడు కేమిలస్ వయసు ఇరవై. అతనితల్లి అతన్ని ఇంకా పసిపిల్లవాడిలా గారాబంతో పాడుచేస్తున్నది. దీర్ఘంగా గడచిన పసితనంలోనూ, యవ్వనంలోనూ రోగిష్ఠిగావున్న అతనికోసం మృత్యువుతోపోరాడి యున్నందువల్ల ఆమె అతన్ని ఆరాధించుకున్నంతఅపురూపంగా చూచుకునేది. ఒకదానితర్వాత ఒకటిగా మనం వూహించుకోగల అన్ని జ్వరాలూ, అన్నిరోగాలూ ఆ కుర్రవాడనుభవించాడు. తనకొడుకును తననుండి లాక్కుపోయేందుకు క్రమానుగతంగా వచ్చిన భయంకర రోగాలతో మేడమ్ రేఖిన్ పదిహేనేళ్లు

సతమతమయింది. ఆమె తన ఓపిక, సేవ, పూజారిణీతుల్యమైన శ్రద్ధలతో ఆ జబ్బుల నన్నిటినీ జయించింది.

మృత్యువునుండి రక్షింపబడి, యౌవనుడుగా పెరిగిన కేమిలస్ పునఃపునః తగిలిన జబ్బుదెబ్బలకు అన్నీ కదిలిపోయినవాడుగా తయారయ్యాడు. పెరుగవలసిన వయసులో అణచబడడంవల్ల - పొట్టిగా, జబ్బుగా వుండిపోయాడు. అతని దుర్బలావయవాలు మెల్లగా, నిస్సత్తువగా కదిలేవి. అత న్నలా వంచివేసిన బలహీనతవల్ల, తల్లి అతన్ని మరింత ఎక్కువగా ప్రేమించేది. అతని పాలిపోయిన చిన్నిముఖాన్ని ఆమె విజయపూర్వకమైన వాత్సల్యంతో చూచేది. తానాతనికి కనీసం డజనుసార్లన్నా జీవంపోసిబతికించుకున్నాననుకునేది.

జబ్బులేని అరుదైన విరామసమయాల్లో అతడు వెర్నన్‌లోని ఒక వాణిజ్యపాఠశాలకు వెళ్ళేవాడు. అక్కడ వర్ణక్రమమూ, లెక్కలూ నేర్చుకున్నాడు. హెచ్చవేతలూ, పొడుగుభాగారం, అంతంతమాత్రంగా వ్యాకరణజ్ఞానమూ సంపాదించటంతో అతని విద్యార్జన ఆగిపోయింది. తర్వాతదస్తూరి, పద్దులు వ్రాయడంలో కొన్నిపాఠాలు చెప్పించుకున్నాడు. అతన్ని కళాశాలకు పంపమని ఎవరో సలహాయిస్తే - మేడమ్ రేఖిన్ వణికిపోయింది. తనదగ్గర లేకపోతే అతడు చనిపోతాడని ఆమెకు తెలుసు. చదువు లతన్ని చంపేస్తాయంది. కేమి అజ్ఞానిగానే వుండిపోయాడు. అతని బలహీనతలకు ఈ కూడా తోడయ్యింది.

చేసేపని యేమీ లేక, తల్లి తనచుట్టూ సృష్టించినమధుర వాత్సల్యవాతావరణంలో చచ్చేంత విసుగుపుట్టి - పద్ధెనిమిదో యేట, నెల కరవై ఫ్రాంకుల జీతంమీద, ఒక పచారీకొట్టులో గుమస్తాగా చేరాడు. అతడు ఆరాటస్వభావంగలవాడు గనుక సోమరితనం భరించరానిదయింది. పగలంతా పద్దులబల్లదగ్గర నడుంవంచి బిల్లులువ్రాయడం, పొడవుపొడవుగావుంటే అంకెలను ఒకదానితర్వాత ఒకటిగా ఓపిగ్గా కూడడం మొదలైన కష్టమైన పనులు చేయడంవల్ల ప్రశాంతతా, ఆరోగ్యమూ పొందినట్లుండేది. సాయంకాలానికి అలసిపోయి, బుర్రలో ఆలోచనఅనేదిలేక-మైకంగా మత్తెక్కివుండే ఆస్థితిని అంతులేని ఆనందంగా అనుభవించేవాడు. ఆ పచారీషాపులో పని చేసేందుకు వెళ్ళడానికి అతడు తల్లితోపోట్లాడవలసివచ్చింది. ఆమె - అతన్ని వెచ్చనిపూలుదుస్తుల్లో కప్పి, జీవితపు ఒడుదుడుకులకు దూరంగా, ఎప్పుడూ తనవద్దనే వుంచుకోవా లనుకుంది. కాని అతనిలోని యువకుడు బైటపడి మాట్లాడేశాడు. ఇతర పిల్లలు ఆటవస్తువులడిగినట్లే అతడు 'పని' అడిగాడు. అది తనబాధ్యత అనే జ్ఞానంతోగాదు - పనిచేయడం అతని ప్రకృతి కవసరంగనుక, సహజంగా ఆకోర్కెను వెలిబుచ్చాడు. తల్లియొక్క వాత్సల్యమూ, భక్తిశ్రద్ధలూ అతన్ని విపరీత అహంకారిగా తయారుచేసినయ్. అతడు - తనపై జాలిపడినవాళ్ళనూ, సేవతో అనునయించినవాళ్ళనూ ప్రేమిస్తున్నానని నమ్మేవాడు. కాని వాస్తవంగా - తనన్ను గురించే తానాలోచించుకుంటూ, తన సుఖాన్నితప్ప ఖాతరుచేయకుండా, సాధ్యమైన అన్నివిధాలుగానూ

ఆనందాలను సంపాందించుకునే ప్రయత్నాలు చేస్తూ,ఎవరికీ సంబంధంలేని ఒక ప్రత్యేకజీవితం గడుపుతున్నాడు. మేడమ్ రేఖన్ యొక్క కరుణార్ద్రవాత్సల్యం తన నక్కిరిబిక్కిరిచేసి నప్పుడు- ఏ అర్థవిహీనపుపనిలోనో సంతోషంగా నిమగ్నుడై ఆమె యిచ్చే మూలికాకషాయాలూ,మందులనుండి రక్షించుకునేవాడు. సాయంకాలం, ఆఫీసునుంచి ఇంటికివచ్చిన తర్వాత - మరదలు థెరెసాతో కలిసి సీనేనది దగ్గరకు హాడావుడిగా వెళ్లేవాడు.

థెరెసాకు పద్ధెనిమిదో ఏడు వస్తున్నది. పదహారేళ్ళ క్రితం ఒక రోజున, మేడమ్ రేఖన్ ఇంకా వ్యాపారంచేస్తుండగా - ఆమె సోదరుడు కెప్టెన్ డిగాన్స్ చంకలో ఒకపసిపిల్ల నెత్తుకుని, ఆమెను చూడవచ్చాడు. అత డప్పుడే అల్జీరియానుంచి తిరిగివచ్చాడు.

అతడు నవ్వుతూ 'నువ్వీ చిన్న పిల్లను చూచావా! నువ్వు దీనిఅత్తవి. తల్లి చచ్చిపోయింది......ఈ పిల్ల నేం చెయ్యాలో నాకు తెలియడం లేదు. నీ కివ్వబోతున్నాను' అన్నాడు.

మేడమ్ రేఖన్ ఆ పిల్లను తీసుకుంది. దాన్నిచూచి నవ్వింది. గులాబీరంగుబుగ్గల్ని ముద్దుపెట్టుకుంది. డిగాన్స్ వెర్నన్‌లో ఒకవారంరోజు లున్నాడు. అతనిసోదరి తనకీయబడిన పిల్లనుగురించి అతన్నేమీ అడగలేదు. మాటల సందర్భంలో - ఆ బిడ్డ 'ఒరాన్' లో పుట్టినట్లూ, ఆమెతల్లి అక్కడిజాతికి చెందిన మహాసుందరాంగియనీ మాత్రం అస్పష్టంగా తెలుసుకుంది.అత డింకో గంటకు వెళ్ళిపోతా డనగా

ఒక జన్మపత్రాన్ని సోదరి కిచ్చాడు. అందులో ఆ బిడ్డ పేరు థెరెసా యనీ, అది తనకూతు రనీ,తనయింటిపేరే పెట్టేట్లూ వ్రాసి వుంది. అతడు వెళ్ళిపోయాడు. వాళ్లు మళ్లీ అతన్ని చూడలేదు. కొన్నేళ్ళతర్వాత అత డాఫ్రికాలో చంపివేయ బడ్డాడు.

కేమిలస్ పక్కమీదే పడుకుంటూ, మేనత్తయొక్క వెచ్చని వాత్సల్యపు పెంపుతో-థెరెసా పెరిగి పెద్దదయింది. ఆమె ఆరోగ్యం ఉక్కులాంటిది. కాని, రోగిష్ఠి మేనబావ వుండే వేడిగదిలోనే వుంటూ, అతని మందుల్లో పాలుపంచు కుంటూ, రోగిష్ఠిపిల్లలాగా అతిసున్నితంగా పెంచబడింది. ఆమె గంటలకొద్దీ-నెగడుముందు విచారంగా వంగి కూర్చుని కళ్ళార్పకుండా మంటల్లోకి చూస్తూండేది. ఆవిధంగా అస్వస్థతనుండి కోలుకునే రోగివంటి జీవితం ఆమెమీద రుద్దబడింది. అందువల్ల ఆమె అంతర్ముఖిగా ముడుచుకుపోయింది. ఆమె హీనస్వరంతో మాట్లాడడం, నిశ్శబ్దంగా నడవడం, విశాల నేత్రాలతో ఉద్దేశరహితంగా చూస్తూ మౌనంగా, నిశ్చలంగా కూర్చోవడం అలవాటుచేసుకుంది. ఆమె చేతినెత్తినా, కాలుజాపినా చూచేవాళ్ళకు - ఆమెయొక్క చిన్ని దృఢ కండరాలలో పిల్లిజాతికి సంబంధించిన చురుకుదనం వున్నట్లు అనిపిస్తుంది. అగుపించని ఆమె మాంసంలో - ఎంతో బలం, ఎంతో వాంఛ నిద్రిస్తూవున్నట్లుఅనిపిస్తుంది. ఒకరోజున ఆమె బావ కళ్లుతిరిగినట్లయి పడిపోయాడు. ఆమె అతన్నెత్తుకుని, మోసుకువెళ్ళింది. హఠాత్తుగా తాను చేసినపనికి- తనశక్తి ప్రయోగానికి, ఆమెబుగ్గలు వెచ్చగా కందినట్లయినయ్.

ఆమె గడపిన సన్యాసినీసురంవంటి జీవితమూ; తనపై రుద్దబడిన బలహీనకారకరోగిష్టిజీవితమూకూడా ఆమె బలిష్ఠశరీరాన్ని బలహీనపరచలేకపోయినయ్. ఆ కృత్రిమజీవితంవల్ల ముఖం పసుపురంగుకు మారడమూ, చీకటిలో వికృతంగా కనిపించడమూ మాత్రం జరిగింది. ఒకోసారి ఆమె కిటికీవద్దకు వెళ్ళి - ఆ వీధి కవతల, సూర్యుడు బంగారాన్ని ఒలకబోస్తున్న ఇళ్ళను చూస్తుండేది.

మేడమ్ రేఖిన్ తన వ్యాపారాన్ని అమ్మివేసి, నది ప్రక్కనుగల చిన్ని యింటిలో విశ్రాంతికి జేరినపుడు - థెరెసా ఆనందంతో రహస్యంగా గంతులువేసింది. ఆమె మేనత్త తరచుగా 'సద్దుచేయకు, కదలకు' అని ఆజ్ఞాపించుతూన్నందువల్ల - ఆమె తన శక్త్యుత్సాహాలనన్నింటిని తనలోనే జాగ్రత్తగా దాచుకుని వుంచుకుంది. ఆమె పూర్తిగా ఆత్మనిగ్రహాన్నలవరచుకుంది. పైకి కనిపించే ప్రశాంతత చాటున - భయంకరాగ్రహావేశాలను దాచుకుంది. ఆమె తానెపుడూతనబావగదిలోనే-చనిపోనున్న బాలునిప్రక్కనే-వున్నట్లుభావించేది. ఆమె వృద్ధురాలివలె-నిశ్శబ్దంగా కదిలేది, మౌనంగా వుండేది, శాంతంవహించేది, నత్తునత్తుగా మాట్లాడేది. ఆమె ఈ యింటితోటనూ, తెల్లనినదినీ, విశాలంగా పచ్చగా అంతరిక్షంవరకూ పరచుకున్న పర్వతసానువుల్నీ చూచినప్పుడు - పరుగులెత్తాలనీ, కేకలుపెట్టాలనీ తీవ్రంగా కాంక్షించింది. తనగుండె పక్కటెముకల్లో పొడుస్తున్నట్లుగా త్వరపెడుతున్నప్పటికీ ఆమె ముఖంలోని ఒక్కకండరం కూడా చలించలేదు. తమ కొత్తయిల్లు బాగున్నదా యని

మేనత్త అడిగినప్పుడు ఆమె ఒక్క-చిరునవ్వు నవ్వింది - అంతే!

తర్వాత ఆమె జీవితం కాస్త మెరుగయింది. ఆమె అప్పటికీకూడా - విధేయతనూ, ప్రశాంత నిర్లిప్త ముఖభంగిమనూ విడువక - రోగిష్ఠి కుర్రవాని ప్రక్కను పెంచబడ్డ బిడ్డలాగే వుంది. కాని, మానసికంగా జ్వలించే ఆనంద పారవశ్యజీవితాన్ని గడుపుతూంది. నది ప్రక్కనుగల పచ్చికలో ఒంటరిగా వున్నపుడు - పొట్టమీద బోర్లా పడుకుని; నల్లని విశాలనేత్రాలతో, బిగువైన శరీరంతో, ఎగిరి దూకడానికి సిద్ధంగావున్న జంతువులాగా వుండేది. అక్కడ - దేన్నిగురించీ ఆలోచించకుండా, సూర్యుని వేడికి కాగుతూ, మట్టిలోకి వేళ్ళను పోనీయగలగడానికే సంతసిస్తూ - గంటల తరబడీ వుండేది. ఆమె క్రమబద్ధం కాని కలలుగనేది. గర్జించే నదివైపు సగర్వంగా చూస్తూ - నీరు తనపై కురికియుద్ధం చేయబోతున్నదని వూహించి, తనను తాను రక్షించుకునేందుకై నరాలన్నీ దిటవుగా బిగించేది; కెరటాలను ఓడించే ఉపాయంకోసం కోపంగా మెదడును శ్రమపెట్టేది.

థెరెసా సాయంకాలానికి శాంతపడి, మౌనంగా మేనత్త ప్రక్కనుకూర్చుని గుడ్డలుకుట్టేది. లాంతరుటోపీ క్రింది నుంచివచ్చే మందకాంతిలో ఆమెముఖం భావరహితంగా కన్పించేది. కేమిలస్ ఒకపడక్కుర్చీలో మునిగిపోయినట్లు వాలి తన లెక్కలనుగురించి ఆలోచించేవాడు. ఆ గదిలో నిద్రపోతున్నట్లుండే ప్రశాంతత - అప్పుడప్పుడూ సన్నగా పలికిన ఒకటి, రెండుమాటలతో మాత్రమే భంగమయ్యేది.

మేడమ్ రేఖిన్ తన పిల్లల్ని ఎప్పుడూ స్థిరమైన దయతో చూచేది. ఆమె వాళ్ళిద్దరికీ పరస్పరం పెళ్ళిచేయాలని నిశ్చయించుకుంది. తనకొడుకిప్పటికీ మృత్యుగహ్వరంలో వున్నట్లే ప్రవర్తించేది. ఒకరోజున అతన్ని - ఒంటరిగా రోగిష్ఠిగా వదలిపెట్టి తాను చనిపోతానని గుర్తుచేసుకున్నప్పుడామె వణికిపోయేది. అలాంటప్పుడామె థెరెసామీద నమ్మకంపెట్టుకునేది. ఆ బాలిక తన కేమిలస్‌కు చురుకైన శ్రద్ధతో ఉపచరిస్తుందని తనమనసుకు చెప్పుకునేది. శాంతస్వభావంతో, మాతృభక్తితో వుండే మేనగోడలు-ఆమెలో పూర్తి విశ్వాసాన్ని రేకెత్తించేది. ఆమెచేసేపనులన్నింటినీ గమనించిన మేడమ్‌రేఖిన్, ఆమెను కొడుక్కిచ్చి, అతని సంరక్షకదేవతగా చెయ్యాలనుకుంది. వాళ్ళపెళ్ళి సహజసంభవమూ, తప్పకుండా జరగవలసిందీను.

ఆ పిల్లను తామొకరోజున పెళ్ళిచేసుకోవాలని చాలా కాలంనుంచీ యెరుగుదురు. ఆ వుద్దేశం మనసులో వుంచుకునే పెరిగి పెద్దదైనందున-అది వారికి మామూలుగానూ, సహజంగానూ కనిపించింది. వాళ్ళ కలయిక - ఆవశ్యకమూ, విధిలిఖితమూ ఐన విషయంగా ఆ కుటుంబంలో చెప్పుకోబడుతున్నది. మేడమ్ రేఖిన్ 'థెరెసాకు ఇరవై ఒకటో యేడు వచ్చేవరకూ ఆగుదాం' అంది. వాళ్లు మనసిగ్గుగాని, ఆవేశంగాని లేకుండా ఓపిగ్గా, ఆ సమయంకోసం ఎదురు చూచారు.

రోగాలతో రక్తం పలచబడిపోయిన కేమిలస్ - యౌవనంలో కలిగే తీవ్రకాంక్షలనుగురించి ఏమీ ఎరుగడు.

మరదలితోకూడా పసిపిల్లవాడిలాగానే చరిస్తున్నాడు. తన తల్లిని ముద్దుపెట్టుకున్నట్లే - ఆత్మగతమైన ప్రశాంతతను కోల్పోకుండా థెరెసానుకూడా ముద్దుపెట్టుకున్నాడు. అతడెపుడూ ఆమెను - తనకు విసుగుకలగకుండా జతగావుంటూ, తనకు కావలసిన మూలికాకషాయాలు కాచిపెట్టే - ఉపకారబుద్ధిగల ప్రాణస్నేహితురాలివలె చూచేవాడు. వాళ్లు కలసి ఆడుకునేటప్పుడు - ఆమెను తన చేతుల్లో బంధించినప్పుడు కూడా - ఒక మగకుర్రాణ్ని కౌగలించుకున్నట్లుగా అనుభూతిచెందేవాడు. అంతేగాని అతని శరీరంలో ఒక్కసారి కూడా చలనం కలిగేది కాదు. అలా తన కౌగిలిలోవుండి, తప్పించుకోవాలని పెనగులాడుతూ, సిగ్గుగా నవ్వుతూండే థెరెసా వెచ్చని పెదవుల్ని ముద్దుపెట్టుకోవాలనే ఆలోచన అతని కొక్కసారికూడా కలుగలేదు.

ఆ బాలికకూడా - నిర్లక్ష్యంగా, నిశ్చలంగా వుండినట్లు కనిపించేది. ఒకోసారి తన విశాలనేత్రాలను కేమిలస్ వైపుతిప్పి - సంపూర్ణ ప్రశాంత నిశ్చలత్వంతో అనేక నిమిషాలు అతన్ని చూచేది. అలాంటిసమయాల్లోమాత్రం ఆమె పెదవులు పైకి కనిపించకుండా అదిరేవి. మొక్కవోని మనోనిశ్చయంతో మధురంగా, శ్రద్ధగా, దృఢంగా వుంచబడిన ఆ మొహంలో మన మే భావాన్నీ చదువలేం. తన పెండ్లిప్రసక్తి వచ్చినపుడు, థెరెసా గంభీరత వహించి - మేడమ్ రేకిన్ చెప్పినదానికల్లా తలూపేది.

వేసవి సాయంకాలాల్లో ఆ యువతీ యువకులు చాలా వుడిగా నదిఒడ్డుకు వెళ్ళేవారు. తల్లి చూపించే ఎడతెగని

శ్రద్ధగా కేమిలస్‌కు చికాకు వేసేది. ఒకోసారి ఎదిరించేవాడు. తనకు వెగటు పుట్టించేటంత అతిగారాబాన్నుంచి తప్పించుకునేందుకు పరుగెత్తిపోవాలనీ, తనకు తానే జబ్బు తెచ్చుకోవాలనీ కోరుకునేవాడు. అలాంటప్పుడు థెరెసాను ఇంట్లోంచి బైటికి లాక్కెళ్ళి, కుస్తీకి రమ్మనీ, పచ్చికమీద మొగ్గలు వేద్దాం రమ్మనీ సవాల్ చేసేవాడు. ఒకనాడామెను తోసి, క్రిందపడగొట్టాడు. ఆమె క్రూరజంతువంత కోపంగా చర్రున పైకి లేచింది. మంటలు గ్రక్కే ముఖంతో, ఎర్రబడినకళ్ళతో, రెండుచేతులూ ఎత్తి అతనిమీద కలియబడింది. కేమిలస్ నేలమీద పడిపోయాడు; భయకంపితుడై పోయాడు.

నెలలూ, సంవత్సరాలూ గడిచాయి. వివాహ శుభ దినం ఆసన్నమయింది. మేడమ్ రేఖిన్, థెరెసా నొకపక్కకు తీసుకువెళ్ళి – ఆమె తలిదండ్రులను గురించీ, జననవిశేషాన్ని గురించీ చెప్పింది. ఆమె మేనత్తమాటలు విని, ఒక్కమాట కూడా బదులు పలుకకుండా ఆవిణ్ణి ముద్దెట్టుకుంది.

థెరెసా ఆ రాత్రి – మెట్లకు ఎడమువైపుగాగల తన గదిలోకి వెళ్ళడానికి బదులుగా – కుడివైపునగల బావ గదిలోకి వెళ్ళింది. ఆరోజున ఆమె జీవితంలో ప్రవేశించిన మార్పు అదొక్కటే. మర్నాటిఉదయం, ఆ యువతీ యువకులు క్రింది అంతస్తుకు దిగవచ్చినపుడు కూడా – కేమిలస్‌లోని అనారోగ్య అశాంతిస్వభావం, వికృతమైన ఆత్మగత విశ్రాంతీ పూర్తిగా అలానేవున్నాయ్. థెరెసాలోకూడా ...టికే – మ్లాననిర్లిప్తతా, భయంగొలిపేంత ప్రశాంత గంభీర ముఖభంగిమా చెక్కుచెదరలేదు.

3

కేమిలన్ - పెండ్లిఅయినతర్వాత వారంరోజులకు - తల్లితో, తాను వెర్నన్‌ను విడిచివెళ్లి పేరిస్‌లో నివసించ నిశ్చయించుకున్నానని ఖచ్చితంగా చేప్పేశాడు. మేడమ్ రేఖిన్ - తాను తన జీవితాన్ని ఒక పద్ధతిలో స్థిమితంగా ఏర్పాటుచేసుకున్నాననీ, అందులో ఏ స్వల్పమైన మార్పు జరగడమూ తన కిష్టంలేదనీ అభ్యంతరపెట్టింది. కొడుకు అత్యంతావేశానికి లోనై, తనకోర్కె నామె మన్నించక పోతే తాను జబ్బుపడిపోతానని బెదిరించాడు.

ఆమెతో - 'నేను నీ వుద్దేశాలలో దేన్నీ ఎన్నడూ వ్యతిరేకించలేదు. మేనమరదల్నే పెళ్లిచేసుకున్నాను. నీ విచ్చిన మందులన్నీ తాగాను. ఇప్పటికైనా, నాకొక స్వతంత్ర మనోనిశ్చయం వుండగల హక్కుండాలి. నీవు కసి సంగానైనా చేయగలిగింది, దాని కంగీకరించడమే... మనం ఈ నెలాఖరుకే వెళ్లిపోదాం' అని చెప్పాడు.

మేడమ్ రేఖిన్ ఆ రాత్రి నిద్రపోలేదు. తనకొడుకు నిర్ణయం ఆమెజీవితాన్ని తలక్రిందులుచేసేసింది. ఆమె గత్యంతరంలేక ఒక కొత్తరకమైన జీవితవిధానానికి ప్రణాళిక వేసుకునేందుకు ప్రయత్నించింది. కొద్దికొద్దిగా ప్రశాంత మనస్కురాలయింది. ఆ యువదంపతులకు పిల్లలు కలగవచ్చు ననీ, అప్పుడు తన మూలధనం చాలదని ఆమెఆలోచించింది ఇంకా ఎక్కువడబ్బు సంపాదించాలి. తను మళ్ళీ వ్యాపా సాగించాలి. థెరెసాకు కూడా మంచి ఆదాయంరాగల వృ

కల్పించాలి. తెల్లవారేసరికి - వెర్నన్‌ను వదిలివెళ్లాలనే అభి ప్రాయానికి అలవాటుపడిపోయింది. నూతన జీవితానికి ఒక పరిణాళికను సిద్ధంచేసింది.

ఉదయపు భోజనసమయంలో ఆమె పూర్తిగా ఖులాసాగా వుంది.

ఆమె తన పిల్లలతో - 'మనం ఏచేద్దామో చెబుతాను వినండి. నేను రేపు పేరిస్ వెళతాను. ఒకచిన్నచిల్లరసరుకుల వ్యాపారాన్ని చూస్తాను. మేము - అంటే నేనూ, థెరెసా - మళ్ళీ సూదులూ, దారాలూ అమ్మకం ప్రారంభిస్తాం మాకు చేతినిండా పని కలుగుతుంది. నీమట్టుకు నువ్వు - కేమిలస్, నీయిష్టంవచ్చినట్లు చెయ్యొచ్చు సూర్యకాంతిలో హాయిగా తిరగొచ్చు లేకపోతే యేదైనా వుద్యోగంచెయ్యొచ్చు' నని చెప్పింది.

ఆయువకుడు 'నేను ఉద్యోగం వెనుక్కుంటా'నని జవాబిచ్చాడు.

అసలు, వాస్తవం యేమిటంటే- ఒక మూర్ఖపుఅత్యాశయే కేమిలస్‌ను వెర్నన్‌నుంచి వెళ్ళిపోయేట్లు బలవతం చేసింది.అతడొక పెద్దసంస్థలో పనిచెయ్యాలనిఆశించాడు. తాను పొడవుచేతుల లినెన్ చొక్కాలు తొడుక్కుని, చెవిలో కలం దోపుకుని, ఒకపెద్ద ఆఫీసులో కూచున్నట్లుగా వూహించుకుని, సంతోషంతో నవ్వుకున్నాడు.

థెరెసాను సంప్రదించలేదు. ఆమె యెప్పుడూ ఎంతో నిర్లిప్తవిధేయతను ప్రదర్శించేది గనుక - మేనత్తా, భర్తా

కూడా ఆమె అభిప్రాయాన్ని అడగడమే అనవసరం అనుకున్నారు. ఆమె - వాళ్ళెక్కడికి వెళితే అక్కడికి వెళుతుంది, వాళ్ళేంచేస్తే అదిచేస్తుంది, గొణగదు, సణగదు, ఎదిరించదు- తాను లొంగిపోయానని గుర్తించినట్లుకూడా వుండదు.

మేడమ్‌రేఖిన్ పేరిస్‌లో దిగి, సరాసరి పాంట్ - నూఫ్‌దోవకు వెళ్ళింది. వెర్నన్‌లో నివసిస్తున్న వృద్ధబ్రహ్మచారిణి మేడమ్‌ను ఒక చుట్టందగ్గరకు పంపింది. అతనికి ఆ దోవలో చిల్లరసరుకులవ్యాపారం వుంది. దాన్ని అమ్మాలనుకున్నాడు. మేడమ్ రేఖిన్‌కు ఆ షాపు చాలా చిన్నదిగా, చీకటిగా కనిపించింది. కాని, తాను పేరిస్‌నగరంలో వస్తూ చూచిన - విలాస వస్తుసామగ్రుల మహాప్రదర్శనలూ, వీధుల్లోని రొదా ఆమెను భయపెట్టాయి. ఈ ఇరుకుగొందె, డంబంలేని కిటికీలూ - ఆమెకు లోగడవుండిన ప్రశాంతపు షాపును గుర్తుకుతెచ్చినయ్. తానింకా పల్లెటిబస్తీలోనే వున్నట్లు దాదాపు నమ్మి - మళ్ళీ ఊపిరిపీల్చుకున్నట్లయింది. బస్తీకి మారుమూలగావున్న అలాంటిప్రదేశంలో తనబిడ్డలు సంతోషిస్తారని ఆమె అనుకుంది. ఆ వ్యాపారసంస్థ ఖరీదు స్వల్పంగా వుండడంవల్ల ఆమె ఒక నిర్ణయానికి వచ్చేసింది. దాన్ని రెండువేల ఫ్రాంకులకే కొనివేయవచ్చు. అద్దెకూడా - షాపుకూ, పై అంతస్తుకూ కలిపి సాలుకు పన్నెండువందల ఫ్రాంకులే. దాదాపు నాలుగువేల ఫ్రాంకులు నిల్వవున్న మేడమ్ రేఖిన్ - మూలధనంజోలికిపోకుండానే ఆ షాపుకూ, మొదటిసంవత్సరపు అద్దెకూకూడా నిల్వలోంచి చెల్లించవచ్చునని అంచనావేసుకుంది. కొడుకుజీతమూ, షాపుమీద

వచ్చేలాభమూ సాదసుఖస్పులకు సరిపోతుందని అనుకుంది. ఆవిధంగా మూలధనాన్నిగాని, దానిమీదవచ్చే ఆదాయా న్నిగాని ముట్టుకోనవసరంలేదనీ, మూలధనం యింకా పెరు గుతుందనీ, మనుమలూ మనుమరాండ్రకట్నాలకు తగినంత నిల్వచేసుతుందనీ అనుకుంది.

ఆమె సంతోషంగా వెర్నన్‌కు తిరిగివచ్చింది. తాను పేరిస్ నగరం మధ్యభాగంలో ఒక భాగ్యనిలయాన్ని, ఆనం దకరమైన ప్రదేశాన్ని చూచానని చెప్పింది. సాయంకాలమ ప్పుడు ఆమె దాన్నిగురించి చెబుతూంటే - క్రమక్రమంగా, కొద్దిరోజుల్లో, ఆ గొందెలోని చిత్తడి చీకటిపాపు రాజ భవనమా అన్నట్లుయింది. ఆమె మనస్సులో అది అనుకూల మైన, విశాలమైన, ప్రశాంతమైన, వెయ్యి వెలలేని సమపా యాలు గలదిగా భావించసాగింది.

ఆమె యిలాచెప్పేది. 'ఆహా - థెరెసా - తల్లీ! మనమక్కడ ఎంతసుఖంగావుంటామో చూస్తావుగా! పై అంతస్తులో మూడుచక్కని గదులున్నయ్. ఆ దోవనిండా జనమే... మనం కిటికీలను చక్కగా అలంకరిద్దాం... మనకెన్న టికీ విసుగుపుట్టదు."

ఇంకా ఏమేమో చెబుతూండేది. ఆమె పూర్వజీవితం లోని వ్యాపారగుణాలన్నీ మళ్ళీ తలెత్తినయ్. థెరెసాకు - అమ్మకాలూ, కొనడాలూ, చిన్నవ్యాపారాల్లోని యెత్తులూ నేర్పి తయారుచేసింది. ఆఖరికి ఆకుటుంబం సీన్‌నదిఒడ్డున గల ఇంటిని వదిలేశారు. ఆ సాయంకాలానికే పాంట్- నూఫ్ దోవలోని గృహంలో ప్రవేశించారు.

థరెసా- తన కింతటినుంచీ యిల్లుకాగల ఆ షాపులో కాలుపెట్టగానే - ఒక మురుగు సొరంగంలోని బురదమట్టిలో దిగబడిపోతున్నానా అనుకుంది. ఏదో డొకు గొంతునుపట్టు కున్నట్లుయింది. ఆమె భయంతో వణికిపోయింది. మురికిగా, తేమగావున్న గొందెను చూచింది. షాపును పరిశీలించింది. పై అంతస్తుకు వెళ్ళి తమభాగంలోని గదులన్నీ తిరిగింది. ఏవస్తుసామగ్రిలేని ఆగదులు-ఒంటరితనం,జీర్ణదశలతో భయం కరంగా వున్నాయి. ఆ యువతి ఎలాంటిభావాన్నీ అంగా లతో ప్రదర్శించలేకపోయింది. ఒక్కమాటా మాట్లాడలేదు. ఆమె గడ్డకట్టుకుపోయినట్లుయింది. మేనత్తా, భర్తా క్రిందికివెళ్ళి పోయినతర్వాత ఆమె ట్రంకుపెట్టెమీద కూర్చుంది. చేతులు బిగుసుకుపోయాయి. గొంతు ఏడుపు, వెక్కిళ్ళతో నిండి పోయింది. పైకి ఏడ్వలేకపోయింది.

వాస్తవం కళ్ళకుగట్టేసరికి మేడమ్ రేఖిన్ యిరుకున పడినట్లయింది. తనుగన్న కలలకు సిగ్గువేసింది. తానుకొన్న దాన్ని సమర్థించుకో ప్రయత్నించింది. బైటపడుతున్న ప్రతి లోపానికీ- ఆమె ఒక కొత్త ప్రయోజనాన్ని కల్పించి చెబు తూంది. చీకటిగా వుండడానికి కారణం - ఆరోజు మబ్బుబట్టి వుండడమే నంది. బాగా ఊడిస్తే అన్నీ చక్కగా తయారవు తాయంటూ తనవాదనను ముగించింది.

అది విన్న కేమిలస్- "అబ్బో! ఇది చాలా చక్కని ప్రదేశంలే. అదీగాక మనం యిక్కడికి రాత్రిళ్లు తప్ప రాం గదా..., నేను అయిదు,ఆరు గంటల్లోపుగా యింటికిచేరను...

మీా రిద్దరూ తోడుగావుంటూరుగనుక, మీాకు విసుగెయ్యదు" అన్నాడు.

ఆయువకుడు తనకు ఆఫీసులో లభించగల తృప్తికర మైన హాయిని లెక్కించుకోకపోయినట్లయితే - ఈ చీకటి గుహలో వుండేందు కెన్నటికి ఒప్పుకునేవాడుగాదు. తా నక్కడ ఆఫీసులో పగలంతా వెచ్చగా వుండొచ్చుననీ, రాత్రి పెందరాళే పండుకోవచ్చుననీ తనకుతాను ధైర్యం చెప్పుకున్నాడు.

ఒకవారం అంతా ఆ షాపూ నివాసభాగమూ చిక్కు రొక్కురుగానే వుండిపోయింది. మొదటిరోజున థెరెసా అమ్మ కాలబల్లదగ్గర కూర్చుంది. ఇక అక్కడే వుండిపోయింది. ఆమె అచేతన భంగిమను చూచి మేడమ్ రేఖన్ ఆశ్చర్యపో యింది. ఆ యువతి తన యింటిని సజీవంగా చేసేందుకు ప్రయత్నిస్తుందనీ, కిటికీలలో పూలకుండీలు పెడుతుందనీ, గోడలకు కొత్తకాగితాలూ, కొత్తతెరలూ, తివాసీలూ కావాలంటుందనీ ఆ ముసలమ్మ ఆశించింది. తనే ఒకటి బాగుచేయించాలనిగాని, చిన్న అలంకరణకావాలనిగాని అన్నప్పుడు- మేనగోడలు స్థిమితంగా——

'ఎందుకూ? మనకు హాయిగా వుంది. మన కే విలాసా లూ అక్కర్లేదు' అని జవాబిచ్చింది.

ఇంక ముసలావిడే గదంతా శుభ్రంచేసి, షాపును కొంత క్రమపద్ధతిలో అమర్చక తప్పలేదు ఆమె ఎప్పుడూ హడావుడిగా తిరగడంచూచి ఆఖరికి థెరెసాకు ప్రాణంవిసిగి

పోయింది. ఒకపాచిపనిమనిషినినియమించి, మేడమ్ రేఖిన్‌ను తన ప్రక్కనే కూచునేట్లు చేసింది.

ఒక నెలంతా కేమిలస్‌కు ఏపనీ దొరకలేదు. అతడు సాధ్యమైనంతతక్కువసేపే షాపుల్లో గడుపుతూ, రోజంతా వీధులవెంట తిరిగేవాడు. ఆఖరి కతని కెంత విసుగుపుట్టిందంటే – తిరిగి వెర్నన్‌కు వెళ్ళిపోదామన్నాడు. చివరి కతనికి ఆర్లియన్స్ రైల్వేవారి కేంద్రకార్యాలయంలో ఒకవుద్యోగం దొరికింది. నెలకు వంద ఫ్రాంకులు సంపాదించేవాడు. అతని కల నిజమయింది.

అతడు ఉదయం ఎనిమిది గంటలకల్లాయిల్లొదిలేవాడు. రూగెన్‌గాడ్ వెంటే రాతిరేవులదాకా వెళ్ళేవాడు. చేతులు జేబుల్లోపెట్టుకుని షికారుగా నడుస్తూ, సీనేనది ఒడ్డునే – సంఘభవనం దగ్గరనుంచి, జంతుప్రదర్శనశాల వరకూ వెళ్ళేవాడు. రోజుకు రెండుసార్లు ఇంతదూరం నడవడం అతని కెన్నడూ విసుగ్గావుండేది గాదు. ప్రవహించే నీటిని చూచేవాడు. నదివెంట కొట్టుకొచ్చే కొయ్యదుంగల లాదుల్ని చూస్తూ నిల్చునేవాడు. దేన్ని గురించీ ఆలోచించేవాడు గాదు. అతడు తరచుగా 'నోదుర్ – డేమ్' కెదురుగా ఆగి, మరమ్మతులు జరుగుతున్న ఆ చర్చిచుట్టూగల పరంజాలను చూచేవాడు. ఎందువల్లనో అతనికి తెలియదు గాని – బరువైన కొయ్యదుంగల్ని చూస్తే సంతోషంగా వుండేది. తర్వాత, ముందుకు నడుస్తూ వైన్‌పోర్ట్ స్టేషన్‌లోకి చూచేవాడు. అందులోంచి వచ్చే కార్లను లెక్కబెట్టేవాడు. సాయంకాలానికి నీరసంగా వుంటూ, ఆఫీసులో విన్న ఏదిలిపి

కథతోనో నిండిన బుర్రతో, జంతు ప్రదర్శనశాలలోకి వెళ్లి; వ్యవధి మరీ తక్కువకాకుండా వుంటే - ఎలుగుబంట్లను చూచేవాడు. ఆ గుంటమీదికి వంగి, మెల్లగా తమ శరీరాల్ని అటూ ఇటూ వూపే ఎలుగుబంట్లను చూస్తూ అరగంట గడిపేవాడు. ఆ పెద్దమృగాల చర్య లతనికి సంతోషం కలిగించేవి. నోరుతెరుచుకుని, కళ్లు పెద్దవిజేసి, వాటి కదలికల్లోనే చెప్పలేని ఆనందాన్ని పొందుతూ - వాటిని పరిశీలిస్తూండేవాడు. ఆఖరికి, ఇంటికి వెళ్లాలని నిశ్చయించుకుని దోవే పోయేవాళ్ళనూ, బండ్లనూ, షాపులనూ చూస్తూ మెల్లగా నడిచివెళ్ళేవాడు.

ఇంటికి రాగానే అన్నంతిని, చదవడం మొదలెట్టేవాడు. అతడు బఫ్ఫన్ రచనల్ని కొన్నాడు. అలాంటివి చదవడం తనకెంతో విసుగైనప్పటికీ ప్రతిరాత్రీ ఇరవై లేక ముప్ఫై పేజీలన్నా చదవాలనే నియమం పెట్టుకున్నాడు. అతడు పదేసిసెంట్లకు దొరికే పుస్తకాలు - థియర్స్ రచించిన 'హిస్టరీ ఆఫ్ ది కన్సలేట్ అండ్ ది ఎంపైర్', లా మార్టిన్ రచించిన 'హిస్టరీ ఆఫ్ ది గైరాండిన్స్'- ఒకోసారి శాస్త్రీయ గ్రంథాలుకూడా చదివాడు. తానావిధంగా తన విద్యాగంధాన్ని పెంచుకుంటున్నా ననుకున్నాడు. అప్పుడప్పుడూ కొన్ని కొన్ని కథాభాగాలూ, సంఘటనలూ బిగ్గరగా చదువుతూ తనభార్య బలవంతాన వినేటట్లుచేసేవాడు. థెరెసా ఒక పుస్తకమైనా చదవాలనే కోరికలేకుండా సాయంకాలమంతా మౌనంగా, సాలోచనగా ఎలా గడపగలుగుతున్నదా అని అతనికెంతో ఆశ్చర్యంవేసేది. తన

అంతరాత్మలో తనకు తాను-తనభార్య సామాన్యపు మెదడు గలదిమాత్రమే నని - సమాధానం చెప్పుకునేవాడు.

థెరెసాకు పుస్తకాలంటే మహా విసుగు. చదవడం కంటె- అస్పష్టంగా గజిబిజిగా తిరిగే ఆలోచనలతో, దృష్టి నిరర్థకంగా ఒకేచోటనిలిపి, సోమరిగా గడపడం ఆమె కెంతో యిష్టం. కాని ఆమె ఎప్పుడూ సాధుస్వభావంలో సహజీవన యోగ్యంగా వుండేది. తనను తా నొక నిర్లిప్తవస్తువుగా, ఏ మాత్రపువ్యక్తిత్వమూ లేనిదానిగా తయారుచేసుకోనేందుకే- ఆమె తన సర్వశక్తులూ వినియోగించేది.

వ్యాపారం ప్రశాంతంగా జరిగేది. లాభాలు ప్రతినెల ఒకటిగానే వుండేవి. ఆపేటలో నివసించే కుట్టుపని స్త్రీలే వాళ్ళవద్ద సామాన్లు కొనేవాళ్ళు. ప్రతీ అయిదు నిమిషాలకీ ఒక పిల్లవచ్చి, అయిదుసేల సామగ్రి కొనేది. థెరెసా ఎప్పుడూ ఒకేరకమైనమాటలు చెబుతూ, తన పెదిమెల మీదికి యంత్రవతుగా వచ్చేనవ్వుతో - వాళ్ళకు కావలసినవి యిచ్చేది. మేడమ్‌రేఖిన్ ఎక్కువ శ్రద్ధచూపుతూ, ఎక్కువగా మాటలుచెప్పేది. నిజంచెప్పాలంటే - కొనుగోలుదార్ల నాక ర్షించి తమఖాతాదార్లుగా వుంచుకోగలిగింది ఆవిడే ననాలి.

మూడు సంవత్సరాలపాటు రోజులు ఒకదాని వెనుక ఒకటిగా - అన్నీ ఒకేమాదిరిగా గడచిపోయాయి. కేమిలస్ ఒక్కసారికూడ ఆఫీసు కెళ్ళడంమాన లేదు. అతనితల్లీ, భార్యా ఆషాపు నొక్కనిమిషంకూడ విడువలేదు. థెరెసా ఆ చిత్తడి చీకటిలో జీవిస్తూ; మ్లానంగా భారంగావుండే మానంతో - తనభవిష్యజ్జీవితమంతా తనముందు ఎడారిలాగా పరచుకున్న

దనీ - ప్రతీరాత్రీ అదే రకంగా చలి పక్కనూ; ప్రతి వుదయమూ అదేవిధమైన ఖాళీపగలునూ తెస్తుందని గ్రహించింది.

4

వారాని కొకసారి, గురువారం రాత్రులందు రేఖిన్ కుటుంబం చిన్న విందుచేసేవారు. భోజనాలగదిలో పెద్ద లాంతరొకటి వెలిగించేవారు. పొయ్యిమీద టీ కాచేందుకు పెద్ద కెటిల్ ఒకటి పెట్టేవారు. అదినిజంగా గొప్పసంఘటన. ఇతర సాయంకాలాలతో పోల్చితే, గురువారాల సాయం కాలాలు ప్రత్యేకవిశిష్టతగా కనిపిస్తాయ్. అది ఆకుటుంబ చరిత్రలో - కడుపునిండా తాగిన ఉన్మత్త సంతోషాలతో కూడిన గౌరవనీయ సంఘటనగా గణన కెక్కింది. వాళ్ళు పదకొండింటిదాకా పడుకునేవారే కాదు!

మేడమ్ రేఖిన్ పాతమిత్రుడొకడు పేరిస్‌లో కనిపిం చాడు. ఆయన వెర్నన్‌లో ఇరవై యేళ్ళు పోలీసు సూపరిం టెండెంట్ పనిచేసిన 'మైకాడ్'. అక్కడ మేడమ్‌వున్న యింట్లోనే కాపురంవుండేవాడు. అందువల్ల వాళ్ళమధ్య గొప్ప సాన్నిహిత్యంయేర్పడింది ఆ వితంతువు తన వ్యాపా రాన్ని అమ్మేసి, నది ఒడ్డునకాపురంపెట్టిన తర్వాత, క్రమ క్రమంగా వారు కలుసుకోవడం తగ్గిపోయింది. కొన్ని నెలల తర్వాత మైకాడ్ ఆ రాష్ట్రాన్ని వదలి, పేరిస్ వచ్చేశాడు.

సాలుకువచ్చేపదిహేనువందల ఫ్రాంకుల పింఛనుతో, 'ఫూ-డీ-లా సీనే'లో హాయిగా కాలంగడుపుతున్నాడు. వర్షంకురుస్తున్న ఒకరోజున పాంట్ - నూఫ్ దోవలో పాత స్నేహితురాలైన మేడమ్ తటస్థపడింది. ఆ సాయంకాలమే వాళ్ళతో విందారగించడానికి వచ్చాడు.

అప్పటినుంచీగురువారాలవిందులుప్రారంభమయ్యాయ్. మాజీ పోలీసు సూపరింటెండెంట్ తప్పకుండా వారానికొకసారి అక్కడకు రావడానికి అలవాటుపడిపోయాడు. చివరికి తనకొడుకు 'ఆలివియర్'నుకూడా తీసుకొచ్చాడు. అతడు పొడవుగా, సన్నగా, సాధారణంగా కనిపించే ముప్ఫయ్యేళ్ళ యువకుడు. అతను అతిమెల్లగా నడిచే, రోగిష్టి, మరుగుజ్జు స్త్రీని పెళ్ళిచేసుకున్నాడు. ఆలివియర్ కేంద్రపోలీసు కార్యాలయంలో నెలకు మూడువేల ఫ్రాంకుల జీతంవచ్చే వుద్యోగం చేస్తున్నాడు. ఆ జీతాన్ని తలచుకుంటే కేమిలస్‌కు ప్రత్యేకంగా ఈర్ష్య కలిగేది. ఆలివియర్ డిటెక్టివ్ శాఖలో పెద్దగుమాస్తా. పొడవుగా సాధారణంగావుండే తాను, బలహీనంగా పాలిపోయివుండే తనభార్యతో ఆ గొందెలోని ఆ షాపుకు రావడం దాన్ని పవిత్రంచేయడానికే ననుకునేవాడు. అలా గంభీరంగా, గర్వంతో బిగిసినట్లుగావుండే అతడంటే మొదటినుంచీ కూడా థెరెసాకు మంట.

కేమిలస్ - తన రైల్వే ఆఫీసులో చాలాకాలంనుంచీ పనిచేస్తున్న 'గ్రివెట్'ను కూడా అతిథిగా తీసుకొచ్చాడు. గ్రివెట్ అక్కడ ఇరవై యేళ్ళనుంచీపనిచేస్తున్న పెద్దగుమాస్తా. నెలకు ఇరవై ఒక్క వందల ఫ్రాంకుల జీతం. కేమిలస్

పనిచేసే ఆఫీసులో ఎవరేపని చేయవలసిందీ అప్పగించేది అతడే. అతనంటే కేమిలస్‌కెంతో గౌరవం కేమిలస్-ఎప్పుడో ఒకనాడు గ్రివెట్ చనిపోతాడనీ, ఏ పదేళ్ళతర్వాతనో, బహుశా తనే అతనిస్థానం ఆక్రమిస్తాననీ పగటికలలు కనే వాడు. మేడమ్ రేఖిన్ తనకిచ్చిన ఆతిథ్యానికి గ్రివెట్ చాలా సంతోషించాడు. అనాడు సక్రమంగా, తప్పకుండా ప్రతీవార మూ వచ్చేవాడు. ఆరునెల్లు గడిచేసరికి ఆగురువారపు యాత్ర అతని కొక బాధ్యతయిపోయింది అతను ప్రతీఉదయమూ ఆఫీసుకు వెళ్ళినట్లే - సహజంగా, మామూలు ధోరణిలో - గురువారం రాత్రి పాంట్ - నూఫ్‌గొందెలోకి వెళ్ళేవాడు.

అప్పటినుంచీ ఆ సమావేశం ఆనందమయమైపో యింది. ఏడుగంటలయ్యేసరికి మేడమ్ రేఖిన్ నెగడు వెలిగిం చేది. మేజామధ్యగా లాంతరు పెట్టేది. ప్రక్కనే పాచికల పెట్టొకటి వుంచేది. పాత్రలబల్ల మీదినుంచి టీసరంజామా తీసి తుడిచేది. సరిగ్గా ఎనిమిదయ్యే సరికి - మైకాడ్, గ్రివె ట్‌లు ఒకరు రూ-డీ- లాసీనేవైపునుంచీ, మరొకరు దూ మజారిన్ నుంచీ వస్తూ ఆషాపు యెదుట కలుసుకునేవారు. వాళ్లు లోపలికిరాగానే ఆ కుటుంబమంతా పైఅంతస్తు కెళ్ళే వారు అక్కడ భోజనాల మేజాబల్ల చుట్టూ కూర్చుని - ఎప్పుడూ ఆలస్యంగానే వచ్చే ఆలివియర్ మైకాడ్, అతని భార్య రాకకోసం ఎదురుచూస్తూండేవారు. అందరూవచ్చిన తర్వాత మేడమ్ రేఖిన్ కప్పుల్లో టీ పోసేది. కేమిలస్ పాచి కల్ని పెట్టెలోనుంచి తీసి మైనపుగుడ్డమీద పోసేవాడు. ప్రతీ ఒక్కరూ ఆటలో నిమగ్నమైపోయేవారు. పాచికల టకటక

లుతప్ప ఏ సద్దూ వినిపించేదిగాదు. ప్రతీ ఆటా ముగియగానే ఆటగాళ్ళు రెండు మూడు నిమిషాలు వాదించుకునేవారు. మళ్ళీ - అదే నీరస నిశ్శబ్దం ఆవరించేది. అప్పుడప్పుడూ కొయ్యముక్కల టకటకలు మాత్రం ఆ నిశ్శబ్దాన్ని భంగ పరచేవి.

థెరేసా చాలా నిర్లక్ష్యంగా ఆడేది. అందుకు కేమి లన్‌కు కోపంవచ్చేది. ఆవిడ 'ఫ్రేంకోయిస్' - మేడమ్ రేఖిన్ వెర్నన్‌నుంచి తెచ్చిన పెద్ద గండుబిల్లి -ను ఎత్తుకుని, ఒకచేత్తో దాన్ని జోకొడుతూ, రెండోచేత్తో పాచికలు వేస్తూండేది. గురువారపురాత్రు లామెకెంతో బాధాకరంగా వుండేవి తరచుగా ఆమె - వంట్లో బాగుండలేదనో, తల నొప్పిగా వుందనో సాకుజెప్పి - ఏమీ చెయ్యకుండా సగం నిద్రలోవున్నట్లు కూచునేది. ఒక మోచేతిని బల్లమీద ఆన్చి, అరచేతికి చెంపనానించి, - లాంతరు వదుల్తున్న ఒక రకమైన పసుపుపచ్చని మేఘంలోగుండా, మేనత్తా-భర్తల అతిధుల్ని చూస్తుండేది. ప్రతీ ముఖమూ ఆమెకు కోపాన్నే కలిగించేది. అంతులేని జుగుప్సతో, అణచిపెట్టుకున్న కోపంతో - ముఖంనుంచి మరొక ముఖానికి తిరిగేది. ముసలి మైకాడ్ ముఖం తెల్లగా, ఎర్రని మచ్చలతో, మళ్ళీ శిశు వుగా పరిగణించదగ్గవృద్ధుడు చనిపోయినప్పుడు కనిపించే టట్లుగా వుండేది. గ్రివెట్ ముఖం ఇరుగ్గాకనిపించేది - గుండ్రనికళ్లూ, మూర్ఖులకుండేటటువంటి సన్ననిపెదవులూను. ఆలివియర్ దవడ ఎముకలు చెంపల్లోంచి బైటికి పొడుచు కొస్తున్నట్లుండేవి. ,విపరీతశరీరంమీద - అర్థరహితమైన

వ ాన్ని నిటారుగా, గంభీరంగా మోస్తున్నట్లు కనిపించే వాడు. అతనిభార్య 'సుజాని' పాలిపోయి, ఎండిపోయి - అస్పష్టమైన కళ్ళు, రంగులేని పెదవులూ, మొత్తనిముఖమూ కలిగివుండేది తాను బంధింపబడివున్న ఈ వికృతప్రాణుల్లో థెరెసాకు, ఒక్క మానవత్వం గల వ్యక్తిగాని, సజీవవ్య గాని కనిపించలేను. ఆమె ఒకోసారి విచిత్రమైన భ్రమలకు దాసురాలై పోయింది. తాను శవాలతో ఒక సమాధిలో పూడ్చబడినట్లూ, ఆ శవాలు యంత్రవతుగా తలలూపు తున్నట్లూ, తాళ్లులాగినపుడు కదిలే తోలుబొమ్మల్లాగా కాళ్ళూ' చేతులూ కదుపుతున్నట్లూ భావించేది. ఆ భోజ నాల గదిలోని గాలినొత్తిడి ఆమె నుక్కిరిబిక్కిరిచేసేది. వళ్లు జలదరింపజేసే నిశ్శబ్దమూ, లాంతరువదిలే పసుపు పచ్చని కాంతీ, ఆమెను అర్థంకాని భయంలో నింపివేసేవి. ఆమె మనోవ్యధను వర్ణించగల మాటలు లేవు.

ఆ షాపు తలుపుకు ఒక గంటను తగిలించారు. అది గలగలమోగితే ఎవరో కొనుగోలుదార్లు వచ్చారని అర్థం. థెరెసా ఆ శబ్దంకోసం కాచుకూర్చు నేది. ఆ గంట మోగ గానే, ఆ భోజనాలగదినుంచి బైటపడిందే మహాభాగ్యమన్న ట్లుగా చరచరా క్రిందికి దిగేది. వచ్చినవాళ్ళకు ఆలస్యం చేస్తూ సరుకు లిచ్చేది. వాళ్ళు వెళ్ళి, తా నొంటరిదై పోగానే- అమ్మకాలబల్లదగ్గరే సాధ్యమైనంత ఎక్కువసేపు కూర్చు నేది. తిరిగి పైకి వెళ్ళడమంటే భయంవేసేది. ఆ గ్రివెట్, ఆలివియర్‌ల ముఖాలు చూడకుండావుంటేనే ఎంతో సంతో షాన్ని పొందిన ట్లుండేది. ఆమె చేతుల్ని కాల్చే జ్వరంవంటి

వేడిని - ఆషాపులోని తేమగాలి చల్లబరచేది. అ... పోయినట్లుగా - వూహాల్లో మునిగి, సమాధిలో పడిపోయే...

కాని, క్రిందిభాగంలోనే ఎక్కువసేపు వుండలేదు. ఆమె లేకపోతే కేమిలస్‌కు కోపంవచ్చేది. గురువారం రాత్రి పూటకూడా - ఎవరైనాసరే భోజనశాలకంటే, షాపులోనే వుండాలని ఎందుకు వాంఛిస్తారో అతని కర్థమయ్యేది గాదు. మెట్ల పైభాగాన నిలచి, మెట్ల పక్కనుండే కొయ్యమీదుగా తలవంచి, భార్యకోసం షాపంతా కలయజూచేవాడు.

'ఏమ్-ఏంచేస్తున్నా వక్కడ? పైకి రా వెందుకనీ? ...గ్రీవెట్ ఇవ్వాళ నక్కను దొక్కొచ్చాడుసుమా! అతను మళ్ళీ గెలిచాడు...' అని కేకపెట్టేవాడు.

ఆ యువతి భారంగా పైకెక్కి, ముసలిమైకాడ్ కెదురుగా తనచోట్లో కూర్చునేది. మైకాడ్ పెదవులు వదులుగా వేలాడుతున్నట్లుండి, వాళ్ళకు డోకువచ్చేది. అలా థెరెసా ఏమీతోచనివిసుగుతో పదకొండు గంటలదాకా ఆకుర్చిలోనే కూర్చునేది. తనచుట్టూకూర్చుని ముఖాల్ని వికృతంగాకదుల్చుతున్న ఆ తోలుబొమ్మల్ని చూచే అవసరంలేకుండా - ఆ పిల్లిని చేతుల్లోకి ఎత్తుకుని, దానివైపే చూస్తుండేది.

5

ఒక గురువారంనాడు కేమిలస్ ఆఫీసునుంచి ఇంటికి తిరిగివస్తూ - బలిష్టభుజాలతో, పొడవుగా వున్న ఒక పురుషుణ్ణి ఎంతో ఖుషాసాగా, స్వాంతంత్రంగా షాపులోకి తీసుకొచ్చాడు.

తనతోటిమనిషిని చూపిస్తూ మేడమ్ రేఖిన్‌ను - "అమ్మా! నువ్వీ పెద్దమనిషిని గుర్తుపట్టలా?" అని ప్రశ్నించాడు.

ఆ ముసలావిడ ఆ పొడవాటి యువకుణ్ణి ఎగాదిగా చూచింది. మొదడంతా తడుముకుంది. ఏమీ తేలలా ఇదంతా థెరెసా నిశ్చలంగా చూస్తున్నది.

కేమిలస్ మళ్ళీ - "ఏమిటీ! నువ్వు చిన్నలారెంట్‌నే గుర్తుపట్టలా? 'జూఫాసీ' వైపుల గొప్పగొప్ప గోధుమ పొలాలున్న ముసలిలారెంట్‌గారి కొడుకు... నీకు గుర్తులేదూ! ... నేనూ అతనూకలిసి బళ్ళోకెళ్ళాం. మనఇంటిప్రక్కనున్న వాళ్ళమామగారింటి కెళ్ళి వస్తూ - ప్రతిపుదయమూ మన యింటిముందు నాకోసంఆగేవాడు. నువ్వతనికి రొట్టే, వెన్నా పెట్టేదానివే!" అన్నాడు.

మేడమ్ రేఖిన్ తక్షణమే 'చిన్నిలారెంట్'ను గుర్తు చేసుకుంది. అతను చాలా విచిత్రంగా ఎత్తుపెరిగిపోయాడను కుంది. తను అతన్నిచూచి ఇరవైయేళ్ళకుపైనే అయింది. ఉప్పెనలాగా వస్తున్న అనేక పాత జ్ఞాపకాలతో, నిజమైన మాతృవాత్సల్యప్రదర్శనంతో, - తాను గుర్తుపట్టక కొత్త వాణ్ణి చూచినట్లు చూచినందుకు విచారం వెలిబుచ్చ ప్రయత్నించింది. లారెంట్ కూచున్నాడు. ప్రశాంతంగా నవ్వాడు. స్పష్టమైన కంఠస్వరంతో జవాబులిచ్చాడు. తాపీగా, స్వేచ్ఛగా చుట్టూ చూచాడు.

కేమిలస్ - "ఏంజరిగిందో ఊహించుకో! ఈ పాత బైతు సంవత్సరంనరనుంచీ ఆర్లియన్స్ రైల్వేస్టేషన్‌లో పని

చేస్తున్నాట్ట. మేము ఇవ్వాళసాయంకాలం దాకా ఒకర్నొకరు కలుసుకుని గుర్తుపట్టలేదు. మా ఆఫీసు అంతపెద్దదీ,అంత గొప్పదీ నన్నమాట !" అన్నాడు.

అత డిలా చెబుతూ, అంతపెద్దయంత్రంలో ఒకస్వల్ప పుచక్రపుపన్నగాపుండడమే గర్వకారణమన్నట్లుగా - పెదవులు బిగించి, కళ్లు పెద్దవిచేశాడు. ఝల్కీ మిత్రునిగురించి -

"అంతేగాక ఇతడు చాలా ఆరోగ్యంగా వున్నాడు, బాగా చదువుకున్నాడు, అప్పుడే నెలకు పదిహేనువందల ఫ్రాంకులు సంపాదిస్తున్నాడు... వాళ్ళనాన్న కాలేజీకి పంపించాడు. ఇతడు లాచదివాడు.చిత్రలేఖనం నేర్చుకున్నాడు... అంతేకదూ, లారెంట్ !... సు వ్వీరాత్రికి మాతో భోంచెయ్యాలి" అన్నాడు,

లారెంట్ మర్యాదకోసమైనా ఆగకుండా, వెంటనే 'సంతోషంగా' అన్నాడు. టోపీతీసి అవతలకు విసిరేసి, సోఫాలో హాయిగా కూచున్నాడు.

మేడమ్ రేఖన్ హడావుడిగా కుండలూ, పెనాలూ సిద్ధం చేసేందుకు వెళ్ళింది. థెరెసా ఇంతసేపూ ఒక్కమాటన్నా మాట్లాడలేదు. ఇప్పుడు ఆగంతకునివేపు చూచింది. ఆమె ఎన్నడూ సౌష్టవమైన పురుషుణ్ణి చూడలేదు. పొడవుగా, బలిష్ఠంగా, నవనవలాడే ముఖంతో వున్న లారెంట్ ఆమె నాశ్చర్యంలో ముంచేశాడు. ఆమెఒకరకమైన మెచ్చుకోలుదృష్టితో అతని నుదురునూ, దానిమీద పీఠంవేసుకున్న గిరజాల నల్లనిజుత్తున్నతలనూ, వూరిన బుగ్గల్నీ, ఎర్రని పెదవుల్నీ,రక్తపుష్టితోసుందరంగావున్నక్రమబద్ధకండరాలను

చూచింది. ఆమెక ళ్ళొకనిమిషంసేపు అతనిమెడమీద నిలి చాయ్. అది పొట్టిగా,మందంగాకండలతో,బలిష్ఠంగావుంది. తర్వాతఆమె-అతని మోకాళ్ళమీద తెరచుకునివున్న విశాల హస్తాలను పరిశీలించడంలో మునిగిపోయింది. ౹ వేళ్ళు మోటు గావున్నాయ్ వాటిని బిగించితే పెద్దపిడికిలిగా అవుతాయనీ, దాంతో ఎద్దునైనాసరే గుద్దుకు చంపవచ్చుననీ ఆమె అను కుంది. లారెంట్ వాస్తవమైన రైతుబిడ్డ. శరీరం కాస్త బొద్దు. వీపు గుండ్రం. కదలికలు స్థాయీభావంతో వుండేవి. ముఖకవళికలు శాంతంగా,దృఢంగా వుండేవి. అతని గుడ్డల అడుగున - గుండ్రంగా, చక్కగా పెరిగిన కండరా లతో, దొందులేని దృఢశరీరం వున్నదని చూచేవాళ్ళ కిట్టే తెలిసిపోతుంది. థెరెసా అతని పిడికిళ్ళను కాసేపూ, ముఖా న్ని కొంతసేపూ చూస్తూ - తనదృష్టి అతని ఎద్దుమెడ మీద పడినప్పుడు శరీరం జలదరించినట్లు కా సాగింది.

కేమిలస్ తనుకూడా బాగా చదువుతున్నట్లు మిత్రునికి కనిపించడంకోసం - తన బప్ఫన్ రచనల్నీ, పదిసెంట్ల పుస్త కాలనీ ప్రదర్శించాడు. తర్వాత, తనను తానే కొంతకాలం నుంచీ అడుగుతున్న ప్రశ్నకు సమాధానం చెబుతున్నట్లుగా- లారెంట్‌తో -

'కాని, నా భార్యను నువ్వెరిగే వుండాలిగా? మనతో వెర్నన్‌లో ఆడుకునే మా చిట్టిమరదలు నీకు గుర్తులేదూ ?' అన్నాడు.

లారెంట్ సూటిగా థెరెసావైపు చూస్తూ - 'నేను నీ భార్యను చూడగానే గుర్తుపట్టేను' అన్నాడు.

తనలోంచి దూసుకుపోయేట్లు, సూటిగావస్తున్న అతని దృష్టికి, థెరెసా ఎందువల్లనో బిడియపడింది. బలవంతాన ఒక చిరునవ్వు నవ్వి, లారెంట్‌తోనూ భర్తతోనూ ఒకటి రెండు మాటలు మాట్లాడి, తొందరతొందరగా మేనత్త దగ్గర కెళ్ళిపోయింది. ఆమె మనసు అంత బాగుండలేదు.

వాళ్ళు భోజనాల కూర్చున్నారు. చారు వడ్డించిందే తడవుగా కేమిలస్ తన మిత్రుని గురించి శ్రద్ధ తీసుకోవడం అవసరం అనుకున్నాడు.

'మీనాన్న ఎలా వున్నాడు?' అని అడిగాడు.

లారెంట్- 'ఎందుకూ, నాకు తెలీదు. మేం పోట్లాడుకున్నాం. మేం అయిదేళ్ళనుంచీ వుత్తరాలన్నా రాసుకోలేదు' అని చెప్పాడు.

అటువంటి అసహజప్రవర్తనకు ఆశ్చర్యపడినట్లు కేమిలస్ - 'ఏమిటీ? నిజమే నంటావా' అన్నాడు.

లారెంట్ నవ్వుతూ - 'అవును. ఆ ముసలాడికి సొంత వుద్దేశాలెన్నో వున్నాయ్......తనెప్పుడు ఇరుగు పొరుగువాళ్ళమీద దావాలువేస్తుంటాడు గదూ; - నన్ను కూడా లాయర్నుచేస్తే, నే నాయనదావాలన్నీ గెలిపిస్తాననే ఆశతో నన్ను కాలేజీకి పంపించాడు......అబ్బ! మా ముసలాడికి ప్రయోజనంలేని కోరికలే లేవనుకో. తన పొరపాట్ల నుంచికూడ లాభాలు సంపాదించాలనే ఆయనకోరిక' అని చెప్పాడు

కేమిలస్ మరింత ఆశ్చర్యపడి - 'నీ కేమో లాయరు అవా లన్నలేదన్నమాట?' అని ప్రశ్నించాడు.

మిత్రుడు మళ్ళీ నవ్వుతూ - 'అసలే శ్రేను. మానాన్న నాకు కేటాయించిన మొత్తం పాలుకు పన్నెండొందల ఫ్రాంకులు తీసికోవడంకోసం - రెండేళ్ళపాటు లాకోర్సు చదువుతున్నట్లే నటించాను చిత్రలేఖనం నేర్చే ఒక కాలేజి మిత్రునితో నివసించేవాణ్ణి గనక, నేనూ చిత్రలేఖనం ప్రారంభించా. అది నాకెంతో హుషారు నిచ్చేది. ఆపని కెన్నడూ విసుక్కలగదు - హుషారుగా వుంటుంది. మేం రోజంతా సిగరెట్లు తాగుతూ, హాస్యాలాడుతూండేవాళ్ళం...'

ఇలా చెబుతూంటే రేఖిన్ కుటుంబం కళ్ళు తెరుచుకు వింటున్నారు.

లారెంట్ ఇంకా చెబుతూనే వున్నాడు - 'దురదృష్ట వశాత్తూ, అది కొనసాగలేదు. నే నబద్ధాలు చెబుతున్నానని మానాన్నకు తెలిసిపోయింది హెచ్చరికన్నా లేకుండా ఒక నెల రావలసిన వంద ఫ్రాంకులూ ఆపేశాడు. తిరిగొచ్చి, తనతోపాటు పొలం దున్నమని వుత్తరం రాశాడు. అప్పుడు నేను మతచిత్రాలు గీయడానికి ప్రయత్నించాను - గిట్ట లేదు...... నేనిక యిలాగైతే ఆకలితో చావవలసివస్తుందని గ్రహించగానే; చిత్రలేఖనాన్ని గంగలో కలవమని, నౌకరీ కోసం గాలించాను......కొద్ది రోజుల్లోనే ముసలాడు చస్తాడు. నే నారోజుకోసమే యెదురుచూస్తున్నా. ఆతర్వాత వీసమెత్తుపని చెయ్యకుండా బతకొచ్చు' నన్నాడు.

లారెంట్ తొట్రుపడని కంఠంతో ఇదంతా చెప్పాడు. తనను చిత్రపటంలోలాగా చూపించే విలక్షణమైన కథనంత టినీ కొద్దిమాటల్లో చెప్పేశాడు. అంతరంగంలో - అతడు

సోమరి, తీవ్రమైన కోర్కెల ఆకలి గలవాడు; తాత్కాలి కంగాగాని, శాశ్వతంగాగాని లభించే ఆనందాలకోసం సులభ మార్గాలు తొక్కే మనిషి. బలిష్ఠమైన అతని మహాకాయం - ఎడతెగని సోమరితనంతో, తృప్తితో సుఖించాలని తప్ప - మరేం చెయ్యాలనీ కోరేది కాదు. అతడు కోరేదల్లా ఏమి టంటే - తాను లొంగకుండా, ఏ విధమైన ఆయాసమూ పడే అవసరంలేకుండా- సుష్టుగా తినాలి, బాగా నిద్రపోవాలి, వాంఛలన్నీ పూర్తిగా తీర్చుకోవాలి అని మాత్రమే.

న్యాయవాదవృత్తంటే అతనికి భయంవేసింది. వ్యవ సాయంపేరు తలచుకుంటేనే వళ్లు గగుర్పొడిచింది. అది సోమరిపోతులకు తగ్గ వృత్తి అనుకుని చిత్రలేఖనంలోకి దూ కాడు. కుంచె - తేలిగ్గా తిప్పగల పరికరం అనుకున్నాడు. చిత్రలేఖనంలో విజయంపొందడం సులుసూత్రం అని విశ్వ సించాడు. చిత్రకారుని జీవితంలో ఆనందాలను చౌకగా పొందవచ్చుననీ; రకరకాల స్త్రీలను పొందవచ్చుననీ; పట్టు పాన్పులమీద పవ్వళించవచ్చుననీ, పుక్కిలింతలుగా బాగా తాగవచ్చుననీ కలలుగన్నాడు. కాని, ఆ కల తండ్రి డబ్బు పంపినంతకాలమే నిలిచింది. కాని, ముప్ఫయ్యేళ్లు నిండిన ఆ యువకునికి, కనుచూపు మేరలో దారిద్ర్యం కనిపించేసరికి - వెనక్కితిరిగి ఆలోచించ నారంభించాడు. తనకు కష్టాలనుభ వించగల ధైర్యంలేదనీ; కళాపరంగావచ్చే మహాకీర్తికోసం ఒక్క రోజైనా తిండిలేకుండా వుండలేననీ గ్రహించాడు. అతను చెప్పినట్లుగానే - దానివల్ల తన విస్తృత వాంఛలు తీరవని తెలిసిననాడే చిత్రలేఖనాన్ని గంగలోకలవమన్నాడు.

అసలతని మొదటిచిత్రాలు మధ్యస్తరకంకంటేకూడా నాశివి. అతని రైతుకళ్ళకు ప్రకృతి వికృతంగా, మురికిగా కనిపించేది. మురికిగా, అస్తవ్యస్తంగా చిత్రించిన ఆ అసహ్యాకర చిత్రాలను విమర్శించేందుకు తగ్గమాటలుకూడా దొరకవు. ఏమైనప్పటికీ, తానొక చిత్రకారుడననే గర్వం అతని కేమీావున్నట్లు లేదు. ఎందువల్లనంటే, కుంచెను వదలవలసివచ్చినప్పుడతను పెద్దగా విచారించిందే లేదు. అతడు వదలిపెట్టడానికి విచారించినదల్లా ఒక్కటే - అది మిత్రుని చిత్రశాల. దాంట్లో తను నాలుగైదేళ్ళు కాముకేళితో గడిపిన పెద్దచిత్రశాల. అది తను గీసే చిత్రాలకు నమూనాలుగా నిలబడేందుకువచ్చే స్త్రీలు - తనకున్న డబ్బులకే అందుబాటులో వుండేవారు గనుక - వాళ్ళను వదలవలసివచ్చినందుకూ్కడా అతడు విచారించాడు. పశుసుఖాలమయమైన ఆలోకం - అతనికి తీవ్రశారీరకావసరాల్ని అలవాటుచేసింది. అయినప్పటికీ- గుమాస్తావుద్యోగంతో తృప్తిపొందడం నేర్చుకున్నాడు. ఆ వుద్యోగపు మాాధ్యానికి అనుగుణంగా తనను తా మార్చుకున్నాడు. తనకు అలసటకలిగించకుండా, తన మెదడును నిద్రబుచ్చుతున్న ఆఫీసు పనిమీాద అతనికి ప్రేమ యేర్పడింది. తనకు స్త్రీలపొందు లభించకపోవడం; పావలార్ధణా హోటళ్ళలోని తిండి తన పొట్టయొక్క తిండిపోతు ఆకలిని తీర్చలేకపోవడం - ఈరెండు విషయాలే అతనికి కోపం కలిగించేవి.

కేమిలస్, చిన్నకుర్రాడంత ఆశ్చర్యంతో అతనివంక చూస్తూ చెప్పిందంతా విన్నాడు. ఈరోగిష్టియువకుని శరీరం నీరసంగా వూగులాడుతూ - వాంఛతో జలదరించడాన్నే

ఎరుగదు. అందువల్ల అతడు- తన మిత్రుకు చెబుతున్న చిత్ర శాలాజీవితాన్ని గురించి పసిపిల్లవాడిలా కలలుగన్నాడు. వివస్త్రలై శరీరాన్ని ప్రదర్శించే స్త్రీలనుగురించి వూహించుకున్నాడు. లారెంట్‌ను ప్రశ్నించాడు.

'అలాగైతే,నీముందు గుడ్డలన్నీ తీసిపారేసి నుంచునే స్త్రీలుకూడా నీ కుండేవారన్నమాట ?'

లారెంట్ నవ్వుతూ 'అవును - అది మామూలే' నంటూ థెరెసావైపు చూచాడు. ఆమెముఖం తెల్లబోయింది.

కేమిలస్ పసిపిల్లాడిలా నవ్వుతూ తనధోరణి కొన సాగించాడు. "అదిచూస్తేగమ్మత్తుగా వుంటుందనుకుంటా... నేనైతే ఉక్కిరిబిక్కిరై పోతాను. మొట్టమొదటసారి నువ్వు ఝుమసుకునుంటావ్."

లారెంట్ ఒక విశాలహస్తాన్ని తెరచి, అరచేతిని దీర్ఘంగా పరిశీలించుకుంటున్నాడు. అతని వేళ్లు కొద్దిగా దురదపుట్టినయ్, బుగ్గలు కందినయ్. తనలో తాను మాట్లాడుకున్నట్లుగా- "మొట్టమొదటిసారి - అది నాకు సామాన్యంగానే కనిపించిందనుకుంటాను... అదిచాలా సంతోషకరం- చిత్రలేఖనం- కాని దానిదుంపతెగా-ఒక్కకాసీకూడా రాదు. ...నాకు నమూనాగా ఒకఎర్రజుత్తుగల సుందరాంగివుండేది. స్వచ్ఛమైనచర్మం, బిగువైన కండరాలు, సొష్టవమైన రొమ్ములు. పిరుదు లెంత విశాలమైన వంటే..."

ఇలా చెబుతూ, లారెంట్ తలెత్తి మౌనంగా, నిశ్చలంగా తనయెదుటకూర్చున్న థెరెసాను చూచాడు. ఆయువతి అతనివంక అత్యంతశ్రద్ధతో చూస్తున్నది. మసకనలుపుగా

వుండే ఆమెకళ్లు అగాధమైన గుంటల్లా కనిపించాయ్. సగం తెరచుకున్న పెదవులమధ్యగా ఆమెనోట్లోని గులాబీరంగు జ్యోతులు అతని కన్పించాయ్. ఆమె ఉద్వేగంతో లేచి, తన లోనే తాను మణగినట్లుగా కనిపించింది. అయినా ఆమె వింటూనే వుంది.

లారెంట్ కళ్లు థెరెసామీదినుంచి కేమిలస్ మీదికి మళ్ళాయి. మాజీ చిత్రకారుడు నవ్వు నణచివేసుకున్నాడు. అతడు తను చెబుతున్న వాక్యాన్ని, చేతులపై గలతో-కాముక మైన విశాలసూచనతో పూర్తిచేశాడు. దాన్ని ఆయువతి కళ్ళతో అనుసరించింది. చివరిపదార్థంవడ్డించి, మేడమ్ రేఖన్ ఎవరికో సరుకు లిచ్చేందుకు క్రింది కెళ్ళింది.

ఆ తర్వాత, బల్లమీదగుడ్డకూడా తీసివేసినపిదప; కొన్ని నిముషాలనుంచీ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్న లారెంట్ తటాలున కేమిలస్ వైపు తిరిగాడు.

"నేను నీ బొమ్మ నొకదాన్ని గియ్యాలి, తెలుసా" అన్నాడు.

ఈ వుద్దేశం మేడమ్ రేఖన్‌కూ, కుమారునికీకూడా సంతోషదాయకమయింది. థెరెసా మౌనంగా వుండిపోయింది.

లారెంట్ మళ్ళీ- "ఇంకా వేసంగివుందిగదా! మనం నాలుగింటికే ఆఫీసు వదుల్తాంగనుక నే నిక్కడికి కొచ్చి, ప్రతిసాయంకాలమూ రెండేసిగంటలచొప్పున నిన్ను నమూనాగా నిలబెట్టవచ్చు. బొమ్మ వారంరోజుల్లో అయిపోతుంది" అని చెప్పాడు.

కేమిలస్ సంతోషాతిరేకంచే సిగ్గుపడుడూ "బ్రహ్మాండంగా వుంటుంది. నువ్వుమాతోనే భోంచెయ్యొచ్చు. నేను జుట్టు గిరజాలు తిప్పించుకుంటాను. నా నలుపురంగు ఫ్రాక్ కోటు తొడుక్కుంటాను" అన్నాడు.

గడియారం ఎనిమిది కొట్టింది. గ్రివెట్, మైకాడ్‌లు వచ్చేశారు. కాస్సేపటికి ఆవిలియర్, సుజాన్‌లుకూడా వచ్చారు.

కేమిలస్ తనమిత్రుని అందరికీ పరిచయంచేశాడు. గ్రివెట్ కనుబొమలు ముడివేశాడు. అతని వుద్దేశంలో లారెంట్ జీతం మరీతొందరగా పెరిగిపోయింది గనుక - అతనికి లారెంట్‌మీద ద్వేషంపుట్టింది. అంతేగాక, ఈ కూటమికి మరొకసభ్యుణ్ణికలపడమంటే పెద్దవిషయమే. రేఖిన్‌ల అతిథులు - ఇంకొకొత్తవాణ్ణి కలుపుకోవడానికి అయిష్టం చూపకుండా వుండలేరు. (మందిఎక్కువయితే మజ్జిగ పల్చనవుతుందిగదా!)

కాని, లారెంట్ దీన్ని లెక్కచెయ్యలేదు. పరిస్థితిని చక్కగా అర్థంచేసుకుని - తను వెంటనే మిత్రుడుగా అంగీకరింపబడేందుకు తగినట్లుగా, వాళ్ళకు నచ్చేట్లుగా ప్రవర్తించేందుకు సాధ్యమైనంతా చేశాడు. అతడనేకకథలు చెప్పి, ఆ రాత్రి సమావేశంలో మనసారానవ్వించి - ఆఖరికి గ్రివెట్‌గార్నికూడా మిత్రుణ్ణిగా మార్చేసుకున్నాడు.

ఆ రాత్రి - థెరెసా క్రిందిషాపులోకి వెళ్ళాలనే ప్రయత్నమే చెయ్యలేదు. ఆమె మాట్లాడుతూ, పాచికలాడుతూ, లారెంట్‌కళ్ళల్లో తనచూపుపడకుండా తప్పించుకుంటూ

(అత డామె సంత(శద్ధగా చూడ్డం లేదుగనుక అదేమంత కష్టమైనపని కాదనుకోండి!) - పదకొండుగంటలదాకా తనకుర్చీలోనే కూర్చుండిపోయింది. ఆ యువకుని ఉల్లాసప్రకృతీ, నిండైన కంఠస్వరమూ, పకపకనవ్వులూ, అతని శరీరంనుంచి వెలువడే చురుకైన ఘాటువాసనలూ - ఆ యువతిని యిరుకునబెట్టినయ్; ఆమెనరాలు ఆక్రోశించేస్థితికి నెట్టినయ్.

6

ఆ రోజునుంచీ లారెంట్ ప్రతీరాత్రీ రేఖన్‌ల యింటికొచ్చేవాడు. అతడు పైన్‌పోర్ట్ పేటకు ఆవల, 'రూ - సేంట్ విక్టర్'లో, నెలకు పద్దెనిమిది ఫ్రాంకుల అద్దె యిచ్చి ఒక గదిలో వుంటున్నాడు. ఆ గది పైకప్పు మిద్దెలాగా మట్టి అడుసుతో వేయబడింది. ఆ పైకప్పులో ఒక చిన్న అద్దం కిటికీలాగా అమర్చబడింది. ఆ గదికి అదొక్కటే వెలుతురు వచ్చేమార్గం. ఆ గది పద్దెనిమిది చదరపు టడుగులుకూడా లేదు. లారెంట్, కేమిలన్‌ను కలుసుకోక ముందు - మంచి హోటలులో కాస్సేపు విశ్రమించేందుకు తగ్గ ధనంవుండేది గాదు. అందువల్ల ఒక చిన్న హోటలులో భోంచేసి; కాఫీ, బ్రాందీ కలిసిన పానీయం మూడు సేల ఖరీదు చేసేది తాగి, పొగపైపు కాలుస్తూ కాస్సేపు తిరిగేవాడు. తర్వాత మెల్లగా రూ-సేంట్ విక్టర్‌కు తిరిగివెళ్ళేవాడు. దోవలో రాతిరేవులవెంట షికారుగా తిరుగుతూ, వేడిగావున్నప్పుడు రాతిబల్లలమీద కాస్సేపు విశ్రమించి - గదికి జేరేవాడు.

పాంట్ - నూఫ్ దోవలోని ఆ షాపు - వెచ్చగా, ప్రశాంతంగా, స్నేహపూర్వకసంభాషణలు, మైత్రీమర్యాదలతో నిండివుండి - అతనికి ఆనందకరమైనవి శ్రాంతిస్థలంగా వుంది. బ్రాండీ కలిసిన కాఫీకి వెచ్చించే మూడు సేలూ మిగుల్చుకుని, ఇపుడు మేడమ్ రేఖన్ గారి 'టీ' ని సుచిచూస్తున్నాడు. అక్కడక్కడ పదిగంటల వేళవరకూ - మత్తుగా, తిన్నది జీర్ణించుకుంటూ, సొంతయింట్లో వున్నంత స్వేచ్ఛగా గడిపేవాడు. ఆ షాపును మూసివేస్తున్న కేమిలస్‌కు కాస్త సాయం జేసిన తర్వాతగాని ఆ షాపును వదిలేవాడు గాదు.

ఒకనాటి సాయంకాలం తన కుంచె, రంగులపెట్టె కూడా తెచ్చాడు. ఆ మర్నాడే తను కేమిలస్ చిత్రాన్ని గీయడం ప్రారంభించవలసివుంది. కేన్వాస్ గుడ్డ కొన్నారు. మిగతావన్నీ అతిజాగ్రత్తగా సిద్ధంచేసుకున్నారు. చివరికి ఆ యువదంపతులపడకగదిలోనే-అక్కడే వెలుతురు బాగా వున్నదన్నాడు - చిత్రకారుడు పని ప్రారంభించాడు.

తలను రేఖామాత్రంగా గీయడానికి అతనికి మూడు రోజులు పట్టింది. అతడు బొగ్గుముక్కను జాగ్రత్తగా పుచ్చుకుని, కేన్వాస్‌మీద చిన్న సన్నని గీతలు గీచాడు. అతని చిత్రం బిగుసుకుపోయినట్లుగా నిర్జీవంగా పూర్వకాలపు చిత్రకారుల పనిలా వుంది. చిత్రకళాభ్యాసంచేసే విద్యార్థి ఒక నగ్నసుందరిని నమూనాగా పెట్టుకుని గీస్తున్నట్లుగా- తొట్రుపడే చేతులతో, సరిగ్గాఖచ్చితమైనకొలతలతో కేమిలస్‌తలను గీచాడు. అందువల్ల అది వెక్కిరిస్తున్నంతవికృతంగా తయారయింది. నాలుగవనాడు పలకమీద రంగులచుక్కలు

పెట్టాడు. కుంచెకొనతో ఆ బొగ్గుగీతలమధ్య రంగులు వేయ సాగాడు. కేన్వాస్‌మీద బురదమరకలు వేసినట్లుగా అక్కడక్కడా రంగులు పూశాడు. పెన్సిల్‌తో గీస్తున్నట్లుగా దగ్గర దగ్గరగా చిన్నచిన్న మెలికెలు చుట్టాడు.

ప్రతీసారీ కొంతసేపు శ్రద్ధగా పనిలో వుండి, అది ముగించినతర్వాతమేడమ్ రేఖిన్, కేమిలస్‌లు ఎంతోఆనందం పురకవేసినట్లు సంతోషం వెలిబుచ్చేవారు లారెంట్ - వాళ్ళింకా వేచిచూడాలనీ, తర్వాతగాని చిత్రంలో పోలిక రాదనీ చెప్పేవాడు.

థెరెసా, ఈ చిత్రలేఖనం ప్రారంభ మైనప్పటినుంచీ-చిత్రిశాలగా మారిన యీ పడకగదిలోనే ఎప్పుడూ వుంటున్నది. మేనత్తను అమ్మకాలబల్లదగ్గర ఒంటరిగా వదిలి, ఏ చిన్నసాకు దొరికినా పైకి వెళ్ళి, లారెంట్ చిత్రలేఖనను చూస్తూ మైమరచేది.

ఎప్పుడూ గంభీరంగా, నిరుత్సాహంగా, పాలిపోయి నట్లుండే ఆమె ఇప్పుడు మరింతమౌనంగాకూర్చుని, లారెంట్ కుంచెలతో చేస్తున్న పనిని గమనిస్తూండేది. ఆ దృశ్యం ఆమెకు ప్రత్యేకంగా ఏ సంతోషాన్నీ యిచ్చేట్లు కనపడ లేదు. ఏదోశక్తి తన నక్కడకు ఈడ్చుకొచ్చినట్లుగా వచ్చి అక్కడే మేకుబిగింపబడినట్లుగా కూర్చునేది. ఒకోసారి లారెంట్ వెనక్కుతిరిగి, ఆమెమీద ఒక చిరునవ్వును విసిరి, చిత్రం ఆమె కెలా వున్నదీ చెప్పమనేవాడు. ఆమె సామాన్యంగా జవాబే యిచ్చేది కాదు. వళ్లు జలదరించేది. మళ్ళీ అవ్యక్తమైన ఆసక్తితో చూడ్డంలో నిమగ్నమయ్యేది.

ప్రతీరాత్రీ, రూ సేంట్ విక్టర్‌కు వెళ్లేటప్పుడు - లారెంటు తనలోతానే దీర్ఘంగా సంభాషించుకునేవాడు. తాను థెరెసాకు ప్రియుడు కావచ్చునా, కారాదా అని చర్చించుకునేవాడు.

అతడు తనమనసుతో - "ఆ యువతి, నేను తలుచుకుంటే, నా వుంపుడుగత్తె అయిపోతుంది. ఆవిడ ఎప్పుడూ నా వెన్నంటి వుండి, నన్ను చూస్తూ, నాగురించి అంచనాలు వేసుకుంటూ, నా యోగ్యతను తూకంవేస్తూ వుంటున్నది... ఆమె వణుకుతుంది, విచిత్రంగా చూస్తుంది మాట్లాడక్కుండానే కామాన్ని వెలిబుచ్చుతుంది... ఆమె కొక ప్రియుడు అవసరం అనేదాంట్లో సందేహంలేదు. ఆమె కళ్లు చూస్తేనే ఆ సంగతి చెప్పొచ్చు. ...నిజంగానే, కేమిలస్ వట్టి బలహీనపు రకం..." అని అనుకునేవాడు.

ఆ పాలిపోయి, చివికిపోయిన మిత్రుని గుర్తుకు తెచ్చుకుని లారెంట్ నిశ్శబ్దంగా నవ్వుకునేవాడు. మళ్ళీ "ఆ షాపులో ఆమెకు చచ్చేంత విసుగ్గా వుంది. ... నేను ఇంకెక్కడికీ వెళ్లే అవకాశంలేక అక్కడికి వెళుతున్నాను అవకాశమే వుంటే నే నస లా గొందెలోనే కనిపించను! అది తేమగా, మసగ్గా వుంటుంది. అస లక్కడుంటే ఏ ఆడదైనా చావక తప్పదంటాను! ... ఆమెకు నామీద మనసయింది. అది నాకు నిస్సందేహంగా తెలుసు - అలాంటప్పుడు - మరో మగవాడికి బదులు - నేనే అయితే నేం!" అనుకునేవాడు.

అత డాగి - తన శక్తియుక్తులను గురించి ఉత్సాహంగా ఆలోచించుకుంటూ - ప్రవహిస్తున్న సీనేనదిని నిర్ల

త్స్యంగా చూచాడు. 'అవును - ఎందుకు కూడదు? నా కవకాశం చిక్కగానే ఆమెను ముద్దుపెట్టుకుంటాను. ...ఆమె వెంటనే నా కౌగిలిలోకి వచ్చేస్తుందని పందెం వేస్తాను' అనుకున్నాడు.

మళ్ళీ నడువసాగాడు. ఇప్పుడతనిలో నమ్మకం సడలింది. 'ఏముందీ - ఆమె చాలా కురూపి. బారుముక్కూ, పెద్దనోరూనూ. అదీగాక - నేనామెను ఏమాత్రమూ ప్రేమించడంలేదు. బహుశా నేను అలాచేస్తే అనవసరంగా ఇబ్బందుల్లో పడిపోతానేమో కూడా. కాస్త ఆలోచించడం మంచిది' అనుకున్నాడు.

ఎంతో దూరాలోచనచేయగల లారెంట్ - ఈ విషయాలను తనలోతనే వారంరోజులు చర్చించుకున్నాడు. తనకు థెరెసాతో సంబంధంకలిస్తే ఏర్పడగల కష్టనష్టాలన్నింటినీ అంచనాలు వేసుకున్నాడు. తానలా చేసినందువల్ల తనకు పూర్తిగా లాభం చేకూరుతుందని తేలిన తర్వాతనే - ఎలాంటి సాహసమైనా చేయదలచుకున్నాడు.

అతనిదృష్టికి థెరెసా కురూపిగా వున్నమాట నిజం. అతడామెను ప్రేమించలేదు కూడాను. కాని, ఆమెను పొందడానికి తనకేం ఖర్చుకాదుగదా! తాను పావలా, అర్ధా యిచ్చికొనుక్కున్న స్త్రీలు ఆమెకంటే అందగత్తెలూకాదు, ప్రేమపాత్రులూగాదు. డబ్బు ఖర్చుతగ్గించుకోవాలనే దృష్టిమాత్రమే అతన్ని - మిత్రునిభార్యను సంగ్రహించమని ప్రోత్సహించింది. అంతేగాక - అతడు తన ఆకలి తీర్చుకుని చాలాకాలమయింది. డబ్బులేనందున - కోర్కెలను ఉప

వాసం వుంచాడు. వాటిని కొంచెం తృప్తిపరచేందుకు గల ఏ అవకాశాన్నీ జారవిడువదలచుకోలేదు. ఆ విషయంలో పూర్తిగా ఆలోచించినమీదట - అసలలాంటి సంబంధంవల్ల ఏ దుష్ఫలితాలూ కలగబోవని అనుకున్నాడు. థెరెసా తన స్వప్రయోజనంకోసం ఆ సంబంధాన్ని కప్పిపుచ్చుతుంది. తన కిష్టంలేనప్పుడామెను తేలిగ్గా వదిలివేయగలదు! ఒకవేళ కేమిలస్ ఈ సంబంధాన్ని కనిపెట్టి, కోపం ప్రదర్శించినట్లయితే - వాడేదన్నా అసహ్యంగా ప్రవర్తిస్తే- ఒక్కదెబ్బకు పడగొట్టవచ్చును. ఏ వైపునుంచి చూచినా - లారెంట్‌కు అది సులభమైన, ఆకర్షణీయమైన యేర్పాటుగానే కనిపించింది.

చిత్రం చాలావరకూ పూర్తయినట్లే. కాని. ఆ అవకాశం రాలేదు. థెరెసా ఎప్పుడూ నీరసంగా, బెరుకుబెరుకుగా అక్కడే వుంటూంది. కేమిలస్ ఆ గదిని వదలిపెట్టడమే లేదు. తానతన్ని గంటసేపైనా అవతలికి పంపలేకపోతున్నందుకు లారెంట్‌కెంతో విసుగ్గావుంది. ఆఖరికొకనాడు - మర్నాటికే చిత్రం పూర్తిచేస్తానని చెప్పాడు. మేడమ్ రేఖిన్ ఆ చిత్రకారుని పని పూర్తయినందుకు అభినందనపు విందు చేసుకుందామని ప్రకటించింది.

మర్నాడు, లారెంట్ కేన్వాస్‌మీద కుంచెతో చివరి సర్దుబాట్లుచేశాడు. కేమిలస్ పోలికలున్న ఆ చిత్రాన్ని ఆ కుటుంబమంతా జేరి పొగడుతున్నారు. ఆ చిత్రం వాస్తవానికి - మసగ బూడిదరంగుతో, ఎర్రనిమచ్చలతో అసహ్యంగా వుంది.- లారెంట్ - జిగేలుమని మెరిసేరంగుల్ని

కూడా నుపగ్గా, బురదలాగా చెయ్యకుండా వుపయోగించ లేకపోయాడు. తానెంత ప్రయత్నించినప్పటికీ, నమూనా కంటే ముఖాన్ని మరింత పాలిపోయినట్లు చేశాడు. కేమిలస్ ముఖం నీటిలో మునిగి చచ్చిపోయినవాని ముఖంవలె ఆకుపచ్చవర్ణంగా వుంది. ఆ మొరటు చిత్రంలో ముఖభంగిమలన్ని వక్రించి అసలు రూపంకంటే ఎక్కువ వికార్యంగా తయారయింది. కాని, కేమిలస్ ఆ చిత్రానికెంతో ఆనందించాడు తను చిత్రంలో ఒక ప్రత్యేక విశిష్టత వున్నట్లు కనిపిస్తున్నా నన్నాడు.

తన చిత్రాన్ని పూర్తిగా పొగడుతున్న తర్వాత - తాను రెండు సీసాల షాంపేన్ సారాయం తెస్తానని చెప్పి బైటికి వెళ్ళాడు. మేడమ్ రేఖిన్ మళ్ళీ షాపులోకి వెళ్ళిపోయింది. చిత్రకారుడు ఒక్కడే థెరెసాతో మిగిలిపోయాడు

ఆ యువతి నిలచినచోటనే వుండిపోయి, శూన్యంలోకి చూస్తున్నది. ఆమె జలదరిస్తూ నిరీక్షిస్తున్నట్లున్నది. లారెంట్ తటపటాయించాడు. తను రచించిన చిత్రంవైపు చూచాడు కొంచెం అటూ ఇటూ కదిలాడు. వ్యవధి లేదు, కేమిలస్ ఏ క్షణాన్నైనా తిరిగిరావచ్చు. తనకు మళ్ళీ ఇలాంటి అవకాశం ఎన్నటికీ లభించకపోవచ్చు. లారెంట్ గిరుక్కున తిరిగి థెరెసా ముఖంలో ముఖంపెట్టి చూచాడు. కొన్ని క్షణాలసేపు ఒకరినొకరు చూచుకున్నారు.

తర్వాత - ఒక్క అదటున - లారెంట్ వంగి, ఆ యువతిని తనవక్షానికి అదుముకున్నాడు. ఆమె తల వెనక్కు వాలింది. అతని పెదవులు ఆమె పెదవుల్ని కొరికి

వేస్తున్నాయ్. ఆమె ఒకక్షణంసేపు దెబ్బతిన్న పులిలాగా పెనగులాడింది. మళ్ళీ తటాలున ప్రయత్నం మానుకుని నేల మీాదికి జారిపడుకున్నది. తర్వాత వారిమధ్య ఒక్కమాట కూడా జరగలేదు. ఆ చెయిదం - మౌనంగా, పశుతుల్యంగా జరిగిపోయింది.



మొదటినుంచీకూడా ఆ ప్రేమికులు తమకలయిక ఆవశ్యకమనీ, విధిలిఖితమనీ, పూర్తిగా సహజమనీ అనుకున్నారు. ఇతరులులేకుండా మొట్టమొదటిసారిగా వాళ్ళిద్దరేవున్నప్పుడు, పరస్పరంచిరపరిచయంవున్నట్లుగా మాట్లాడుకున్నారు; తమ కెన్నో సంవత్సరాలనుంచీ సంబంధంవున్నట్లుగా- ఏ బెరుకూ, ఏ సిగ్గూ లేకుండా - ఒకరినొకరు ముద్దుపెట్టుకున్నారు. వాళ్లకు ఈకొత్తబాంధవ్యం - లవలేశం సిగ్గుగాని, అణుమాత్రపు తడబాటుగాని లేకుండా - హాయిగా వుంది.

తా మెలా కలుసుకోవలసిందీ నిర్ణయించుకున్నారు. థెరెసా బైటికి వెళ్ళలేదుగనుక - లారెంటే ఇంట్లోకి రావాలని నిశ్చయించుకున్నారు. ఆయవతి తా నాలోచించిన పథకాన్ని అతనికి స్పష్టంగా, ధైర్యస్వరంతో చెప్పింది. తనూ భర్తా పడుకునే గదిలోనే - తా మిద్దరూ కలుసుకోవాలి. ప్రియుడు-ఆగొందెలోనుంచి సరాసరివరండాలోకివచ్చేదోవను

పైకి రావాలి. థెరెసా అతనికోసం అటు మెట్లమీద తలుపు తీసివుంచుతుంది. ఆసమయంలో కేమిలస్ ఆఫీసులో వుంటాడు. మేడమ్‌రేఖన్ క్రింద షాపులో వుంటుంటి. అ దెంతో సాహసంతో కూడినపనిగనుక అది సఫలంకావడంతథ్యం.

లొరెంట్ వప్పుకున్నాడు. అతడు ఎంతోదూరాలో చనగలవాడైనప్పటికీ - మహాబలిష్ఠుని కుండే నిర్భయంతో పాటు, ఒకరకమైన మూర్ఖధైర్యంకూడాగలవాడు. తనవుంపుడుగత్తె శాంతంగా, మనఃపూర్వకమైన వాంఛతో చెబుతున్న విధం - అంతధైర్యంగా అందించబడుతున్న కామోద్రేకాన్ని అనుభవించుమని వాదించింది. ఏదోసాకుకల్పించిచెప్పి, తన శాఖ ముఖ్యోద్యోగివద్ద రెండుగంటలు శెలవుతీసుకుని, పాంట్ - నూఫ్ దోవవద్దకు చకాచకా వెళ్ళాడు.

ఆ గొందెలో ప్రవేశించగానే అతనిలో కామజ్వాలలు రగిలినట్లయింది. నకిలీనగలమ్మే స్త్రీ వరండాద్వారాని కెదురుగా గొందెకవతలివేపున కూర్చుని వుంది. ఆమె వ్యాపారంలో నిమగ్నమయ్యేవరకూ - ఒకబాలిక వచ్చి ఏవుంగరమో లేక రాగి లోలకులో బేరమాడేవరకూ - అతను ఎదురు చూడవలసివచ్చింది. ఆ అవకాశంరాగానే, చట్టున వరండాలో దూరి, ఇరుకైన చీకటిమెట్లమీదుగా, తేమతో జిడ్డుగావున్న గోడలను రాసుకుంటూ పైకెక్కాడు. ఆ రాతి మెట్లమీద అతని అడుగులు చప్పుడు చేస్తున్నయ్, ప్రతీ ధ్వనికి అతనివక్షంలో ఒక వేడిపోటు పొడుస్తున్నది. తలుపు తెరుచుకుంది. రాత్రివేళ తొడుక్కునే జాకెటూ, చిన్ని కోటూ ధరించిన థెరెసా - తెల్లని కాంతి మీద పటంకట్టి

బడినట్లుగా కళ్లు మిరుమిట్లుగొలిపేట్టు గడపమీదనిలచి కని పించింది. ఆమె జుట్టును గట్టిగా వెనక్కు దువ్వి ముడి వేసు కుంది. అతను ప్రవేశించగానే తలుపు మూసేసి, అతని మెడకు వ్రేలాడింది. ఆమె తెల్లని లినెన్‌దుస్తులూ, అప్పుడే స్నానంచేసిన శరీరమూ మధురమైన వాసనలు వెదజల్లు తున్నాయి.

లారెంట్ ఎంతో ఆశ్చర్యపడ్డాడు. ఇప్పు డతనికి తన వుంపుడుకత్తె చాలా అందంగా కనిపించింది. ఈ స్త్రీని తా నింతకుముం దెన్నడూ చూడలే దనిపించింది. అనువుగా వంపులు తిరిగే బలిష్ఠశరీరపు థెరెసా, తలను వెనక్కువాల్చి అతన్ని గట్టిగా కౌగలించుకుంది. ఆమె ముఖంమీద జ్వర కాంతులూ, కామోద్రేకపుచిరునవ్వులూ పరుగెత్తాయ్. అది ప్రేమలో మునిగివున్న స్త్రీముఖం. అదొకరకమైన రూప పరివర్తన చెందింది. అది మోటుగానూ, మృదువుగానూ కూడా కనిపించింది. తడిసినపెదవులూ, మెరిసే కళ్ళతో ఆ ముఖం కాంతులీనుతున్నది. బిగిసిన శరీరంతో వూగుతున్న ఆ యువతి ఒక విచిత్రమైన అందంతో సుందరంగా వుంది. అది పరవశత్వం వంటి సౌందర్యం. ఆ సమయంలో మీ రా మెను చూచినట్లయితే - హఠాత్తుగా శరీరంలోంచి ప్రసరిం చిన కాంతితో ఆమెముఖం తేజరిల్లిందనీ, ఆమె శరీరంలో నుంచి జ్వాలలు పైకి నాట్యంచేస్తున్నా యనీ అనేవాళ్లే. ఆమెలో మండిపోతున్న రక్తమూ, బిగుతుగావున్న నరాలూ సృష్టిస్తున్న వెచ్చనిగాలి - హృదయాల్లోకి చొచ్చుకు పోయే ఘాటైన వాసనగల వాతావరణం.

మొట్టమొదటి ముద్దుతోనే ఆమె ఒక వేశ్యవంటిదని రుజువు చేసుకుంది. కోరికలు తీరని ఆమె శరీరం - జ్ఞానేంద్రియానందంకోసం, గాఢంగా లోబడిపోయింది. కలలోంచి లేచినట్లుగా, కామోద్రేకానికే జన్మించినట్లుగా మేలుకుంది. ఆమె కేమిలస్ యొక్క అనారోగ్య హస్తాలనుంచి, లారెంట్ బలిష్ఠహస్తాల్లోకి మారింది. ఆ బలిష్ఠ పురుషుని కౌగిలి, ఆమెను వెంటనే విహ్వలపరచి- అంతవరకూ ఆమె కోర్కెల నన్నింటినీ బంధించిన నిద్రలోంచి మేల్కొలిపింది. తీవ్రాతితీవ్రమైన సున్నితహృదయినిగా వున్న ఆమె సహజ వాంఛలన్నీ నమ్మలేనంత ఆవేశముమ్మరంతో కట్టలు తెంచుకుని ప్రవహించాయ్. ఆమె నరాల్లో మండుతున్న తల్లి రక్తం - ఆఫ్రికన్ రక్తం - ప్రవహించ నారంభించింది; దాదాపు కన్యగావున్న ఆమె చిరుశరీరంలో వేగంగా కలగుండుపడసాగింది. పరిపూర్ణమైన నిర్లజ్జతో తన శరీరాన్ని ప్రదర్శించింది. తనను తా నర్పించుకుంది. ఆమెను నఖశిఖ పర్యంతమూ జలదరింపులు కుదిపివేశాయ్.

లారెంట్ ఎన్నడూ అలాంటి స్త్రీని ఎరుగడు. అతడాశ్చర్యపోయాడు, బిత్తరపోయాడు. మామూలుగా అతన్ని వేశ్యలెవరూ అంత తీవ్రాప్యాయతతో స్వీకరించలేదు. అతడు నిర్జీవంగా, నిర్లక్ష్యంగా వుండే ముద్దులకూ - బలహీన కృత్రిమ ప్రేమలకూ అలవాటుపడిపోయాడు. థెరెస్సానిట్టూర్పులూ, శరీరపుసడలింపులూ అతన్ని దాదాపు భయపెట్టాయ్. అదే సమయంలో అవి అతని శారీరక కౌతుకాన్ని మరింత పెంపొందించినయ్. అతడు యువతిని

వదలిపెట్టగానే - త్రాగుబోతులాగా తూలుతూ వెళ్ళి పోయాడు.

మర్నాడు, వెనుకాముందూచూచి దూరాలోచన చేయగల ప్రశాంతిని కోలుకున్నపుడు తనను వెచ్చగాకాల్చిన ముద్దులిచ్చే ఆ వృంపుడుగత్తె దగ్గరకు మళ్లీ వెళ్ళాలా వద్దా అని ఆలోచించాడు. మొదట్లో ఏమైనాసరే వెళ్ళరా దని దృఢంగా నిశ్చయించుకున్నాడు. తర్వాత క్రమంగా నిశ్చయం సడలసాగింది అతడు థెరెసాను మరచిపో ప్రయ త్నించాడు. నగ్నంగా వున్నప్పటి ఆమె రూపాన్నీ, తీయని తీవ్రప్రణయకలాపాలనూ తలుచుకోగూడ దనుకున్నాడు. అయినా ఆమె తన కళ్ళఎదుట, తొలగించలేనివిధంగా నిలచి చేతులు చాస్తున్నట్లే వుంది. ఆమె రూపకల్పన అతనిలో కలిగించిన శారీరకబాధను భరించలేకపోయాడు.

లొంగిపోయాడు. మరోసారికలుసుకునేందుకు యేర్పా టుచేసుకున్నాడు. మళ్ళీ పాంట్ - నూఫ్ దోవకు వెళ్ళాడు.

ఆ రోజునుంచీ థెరెసా అతనిజీవితంలో ఒకభాగమై పోయింది. అతడామె సింకా పూర్తిగా అంగీకరించలేదు. కాని, ఆమె అతన్ని పూర్తిగా ఆక్రమించేసింది. అతడు కంటలతరబడి భయపడేవాడు.కొన్ని క్షణాలు జాగ్రత్తగా సర్దు కోవాలనుకునేవాడు. మొత్తంమీద ఈ సంబంధం అతన్ని అయిష్టంగా కుదిపివేసింది. కాని అతని భయాలూ, బెరుకు తనం అతని వాంఛలకు లొంగిపోయాయ్.

థెరెసా కిలాంటి సంకోచాలేమీ లేవు. ఆమె, తన కామంతోలిన చోటికి సూటిగా వెళుతూ; నిర్లక్ష్యంగా తనను

తా నర్పించుకుంటున్నది. పరిస్థితులవల్ల అణచబడిన ఈ స్త్రీ తుదకు తన నిజనైజాన్ని పొందుతూ - తన వాంఛల న్నింటినీ బహిర్గతంచేసి, తన ఆత్మను తృప్తిపరచుకుం టూంది.

ఒక్కోసారి ఆమె లారెంట్ మెడచుట్టూ చేతులు వేసి; ఆతనివక్షంమీద పడుకుని, ఇంకా వగర్చుతున్న కంఠం తోనే - 'అబ్బా! నే నెంత బాధపడ్డానో నీకు తెలిస్తే! నేను రోగిష్టిగదిలోవుండే వెచ్చని తేమగాలిలో పెంచ బడ్డాను. కేమిలస్ పక్కమీదే పడుకునేదాన్ని. అతని శరీరా న్నుంచి వచ్చే రోగపువాసనకు డోకుపుట్టి - అతనికి సాధ్య మైనంత ఎడంగా జరిగేదాన్ని. అతనికి ఎదటివాళ్ళసుఖం గిట్టని పట్టుదల ఎక్కువ. తనతోపాటు నేనుకూడా భాగం పం చుకుంటేనేగాని ఏమందూ తాగేవాడుగాదు. మా మేనత్తను తృప్తిపరచేందుకు అన్నిరకాలమందులూ తాగవలసివచ్చేది. వాటితో నే నెందుకు చచ్చిపోలేదో నాకే ఆశ్చర్యంగా వుం టుంది... వాళ్లు నన్ను - యీ అభాగ్యురాల్ని బికారిని చేసేశారు. నాకున్న సర్వస్వాన్నీ దోచుకున్నారు. నేను నిన్ను ప్రేమిస్తున్నంత యిదిగా నువ్వు నన్ను ప్రేమించలేవు' అని చెప్పేది.

ఏడ్చేది. లారెంటును ముద్దుపెట్టుకునేది. మరింత ఆవే శంతో చెప్పేది: 'వాళ్ళకు కీడు కలగాలని నే నాశించను. వాళ్లు నన్ను పేదరికాన్నుంచి రక్షించారు. పెంచి పెద్దదాన్ని చేశారు... కాని, వాళ్ళు నన్ను కరుణించడంకంటే, నా ఖర్మకు నన్నొదిలేస్తే సంతోషించేదాన్ని. నాకు విశ్రాంతి

నిచ్చేస్థలాలమీదా, గాలిమీదా కోరిక వేగుతూంటుంది. చిన్నపిల్లగా వున్నప్పుడుకూడా—నేను చెప్పుల్లేని కాళ్ళతో మట్టిగొట్టుకుంటూ, విశాలమైన వీథుల్లో ఆడుకుంటూ, అడవిమనుష్యుల్లాగా బతుకుతూ, ఇచ్ఛవచ్చినట్లు తిరుగుతున్నట్లుగా కలలుగనేదాన్ని. నాతల్లి ఆఫ్రికాలోని ఒక అడవిజాతి నాయకుని కూతురని విన్నాను. నేను తరచుగా ఆమెను తలుచుకునేదాన్ని. నారక్తమూ, నా వూహలూ ఆమెవేనని నాకు తెలుసు. నేనామెను వదలిపెట్టవలసిరాకుంటే బాగుండేదనుకునేదాన్ని. ఆమె నన్ను వీపుమీదఎక్కించుకుని ఎడారులన్నీ తిప్పేదిగదా అనుకునేదాన్ని... అబ్బా! ఎలాంటి బాల్యదశ! కేమిలస్ చీకుతూమూలుగుతూవుండే ఆగదిలో నేను గడిపిన దీర్ఘదినాలను తలుచుకుంటే— నా కిప్పటికీ అసహ్యం పుడుతుంది. నెగడుముందు వంగి కూర్చుని, అతనికోసం కాగుతున్నమూలికా కషాయాల్ని అదేపనిగాచూస్తుంటే నాఅవయవాలన్నీ కట్టెలైపోయేవి. నేను కదిలేందుకూడావీల్లేను. ఏమాత్రం సద్దుచేసినా మామేనత్త తిట్టిపోసేది... ఆ తర్వాత, నది ఒడ్డునగల చిన్నియింట్లో వున్నప్పుడు, కొంతసుఖంగా వుండేది. కాని, అప్పటికే నేను అణగగొట్టబడ్డాను. సరిగ్గా నడవలేకపోయేదాన్ని. పరిగెత్తితే పడిపోయేదాన్ని. తర్వాత నన్నీ అసహ్యకరమైన షాపులో జీవసమాధిచేసేశారు.”

థెరెసా భారంగావూపిరిపీల్చుకుంది. తనప్రియునిచుట్టుగలచేతుల్ని మరింత బిగించింది. ఆమె ఉన్నకసినంతా వెళ్ళగక్కుతోంది. మృదువైన పలుచని ముక్కుపుటాలు ఉబికినయ్. మళ్ళీ చెప్పసాగింది.

"వాళ్ళు నన్నెంత క్రూరంగా తయారుచేశారో చెబితే-నువ్వు నమ్మలేవు. నన్నొక నటనగత్తెగా, అసత్యవాదినిగా మార్చేశారు... వాళ్ళు తమమధ్యతరగతిభేషజంతో నా ఊపిరి తిరక్కుండా చేసేశారు. నాశరీరంలో ఇంకారక్తం ఎలా మిగిలిందో నాకర్థంకాదు... నేనుఎపుడూ నేలచూపులేచూచే దాన్ని. వాళ్ళలాగానే వెర్రిమూర్ఖముఖం పెట్టేదాన్ని, వాళ్ళలాగే నిర్జీవంగాబ్రతుకు నీడ్చేదాన్ని. నువ్వు నన్ను మొదట్లో చూచినపుడు-పిచ్చివాలకంగా కనిపించానుకదూ? నేను మందకొడిగా, అణగారిపోయి నిర్జీవంగావుండేదాన్ని. నా కింకదేని మీదాఆశ మిగల్లేను. ఏదో ఒకరోజున సీనేనదిలోదూకి చనిపోదామని వూహించుకున్నాను... కాని, నేను లొంగిపోకపూర్వం ఎలాటితాపపుర్రాత్రులు గడిపేదాన్ని! అక్కడ వెర్నన్‌లో, ఆఈదురుగాలిగదిలో-నాయేడుపు వినపడకుండా దిండును నోటకరచుకునేదాన్ని, నన్నునే కొట్టుకునేదాన్ని. నా పిరికితనానికి తిట్టిపోసుకునేదాన్ని. నాలోనిరక్తం ఉడుకెత్తిపోతుంటే - శరీరాన్ని చీల్చేసుకోబుద్ధయ్యేది. రెండుసార్లు - పారిపోదామని ముక్కుకుతిన్నగా, సరాసరి సూర్యునివేపు వెళ్ళిపోదామని బయలుదేరాను. కాని, ధైర్యం చాలలేదు. వాళ్లు తమజిగిలేనికరుణతో, డోకుపుట్టించేవాత్సల్యంతో నన్నొకపెంపుడుజంతువుగా మార్చేశారు. అప్పుడిక అబద్ధాలు చెప్పాను; అంతులేని అనృతాలుపలికాను. నే నా పరిధిని పగులగొట్టేయాలనీ, కొరికెయ్యాలనీ కలలుగంటూ-మెత్తగా, మౌనంగా అందులోనే వుండిపోయాను"

ఆయువతి తన తడిపెదవుల్ని లారెంట్ కంఠంమీద అదుముతూ కాస్సేపు ఆగింది. కొంతసేపు మౌనంగా వుండి మళ్ళీ చెప్పింది.

"కేమిలస్‌నుపెళ్ళాడేందుకు నే నెందు కంగీకరించానో నాకే తెలియదు. ఒకరకమైన తిరస్కారయుతనిర్లక్ష్యంతో వున్నందువల్ల -నే నడ్డుచెప్పలేను. అత డలా పసిపిల్లవాడిలా వుంటే, నాలో జాలిగలిగేది. నే నతనితో ఆడుకునేటప్పుడు - అతని శరీరాన్ని పట్టుకుంటే - నా వ్రేళ్ళు రేవడిమట్టిలో కూరుకుపోతున్నట్లుండేది. నామేనత్త నాకతన్ని యిచ్చింది. గనుక, ఆతనికోసం నే నే యిబ్బందీ పడవలసిన అవసరం వుండదనే ధీమాతో - అతన్ని స్వీకరించాను.... ఇక నాకు నా భర్తలో కనిపించే దేమిటి? నే నారేళ్ళవయస్సులోనే కలిసిపడుకున్న రోగిష్ఠి చిన్నపిల్లడిలాగానే కనిపించేవాడు. అత డిప్పటికీ చిన్నప్పటంత బలహీనంగా, ప్రతిదానికీ ఫిర్యాదుచేసే జబ్బుమనిషిగానే వున్నాడు. నా కొకప్పుడు డోకుపుట్టించిన ఆ రోగవాసనలు ఇప్పటికీ అతనిశరీరాన్ని వదల్లేదు... నే నిదంతా ఎందుకు చెబుతున్నానంటే - నువ్వే అసూయాపడకుండా వుండేందుకే... ఆ వాసనకు నా గొంతులో ఒకరకమైన వికారంపుట్టేది. నే నతనితో తాగిన మందులన్నీ గుర్తుకొచ్చి ముఖం అవతలికి తిప్పుకు పడుకునేదాన్ని - గాత్రులు భయంకర వ్యథతో గడిపేదాన్ని ... కాని, నువ్వు... నువ్వు."

థెరేసా మాట్లాడుతూనే లేచి కూచుంది తన చేతు లతో లారెంట్ బలిష్ఠ బాహువుల్ని పట్టుకుని - అతని విశాల భుజస్కంధాలనూ, పెద్దమెడనూ చూస్తూ—

'నువ్వు! నే నిన్నన్ను ప్రేమిస్తున్నాను. కేమిలస్ నిన్ను షాపులోకి తీసుకొచ్చినా్నడే నిన్ను ప్రేమించాను...... నన్ను పూర్తిగా, ఒకేసారిగా నీకు అర్పించుకున్నందుకు నీవు బహుశా నన్ను హీనంగా యెంచవచ్చు...అదెలా సంభవించిందో నాకు తెలియనిమాట నిజం. నేను గర్విష్ఠిని. నా కోపం ఎక్కువ. నువ్వు మొట్టమొదటగా నన్నుముద్దు పెట్టుకుని, ఇదే గదిలో, నన్ను క్రిందికి పడద్రోసిననాడు - నే న్నిన్ను కొట్టేద్దా మనుకున్నాను...నేను ని న్నెందుకు ప్రేమించానో తెలియదు; అసలు నువ్వంటే ద్వేషమే ఎక్కు వగా వుండేది నిన్నుచూస్తేనే కోపం వచ్చేది, బాధ కలి కేది. ను వ్విక్క డున్నంతసేపూ - నా నరాలు తెగేంతగా సాగేవి. నా బుర్ర ఖాళీ అయిపోయేది. నా కంతటా అపాయమే కన్పించేది. అబ్బ! నే నెంత బా ధపడ్డాను! పైగా నే నా బాధకోసం ప్రాకులాడేదాన్ని. నీ రాకకోసం ఎదురు చూచేదాన్ని. నీవు విడిచే వూపిరిలో నడవాలనీ, నీ బట్టలకు నా దుస్తులు రాచుకోవాలనీ కాంక్షి స్తూ - నీ కుర్చీచుట్టూ తిరిగేదాన్ని. అలా నేవెళుతూంటే- నీ రక్తం వేడితరంగాలను పైకి ప్రసరిస్తున్నట్లు అనిపించేది. నీ చుట్టూవున్న ఆ జ్వలించే మేఘమే - నాలో ఎంత వ్యతి రేక భావం వున్నప్పటికీ - నన్ను నీవైపు లాక్కుని, నీతో అట్టిపెట్టేసింది... నువ్విక్కడ బొమ్మలు చిత్రిస్తున్నప్పటి సం

గతులు గుర్తున్నాయా ? బ్రహ్మాండ వాతవంటి శక్తి ఏదో నన్నెప్పుడూ నీవైపుకు తీసుకొచ్చేది. నీ చుట్టూవున్న వాతావరణాన్ని నేను చెప్పలేని ఆనందంతో పీల్చేదాన్ని. నేను ముద్దుల కోసం పాకులాడుతున్నట్లు కనిపించేదాన్నని నాకు తెలుసు. నా బానిసత్వానికి నాకు సిగ్గుగానే వుండేది. నువ్వు తాకితేనే, నేను పడిపోతానేమో ననిపించేది. కాని, నా బలహీనతకు లొంగిపోయాను. నన్ను నీ కౌగిలిలోకి తీసుకునేందు కెప్పుడు దయతో అంగీకరిస్తావా అని ఎదురుచూస్తూ చలిచలిగా వణికిపోయేదాన్ని ...'

అప్పుడు థెరెసా వణుకుతూ, సగర్వంగా, కసితీరినట్లుగా మాట్లాడాల్సింది. ఆమె మత్తెక్కినట్లుగా లారెంట్‌ను రొమ్ముల కదుముకుంది. ఖాళీగా, మంచుగడ్డలావుండే ఆ గదిలో - మంటల్లా ప్రజ్వలించే కామకేళి కొనసాగింది. ఆ యిరువురూ ఆ కేళిని రాక్షసంగా జరుపుకోవడంవల్ల - అది వికృతం.

వారు కలుసుకున్నప్పుడల్లా నిస్సంకోచపరవశత్వం పెరుగజొచ్చింది. ఆ యువతి సాహసమూ, నిర్లక్ష్యమూ ప్రదర్శించడంలో మైమరచే ఆనందాన్ని పొందుతున్నట్లు కనిపించింది. ఆమెకే భయమూ, ఏసంకోచమూ లేదు. ఆమె ఒకరకమైన సంపూర్ణనిష్కాపట్యంతో వ్యభిచారంలోకి దిగిపోయింది. అందుకై అపాయాన్నికూడా లక్ష్యంచెయ్యడంలేదు. అలాసాహసించడంలో ఒకరకమైనదుర్గర్వాన్నికూడా పొందుతున్నది. తనప్రియుడు వచ్చినప్పుడు ఆమె తీసుకుంటున్న జాగ్రత్త ఒక్కటే. మేనత్తతో తాను పై అంతస్తుకు వెళ్ళి

విశ్రాంతితీసుకుంటానని చెప్పేది. కాని, అతనక్కడ వున్నంత సేపూ అటూయిటూ తిరిగేది ఎన్నో మాట్లాడేది. స్వేచ్ఛగా బిగ్గరగా మాట్లాడేది. సద్దుచెయ్యకుండా వుండామనే ఆలోచనే వుండేదికాదు. మొదట్లో ఒకోసారి లారెంట్ భయపడేవాడు.

థెరెసాతో రహస్యస్వరంతో "ఆంభగవంతుడా! అంత గోలచేయకు. మేడమ్ రేఖిన్ పైకొస్తుందేమో" ననేవాడు.

ఆమె నవ్వేస్తూ—"ఛ ఛ! నువ్వూరికే భయపడతావ్ ...ఆమె తన అన్నకాలబల్ల వెనుకే శిలేసుకుపోయిందనుకో. ఆమె యిక్కడికి రెండు కెక్కివస్తుందనుకుంటున్నావ్! ఆమె పాపు నెవరన్నా దోచుకుపోతారనేభయంఎక్కువ... ఒక వేళ వస్తే పైకి రానియ్ - మనకేం? నువ్వుదాక్కోవచ్చు...అవి డంటే నాకేంభయంలేదు. నేన్నిన్ను ప్రేమిస్తున్నాను"అని జవాబుచెప్పేది.

అలాంటి ప్రసన్యాసాలు లారెంట్‌కు ధైర్యం కలిగించేవి గావు. అతని రైతాంగప్రకృతిలోని దూరాలోచనా గుణాన్ని కామం నిద్రపుచ్చలేకపోయింది. కాని, త్వరలోనే అలవాటనేది - కేమిలన్ సొంతగదిలోనే, మేడమ్‌రేఖిన్ సమీపంలోనే పట్టపగలే జరుగుతున్న ఈ కలయికలదుడుకు తనాన్ని అతడు అంతగా భయపడకుండా- అమోదించేట్లు చేసింది. ఆ వుంపుడుగత్తె అతనితో- ధైర్యంగా ఎదుర్కొనే వాళ్ళని అపాయం ఏమీ చెయ్యలేదని పదేపదే చెప్పేది. ఆమె చెప్పిందే వాస్తవమయిందికూడాను. వాళ్ళకోసం ఎవరూకూడా ఆ గదిలో వెదకరుగనుక-ఆ ప్రేమికులకంటకంటె రహస్యప్రదేశం దొరకడం దుర్లభం. వాళ్ళాగదిలో నమ్మ

లేనంత నిర్లక్ష్యంగా తమ ప్రణాయాన్ని తృప్తిపరచుకునే వారు.

ఏమైనప్పటికీ, ఒకరోజున, తన మేనగోడలు జబ్బు పడిందేమోనని భయపడుతూ మేడమ్ రేఖన్ పైకి రానే వచ్చింది. ఆ యువతి మూడుగంటల్నుంచీ పై అంతస్తులో నేవుండిపోయింది. ఆమె తన సాహసాన్ని ఎంతదూరం పోని చ్చిందంటే - పడకగది గోంచి, భోజనాల గదిలోకిగల తలుపుగొళ్ళెమన్నా వేసుకోలేదు.

కొయ్యమెట్లమీద ఆ ముసలావిడ భారంగా ఎక్కి వస్తున్న అడుగులచప్పుడు వినిపించగానే, లారెంట్ భయపడి పోయి - తన వెస్ట్‌కోటూ, టోపీలకోసం హడావుడిగా వెదుకోక్కసాగాడు. అతనిముఖంమీది భయోత్పాతానికి థెరెసా నవ్వసాగింది. ఆమె అతని చేతిని దొరకపుచ్చుకుని, మంచం కాళ్ళకట్టవేపున ఓమూలకు పడవేసి, ప్రశాంతస్వరంతో— "అక్కడేవుండు...కదలకు" అని చెప్పింది.

చిందరవందరగా పడివున్న పురుష వస్తులన్నీ అతని మీద కప్పింది. ఆ గుట్టమీద - తాను విడిచిన తెల్లగౌనును పరిచింది. ఆమె ఇదంతా, ఏమాత్రం గాభరా పడకుండా - చకచకా, చక్కగాచేసేసింది. తర్వాత జుత్తు విరబోసుకుని, అర్ధనగ్నశరీరంతో, అప్పటికి వెచ్చగా వొణుకుతూ - మంచంమీద పడుకుంది.

మేడమ్ రేఖన్ మెల్లగా తలుపుతీసి, సాధ్యమైనంత శబ్దంగా నడుస్తూ మంచం దగ్గరకొచ్చింది. ఆ యువతి

నిద్రోతున్నట్లు నటించింది. ఆ తెల్లగౌనుకింద వున్న లారెంట్‌కు చెమటలు కారుతున్నయ్.

మేడమ్‌రేఖిన్ ఆదుర్దాగా 'థెరెసా! జ్వరంగావుందా, అమ్మా?' అని అడిగింది.

థెరెసా కళ్లు తెరిచింది. ఆవులించింది. ఒత్తిగిలింది. తనకు విపరీతంగా తలనొప్పి వచ్చిందని సమాధానమిచ్చింది. తనను నిద్రపోనిమ్మన్ని మేనత్తను బ్రతిమాలింది. ఆ ముసలావిడ వచ్చినప్పటిలాగానే, నిశ్శబ్దంగా వెళ్ళిపోయింది.

మౌనంగా నవ్వుతూ ఆ ప్రేమికులిద్దరూ కామోద్రేకంతో గట్టిగా ముద్దు పెట్టుకున్నారు.

థెరెసా పందెం గెలిచినట్లుగా - 'చూచావా! మనం ఇక్కడేమీ భయపడనక్కర్లేదు... వాళ్ళంతా గుడ్డివాళ్ళు. వాళ్ళకు ప్రేమల్లేవు' అంది.

మరొకరోజున, ఆ యువతి కొక చోద్యమైన వూహ కలిగింది. ఒక్కోసారి ఆమె పిచ్చెక్కినట్లుగా, సంధించినట్లుగా ప్రవర్తించేది.

వాళ్ళ గండుబిల్లి ఫ్రెంకోయిస్ - సరిగ్గా గదిమధ్యను చదికిలబడి కూర్చునివుంది. అది తన గుండ్రని కళ్ళతో ఆ ప్రేమికులను నిశితంగా, నిశ్చలంగా చూస్తున్నది. అది కన్నార్పకుండా, ఒకరకమైన పైశాచికానందంలో మునిగిపోయి, శ్రద్ధగా వాళ్ళను పరిశీలిస్తున్నట్లు కనిపించింది.

థెరెసా 'అరరె - ఫ్రెంకోయిస్ వంక చూడు. అదంతా అర్థంచేసుకున్నట్లే వుంది. ఈ రాత్రికి కేమిలస్‌తో అంతా చెప్పేసేట్లుంది... ఎప్పుడో ఒకనాడు అది పాపు

లోనే మాట్లాడం ప్రారంభించిందంటే – భలేగమ్మత్తుగా వుంటుందికదూ? దానికి మనల్నిగురించి భలేకథలు తెలుసు నులే...' అంది.

ఫ్రేంకోయిస్ మాట్లాడగలదనే వూహ ఆ యువతిని విచిత్రంగా సంతోషపెట్టింది. లారెంట్ ఆ పిల్లి పచ్చని విశాలనేత్రాలను చూచేసరికి - అతని వళ్లు ఝల్లుమన్న ట్లయింది.

థరెసా ఇంకా చెబుతూనే వుంది. "ఈ పిల్లి ఏం చేస్తుందో తెలుసా! అది లేచి నిలువుగా నుంచుంటుంది. ఒక పంజాతో నన్నూ, రెండో పంజాతో నిన్నూ చూపిస్తూ 'ఈ పెద్దమనిషీ, ఈ అమ్మగారూ పడగ్గదిలో చాలా ఘట్టిగా ఒకర్నొకరు ముద్దుపెట్టుకొంటారు. వీళ్ళు నన్నుగురించి ఏమీ ఆలోచించరు. కాని, ఈ నేరపూర్వక ప్రణయ కలాపంమీద నాకు చాలా అసహ్యంపుడుతూంది. కనుక, నేను వాళ్ళిద్దర్నీ ఖైదుచెయ్యమని కోరుతున్నాను. అప్పుడు గాని నేను హాయిగా కునుకుదీసే వీలు కలగదు'- అంటుంది.

థరెసా చిన్నిపిల్లలా నటిస్తూ, హాస్యంగా చెప్పింది. ఆమె పిల్లిని అనుకరిస్తూ - వేళ్ళను పిల్లిగోళ్ళలా జాపింది. భుజాలు మెలికెలు తిరిగేట్లుగా జార్చింది. ఫ్రేంకోయిస్ రాతిబొమ్మలా నిశ్చలంగా ఆమెవంకే చూస్తున్నది. దాని కళ్లు మాత్రమే సజీవంగా కనిపిస్తున్నాయ్. దానినోటికి రెండుమూలలా రెండు గుంటలు ఏర్పడి - దానిముఖం పగలబడి నవ్వుతున్నట్లున్నది.

లారెంట్ నరనరాలూ గడ్డ కట్టుకుపోయినట్లని పించాయ్. అతడు లేచి, ఆపిల్లిని గదిబైటికి తోలివేశాడు. అతనికి నిజంగా భయంవేసింది. అతని వుంపుడుగత్తె అతన్ని ఇంకా పూర్తిగా వశపరచుకోలేదు ఆ యువతి మొట్ట మొదటగా ముద్దు పెట్టుకున్నప్పుడు తనలో వెదిలిన బెరుకు దనం - ఇప్పటికీ తన అంతరాత్మలో ఎక్కడో వున్నట్లే వున్నది.

8

సాయంకాలపు వేళల్లో షాపులో వున్నప్పుడు లారెంట్‌కు చాలా ఆనందంగా వుండేది. మామూలుగా కేమిలస్‌తో కలసి ఆఫీసునుంచి అక్కడికి వచ్చేసేవాడు. మేడమ్ రేఖన్ అతన్ని మాతృభావంతో ప్రేమించసాగింది. అతడు స్వల్పంగాతింటూ, ఏమిద్దెగదిలోనో వుంటూ చాలాయిబ్బంది పడుతున్నాడని జాలిపడింది అతనితో, భోజనాలబల్ల మీద తన కొరకు స్థానం ఎప్పుడూ కేటాయించబడి వుంటుం దని ఒకేసారిగా చెప్పేసింది. ముసలిస్త్రీలకు తమజన్మస్థలం నుండి వచ్చి, పాతకాలపుజ్ఞాపకాలన్నీ గుర్తుకుతెచ్చేవాళ్ళ మీద అభిమానం ఎక్కువగా వుంటుంది. మాటలు చెప్ప డంలో మేటియైన ఈ యువకుడంటే ఆవిడ కెంతో ప్రేమ గలిగింది.

ఈ అతిథిమర్యాదను ఆ యువకుడు పూర్తిగా వుప యోగించుకున్నాడు. ఆఫీసునుంచి ఇంటికి వెళ్ళేముందు అతను కేమిలస్‌తో కలిసి రాతిరేవులవెంట కాస్సేపు విహరిం చేవాడు. ఈ సాన్నిహిత్యం వాళ్ళకిద్దరికీ ప్రయోజనంగానే

వుండేది. తాపీగానడుస్తూ పిచ్చాపాటీ మాట్లాడుకుంటూంటే విసుగు తగ్గిపోయేది. తర్వాత మేడమ్ రేఖన్ వంటకాల్ని రుచిచూద్దామని నిశ్చయించుకునేవాళ్ళు. లారెంట్ ఆషాపు తన సొంతమే నన్నట్లుగా తనే తలుపు తెరిచేవాడు. తనయిష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ పొగత్రాగుతూ, వుమ్మేలూస్తూ - కుర్చీలు సర్దేవాడు.

థెరెసాకూడా అక్కడుండడంవల్ల అతనికేమీ బెరుగ్గా వుండేదిగాదు. ఆ యువతిపట్ల మైత్రీభావపు నిస్సంకోచంతో ప్రవర్తించేవాడు. ఆమెతో హాస్యాలాడేవాడు, రుచిలేని పొగడ్తలు వల్లించేవాడు- అయినా ముఖంలోని ఒక్కరేఖకూడా మారేదిగాదు. దానికి కేమిలస్ నవ్వేవాడు. తన భార్య ఎప్పుడూ - 'ఆ, ఊఁ, అవును, కాదు' అనే ఏకపదాలతోనే మిత్రునికి జవాబిస్తున్నందువల్ల, వాళ్ళిద్దరూ పరస్పరం ఏవగించుకుంటున్నారేమో ననుకున్నాడు. తనవుద్దేశ ప్రకారం ఆమె లారెంట్ పట్ల అయిష్టంగా ప్రవర్తిస్తున్నందుకు థెరెసాను ఒకరోజున మందలించాడుకూడా.

లారెంట్ ఇదివరకనుకున్న జోస్యం సరిగ్గా ఫలించింది. అతడు ఆ భార్యకు ప్రియుడూ, ఆ భర్తకు మిత్రుడూ, ఆ తల్లికి గారాబుబిడ్డడూ అయ్యాడు. అతడంతవరకెన్నడూ తన ఆకలితృష్ణలన్నీ ఇప్పటంత పూర్తిగా తీర్చుకోలేదు. రేఖన్ కుటుంబం తన కిస్తున్న అనంత ఆనందాలతో యథేచ్ఛగా పెంపొందుతున్నాడు. అంతేగాక. ఆ కుటుంబంలో తనకు లభించిన స్థానం అతనికి చాలా సహజంగాకనిపించింది. అతడు కేమిలస్‌తో అతిపరిచయంగా - కోపంగాని, పశ్చా

త్త్రాపంగాని లేకుండా మాట్లాడేవాడు. తన దూరాలోచన మీదా, తననిగ్రహాశక్తిమీదా అతనికెంత నమ్మకమంటే- తన చేష్టలనూ, మాటలనూకూడా జాగ్రత్తగా వాడేవాడు గాదు. తనకు తా ననుభవిస్తున్న ఆత్మగర్వం - అతన్ని ఏ తప్పులూ చేయకుండా రక్షిస్తున్నది. షాపులో వున్నంత సేపూ - తన వుంపుడుగత్తె, ఇతర మామూలు స్త్రీలలో ఒకత్తెగా వుండేది. తా నామెను ముద్దుపెట్టుకో రాదు, తన దృష్టికి ఆమె లేనట్లే లెఖ్ఖ. వాళ్ళందరియెదుటా ఆమెనతడు ముద్దుపెట్టుకోవడంలేదంటే - అలాజరిగినతర్వాత తిరిగి తా నక్కడికి వచ్చే అవకాశం వుండదనే భయమే కారణం. ఆ శిక్షే అత న్నలా చేయకుండా ఆపింది. లేకపోతే- కేమిలస్‌కు కలిగే విచారాన్నిగాని, అతని తల్లికి కలిగే దుఃఖాన్నిగాని - అత డీషణ్మాత్రమూ లెఖ్ఖచేసేవాడుగాదు. తను సంబంధం వెల్లడైతే ఎలాంటి ఘోరపరిణామాలు సంఘటిల్లుతాయో ననే భయమే లే దతనికి. తనపరిస్థితిలో ఎవరైనా, ఏ ఆకలి గొన్న పేదవాడేనా ఎలా ప్రవర్తించేవాడో తనూ అలాగే ప్రవర్తిస్తున్నానని అతను విశ్వసించాడు. అందువల్లనే అతని కంత మనోనిబ్బరం, అంత నిశ్చలసాహసం, అంతశ్లాఘింపదగిన సంతోషదృక్పథం.

థెరెసా అతనికంటె ఎక్కువ మనోద్రేకంతో, ఎక్కువ ఆవేశంతో వుంటూకూడా తనపాత్రను నటించక తప్పలేదు. ఆమె ఆ పాత్రను సస్పష్టంగా నటించింది. తన పెంపకం వల్ల తాను పొందినసహజ జిత్తుల కృత్రిమాభినయశక్తులకే ఈ విషయంలో కృతజ్ఞత చెప్పుకోవాలి. దాదాపు పదిహేను

సంవత్సరాలపాటు ఆమె తనకోర్కెలను నిర్దాక్షిణ్యంగా అణచుకుంటూ, మందకొడిగా న్రమంగా కనిపించేందుకే తన మనోశక్తినంతటినీ ప్రయోగిస్తూ గడిపింది. అందువల్ల తన ముఖం కరడుగట్టుకుపోయినట్లుగా నిర్జీవభంగిమను పెట్టడం ఆమె కంత కష్టం కాలేదు. లారెంట్ వచ్చేసరికి ఆమె గంభీరంగా, నిస్సంతోషంగా, పెద్దముక్కుతో, సన్నని పెదవులతో కనిపించేది. ఆమె కురూపిగా, ముక్కోపిగా, చేరరానిదిగా కనిపించేది. అయినప్పటికీ ఆమె తననటనను శృతిమించనిచ్చేది గాదు. కరకుదనం ఎక్కువపాలైతే అందరి దృష్టి ఆకర్షిస్తుందని – ఆమె తనపాత్రను ఖచ్చితంగా తగినంత వరకే నటించేది. ఆమె తనకు సంబంధించినంతవరకూ– కేమిలస్, మేడమ్‌రేఖిన్‌లను మోసగించగలిగినందు కొక రకమైన వికృతానందాన్ని పొందేది. ఆమె లారెంట్‌లాగా బాధ్యతను గుర్తించకుండా, కోరికలుతీరాయనే నీచసంతృప్తిలో మునిగిపోయేరకం కాదు. ఆమెకు తను చేస్తున్నది తప్పని తెలుసు. ఒకోసారి ఆమె చివాలున బల్లదగ్గరనుంచి లేచి, లారెంట్‌ను మూతిమీద ముద్దుపెట్టుకోవాలనీ; ఆవిధంగా తా నొక మూర్ఖురాల్ని కాదనీ, తనకొకప్రియు డున్నాడనీ భర్తకూ మేనత్తకూ రుజూచెయ్యా లనుకునేదికూడాను.

ఒకోసారి సంతోషపు వెచ్చని తరంగాలతో ఆమె మెదడు నిండిపోయేది. అలాంటప్పుడు, ఆమె ఎంత గొప్ప నటియైనప్పటికీ – పాటలు పాడకుండా వుండలేకపోయేది. అయితే, తనప్రియు డక్కడ లేకపోతేనే; తన రహస్యం తన వల్లనే బట్టబయలు కాదనేనమ్మకం కలిగితేనే అలా పాడేది.

తన మేనగోడ లెప్పుడూ గంభీరంగా వుంటుందని నెపపెట్టే మేనత్త - ఆమెలో హఠాత్తుగా కలిగే యీ ఉత్సాహోత్రేకాల కెంతో మురిసిపోయేది. ఆయువతి పూలకుండీలు కొని తమ పడకగది కిటికీలో అలంకరించింది. తర్వాత గది గోడలకు కొత్తకాగితా లంటింపించింది. ఒక తివాసీ, తెరలూ, నల్లకర్రసామగ్రి కూడా అమర్చింది ఈ భోగాలన్నీ లారెంట్ కోసమే.

ప్రకృతీ, పరిస్థితులూకూడా ఈ స్త్రీని ఈ పురుషుని కొరకే సృష్టించినట్టూ, ఇద్దర్నీ పరస్పరం అభిముఖంగా నడిపించినట్లూ వుంది. బిగిగా, కపటంగావుండే ఆ స్త్రీకీ; పశువులా జీవించే ఆ తీవ్రవాంఛల పురుషునికీ మధ్య ఒక శక్తివంతమైన బంధనం ఏర్పడి, ఆ యిద్దర్నీ ఏకం చేసింది. వారు ఒకరినొకరు పూరించుకున్నారు, ఒకరినొకరు రక్షించుకున్నారు రాత్రి భోజనసమయంలో, లాంతరు మసగవెలుగులో, ఎదురెదురుగా కూర్చున్న వారి ముఖాల్లో - (మొద్దుగా, నవ్వుతూవుండే లారెంట్ ముఖం - నిశ్చలంగా, చొరరానివిధంగా వుండే థెరెసా ముఖభంగిమా) - వారి కలయికలోని శక్తి కళ్ళకు కట్టినట్లవుతుంది.

ఆ రాత్రులు ప్రశాంతంగా, ఆనందంగా వుండేవి. ఆ నిశ్శబ్దం, పారదర్శకమైన చీకట్లలోనుంచి స్నేహవాక్యాలు వెలువడేవి. రేఖిన్ కుటుంబంలోని ముగ్గురూ,లారెంటూ మేజా బల్లచుట్టూ దగ్గరదగ్గరగాకూచునేవారు. చివరిపదార్థంతినడం కూడా అయ్యాక-గతకాలపుజ్ఞాపకాలనుగురించీ, భవిష్యదాశలనుగురించీ, నాటి వేయినొక్క-స్వల్పవిశేషాలను గురించీ

మాట్లాడుకునేవారు. అహంభావతృప్తితో వున్న తనను చేతనైనంత ఎక్కువగా కేమిలస్ లారెంటును ప్రేమించాడు. లారెంట్ దానికి తగ్గంత ప్రేమను ప్రతిఫలంగా యిచ్చుకున్నాడు. వాళ్ళమధ్య ప్రేమయుతమైన వాక్యాలూ, వాత్సల్యభరితమైన చేష్టలూ, గౌరవనీయమైన చూపులూ నడిచేవి. మేడమ్ రేఖిన్ తన ప్రశాంత ముఖంతో - తన బిడ్డలచుట్టూ - వాళ్ళు పీల్చేగాలిలో - శాంతిని వెదజల్లుతూండేది. మీరు చూస్తే - అదొక చిర కాల మిత్రులకూటమియనీ, ఒకరి హృదయాలొకరికి తెలుసుననీ, పరస్పరమైత్రితో ఎంతసులభంగానైనా ప్రవర్తించగలుగుతున్నారనీ అనుకునేవారే!

థెరెసా వాళ్ళవలెనే ప్రశాంతంగా, నిశ్చలంగావుండి మూసపోసినట్లుండే వాళ్ళ ఆనందాల్నీ, వాళ్ళు నవ్వుతూవుండే విశ్రాంతినీ గమనిస్తూండేది. అప్పుడామె హృదయంలో క్రూరమైన నవ్వు జనించేది. ఆమె ముఖం సంశ్లిష్టంగా గడ్డకట్టుకుపోయినట్లున్నప్పటికీ- ఆమెవ్యక్తిత్వమంతా వాళ్ళను వెక్కిరిస్తూండేది. తన రహస్యాలకు మురిసిపోతూ - తనకు తాను - కొద్దిగంటలక్రితం తాను ప్రక్కగదిలో అర్ధనగ్నంగా, జుట్టు జారవిడచి. లారెంట్ ఛాతీమీద పడుకుని వున్నానని చెప్పుకునేది. పశుతుల్యకామోద్రేకంతో గడపిన సాయంకాలపు ప్రతీవివరాన్నీ గుర్తుతెచ్చుకునేది. తన మనసులో వాటిని వూహించుకుంటూ, జ్వలించే ఆ దృశ్యాన్ని- తన కళ్ళముందున్న నిర్జీవదృశ్యంతో పోల్చుకునేది. ఆహా! ఈ మంచివాళ్ళని తనెంత మోసగిస్తున్నదీ! విజయవంతమైన

నిర్లజ్జతో అలా మోసగిస్తున్నందుకు తనెంత ఆనందిస్తున్నదీ! పైగా అక్కడే-రెండంగల అవతల - పల్చని అడ్డుచెక్కల కవతలే-తానొక పురుషుని లోనికి తీసుకెళ్ళింది. అక్కడే తను వ్యభిచారపు నిర్దాక్షిణ్యానందాల్లో మునిగితేలింది. ఇప్పుడు తన ప్రియుడు-తన కపరిచయు డయ్యాడు-తనభర్తకు మిత్రుడయ్యాడు. అతడుతమమధ్యకుమూర్ఖంగా వచ్చిన అడ్డు పుల్లఅయ్యాడు. గనుక-తానతన్ని గురించిశ్రద్ధచూపించరాదు. ఈ పాపిష్టి వినోదనాటకం, ఈ జీవిత దంద్వాత్వాలు పగటి వేళటి కాళ్ళే ముద్దులకూ రాత్రివేళటి నటనానిర్లజ్యాలకూ మధ్యగల పోలికలు - ఆ యువతిరక్తంలో కొత్త ఆకళ్ళను రేకెత్తించినయ్.

ఏ అదృష్టవశానో మేడమ్‌రేఖిన్, కేమిలస్ లిద్దరూ క్రిందికి వెళ్ళినప్పుడు - థెరెసా చివాలునలేచి, తనపెదవుల్ని ప్రియునిపెదవులపై నిశ్శబ్దంగా రాక్షసబలంతో అదిమేది. మళ్ళీ కర్రమెట్లపై అడుగులుపడి కిరుకిరుమనేవరకూ - వొగరుస్తూ, ఊపిరి బిగపట్టుకుంటూ అలాగే వుండిపోయేది. ఆ సద్దు వినగానే, తటాలున సర్దుకుని, మళ్ళీ మామూలుగా కోపిష్ఠిముఖభంగిమతో కూర్చునేది. లారెంట్ ఏమీ జరగనట్లుగా - తానంతకుముందు కేమిలస్ జరుపుతూ ఆపిన సంభాషణను మళ్ళీ అందుకునేవాడు. చిమ్మచీకట్లు ఆకాశం లో కళ్ళు మూసుకుపోయేంతకాంతితో వేగంగా ప్రవహించే మెరుపులాగా - ఆ ముద్దుల కామోద్రేకంకూడా అంతలో ప్రజ్వరిల్లి అంతలో అదృశ్యమయ్యేది.

గురువారాలలో రాత్రులు మరికొంత ఉల్లాసంగా ఉండేవి. ఈ సందర్భాలు లారెంట్ కెంతో విసుగ్గావున్నప్పటికీ, ఈ సమావేశాల్లో ఒక్కటీ తప్పిపోకుండా హాజరు కావడం తన భాధ్యతగా ఎంచుకున్నాడు ముందు జాగ్రత కోసం - కేమిలస్‌మిత్రులందరికీ తను తెలియాలనీ, అందరి ప్రేమనూ పొందాలనీ ప్రయత్నించాడు. అందు ముసలి మైకాడ్, గ్రివెట్‌ల అసందర్భసంభాషణలన్నీ వినవలసి వచ్చేది. మైకాడ్ ఎప్పుడూ హత్యలూ, దొంగల్నిగురించి ఒకేరకమైన కథలు చెబుతుండేవాడు. గ్రివెట్ ఎప్పుడూ తన ఆఫీసును గురించీ, తన యజమానులగురించీ, తన క్రింది వుద్యోగులగురించీ చర్చలు జరిపేవాడు. అంతకంటే ఆలివియర్, సుజాన్‌ల మూర్ఖత్వమే కాస్త విసుగు తక్కువగా వుంటుందని - లారెంట్ వాళ్ళ ఆశ్రయంజొచ్చేవాడు. ఏం చేసినప్పటికీ - అత డెప్పుడూ తొందరగా పాచికలు తెమ్మని హడావుడి చేసేవాడు.

అలాంటి గురువారపు రాత్రులందే - థెరెసా, తమ కలయికకు ఒకరోజునూ, సమయాన్నీ నిర్ణయించి చెప్పేది. అతిథులు శెలవు తీసుకుని వెళ్లేప్పు డేర్పడే సందడిలో - మేడమ్‌రేఖిన్, కేమిలస్‌లు అతిథుల్ని గడపబైటిదాకా సాగనంపివచ్చేందుకు క్రిందికివెళ్ళినప్పుడు - ఆ యువతి లారెంట్ దగ్గరకు వెళ్ళి, అతనిచెతిని అదుముతూ, చెవిలో గుసగుసలాడేది. ఒకోసారి, ఎవరూ తమవైపు చూడకుండా వున్నప్పుడు - ఒక రకమైన ధైర్యంతో ప్రియుని ముద్దు పెట్టుకునేదికూడాను.

అదిరిపాట్లూ, తృప్తులూ కలిసిన యిలాంటి జీవితం ఎనిమిది నెలలపాటు సాగింది. ఆ ప్రేమికులు పరిపూర్ణా నందాన్ని పొందుతున్నారు. థెరెసా కింకా విసుగనేది లేదు. ఆమె కింకో కోరికా లేదు. లారెంట్ గొంతుకంటా తిని, గారాంగా పెరుగుతూ, మరింత వళ్లుచేశాడు. ఈ విచిత్ర వినోదజీవితం అంతమైపోతుందేమోనని తప్ప అతని కింకే భయమూ లేదు.

9

ఒకనాటి మధ్యాహ్నం లారెంట్, థెరెసాను కలుసు కోవడంకోసం నాడావుడిగా ఆఫీసునుంచి బయలుదేరు తూండగా - ఆఫీసు ముఖ్యాధికారి పిలిచి, ఇకముందు తానలా ఆఫీసుటైములో రెండు మూడు గంటలు శెలవు దీసుకునేందుకు వీలుండదని చెప్పాడు. తానిలా అనేకసార్లు చేసినందువల్ల, మరొకసారి ఇలా జరిగితే తనను ఉద్యోగం నుంచి తీసివేయడానికి కంపెనీ నిశ్చయించిందని కూడా చెప్పాడు.

లారెంట్ ఆ సాయంకాలమంతా కుర్చీకే అతుక్కు పోయి, నిరాశలో మునిగిపోయాడు. తాను బ్రతుకుకోసం ఎంతో ఒకంత సంపాదించుకోక తప్పదుగనుక - వుద్యోగం పోగొట్టుకోరాదు. ఆ రాత్రి థెరెసా కోపముఖం అతన్నెంతో హింసపెట్టింది. తనవాగ్దానాన్ని ఎందువల్ల భగ్నం చెయ్యా

వలసివచ్చిందో తన వుంపుడుగత్తెకు వివరించడానికే విధానం పాలుపోలేదు. కేమిలస్ షాపును మూసివేస్తుండగా, తను చరచరా థెరెసాదగ్గరకు వెళ్ళి, రహస్యంగా–

'మనం ఇక రహస్యంగా కలుసుకోలేము. మా ముఖ్యాధికారి ఇంక నన్ను వదల నన్నాడు' అని చెప్పాడు.

ఇంతలో కేమిలస్ అక్కడి కొచ్చేశాడు. అందువల్ల తన క్లుప్తవాక్యాలతో విహ్వాలమైపోయిన థెరెసాను అలాగే వదిలి – లారెంట్ వెళ్ళిపోక తప్పలేదు. థెరెసా నిర్విణ్ణురాలై పోయింది. తన ఆనందానికే అడ్డంకి ఏర్పడుతుందని ఆమె నమ్మలేకపోయింది. తా మికముందు కలుసుకోవడానికి అనేక విచిత్రమైన యెత్తులు ఆలోచిస్తూ గాత్రంతా నిద్రలేకుండా గడిపింది. ఆతరువాతి గురువారంనాడు లారెంట్‌తో మాట్లాడేందుకు ఒక్క నిమిషంకంటే ఎక్కువ అవకాశం దొరకలేదు. తాము అన్నీ మాట్లాడుకుని ఒకనిర్ణయానికి వచ్చేందుకుగాను తగిన సమావేశస్థలంకూడా కనిపించనందున వాళ్ళ ఆతురత మరీ ఎక్కువయింది. ఆ యువతి అతన్ని ఫలానా రోజున, ఇన్నిగంటలకు అక్కడికే రమ్మని ఘట్టిగా చెప్పింది. కాని ప్రియుడు మళ్ళీ వాగ్దానభంగం చేశాడు. అప్పటినుంచీ ఆమె కిక ఒకేనిశ్చయం ఏర్పడింది – ఎలాగైనాసరే, ఏమైనాసరే అతన్ని కలుసుకోవా లనుకుంది.

లారెంట్, థెరెసాను కలుసుకునే అవకాశం లేకుండా రెండువారాలు దొర్లిపోయాయ్. ఇప్పుడు తన కామె అవసరం ఎంతగావున్నదో గుర్తించాడు. ఆమె యిచ్చిన శారీరకానందాల అలవాటు లిప్పు డతనిలో నూతనతీవ్రవాంఛల్ని

రేకెత్తించుతున్నవి. ఇంక అతనికి తన వుంపుడుగత్తె విష యంలో ఎలాంటి బెరుకుతనమూ లేదు. ఆకలిగొన్న జంతు వంత పట్టుదలగా ఆమె కౌగిలింతల్ని వాంఛిస్తున్నాడు. అతని రక్తంలోని కామతృష్ణ నరనరానా మసిలిపోతున్నది. ఇప్పుడు తన వుంపుడుగత్తె తనకు దూరంకావడంచేత ఆ తృష్ణ అంతా గుడ్డిగా విరుచుకుపడుతున్నది. ఆత డామె నంత వెర్రిగా ప్రేమిస్తున్నాడు. పశుప్రకృతిగల అతనికి ప్రతి చర్యా ఆలోచించనవసరంలేనిదిగా కనిపిస్తున్నది. అతడూహ లకు దాసుడైపోతున్నాడు శారీరకవాంఛలు నడిపినట్లల్లా నడుస్తున్నాడు. ఒక సంవత్సరం క్రితం ఎవరైనా అతనితో - 'నీ సోమరితనపు టలవాట్లు నన్నింటినీ వదిలి, ఒక స్త్రీకి బానిసవైపోతావ్' - అన్నట్లయితే అతను పగలబడి నవ్వే సేవాడే. అతనిలో దాగియున్న వాంఛలపొంగు, అతనికి తెలియకుండానే లోలోపల పొంగింది. అదే అతన్ని కాలు సేతులు బంధించి, థెరెసాయొక్క లాలనకు వప్పగించివేసింది. ఇప్పు డతనికి తాను మూరాలోచనలేకుండా ప్రవర్తిస్తా నేమోనని భయంవేసింది. పాంట్ - నూఫ్ రోవకు వెళితే, ఏ వెర్రిపని చేస్తానోననే భయంతో సాయంకాలపు వేళల్లో అక్కడకి వెళ్ళేధైర్యం వుండడంలేదు. తాను తన వశంలో లేకుండాపొయ్యాడు. అతని వుంపుడుగత్తె - తన పిల్లివంటి నరాలకూర్పుతో, అట్టి నరాలదృఢత్వంతో అతని శరీరం లోని ప్రతియణువులోనికీ క్రమక్రమంగా చొచ్చుకుపోయింది. మానవుడు బ్రతకడానికి తిండీ, నీరూ అవసరమైనట్లే- తాను బ్రతకాలంటే ఈ స్త్రీ అవసరం.

అతడు తప్పకుండా ఏదో ఒక అఘాయిత్యం చేసే పరిస్థితుల్లో వుండగా - ఆ మర్నాడు తనను ఇంటివద్దనే వుండమని థెరెసా రాసిన వుత్తరం వచ్చింది. తన వుంపుడుగత్తె మర్నాటిరాత్రి ఎనిమిది గంటలకు తప్పకుండా వచ్చి కలుసుకుంటానని వాగ్దానం చేసింది.

మర్నాడు ఆఫీసువదిలాక, తను అలసిపోయినాననీ, సరాసరి ఇంటికి వెళ్ళి పడుకుంటాననీ చెప్పి కేమిలస్‌ను వదలించుకున్నాడు. థెరెసాకూడా భోజనానంతరం తన పాత్రను నటించింది. తమవద్ద సరుకులుకొన్నవా డెవడో, బాకీతీర్చకుండా మరోయింటికి మకాం మార్చా డన్నట్లు చెప్పింది. కోపంవచ్చిన అప్పులదానివలెనటిస్తూ తను వెళ్ళిఆబాకీవసూలు చెయ్యకుండా వూరుకోనని పట్టుపట్టింది. ఆబాకీదారు 'బేటిగ్నాల్స్' పేటలో వుంటున్నా డంది. మేడమ్ రేఖిన్, కేమిలస్‌లు అంతదూరం వెళ్ళడం కష్టమనీ, అయినా బాకీ వసూలవుతుందనే నమ్మకం లేదనీ అభిప్రాయపడ్డారు. కాని, ఆ ప్రయత్నమంటే వ్యతిరేకభావం లేదుగనుక, అడ్డుచెప్పకుండా థెరెసాను వెళ్ళనిచ్చారు.

ఆయువతి హడావుడిగా 'వైన్‌పోర్ట్' పేటకు వెళ్ళింది. బురదగొట్టుకున్న రాళ్ళమీద జారుతూ, దోవేపోయేవాళ్ళను ఢీకొంటూ తొందరగా చేరాలనే తాపత్రయంతో నడిచింది. ఆమెముఖంమీద చెమటలు కారుతున్నాయ్. చేతులు కాలిపోతున్నాయ్. ఆమె త్రాగుబోతులాగా కనిపిస్తూంది ఆమె అద్దెగదులయింటిమెట్లు చకచకా ఎక్కింది. ఆయాసంతో

ఏదో అంతస్తు ఎక్కేసరికి - లారెంట్ కటకటాలమీదుగా వంగి తనకోసం ఎదురుచూస్తూండడం చూచింది.

ఆమె ఆతని మిద్దెగదిలో ప్రవేశించింది. అది ఆమె వెసులుబాటుగా తిరిగే వీలులేనంత చిన్నది. ఆమె ఒకచేత్తో టోపీలాగిపారేసి - మూర్ఛపోతున్నట్లుగా మంచాన్ని ఆసరా చేసుకుంది... ...

వేడిగా కాలిపోతున్న ఆమంచంమీదికి బాగా తెరచి వున్న ఆకాశగవాక్షం చల్లదనాన్ని కురుస్తున్నది. ఆ ప్రేమికులు ఏగుహాంతర్భాగంలోనో వున్నట్లుగా ఆ ప్రక్కమీద చాలాసే పుండిపోయారు. ఎక్కడో గడియారం పదిగంటలు కొట్టడం హఠాత్తుగా థెరెసాకు వినిపించింది. తను చెవిటిదాన్నయినా బాగుండే దనుకుంది. కష్టంగా ప్రక్కమీది నుంచి లేచి, తా నింతవరకూ చూడని - ఆ మిద్దెగదిని పరిశీలించింది. తనటోపీ వెదికి తెచ్చుకుంది, రిబ్బన్లు కట్టుకుంది. మళ్లీ కూర్చుని, మెల్లగా 'ఇక నేవెళ్ళాలి' అంది.

లారెంట్ ఆమె ప్రక్క మోకరిల్లి, చేతులు పట్టుకున్నాడు.

ఆమె కదలకుండానే 'శెలవ్' అంది.

అతడు 'శెలవు కాదు' అని అరిచాడు. 'ఆమాటమరీ అస్పష్టంగా వుంది... మళ్ళీ ఎపుడొస్తావ్? అని అడిగాడు.

ఆమె అతని కళ్ళల్లోకి చూచింది. 'నన్ను స్పష్టంగా నిజంచెప్పమంటావా? అయితే సరే. నీకు నిజం చెప్పాలంటే- నేనింక వస్తాననే నమ్మకంలేదు. రాడానికి సాకులేదు - మరో సాకును సృష్టించలేను' అంది.

'అయితే మనం శాశ్వతంగా శెలవు తీసుకోవచ్చు.'

'వద్దు... నా కలా చెయ్యాలని లేదు '

ఆమె ఈమాటల్ని కోప, వేదనాతిరేకంతో అంది. తర్వాత, తా నేంచెబుతున్నదీ తనకే తెలియక, కుర్చీలో కదలకుండా వుండి - మళ్ళీ నెమ్మదిగా చెప్పింది. 'నే వెళు తున్నా.'

లారెంట్ ఆలోచించాడు. అతడు కేమిలస్‌నుగురించి తలపోస్తున్నాడు.

ఆఖరికి, అతని పేరు నుచ్చరించకుండానే- 'నాకతనితో ఏవిరోధమూ లేదు కాని, నిజంగా అతడు మనమధ్య ఎంతో అడ్డంకి... మనకోసం అతన్ని వదలించలేవూ? ఏ దూర ప్రదేశానికో ప్రయాణం పంపలేవూ?' అని ఆమెకు సూచించాడు.

ఆ యువతి తల నడ్డంగా వూపుతూ-'అతన్ని ప్రియాణం పంపడమా! అలాంటిమనిషి ప్రయాణాలు చేస్తాడనే అనుకుంటున్నావా?... అతని కొకే ప్రయాణం వుంది - ఆ ప్రియాణంనుంచి ఎవరూ తిరిగిరానిది... కాని, అతడు మనం దర్నీ పూడ్చిగాని చావడు. గడ్డిపోచ నాధారంచేసుకు వ్రేలాడేవాళ్ళు ఎన్నటికీ చావరు' అంది.

కాస్సేపు నిశ్శబ్దం. లారెంట్ మోకాళ్ళమీదే ముందుకు జరిగి, వుంపుడుకత్తెమీద శరీరాన్ని అదిమి, ఆమె రొమ్ముమీద తల నానించుకున్నాడు.

అతడు - 'నా కో కలవచ్చింది. ఒకరాత్రంతా నీతో గడపాలనుకున్నాను. నీ కౌగిలిలో నిద్రపోయి, వుదయం నీ

ముద్దులతో మేలుకొనా లనుకున్నాను... నాకు నీ భర్తను కావాలనుంది... అర్థమవుతున్నదా?' అన్నాడు.

థెరెసా వణుకుతూ - "ఆ - ఆ" అని జవాబిచ్చింది. తటాలున లారెంట్ ముఖంమీదికి వంగి ముద్దులతో ముంచేసింది. ఆమె టోపీలోని రిబ్బన్లు అతని కరకుగడ్డానికి రాసుకుని రేగిపోయినయ్. తాను చక్కగా ముస్తాబై వచ్చాననీ, గుడ్డలు నలిగిపోయాయనీ ఆమెకు గుర్తే లేదు. ఆమె వెక్కి వెక్కి ఏడుస్తూ మధ్యమధ్య ఊపిరితిరుగకుండా మాట్లాడింది :

"అలాంటిమాట లనవద్దు. అలాఅంటే - నిన్నొదిలి వెళ్ళేశక్తి నా కుండదు. నే నిక్కడే వుండిపోతాను... అందుకు బదులుగా నాకు ధైర్యం చెప్పు. మళ్ళీ మన మిద్దరమూ కలుసుకుంటామని చెప్పు... నే న్నీకు అవసరమనీ, ఏదో ఒక రోజున మన మిద్దరమూ కలిసివుండడానికి తగ్గమార్గం కనుక్కుంటామనీ నువ్వనుకోవడంలేదా?" అంది.

లారెంట్, వణికే తనచేతుల నామె ప్రక్కటెముకల మీద నవరిస్తూ - "అయితే మళ్ళీరా - రేపు మళ్ళీరా" అన్నాడు.

"కాని, నే రాలేను... నే నింతకుముందే చెప్పాను- నా కేసాకూ లేదు."

ఆమె చేతులుపిసుక్కుంది. మళ్ళీ—

"ఆ! ఆ అపవా దంటే నా కేం భయంలేదు. నువ్వు సరేనంటే - నేను ఇంటికి వెళ్ళగానే కేమిలస్‌తో, నీవు నా ప్రియుడవనీ, ఇకనుంచీ ఇక్కడికే వచ్చిపడుకుంటావనీ చెప్పే

స్తాను... కాని, నీ కోసమే నేభయపడుతున్నాను. నేను నీ జీవితాన్ని అస్తవ్యస్తం చేయదలచలేదు. నేనీ్నకు సుఖమయజీవితాన్ని సృష్టిద్దామనుకుంటున్నాను" అనిచెప్పింది.

ఆ యువకునిలో జన్మతః వున్న దూరాలోచన శక్తి మళ్ళీ తలెత్తింది. "నువ్వుచెప్పింది నిజం. మనం పసిపిల్లల్లాగా వ్యవహరించకూడదు. అబ్బా- నీ మొగుడుగనక చస్తే..."

ఆ యువతి దిటవుగా సర్దుకుంది. పాలిపోయిన చెక్కిళ్ళతో, విరచిన పెదవులతో - తన ప్రియునివైపు సవిచారంగాచూచింది. చివరికి- గొణిగినట్లుగా "ఒకోసారి మనుషులు చస్తారు. అయితే, బ్రతికివున్న మనుషుల కది అపాయకరం" అంది. లారెంట్ బదులు పలుకలేదు.

ఆమె మళ్ళీ - "తెలిసిందా - చావునుతెచ్చే ప్రతీ విధానమూకూడా చెడ్డదే" నంది.

అతడు ప్రశాంతంగా "నువ్వు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నావ్. నేను మూర్ఖుణ్ణి కాదు. నేన్నిన్ను శాంతితోనే ప్రేమిద్దామని వాంఛిస్తున్నాను. ... ... నే నాలోచిస్తున్నది నిత్యంసంభవించే ప్రమాదాల్నిగురించి - కాలుజారుతుంది, పైకప్పునుంచి రాయి జారుతుంది... అర్థమయిందా? అలాజరిగితే- ఎవర్నీ నిందించలేరు, గాలినితప్ప" అన్నాడు.

అతని కంఠస్వరం విచిత్రంగావుంది. అతడు నవ్వి, లాలనపూర్వకస్వరంతో - 'దానికేంలే, ఇక దిగులుపడకు. ఏమైనా మనం ప్రేమించుకుంటూనేవుంటాం, మనం సుఖంగా బ్రతుకుతాం' అన్నాడు.

థెరెసా వెళ్ళిపోయేందుకు తలుపు తెరుస్తున్నది. అతడామెను మళ్ళీ కౌగిలిలో బంధించాడు. ఆమెతో 'నీవు నిజంగా నాదానివి. అంతేకదూ ? ఏ సమయంలోనైనాసరే, నే నెప్పుడుకోరితేఅప్పుడు-నువ్వు పూర్తిగా నాకంకితమైపోతానని ఒట్టువేయగలవా?' అన్నాడు.

ఆ యువతి బిగ్గరగా 'ఆ! నేను నీ స్వంతం. నన్ను నీ యిష్టంవచ్చినట్లుచేసుకో' అంది.

క్షణంసేపు వాళ్ళట్లాగే భయంకరులుగా, మౌనంగా వుండిపోయారు. తర్వాత థెరెసా తటాలున కౌగిలి విదల్చుకుని, వెనక్కు-తిరిగైనా చూడకుండా బైటికి వెళ్ళి, మెట్లు దిగింది. ఆమె వెళ్ళిపోతున్న అడుగులచప్పుడును లారెంట్ విన్నాడు.

ఆ శబ్దం వినిపించకుండాపోయినతర్వాత, అతడు తన మిద్దె గదిలోకి వెళ్ళి, పక్క-మీద పడుకున్నాడు. దుప్పట్లు వెచ్చగా వున్నాయ్. థెరెసా తన కామపువేడిని నిండుగా వదలివెళ్ళిన ఆగదిలో అతడికి వుక్క-గావుంది. అతనికి తన ఊపిరితిత్తులింకా ఆయువతి వాసనల నేపీల్చుకుంటున్నట్లున్నది. ఆమె ఘాటైనవాసనలు వెదజల్లుతూ, వయొలెట్ పూలవాసనలు ప్రసరింపజేస్తూ అక్క-డ తిరిగింది. ఇప్పుడు తనచేతుల్తో పట్టుకోగలిగిందల్లా - అతనిచుట్టూ యింకా తిరుగుతూనే వున్న వుంపుడుగత్తెయొక్క- రూపరహితభూతాన్నిమాత్రమే. మళ్ళీరేకెత్తిన అతృప్త ప్రేమతో అతనికిజ్వరంతగిలినట్లయింది. అతడు కిటికీని మూయలేదు. గుడ్డలేనిచేతులతో, తెరచిన హస్తాలతో, చల్లదనాన్నిపొందాలనే కోరికతో, వెల్లకిలాపడు-

కుని, ఆకాశగవాక్షంలోనుంచి కనిపించే ఆకాశపు ముదురు నీలిరంగు చతురస్రాన్ని చూస్తూ ఆలోచనలోపడ్డాడు

తెల్లవార్లూ ఒకేవూహ అతని మెదడులో తిరుగాడింది. థెరెసా తనగదిలోకి రాకపూర్వం అతను కేమిలస్‌ను చంపాలని అనుకోనేలేదు పరిస్థితులప్రోద్బలంవల్ల- తనవుంపుడుగత్తెను మళ్ళీకలుసుకోలేననే వూహ క్రోధాన్ని రగల్చడం వల్ల - అతడు కేమిలస్ చావునుగురించి మాట్లాడాడు. ఆవిధంగా అతని అంతరాత్మయొక్క నూతనస్వరూపం ఒకటి తనంత తాను బహిర్గతమయింది. వ్యభిచారవ్యామోహంలో బడి అతడు హత్యచెయ్యాలనే ఆలోచన ప్రారంభించాడు.

ఇప్పుడు నిశ్శబ్దరాత్రియందు, ఒంటరిగా ప్రశాంతంగా వుండి హత్యాలోచనచేశాడు. నిరాశాజనితమైన సాహసం చేత, రెండుముద్దులమధ్యకు విసరబడిన హత్యాలోచన, పునః పునః ఎడతెగకుండా, తీవ్రంగా రాసాగింది. నిద్రలేమివల్ల కలతచెందాడు. థెరెసా తన వెనుకవదలిపోయిన సువాసనలు గదిని విడువకుండా అతనినరాల నెంతో వుద్రేకపరుస్తున్నాయ్. లారెంట్ - మాటువేసి పైబడేవిధానాలు ఆలోచించాడు. తన పథకాలవల్ల ప్రమాదవశాత్తూ సంభవించగల దురదృష్టాన్ని కూడా అంచనావేసుకున్నాడు. తాను హంతకుడైనందువల్ల పొందగల ఫలితాలను సమీక్షించుకున్నాడు.

అతని ప్రయోజనాలన్నీ కూడా అతన్ని ఆ నేరం చెయ్యమని ప్రోత్సహించినయ్. తనతండ్రి, జూఫాసీలోని రైతు ఇంకా చావసిద్ధంగా లేడని తనకు తాను చెప్పు.

కున్నాడు. అందువల్ల తాను బహుశా మరో పదేళ్లు గుమాస్తా గానే వుండిపోవాలి. చౌకబారు హోటళ్ళలో తింటూ, ఆడ జత లేకుండా, చీకటి మిద్దెగదిలో జీవించకతప్పదు. ఈ వూహా అతన్ని వేగించింది. ఈ విధంగా గాక, కేమిలస్ చనిపోయినట్లయితే- తను థెరేసాను పెండ్లాడతాడు; మేడమ్ రేఖన్ డబ్బుకు వారసుడవుతాడు; వుద్యోగానికి రాజీనామా యిస్తాడు; స్వేచ్ఛగా సోమరితనంగా కాలం గడుపుతాడు. తను గడపబోయే సోమరిజీవితాన్ని గురించి వూహించుకుని ఆనందించసాగాడు. తాను యేపనీలేకుండా వున్నట్లూ, తింటూ పడుకుంటూ - తనతండ్రి చావుకోసం ఎదురు చూస్తున్నట్లూ వూహించుకున్నాడు. ఆ కలలోంచి వాస్తవ ప్రపంచంలోకి మేలుకునేసరికి - తనదోవ కడ్డంగా కేమిలస్ వుండడం గుర్తొచ్చింది. అతన్ని పడగొట్టడానికా అన్నట్లు లారెంటు పిడికిళ్ళు బిగించాడు.

లారెంటు, థెరేసాను వాంఛిస్తున్నాడు ఆమె తన కందుబాటులో, పూర్తిగా తనదగ్గా వుండాలనుకుంటున్నాడు. తానామెభర్తను వదిలించకపోయినట్లయితే - ఆమె తనకు దక్కదు. ఆమె అన్నదిగదా - తను మళ్ళీ ఇక్కడికి రాలేనని! తానామెను సంతోషంగా లేవదీసుకుపోయేవాడే - అయితే, తర్వాత తా మిద్దరూకూడా ఆకలితో వస్తులుండ వలసివస్తుంది. అందుకు బదులుగా, భర్తను చంపడమే తనకు నిరపాయకరం. అలాచేస్తే ఏ అపవాదూ వుండదు - ఒక మనిషిని పక్కకు నెట్టివేసి, తానాతని స్థలం ఆక్రమిస్తాడు- అంతే. తన మొరటురైతాంగబుద్ధికి తోచిన హేతువాదం

తో - అదే ఉత్తమమైనదీ, పూర్తిగా సవ్యమైన పథకమూ ననుకున్నాడు. అతని పల్లెటూరి దూరాలోచనకూడా - అలాంటి త్వరితోపాయాన్నే సిఫారుసు చేసింది.

అతడు చెమటలుగారుతూ, బోర్లా పడుకుని- ఇంతకు ముందు థెరెసాయొక్క పొడవైన జుత్తు విరజిమ్ముకున్న దిండులో తన చెమటముఖాన్ని దాచుకుంటూ - ఆ ప్రక్క మీద పొర్లాడాడు. తన పొడిపెదవులతో దిండుగలీబును కరచి పట్టుకుని, దాని అస్పష్టసువాసనలను తనివిదీరా పీల్చుతూ - వగర్చుతూ, వూపిరాడనట్లవుతూ, మూసిన కళ్ళముందు భయంకర రేఖలు తిరుగాడడం చూస్తూ - అలాగే వుండిపోయాడు. తను కేమిలన్‌ను ఎలా చంపాలీ అని ప్రశ్నించుకున్నాడు. కాస్సేపటికి వూపిరాడన ట్లయ్యేసరికి తటాలున వెల్లకింతలుగా తిరిగాడు. పై కిటికీనుంచి వస్తున్న చల్లని గాలి కెరటాలు సరాసరి ముఖానికి తగులుతూండగా- కళ్ళు బాగా తెరచి; ఆకాశపు నీలిచతురస్రంలోనూ, నక్షత్రాలలోనూ హత్యాపథకం కోసం, ఒక యెత్తుకోసం వెదుక సాగాడు.

అతని కక్కడేమీ కనిపించలేదు. తన వుంపుడుగత్తెతో చెప్పినట్లు అత డొక పసివాడూ, మూర్ఖుడూ గాడు. అతనికి కత్తులతోనూ, విషాలతోనూ పనిలేదు. తను కోరుతున్నదల్లా - గోప్యమైన నేరం. ఏఅపాయమూ లేకుండా చేయదగ్గదీ, భయంగాని, బాధాకరమైన అరపులుగాని లేకుండా ఏదో ఒకవిధంగా వూపిరిని బంధింపజేయడం. లేదా సులభంగా అంతర్ధానంచేయడం. అతని కామం అతన్ని

పూసివేస్తూ, త్వరగా ఆ పనిని ముగించమంటూంది. కాని దాని వత్తిడి నిష్ఫలమైపోయింది. అతని వ్యక్తిత్వం దూరా లోచన చెయ్యమని రాజాజ్ఞను విధించింది.

మెల్లమెల్లగా నిద్ర ఆవరించింది.. చలిగాలి - ఆ మిద్దె గదిలోని థెరెసాయొక్క సువాసనా భూతాన్ని బైటికి తోలివేసింది. అలసిపోయి, శాంతపడి, లారెంటు ఒకరకమైన తీయని మగతకు లోనైపోయాడు. నిద్రపోతూ తానొక సద వకాశంకోసం వేచియుండాలని నిశ్చయించుకున్నాడు. మగత క్రమక్రమంగా ఎక్కువవుతూ- "నే నతన్ని చంపుతా, నే నతన్ని చంపుతా" నని సన్నగా జోలపాడుతూంది. అయిదు నిముషాల్లో ఇతడు ఆరోగ్య క్రమబద్ధంగా ఉచ్ఛ్వాస, నిశ్వా సలు జరుపుతూ నిద్రపోతున్నాడు.

థెరెసా 11 గంటలకు ఇంటికి చేరుకుంది. వేడెక్కిన తలతో, బిగువైన మెదడుతో - ఏరోడ్డు వెంట నడిచిందీ తెలి యకుండానే - పాంట్-నూఫ్ దోవకు చేరుకుంది. ఆమె విన్న మాటలు ఆమెచెవుల్లో యిప్పటికీ స్పష్టంగా ధ్వనిస్తున్నం దువల్ల - తానింకా లారెంటుగదినుంచి మెట్లు దిగుతున్నట్లే అనిపించింది. మేడమ్ రేఖిన్, కేమిలస్‌లు తనను ఆదుర్దాగా చూడడం గమనించింది. వాళ్ళప్రశ్నలకు క్లుప్తంగా జవాబు లిచ్చింది. తను వెళ్ళినపని నిష్ఫలం అయిందనీ, ఒక సిటీ బస్సుకోసం చాలాసేపు ఎదురుచూడవలసివచ్చిందనీ చెప్పింది.

పక్కమీద పడుకునేసరికి దుప్పట్లు చలిగా, తేమగా వున్నట్లనిపించాయ్. ఇప్పటికీ కాలిపోతున్న ఆమె అవయ

వాలు - ఈ అసహ్యంతో గజగజలాడాయ్. కేమిలస్ వెంటనే నిద్రపోయాడు. నోరు తెరుచుకుని, దిండుమీద వెర్రికుర్రలా, తెల్లముఖంపెట్టుకున్న అతన్ని థెరెసా చాలా సేపు చూచింది. తను పిడికిలి బిగించి ఆ మూతిని దెబ్బకు పగులగొట్ట గలిగితే బాగుండుననుకుంది.

10

దాదాపు మూడువారాలు గడిచాయ్. లారెంటు ప్రతి సాయంకాలమూ ఆ షాపుకువచ్చి కూచుని దీర్ఘాలోచనలోమునిగిపోయేవాడు. అతడు అలసిపోయినట్లుగా, జబ్బుపడ్డట్లుగా కనిపించేవాడు. అతని కళ్ళచుట్టూ నీలికంగు వలయాలేర్పడ్డాయ్; పెదవులు పాలిపోయి పగుళ్లువారాయి. అయినప్పటికీ - అతడు తన గంభీర ప్రకృతిని విడువలేదు. కేమిలస్ కళ్ళల్లోకి నిర్భయంగా చూచేవాడు, పూర్వంవలెనే అరమరలేని మైత్రి చూపేవాడు. అతడొకరకమైన మందజ్వరంతో కునికిపాట్లుపడుతున్నట్లు కనిపిస్తున్నందున, ఆకుటుంబమిత్రుని మేడమ్ రేఖిన్ మరింత గారాబం చేయసాగింది. థెరెసా తన మౌన, నిర్జీవ నటనాముఖాన్ని యథాప్రకారం వుంచుకుంది. ఆమె ఇప్పుడు మరింతనిశ్చలంగా, చొరరానిగోడలా, ఎప్పటికంటే శాంతంగా కనిపిస్తున్నది. ఆమె దృష్టిలో లారెంటు అనే మానవుడసలు లేనట్లే ప్రవర్తించేది. అతనివంక చూచేది కాదు. ఎంతో అరుదుగామాత్రమే మాట్లాడేది, సంపూర్ణ

నిర్లక్ష్యం ప్రదర్శించేది. ఈ దృక్పథం మేడమ్ రేఖన్ కరుణాంతరంగాన్ని బాధపెట్టేది. ఆమె ఒకోసారి లారెంటుతో-
"నా మేనకోడలి మొండితనానికి నువ్వేమీ అనుకోవద్దు... దాని సంగతి నాకు బాగా తెలుసు. పై కట్లా కనిపిస్తుందిగాని-మనసు వెచ్చదనంతో, వాత్సల్యంతో, భక్తిశ్రద్ధలతో నిండివుంటుంది" అనేది.

ఆ ప్రేమికులిద్దరూ మళ్ళీ కలుసుకోలేదు. రూసేంటు విక్టర్‌లో ఆరాత్రి అలా జరిగినతర్వాత వాళ్ళు ఏకాంతంగా కలియలేదు. సాయంకాలాల్లో వాళ్ళెదురెదురుగా కూర్చున్నప్పుడు - తృప్తిపడుతున్నట్లూ, ఒకరికొకరు అపరిచయులైనట్లూ కనిపించేవారు. వారి ముఖాల ప్రశాంతత వెనుక - కామవ్రుతుపానులు, భయపుసుడిగుండాలు, వాంఛాతిరేకాలు ప్రవహిస్తూండేవి. థెరెసా కోపం, పిరికితనం, క్రూరమైన పరిహాసమూ పొందుతూండేది. లారెంటులో మందగతి, రాక్షసం, బాధాకరమైన అవ్యవస్థా అలలలలుగా లేచేవి. తమ వ్యక్తిత్వాల లోతుల్లోకి, తమ మెదడులను ఒకవిధమైన ఘాటు ఆవిరితో నింపుతూన్న వ్యధామయజ్వరంలోనికి తామే చూచుకో సాహసించలేకపోతున్నారు.

వాళ్ళ కవకాశం చిక్కినప్పుడు, ఏ తలుపు వెనుకనో ఒకరిచేతుల నొకరు విరిగిపోయేంత ఘట్టిగా పట్టుకునేవారు. అది మౌనంగా, తీవ్రంగా, మోటుగా వుండేది. వాళ్లు ఒకరి శరీరాన్నొకరు చీల్చేసుకోవాలన్నంత ఆవేశపడేవారు. తమ వాంఛలను తృప్తిపరచేందుకు ఈ చేతులబిగింపులు తప్ప మరే సదుపాయాలూ వాళ్లుకులేవు. అందువల్ల ఆచర్యలోనే

తమకామాన్నంతటినీ జోనిపేవారు. కాని, అంతకంటే అదనపుకోరికలకుపోయేవారు కాదు. వాళ్లు వేచివున్నారు.

ఒక గురువారపు రాత్రి, పాచికలాట కుపక్రమించే ముందు - రేఖిన్ కుటుంబఅతిథులు మామూలు ప్రకారం కాస్సేపు లోకాభిరాయణం పారాయణచేశారు. వాళ్ళసంభాణలో ఒక ముఖ్యవిశేషం - ముసలి మైకాడ్‌తో అతని పూర్వోద్యోగ విశేషాలు మాట్లాడ్డం. ఆయన పాల్గొన్న హత్యానేరాలూ, విచిత్రసాహసచర్యలను గురించి ప్రశ్నలు వేయడం, మిగతావాళ్ళకు సరదా. అలాంటప్పుడు గ్రివెట్, కేమిలస్‌లు - పోలీసు సూపరింటెండెంటుగారు చెప్పేకథల్ని చిన్నపిల్లలు భేతాళకథలు విన్నట్లుగా - భీతి గుడిచిన శ్రద్ధాసక్తులతో వినేవారు. ఆ కథలకు భయమావేసేది - మన శ్చింతలూ మరిచేవారు.

ఆ రాత్రి మైకాడ్ ఒక భయంకరహత్యను గురించి చెప్పేడు. ఆ వివరాలు అందర్నీ వణికించివేసినయ్. ఆయన తలూపుతూ - 'అంతేగాక, ప్రతీవిషయమూ బైటికి తెలియదు... ఎన్ని నేరాలు బైటపడకుండా వుండిపోలేదు! ఎందరు హంతకులు మానవన్యాయాన్ని తప్పించుకుంటున్నారు!' అన్నాడు.

గ్రివెటు ఆశ్చర్యచకితుడై - 'ఏమిటీ! హత్యలుచేసిన క్రూరులు, బంధించబడకుండా నడివీధుల్లో తిరుగుతున్నారంటూరా? ఇది సంభవమే నని నిజంగా నమ్ముతున్నారా మీరు?' అని అడిగాడు.

ఆలివియర్ తిరస్కారభావంతో ముసిముసినవ్వు నవ్వ సాగాడు. తన బొంగురు గొంతుతో- 'ఓ మహాశయా, వాళ్లు బంధించబడ లేదంటే - వాళ్లు హత్యచేశారని ఎవరికీ తెలియదన్న మాట !' అన్నాడు.

ఈ హేతువాదం గ్రివెట్‌కు నచ్చినట్లు లేదు కేమిలస్ అతనికి వత్తాసు వచ్చాడు. మూర్ఖమైన ఆత్మగర్వంతో- 'నా మట్టుకు నేను గ్రివెట్ గారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. పోలీసువారు సమర్థులనీ, వీధిలో హంతకునితో చేతులు రాచుకుంటూ మనం తిరగడంలేదనీ, నాకు నమ్మకం కలగాలి' అన్నాడు.

ఈ మాటల్లో తనను సూటీపోటీగా వెక్కిరించడం వున్నదని ఆలివియర్ అభిప్రాయపడ్డాడు. విసుగునిండిన స్వరంతో - 'పోలీసులు సమర్థులైనమాట పూర్తిగా నిజమే. కాని మనం అసంభవకార్యాన్ని సాధించలేం గదా! నేరాలు చెయ్యడం ఆ దయ్యందగ్గరే నేర్చుకున్న నేరస్థులున్నారు. వాళ్ళు దేవుడికైనా పట్టుబడరు... ఇది నిజంకదూ, నాన్నా!' అన్నాడు.

ముసలిమైకాడ్ ఆమోదించాడు. 'అవునవును. అందాకా ఎందుకూ! నేను వెర్నాన్‌లో వుండగా-ఈసంగతి నీకూడా గుర్తుండవచ్చు- మేడమ్ రేఖన్ - ఒకబండివాడు పెద్దబజారులో హత్యచెయ్యబడ్డాడు. అతని శరీరం ముక్కలు ముక్కలుగా నరుకబడి, ఒకగంటలో దొరికింది. హంతకుడెవరో ఇప్పటికీ తెలియనేలేదు. బహుశా వాడిప్పటికీ బ్రతికే వుండవచ్చు! ఈ దగ్గరలోనే నివసిస్తూండవచ్చు. బహుశా

గ్రివెట్‌గారు ఇంటికివెళ్లేదోవలో అతన్నికలుసుకోనూ వచ్చు' నన్నాడు.

గ్రివెట్ తెల్లగుడ్డంత పాలిపోయాడు. తనతలనుఅటూ యిటూతిప్పలేకపోయాడు. ఆబండివాని హంతకుడు తన వెనకనే నుంచున్నా డనుకున్నాడు. అయినప్పటికీ, ఈ భయపడడం అతని కెంతో హాయిగా వున్నట్లుంది.

తా నేం అంటున్నదీ సరిగ్గా తెలియకుండానే అతడు తొట్రుపడుతూ అన్నాడు: 'అబ్బో, కాదు, కాదబ్బా! నేనది నమ్మడానికి ససేమి ఒప్పుకోను... కాని, నాకూ్కడా ఒకకథ తెలుసు. ఒకానొకప్పుడు ఒక నౌకరుపిల్లవుండేది. అది తనయజమానుల వెండిపాత్రను దొంగిలించిందని జైల్లో పెట్టారు. రెండునెల్లతర్వాత, ఒకచెట్టునునరికినప్పుడు, ఆవెండి పాత్ర అందులోని ఒక పక్షిగూట్లో దొరికింది. దొంగతనం చేసింది ఆపక్షి అన్నమాట. ఆ నౌకరుపిల్లను విడుదలచేశారు ...కాబట్టి, నేరస్తులే ఎప్పుడూశిక్షింపబడతారనేది రుజువవుతుంది'.

గ్రివెట్ విజయంపొందినట్లు చూచాడు. ఆలివియర్ వ్యంగ్యంగా నవ్వుతూ-'అందువల్ల, బహుశా ఆపిట్ట జైలుకు వెళ్ళివుంటుంది' అన్నాడు.

తనవుజ్జీని ఎగతాళిచేస్తున్నందుకుకోపంపచ్చి, కేమిలస్ మాటమధ్యలోనే అడ్డువచ్చి - 'గ్రివెట్‌గారిభావం అది గాదు' అన్నాడు. మళ్ళీ 'అమ్మా, పాచికలిట్లాతే'అనికూడా కలిపాడు. మేడమ్ రేఖన్ పాచికలపెట్టెకోసం వెళ్ళగానే, అతను 'మైకాడ్, అయితే, పోలీసులు శక్తివిహీనులని మీరు

వప్పుకుంటున్నా రన్నమాట? వీథుల్లో తిరుగుతున్న హంతకులు కూడా వున్నారన్నమాట?' అని ప్రశ్నించాడు.

'దురదృష్టకరమైనా - అది నిజమే' నన్నాడు ఇన్‌స్పెక్టర్.

గ్రివెట్ 'అది అవినీతికరం' అని క్రోడీకరించాడు.

ఈ సంభాషణజరుగుతుండగా థెరెసా, లారెంట్‌లు మౌనంగా వుండిపోయారు. గ్రివెట్‌మూర్ఖత్వానికి వాళ్లు చిరునవ్వయినా నవ్వలేదు. ఇద్దరూకూడా మేజామీదకు ఆనుకుని, కొంచెం పాలిపోయి, విరామమెరుగని కళ్ళతోచూస్తూ అంతా విన్నారు. ఒక్కక్షణంసేపుమాత్రం వాళ్ళచూపులు నల్లగా, గాఢంగా కలుసుకున్నాయ్. థెరెసా వెంట్రుకల మొదళ్ళలో చిన్న చెమటబిందువు లేర్పడ్డాయ్. చలిగాలులు లారెంటుచర్మాన్ని కనిపించకుండా వణికించినయ్.

11

ఆదివారాలలో ఒకోసారి - వాతావరణం హాయిగా వున్నప్పుడు కేమిలస్ తనతో థెరెసానుకూడా బలవంతంగా బైటికి తీసుకుపోయి, "చాంప్స్ - ఎలిసెస్"లో షికారుగా తిరిగేవాడు. ఆమె- అంతకంటే షాపులోని తేమ చీకట్లలో వుండిపోతేనే బాగుంటుం దనుకునేది. భర్త మోచేతిని ఆసరాగా గీలించి ప్రక్కదోవలవెంట నడిపించడం - ఆమెకు విసుగ్గావుండేది. షాపుల ప్రదర్శనాగవాక్షాలముందు ఆగుతూ

పిచ్చివాలకపు ఆనందవాక్యాలూ, విమర్శలూ వల్లిస్తూ దీర్ఘ మౌనాల్లో మునిగిపోయే భర్తతో ఆమెకు అలవువచ్చేది. కాని, కేమిలస్ మంకుపట్టుదల చూపేవాడు - తన భార్య నందర్శి చూపడం అతనికి సగర్వంగా వుండేది అలా వెళ్ళే టప్పుడు తోటిపుద్యోగి- మరీముఖ్యంగా ఏ ఉన్నతాధికారో- తటస్థపడినపుడు; తన భార్యతోసహా అతనితో కుశలప్రశ్నలు జరిపినందు కెంతో గర్వానందం పొందేవాడు. అయినప్పటికీ- నడకకోసమే నడిచేవాడు. అంతగా మాట్లాడకుండా, ఆదివారపు దుస్తుల్లో కొయ్యలాగా విసృతంగా, కాళ్ళీడ్చుకుంటూ, ఉల్లాసరహితంగా, నీరసంగా వుండేవాడు. థెరెసా తన చేతి మీద అలాంటిపురుషు డాలంబనంగా వుండడాన్ని సహించలేకపోయేది,

వాళ్ళట్లా షికారు వెళ్ళేరోజుల్లో - మేడమ్ రేఖిన్ ఆ పిల్లల్ని ఆగొందెచివరదాకా సాగనంపేది. వాళ్ళేదో యాత్రకు బయలుదేరినట్లుగా ముద్దులాడేది. వాళ్ళ కంతులేని సలహా లిచ్చేది. జాగ్రత్తగా వుండమని బ్రతిమాలేది.

"అన్నిటికంటే ముఖ్యంగా, ఏంప్రమాదా లెదురౌతాయో జాగ్రత్త......ఇక్కడ, పేరిస్‌లో లెఖ్ఖలేనన్ని బళ్ళు!...మీ రేమైనాసరే గుంపుల్లోకి వెళ్ళమని మాటివ్వాలి..." ఇలా చెప్పేది.

చివరికి వాళ్ళను వెళ్ళనిచ్చి, తనుచూపు కందినంత సేపూ వాళ్ళను చూస్తూండేది. తర్వాత వెనక్కు తిరిగి షాపులోకి వెళ్ళేది. ఆమె కాళ్ళు బరువెక్కుతున్నందున, ఎక్కువ దూరం నడవలేదు.

అప్పుడప్పుడూ - అతి అరుదుగా మాత్రమే - ఆ దంపతులిద్దరూ పేరిస్ నగరాన్ని వదిలి "సేంట్ - ఓవెన్" కు గాని, "ఆస్నియెర్స్" కుగాని విహారార్థం వెళ్లేవారు. అక్కడ నదిఒడ్డున వుండే ఒక హోటల్లో చేపల వేపుకుతినేవారు. అలాటి రోజులు, గొప్ప సంఘటనలవంటివిగా ఒక నెలముందు నుంచే చర్చించుకునేవారు. ఈవిహారాలకు వెళ్ళడానికి థెరెసా చాలా యిష్టపడేది, ఎంతో ఆనందించేది. అలాంటిరోజుల్లో రాత్రి పదకొండింటివరకూ స్వచ్ఛమైన గాలి పీల్చేందుకు వీలుగావుండేది. పచ్చనిదీవులతోవుండే 'సెంట్ - ఓవెన్' ఆమెకు వెర్నన్ను గుర్తుకు తెచ్చేది. బాలికగా వున్నప్పుడు తాను సీనేనదిని ప్రేమించిన గాఢానుభూతుల్ని ఇక్కడా మళ్ళీపొందేది. గుల్లరాళ్ళమీద కూర్చుని, చేతులు నదిలో పెట్టి చెట్లనీడలచే అనుకూలం చేయబడిన సూర్యరశ్మి క్రింద తాను సజీవంగా చిందులువేస్తున్నట్లనుకునేది. ఆమె రాళ్ల మీదా, మట్టిమీదా తన దుస్తుల్ని చింపుకుంటూ, మట్టి గొట్టుకుంటూవుంటే - కేమిలస్ ఒక జేబుగుడ్డ పరచుకుని, ఆమెప్రక్కనే అతిజాగ్రత్తగా గరికెమీుంతలా కూర్చునేవాడు. ఇటీవల ఆ యువదంపతులు తమతోపాటు దాదాపు ప్రతీసారీ లారెంటును తీసుకువెళుతున్నారు. అతడు తన నవ్వులతోనూ, రైతాంగపుష్టితోనూ తమను తప్పకుండా ఆనందపరచేవాడు.

ఒక ఆదివారం - కేమిలస్, థెరెసా, లారెంట్ కలసి ఉదయభోజనానంతరం, పదకొండు గంటల ప్రాంతంలో సెంట్ - ఓవెన్కు బయలుదేరారు. ఈ విహారయాత్రకై

ఎంతో కాలంనుంచీ ప్రయత్నాలు జరిగాయ్. ఇదే ఆ సంవత్స రానికి చివరియాత్రకూడాను. హేమంతఋతువు వస్తున్నది. ప్రొద్దుకూకేసరికి చలిగాలితరంగాలు వచ్చి వాతావరణాన్ని వణికిస్తున్నాయ్.

ఆ ఉదయం ఆకాశం తన నీలిమాకారాన్ని ప్రశాంతంగా వుంచుకుంది. సూర్యకాంతి - బైట వేడిగానూ, నీడను వెచ్చగానూ వుంచింది. ఆ ఋతువుకు చివరిదైన ఆ సూర్యకాంతిని తాము పూర్తిగా వినియోగించుకోవాలని వాళ్ళు నిశ్చయించుకున్నారు.

నిత్యసంకోచిగా, ఆదుర్దాగావున్న మేడమ్ రేఖిన్‌ను వదలి, వాళ్లు ముగ్గురూ అద్దెకారులో బయలుదేరారు. పేరిస్‌నగరాన్ని దాటి, నగరప్రాకారాలఆవల కారు దిగారు. అక్కడినుంచి రాజమార్గం వెంటే సేంటు - ఓవెన్‌కు నడువ సాగారు. మిట్టమధ్యాహ్నమయింది. సంపూర్ణ సూర్యకాంతిలో - దుమ్ముకమ్మిన ఆ రోడ్డు, మంచుగడ్డవలె కళ్ళుపోగొట్టేటంత తెల్లగా మెరుస్తూంది. గాలి బరువుగా, ఘాటుగా మండిపోతున్నది. థెరెసా భర్తచేతి నాలంబనంగా చేసుకుని, గొడుగు వేసుకొని, మెల్లగా నడుస్తూంది. భర్త పెద్ద జేబు గుడ్డతో ముఖానికి గాలి విసురుకొంటూ నడుస్తున్నాడు. వాళ్ల వెనుకగా లారెంటు నడుస్తున్నాడు. సూర్యుడతని మెడను కాల్చివేస్తున్నాడు. కాని అతను లక్ష్యంచేస్తున్నట్లు లేదు. ఈలవేస్తూ, రాళ్ళను బంతుల్లా తన్నుతున్నాడు. ఒకోసారి, తీవ్రకాంతులు విరజిమ్ముతూన్న కళ్ళతో - తన వుంపుడుగత్తె యొక్క పిరుదులవూపును గమనిస్తున్నాడు.

సేంట్ - ఓవెన్ చేరగానే- ఒక చెట్లగుబురుగాని, నీడలోవుండే పచ్చనిగరికెతివాసీనిగాని హడావుడిగా వెదుక సాగారు సీనేనదిలో వున్న ఒకదీవిమీదికి ఐదిదాటి వెళ్ళారు. అక్కడొక అడవిలోకి నడిచారు. రాలిన ఆకులు నేలమీద మందంగా పడివున్నాయి. అవి మందమైన ఎర్రతివాసీలుగా వుండి, తమఅడుగులు పడినప్పుడల్లా గలగలలాడుతున్నాయి. అసంఖ్యాక గోథిక్ శిల్పస్తంభాలవలె చెట్లమాన్రులు నిలువుగా పొడవుగా పెరిగివున్నాయి. వాటి కొమ్మలు నడిచేవాళ్ళ తలలకు రాసుకుంటున్నాయి. అందువల్ల నడిచేవారికి కనిపించే దిఙ్మండలం - యాస్పెన్ చెట్ల తెల్లని మొదళ్ళతో, దీక్ చెట్ల నల్లని మొదళ్ళతో, ఎండిన ఆకులరాగి పైకప్పుగా కనిపిస్తుంది. వాళ్ళొకఅడవిలో, ఒక విచారభరిత ఏకాంతంలో, ఇరుకుఖాళీలో, నిశ్శబ్దంగా చల్లగావున్న ప్రదేశంలో వున్నారు. వాళ్ళ చుట్టూవున్న సీనేనదిమర్మరధ్వనులు వాళ్ళకు వినిస్తున్నాయి.

కేమిలస్ పొడిగావున్న ఒక ప్రదేశాన్ని ఎంచుకుని, పొడవాటికోటుఅంచుల్ని పైకిలాక్కుని కూర్చున్నాడు. థెరెసామాత్రం లంగాను ఒక్కసారి సుడిగాలిలా వూపి,ఆకులమీదికి దూకి పడుకుంది. ఆమెలాగా పైకిలేచి ఒకకాలు మోకాలువరకూ కనిపిస్తూంది. ఇతరదుస్తులమడతలు తొలగిపోయి సగంశరీరం బహిర్గతమవుతున్నది. లారెంట్ పొట్టమీద బోర్లాపడుకుని, గడ్డం నేలకానించి ఆమెమోకాలినిచూస్తూ, మిత్రుడుచెప్పేమాటల్ని వింటున్నాడు. కేమిలస్ గవర్నమెంటును నిందిస్తున్నాడు. సీనేనదిలోని ద్వీపాల

నన్నింటినీ - బ్రిటిష్‌వారి పార్కులలాగా - బెంచీలతోనూ, ఇసుకదోవలతోనూ, కత్తిరించిన చెట్లవరుసలతోనూ-ట్యూలరీస్‌లాగా సుందరంగా మార్చెయ్యాలంటున్నాడు.

వాళ్ళా అరణ్యాశ్రమంలో మూడుగంటలసేపు గడిపారు. సూర్యుడు కాస్త చల్లబడ్డతర్వాత, గ్రామసీమల్లో కాస్సేపుతిరిగి, తర్వాత భోజనానికి వెళ్ళవచ్చనుకున్నారు. కేమిలస్ తనఆఫీసునుగురించి ఏమేమో చెప్పాడు. తర్వాత కొన్ని వెర్రిమొర్రి కథలు వినిపించాడు. ఇక అలసిపోయి, వెల్లకిలాపడుకుని నిద్రపోయాడు. అతడు టోపీతీసి ముఖాని కడ్డంగా పెట్టుకున్నాడు. థెరెసా కళ్ళుమూసుకుని, చాలాసేపటి నుంచీ నిద్రపోతున్నట్లు కనిపిస్తున్నది.

అప్పుడు లారెంట్, నిశ్శబ్దంగా ఆయువతి దగ్గరకు ప్రాకి వెళ్లాడు పెదవులుజాపి ఆమె బూట్లనూ, చీలమండనూ ముద్దుపెట్టుకున్నాడు. భూమినుంచి వస్తున్న ఘాటైన వాసనలూ, థెరెసా రాసుకున్న సున్నితమైన అలంకార సువాసనలూ కలిసి అతనిలోనికి చొచ్చుకుపోయి, అతని రక్తాన్ని మేల్కొలిపాయ్. అతనినరాల్ని కలత పెట్టాయ్. నెలరోజుల్నుంచీ అతను కసిగా బ్రహ్మచర్యం అవలంబిస్తున్నాడు. సేంట్-ఓవెన్‌వరకూ రోడ్డుమీదనడిచేటప్పుడే అతనిలో జ్వాలలు రగిలాయ్. ఇప్పుడిక్కడ నిర్జన ఏకాంతంలో, కామోద్రేకాన్ని కలిగించేనీడలూ నిశ్శబ్దాల మధ్య నున్నాడు కాని, తనకుచెందిన ఈ స్త్రీని తాను తన శరీరానికి హత్తుకోలేకపోతున్నాడు. ఆమెభర్త మేలుకోవచ్చు, తనను చూడవచ్చు. తానింతకాలమూ తీసుకున్న జాగ్రత

లక్ష్మీ వమ్ము జేయవచ్చు. ఆమనిషి తన కెప్పుడూ అడ్డంకే. ఈప్రియుడు– నేలమీదసాగిలబడి, థరెసా లంగాచే దాదాపు దాయబడి, వణుకుతూ, వగరుస్తూ – ఆమెబూటుమీదా, తెల్లని మేజోడుమీదా పదేపదే నిశ్శబ్దంగా ముద్దులు పెట్టుకున్నాడు. థరెసాఏమీకదలకుండా. చచ్చినట్లుపడుకునివుంది. లారెంట్ ఆమె నిజంగా నిద్రపోతున్నదనుకున్నాడు.

వీపునొప్పిపుట్టగా అతడు లేచి, ఒకచోటుకు ఆనుకున్నాడు. అప్పుడు ఆయువతి ఆకాశంలోకి చూస్తున్నదనీ, ఆమెవిశాలనేత్రాలు మెరుస్తున్నాయనీ గమనించాడు. వెనుకకు సాచినచేతులమధ్యగల ఆమెముఖం పాలిపోయినట్లూ, శిలాప్రతిమలా అయినట్లూవుంది. థరెసా ఆలోచిస్తున్నది. కదలని ఆమెకళ్లు – చీకటితప్ప ఏమీ కనిపించని మహా అగాధాల్లాగా వున్నాయి. ఆమె కదల్లేదు. తనవెనుక నేనిలిచివున్న లారెంటువైపు కళ్ళయినా తిప్పలేదు.

ఆమెప్రియుడామెవంక చూచాడు. తనప్రణయచర్యలకు కూడా ఆమె అంతనిశ్చలంగా, మౌనంగా, వుండడంవల్ల అతడు దాదాపు భయపడ్డాడు. తెల్లగా నిర్జీవంగావున్న ఆమె ముఖం – కాల్చే వాంఛతో నిండిన భయాన్ని కలిగించింది. అతడు క్రిందికివంగి, ఆకనురెప్పలు మూసుకునేట్లు వాటిమీద ముద్దుపెడదామనుకున్నాడు. కాని, దాదాపు ఆమె లంగాకొసల మధ్య – కేమిలస్ కూడా వున్నాడు, నిదపోతూ. వంకరతిరిగిన బడుగుదేహంతోపరున్న ఆదార్భాగ్యుడు మెల్లగా గుర్రుపెడుతున్నాడు. అతని ముఖాన్ని కప్పిన టోపి క్రిందుగా – తెరచుకునివున్న నోరు

కనిపిస్తూనే వుంది. నిద్రలో వికృతంగాతిరిగిన ఆనోరు- మూర్ఖ పుటెగతాళిచేస్తున్న ట్లున్నది. అతని చిన్నిగడ్డంమీద పల చగావున్న, ఎర్రనిపొట్టి వెంట్రుకలు అతని తెల్లని చర్మం మీద మరకల్లా వున్నాయ్. అతనితల వెనక్కు విరుచుకుని వుండడంచేత, ముడుతలకంఠం స్పష్టంగా కనిపిస్తూంది. అత డూపిరిపీల్చినప్పుడల్లా - ఇటుకరంగువంటికంఠముడి పొడుచుకు వచ్చి, పైకీ క్రిందికీ ఆడుతున్నది. ఈ విధంగా సాచిపడివున్న కేమిలస్ అసహ్యంగా, నీచంగా కనిపిస్తున్నాడు.

అట్లా అతనివైపుచూస్తూ నిల్చునివున్న లారెంట్ హఠాత్తుగా తన మడమను పైకెత్తాడు. ఒక్క తన్నుతో కేమిలస్ ముఖాన్ని బదాబదలు చేసేద్దా మనుకున్నాడు. థెరెసా పెగలివచ్చే కేకను బలవంతాన దిగమింగింది. తెల్ల బారి, కళ్లు మూసుకుంది. రక్తంచింది తనమీద పడుతుందే మోనన్నట్లుగా తలను అవతలికి తిప్పుకుంది.

లారెంట్ కొన్ని క్షణాలసేపు - కేమిలస్ నిద్రాము ఖంమీది కెత్తిన పాదం అలానేవుంచి నిలబడ్డాడు. తర్వాత మెల్లగా కాలును వెనక్కులాక్కుని, కొన్నిఅంగలు అవత లికి నడిచాడు. ఏ పిచ్చివాడోతప్ప మరెవ్వరూ ఆవిధంగా హత్య గావించరని తనకుతాను చెప్పుకున్నాడు. ఆ తల చిదుకగొట్టబడినట్లయితే దేశంలోని పోలీసు శాఖంతా తన వెంటబడేట్లు చేసేదే. తాను కేమిలస్‌ను వదిలించుకో దలచుకుంది - థెరెసాను పెండ్లి చేసుకునేందుకేగాని మరొ కందుకుగాదు. తను నేరంచేసిన తర్వాత కూడా - స్వేచ్ఛగా

బహిరంగంగా - వృద్ధమైకాడ్ చెప్పిన కథలోని బండివాని సాంతకునిలాగా - బ్రతుకదలచాడు.

అతడు నదిఒడ్డుకు వెళ్లి, ఏదోమత్తులో వున్నట్లుగా నీటినిచూచాడు. తటాలున వెనక్కు తిరిగి అడవిలోకివచ్చాడు. అతడొక యెత్తును నిశ్చయం చేసుకున్నాడు. తనను ఏ అపాయంలోకీ నెట్టలేని సులభోపాయపుహత్యనుగురించి ఆలోచించాడు.

నిద్రపోయేవాడిముక్కులోగడ్డిపోచదోపి గిలిగింతలతో నిద్రలేపాడు. కేమిలస్ తుమ్మేడు. లేచాడు. అదొక గొప్పహాస్యం అనుకున్నాడు. తన నెప్పుడూ నవ్వించే లారెంట్ హాస్యాలకు - తా నతడి నెంతో ప్రేమిస్తున్నాడు. కళ్లు మూసుకునివున్న భార్యను కుదిపాడు. థెరెసా లేచి, నలిగిపోయి ఆకులు రాలివున్న లంగాను దులుపుకుంది. వాళ్లు ముగ్గురూ అడ్డుతగిలే కొమ్మల్ని వంచుకుంటూ ఆ ఏకాంత ప్రదేశాన్ని వదిలి వెళ్లారు.

వాళ్లు ఆదీవిని వదలి, నదిపాయను దాటి, శెలవు లను భవిస్తున్న గుంపులతో నిండినరోడ్లూ, దోవల వెంట నడిచారు. జిగేలుమనే రంగులగుడ్డలు ధరించినబాలికలు పొదలమధ్యగా పరుగెత్తుతున్నారు. పడవనడిపే కళాసులగుంపొకటి పాడుకుంటూ వెళ్ళిపోయింది. శేషజపు దంపతులూ, వృద్ధులూ, భార్యాసమేతులైన గుమాస్తాలూ - ఒకరి వెనుక నొకరుగా మెల్లగా నడిచిపోతున్నారు. ప్రతీరోడ్డూ జనసమ్మర్దమైన రద్దీవీధిగా వుంది. సూర్యుడు మాత్రం తనవిశాలస్థిమితాన్ని కోల్పోలేదు. అది దిఙ్మండలంలోకి కృంగిపోతూ - ఎర్ర

వారుతున్న చెట్లమీదికీ, తెల్లని రోడ్లమీదికీ మసకబారిన తెలికాంతుల్ని ప్రవహిస్తున్నది. చల్లబడుతున్న ఆకాశంలో నుంచి, పదునైన చలి దిగివస్తున్నది.

కేమిలస్ తనచేతిని థెరెసా కాసరాగా అందించలేదు. అతడు లారెంట్‌తో మాట్లాడుతున్నాడు. మిత్రుని హాస్యాలకూ; నీళ్ళపడియలు దాటేటప్పుడూ పెద్దపెద్ద రాళ్ళు ఎత్తేటప్పుడు అతడు ప్రదర్శిస్తున్న బలాధిక్యతకూ — నవ్వుతున్నాడు. ఆ యువతి తలవంచుకుని, రోడ్డు అవతలి అంచు వెంబడే నడుస్తున్నది. ఒకోసారి వంగి, గడ్డిపోచలు లాగుతున్నది. వాళ్ళకంటే కాస్త వెనుకబడినప్పుడు - ఆమె ఆగి దూరంనుంచి తన భర్తనూ, ప్రియునీ పరిశీలనగా చూస్తోంది.

చివరికి కేమిలస్- 'ఏయ్! నీ కాకలిగావడంలా?' అని కేకేశాడు.

'ఆ' అని జవాబిచ్చింది.

'అయితే - తొందరగా రా!' అన్నాడు.

థెరెసాకు ఆకలిమాత్రం కావడంలేదు - అలప్రా ఆదుర్దా వున్నవి. ఆమెకు లారెంట్ వేసిన పథకాలు తెలియవు. ఆతురతవల్ల ఆమె కాళ్ళు వణికినయ్.

ఆ ముగ్గురూ నదివైపుకు తిరిగివచ్చి, ఒక హోటల్ కోసం వెదికారు. జిడ్డునూనె, సారావాసనవేస్తున్న ఒక చౌకబారు హోటలులో — కొయ్యచెక్కల నేలమీద ఒక మేజా ఖాళీగా దొరికింది. అదంతా కేకలతోనూ, పాటలతోనూ, పాత్రలమోతలతోనూనిండినట్లుంది. భోజనాల

గదులన్నింటిలోనూ బిగ్గరగా మాట్లాడుకునే గుంపులు కూడాయ్. వాళ్ళగల్లంతుకు, పలుచని అద్దుచెక్కలు ప్రతిధ్వనిసంగీతాన్ని వంతగలుపుతున్నాయ్. వడ్డనవాళ్ళు ఎక్కుతూంటే మెట్లు వణికిపోతున్నాయ్.

మేడమీద, ఆరుబయట – నదినుంచి వస్తున్నగాలి– మాడే కొవ్వువాసనల్ని పారద్రోలుతున్నాయ్. థెరెసా పిట్టగోడమీద ఆనుకుని – క్రింది నదీతీరాన్ని చూస్తున్నది. ఎడమ, కుడివైపుల రెండువరుసలుగా ఆరుబైటి ఫలహారశాలలూ, చిల్లరబడ్డీదుకాణాలూ వున్నాయి. చెల్లాచెదరుగా అల్లుకున్న పచ్చని ఆకుల క్రిందగా, పొదరిండ్లక్రింద గల మేజాబల్లలమీది గుడ్డల తెల్లదనం, పురుషులకోట్ల నల్లదనం ఆడవాళ్ళ లంగాల మెరిసేరంగులూ థెరెసాకు కనిపించాయి. జనం లోపల లేకుండా వస్తున్నారు, వెళుతున్నారు. అరుస్తున్నారు, పరుగులు దీస్తున్నారు. ఈ జనాలరొదకు తోడుగా చేతితో వాయించే సంగీతవాయిద్యాల శోకభరిత స్వరాలు మెండయ్యాయి.

థెరెసా నిలచినచోటుకు తిన్నగా క్రింద – వేశ్యవాటికలనుంచి వచ్చిన యువతులు, పచ్చికలేని ఖాళీ ప్రదేశంమీద గుండ్రంగా నాట్యంచేస్తూ బూతుపాటలు పాడుతున్నారు. వాళ్ళటోపీలు వెనక్కుజారి మెడలమీద పడినాయి. తలలు క్రిందికి విరబోసుకున్నాయి. వాళ్ళు ఒకరిచేతు లొకరు పట్టుకుని చిన్నపిల్లల్లా గెంతుతున్నారు. బాల్యాన్ని వీడి యౌవనప్రాంగణంలో కాలుపెడుతున్న వారి కంఠస్వరాలు బిగ్గరై వారికే కొత్త అనిపించు

తున్నాయి. వాళ్ళ పాలిపోయిన ముఖాలు సరసుల మొరటు ప్రణయకలాపాలవల్ల గీతలుపడి కన్యాత్వపుసిగ్గునుప్రదర్శిస్తున్నాయ్. అపవిత్రమైన వారి విశాలనేత్రాలలో క్షణమాత్రంసేపు లేహృదయపుకన్నీరు తిరిగింది. వారినృత్యాన్నిచూస్తున్న విద్యార్థులు-తెల్లని పుగాకుపైపులుకాల్చుతూ మోటసరసాలు విసరుతున్నారు.

ఆవల, సీనేనదిమీదా, అవతలికొండలమీదా సాయంసమయప్రశాంతి పాదుకొంది. ఒకరకమైన నీలివాతావరణం చెట్లను పారదర్శకపుమంచులాగా కమ్ముకున్నది.

లారెంట్ కొయ్యకటకటాలమీద ఆనుకుని 'ఇలారా' వెయిటర్' అని వడ్డనదారును పిలిచాడు. తోటివారితో 'భోజనం సంగతేమిటి?' అన్నాడు. మళ్ళీ ఏదోమంచిఆలోచన వచ్చినట్లుగా "ఇదుగో కేమిలస్, భోంచేసేముందు మనం కాస్సేపు పడవమీకారుకెళితే ఎలాగుంటుంది? ... అలాచేస్తేవీళ్ళు మనకు ప్రత్యేకంగా ఒకకోడిని కోడిగానే వేపుడుచేసివుంచే వ్యవధిదొరకుతుంది. ఏగంటసేపో మనం దానికోసం ఎదురు చూస్తూ ఇక్కడకూర్చుంటే విసుగుపుడుతుందికూడాను' అన్నాడు.

కేమిలస్ హుషారుగా - 'నీ యిష్టం... కాని, థెరెసాకు ఆకలవుతున్నట్లుందే' అన్నాడు. ఆమె - తనను సునిశితంగా చూస్తున్నలారెంటుచూపును గ్రహించి - వెంటనే 'లేదులేదు, నాకేంతొందరలేదు' అంది.

వాళ్ళు కలిసికట్టుగా క్రిందికి దిగారు. మద్యవిక్రయప్రదేశాన్నిదాటుతూ తమకు భోజనం సిద్ధంచెయ్యమనీ, ఒక

మేజాబల్ల ప్రత్యేకించి వుంచమనీ, ఒకగంటలో తిరిగివస్తామనీ చెప్పారు. ఆ హోటలువాళ్ళు చిన్నపడవలు అద్దెకిస్తారు గనుక, యజమానిని తమతోవచ్చిఒకబోటును విప్పి ఇమ్మన్నారు. లారెంటు ఒక ఇరుకు పిన్నీసు (చిన్నపడవ)ను ఎంచి తీసుకున్నాడు. అది మరీ తేలిగ్గా వుండటాన కేమిలస్ భయపడ్డాడు. 'దీనికుంపతెగా! మనం దీంట్లో ప్రాణాలు బిగబట్టుకుకూర్చోవడం మంచిది. లేకపోతే మనల్ని మంచి స్నానమే చేయిస్తుంది' అన్నాడు.

అసలు సంగతేమిటంటే- ఆగుమూస్తాకి నీళ్ళంటే వల్లమాలినభయం. వెర్నన్‌లో బాల్యదశలో నిత్యరోగిష్టిగా వుండడంవల్ల సీనేనదిలో ఈతవేసేయోగ్యత లేకపోయింది. తనతోటి విద్యార్థులంతా పరుగెత్తి నీళ్ళలో దూకుతూంటే తను వెచ్చనికంబళ్ళమధ్య పడుకుని వుండవలసివచ్చేది. లారెంటు ఈతలో అతిసాహసుడు, పడవ నడపడంలోవిసుగు లేని షికారీ. కేమిలస్‌కు - లోతునీళ్ళంటే ఆడవాళ్ళకూ, పసిపిల్లలకూ వుండేంతభయం శాశ్వతంగా వుండిపోయింది. అతడా పిన్నీసుతలభాగం ఘట్టిగావున్నదాలేదా అని తేల్చుకునేందుకు - కాలితో తోసి చూచాడు.

లారెంటు నవ్వుతూ'పదవోయ్ - ఎక్కు నీకెప్పుడూ 'భయమే' నన్నాడు. కేమిలస్ నావ తలమీద యెక్కి మెల్లగా వెనుకభాగాన కూర్చునేచోటుకు వెళ్ళాడు. తనపీఠంక్రింద కొయ్యచెక్కలు అనగానే ఆసనశుద్ధిగాకూర్చుని; తాను ధైర్యవంతుడ నని తెలియజేసేందుకు సరసాలాడసాగాడు.

లారెంటు పడవనుకట్టివేసేమోకు పట్టుకుని ఒడ్డునే వున్నాడు. థెరెసా తనప్రియుని ప్రక్కనే గంభీరంగా నిశ్చలంగా నిలచివుంది. లారెంటువంగి, గుసగుసస్వరంతో, తొందర తొందరగా 'జాగ్రత్త... ...నేవాణ్ని నీళ్ళలో తోసేస్తాను... నేను చెప్పినట్లు చెయ్యి... అంతా నా కొదిలెయ్'' అన్నాడు.

ఆ యువతి భయంకరంగా పాలిపోయింది. అక్కడే పాతుకుపోయినట్లుగా నుంచుంది. ఆమె బిగుసుకుపోయింది. కళ్లు పెద్దవయ్యాయ్. లారెంటు మళ్లీ ''పడవలో కెక్కు-ఊ!''అని గొణిగాడు.

ఆమె కదల్లేదు. ఆమె మనసులో భయంకర సంఘర్షణ జరుగుతూంది. తాను ఏడుస్తానేమోనసీ, నేల కూలుతానేమోనసీ భయపడి; - తన శక్తినంతా ఉపయోగించి మనసును బిగబట్టుకుంది.

కేమిలస్ బిగ్గరగా - ''హోహ్హో! లారెంట్ - థెరెసా వంక చూడు... భయపడింది - అవిడే! ... పడ వెక్కుతుందా, ఎక్కదా...'' అన్నాడు. అతడు వెనుకనున్న పీఠంమీద బారజాపుకు కూర్చుని, కాళ్లు అటూయిటూ పడవఅంచుల మీద వేసి - తాను నిర్భయుడ నన్నట్లు ప్రవర్తిస్తున్నాడు. థెరెసా అతనివేపు విచిత్రంగా చూచింది. ఆ దౌర్భాగ్యుని ఎగతాళినవ్వు - కొరడాదెబ్బలాగా ఆమెకు ఛెళ్ళునతగిలి, ముందుకు నడిపింది. ఆమె ఒక్క ఉదుటున పడవలోకిదూకింది. ఆమె ముందుభాగానే వుండిపోయింది. లారెంటు తెడ్లుతీసుకున్నాడు. పడవ ఒడ్డునువదిలి,ద్వీపాలవైపు మెల్లగాకదిలింది.

సంధ్యాసమయం అయింది. చెట్లనీడలు పెద్దవిగా పడుతున్నాయ్. నదీతీరాల వెంబడే నీరు నల్లనయింది. నది మధ్యలో తెలివెండిలాగా తెరలుతెరలుగా మెరుస్తున్నది. ఆ పడవ త్వరగానే నదిమధ్యకు చేరింది. తీరాలనుంచి వచ్చే ధ్వనులు మందగిస్తున్నాయ్. పాటలూ కేకలూ అక్కడికి చేరేసరికి అస్పష్టంగా, విచారంగా, భారంగా వినపడుతున్నాయ్. వాళ్ళ కింక మండే ధూళివాసనలు రావడంలేదు. స్వచ్ఛమైనగాలి వీస్తున్నది. చలిచలిగా వుంది.

లారెంటు తెడ్లువేయడం ఆపి, నావను నీటివాలున యిచ్చవచ్చినట్లు పోనిచ్చాడు.

ఎదురుగా ద్వీపాలు ఎర్రని పెద్దగుంపుల్లా కనిపిస్తున్నాయ్. నదిఒడ్డులు రెండూ - బూడిదరంగు మచ్చలుగల ముదురు జేగురురంగుతో - దిఙ్మండలాన్ని కలుసుకుంటున్న రెండు వెడల్పయిన గీతల్లా వున్నాయ్. ఆకాశమూ, నీరూ కూడా ఒకేరకమైన తెల్లని పదార్థంతో చేయుబడినట్లు కనిపిస్తున్నాయ్. హేమంతఋతుసంధ్యాకాంతికన్న - శోకభరిత ప్రశాంతి మరిదేనికీ వుండదు. చలిగాలికి సూర్యకాంతి పాలిపోతుంది; చెట్లు పండుటాకుల్ని రాల్చి వేస్తూంటాయి. వేసంగిసూర్యుని తీవ్రవేడిమికి మ్రగ్గిపోయిన గ్రామప్రకృతి- మొట్టమొదటి చలిగాలుల వెంట మృత్యువుకూడా వచ్చినట్లు మారుతుంది. ఆకాశంలో నిరాశామయనిట్టూర్పులు ధ్వనిస్తాయి. చీకటి ముసుగులు కప్పుతూ రాత్రి వస్తుంది.

ఆ ముగ్గురూ మౌనంగా వున్నారు. ప్రవాహపువాలునుబట్టి మెల్లగా సాగుతున్న పడవలో అలాకూర్చుని - చెట్ల

చిటారుకొమ్మలమీది చివరి ఎరుపుకాంతికూడా అదృశ్యం కావడం చూస్తున్నారు. వాళ్ళు ద్వీపాలను సమీపిస్తున్నారు. ఆ ఎర్రని గుబుర్లు నల్లబడినాయి. సంధ్యాకాంతిలో ప్రకృతి దృశ్యంలోని వివరాలు లుప్తమయిపోయినయ్. సీనేనదీ, ద్వీపాలూ, కొండలూ - పట్టువంటి మంచులో లీనమవుతున్న బూడిద, గోధుమరంగుల ముద్దల్లావున్నాయ్.

కేమిలస్, చివరికి పడవకడ్డంగా బోర్లాపడుకున్నాడు. తల నీటిమీదికి జారినట్లు పెట్టి, చేతులు నదిలోముంచాడు. 'అరి భగవంతుడా! నది చలిగా వుంది. అందులో నే నేమైనా సరే తలదూర్చాను' అని కేకబెట్టాడు.

లారెంట్ బదులు పలకలేదు. ఒక క్షణంసేపు నదీ తీరాలను రెంటినీ ఆందోళనతో పరిశీలించాడు. పెదవులు కొరుక్కుంటూ, తన విశాలహస్తాలను తొడలమీద రుద్దుకున్నాడు. థెరెసా - తలను కొంచెం వెనక్కువాల్చి, నిశ్చలంగా ఊపిరి బిగబట్టి నిరీక్షిస్తున్నది.

పడవ - రెండుద్వీపాల మధ్యకు నది చీలే చీకటి ఇరుకుపాయలోనికి పోబోతున్నది. ఒక ద్వీపాని కావలగా పడవ కళాసులు పాడడం వినిపించింది. వాళ్లు సీనేనది ఎగువకు వస్తున్నట్లున్నది. తమ కెగువగా నదంతా ఖాళీగావుంది.

ఇంక - లారెంటు పైకిలేచి, కేమిలస్ నడుమును గట్టిగా పట్టుకున్నాడు. ఆ గుమాస్తా పకపకానవ్వుతూ - 'ఆపు! చక్కిలిగిలిగా వుంది. ఇప్పుడు నీ సరసాలొద్దు! ఆపవోయ్! నన్ను పడేస్తావ్‌సుమా' అన్నాడు.

లారెంట్ ఆతన్ని మరింత గట్టిగా పట్టుకుని, కిందికి పడదోశాడు. కేమిలస్ తలత్రిప్పి - భయంకరంగా ముడుతలు పడ్డ మిత్రుని ముఖాన్ని చూశాడు. అతనికర్థం కాలేదు. ఒక రూపరహితమైన భయం అతన్ని ఆవహించింది. బిగ్గరగా అరుద్దామనుకున్నాడు - కాని, ఒక మొరటుచేయి అతని కంఠాన్ని పిసుకుతూంది. ఆత్మరక్షణార్థం శ్రమించే జంతువు వలె - అతడు మోకాళ్ళమీద లేచి, పడవఅంచును గట్టిగా కౌగలించుకున్నాడు. ఆ విధంగా కొన్ని క్షణాలసేపు పెనగు లాడాడు. గొంతు బిగిసిన, కీచురుస్వరంతో - 'థెరెసా! థెరెసా!' అని పిలిచాడు.

ఆమె పడవలోని ఒక పీఠాన్ని గట్టిగా ఆధారం చేసు కుని అంతా చూస్తున్నది. పడవ నదీ కెరటాలమీద వూగుతూ కిర్రుకిర్రుమంటున్నది. ఆమె కళ్ళు మూసుకోలేక పోతున్నది. జరుగుతున్న పెనగులాటయొక్క భయంకర దృశ్యం మీదినుంచి దృష్టి కదలకుండా, ఏదో ఒక భయం కరమైన వత్తిడి ఆమెనుబలవంతం చేస్తున్నది. ఆమెకళ్ళు అలా తెరచుకునే వున్నాయి. ఆమె నిశ్చలంగా, మూగగా వుండి పోయింది.

ఆ దౌర్భాగ్యదామోదరుడు, కొనవూపిరితో - 'థెరెసా! థెరెసా!' అని అరిచాడు.

ఈ చివరి ప్రార్థనతో, థెరెసా వెక్కి-వెక్కి ఏడ్వ సాగింది. ఆమె దిటవు సడలిపోయింది. ఆమె యెంతోకాలం నుంచీ భయపడుతున్న ఉన్మాదావేశం ప్రజ్వరిల్లి - వణికి

పోతూ, నావ అడుగుకు కూలిపోయింది. వివశమై, వికలమై, నిశ్చలంగా అక్కడే వుండిపోయింది.

లారెంట్ ఇంకా ఒకచేత్తో కేమిలస్ కంఠాన్ని పిసుకుతూ,కుదుపుతూ నేవున్నాడు. చివరికి రెండోచేతిసహాయంతో కేమిలస్‌ను పడవఅంచునుంచి విడిగా లాగేశాడు. కేమిలస్‌ను పసిపిల్లడిలా, చేతులమీద గాలిలోకి ఎత్తేశాడు. లారెంట్ తల ఒక ప్రక్కకు వంగి, రెండోవైపు మెడ కనిపిస్తున్నది. బాధితుడు క్రోధభయాలతో ఉన్మాదియై హంతకుని చేతుల్లో అటునిటు గింజుకున్నాడు. కొంచెం ముందుకు బరువుగా వాలి తన హంతకుని మెడమీద కరిచాడు. హంతకుడు బాధకు వెలువడుతున్న కేకను అణచుకుంటూ, ఆ గుమాస్తాను తటాలున నదిలోకి విసరడంలో – కేమిలస్ పళ్ళు తన మెడమీద బెత్తెడంత చర్మాన్ని చీల్చివేసినయ్.

కేమిలస్ కెవ్వుమని కేకవేస్తూ పడిపోయాడు. రెండు మూడుసార్లు మునుగుతూ తేలుతూ, మందంగా మానంగా అరిచాడు.

లారెంట్ క్షణంకూడా వృధాపోనివ్వలేదు. తన గాయాన్ని కప్పిపుచ్చేందుకు కోటుకాలర్ పైకిలేపాడు.మూర్ఛపోతున్న తన వుంపుడుగత్తెను కౌగిలిలోకి తీసుకుని పడవ అంచును బరువుగా తన్నాడు. బరువుమారి బోటుతల్లక్రిందులైంది. అతడు థెరెసాను కౌగిలించుకుని నదిలోకి దూకాడు. ఆమెను నీటిపైకెత్తి పట్టుకొని, సహాయంకోసం జాలి కలిగేట్లు అరువసాగాడు.

అంతకు ముందు ఆ ద్వీపాని కానలగా వినిపించిన పాటలు పాడిన కళాసులు - అతని కేకలు విని త్వరత్వరగా తమ పడవను నడుపుకొచ్చారు. ప్రమాదం జరిగిందని చూడ గానే తెలుసుకుని, థెరెసాను తమ పడవలోకి లాక్కుని, ఒక బల్లమీద పడుకోబెట్టారు. వెంటనే లారెంట్ మిత్రుని మరణానికి దుర్భరంగా శోకాలు పెట్టసాగాడు. తను నీళ్ళలో మునిగి - కేమిలస్ కనుపించజాలని ప్రదేశాల్లో - కేమిలస్ కోసం వెదుకసాగాడు. ఏడుస్తూ రక్షకనావలోనికి తిరిగి వచ్చాడు. విచారంగా చేతుల్తో తల బాదుకున్నాడు, జుట్టు పీక్కున్నాడు. కళాసులు అతన్ని సముదాయించేందుకు, సమాధానపరిచేందుకు ప్రయత్నించారు.

అత డేడుస్తూ - "అది నాతప్పే... ఆ బలహీనుణ్ని అట్లా పడవలో గంతులు వేయకుండా, గిరగిరా తిరక్కుండా ఆపవలసింది... క్షణంసేపు మేమందరం ఒకే పక్కను వుండే సరికి పడవ తల్లక్రిందులయింది.... అతడు మునిగిపోతూ తన భార్యను రక్షించమని నన్ను అర్థించాడు' అన్నాడు.

ఇలాంటి సందర్భాలలో మామూలుగా జరిగేటట్లు గానే - ఒకరిద్దరు కళాసులు తాము ప్రమాదం జరగడం కళ్ళారా చూచామని గట్టిగా చెప్పసాగారు.

వాళ్లు - 'మేం మిమ్మల్ని చూచాం... అబ్బ, ఎంత ఘోరం! పడవ, నేలంత నిశ్చలంగావుంటుందా... అయ్యో! పాపం ఆ ఆడపిల్ల, మూర్ఛ తేరుకునేసరికి ఎంత ఇదై పోతుందో!' అన్నారు.

వాళ్ళు తమ పడవనెక్కి, ముందుకు నడిపి, బోర్లా పడిన ప్రమాదపునావను సరిగా తిప్పి, తమ నావకు కట్టుకుని వడ్డుకుచేర్చారు. థెరెసా లారెంట్‌లను - వాళ్ళు చెప్పిన భోజనం సిద్ధంగావున్న హోటలుకు తీసుకెళ్లారు. కొద్దిసేపటికే ఈ ప్రమాదవార్త 'సేంట్-ఓవెన్' అంతా ప్రాకిపోయింది. ఆ కళాసులు దాన్ని తాము కళ్ళారాచూచినట్లు వర్ణించారు. హోటల్ బైట సానుభూతి చూపేగుంపుకూడింది.

ఆ హోటలు యజమానీ, అతనిభార్యా చాలా దయాపరులు. పడవ ప్రమాదానికి లోనైనవారికి తమగుడ్డలు కావలసినన్ని వాడుకోమని యిచ్చారు. థెరెసా మూర్ఛ తేరుకున్నతర్వాత, సంధి గొట్టినట్లుగా వెక్కి వెక్కి ఏడ్వ సాగింది. ఆమెను నిద్రపుచ్చడందప్ప గత్యంతరం కనిపించలేదు. ఇంతకుముందు ప్రదర్శింపబడిన రాక్షస హాస్యనాటికకు ప్రతికృతికూడా సాయపడింది.

థెరెసా కొంత తేరుకుని శాంతపడినతర్వాత లారెంట్ ఆమెను హోటలువాళ్ళ సంరక్షణకు వదిలివెళ్లాడు. తప్పకుండా తనే పేరిస్‌కు తిరిగివెళ్ళి - మేడమ్‌రేఖిన్‌కు ఈ ఘోరవార్తను సాధ్యమైనంత నెమ్మదిగా తెలియజెయ్యాలని పట్టుబట్టాడు. అసలు, అంతరంగంలో థెరెసాయొక్క మానసికాందోళన అతనికి భయం కల్గించడమే ఈ త్వరిత ప్రయాణానికి కారణం. ఆమెకు ఆలోచించుకోడానికీ, తాను నటించవలసిన పాత్రను అర్థం చేసుకునేందుకూ తగినంత వ్యవధి యివ్వడం మంచి దనుకున్నాడు.

కేమిలస్‌కోసంతయారైనభోజనాన్ని ఆకళాసులుతిన్నారు.

12

పేరిస్‌కు బస్సులో తిరిగివెళుతూ, ఒకచీకటిమూలను కూర్చుని లారెంట్ తను అనుసరించవలసిన పథకాన్ని నిశ్చయించుకున్నాడు. తను ఏమాత్రమూ శిక్షింపబడకుండా తప్పించుకోవడం ఖాయం అనుకున్నాడు. విజయవంతంగా ముగింపబడిన నేరంవల్ల కలిగేరాక్షసస్థైర్యానందంతో అతని మనస్సు నిండిపోయింది. నగరప్రాకారద్వారాన్ని చేరగానే బస్సుదిగి 'రూ-డీ-సీనే' లోని మైకాడ్ ఇంటికి టేక్సీలో వెళ్ళాడు.

లారెంట్ వచ్చేసరికి ఆ మాజీ పోలీసుఅధికారి ఆలివియర్, సుజానేలతో భోంచేస్తున్నాడు. లారెంట్ తనమీద ఎవరికైనా అనుమానంకలిగితే ఈ ఆఫీసరు రక్షించేట్లుగా అతని మనసును వశంచేసుకోవాలనీ, మేడమ్‌రేఖిన్‌తో తానే ఆభయంకరవార్తను చెప్పకుండా తప్పించుకోవాలనీ యిక్కడకు వచ్చాడు. తానే ఆమెతో చెప్పే బాధ్యత ఎందువల్లనో యిష్టంలేదు. తా నావార్తచెప్పగానే విపరీతశోకంలో మునిగిపోతుందనీ, తాను తగినంత కన్నీటితో తన పాత్రను నిర్వర్తించలేననీ భయపడ్డాడు. అంతేగాక - తనమనసులో అంతలక్ష్యంలేకపోయినా- ఆమెమాతృశోకం తనను విహ్వాలంచేసేస్తుందనికూడా అనుకున్నాడు.

తనకు చాలీచాలని ముతకబట్టలతో లారెంట్ ప్రవేశించేసరికి, మైకాడ్ అతన్ని ప్రశ్నార్థకంగా చూచాడు. లారెంట్ దుఃఖాతిరేకంవల్లా అలసటవల్లా పూపిరాడనట్లుగా తొట్రుపడుతూ ప్రమాదకథ నంతటినీ చెప్పాడు.

చివరికి 'నేను మీ దగ్గర కొచ్చాను. ఇంతఘోరంగా దెబ్బతిన్న ఆయిద్దరుస్త్రీలనూ ఏంచెయ్యాలో నాకు తోచడం లేదు... నేను ఒంటరిగా అతనితల్లిదగ్గరకు వెళ్ళేధైర్యంలేక పోయింది. మీరుకూడా నాతోరావాలని ప్రార్థిస్తున్నాను' అన్నాడు.

అతడు ఇదంతా చెబుతూండగా ఆలివియర్ అతన్ని సూటిగా, కన్నార్పకుండా చూస్తుంటే – అతనికి భయం వేసింది. ఆ హంతకుడు సరాసరి ఈ పోలీసులమధ్య తల దూర్చాడు ఆ ధైర్యోపాయం తనను రక్షిస్తుందని ఆశించాడు. కానివాళ్ళచూపులు తనమీదపడేసరికి వణుకుపుట్టింది. వాళ్ళకళ్ళలో ఆశ్చర్యమూ, జాలీ మాత్రమే వున్నప్పటికీ – తనమీద అనుమానమే ద్యోతకమవుతున్న దతనికి. సుజానే మరింత బలహీనంగా పాలిపోయి మూర్ఛపోయేట్లుగా కనిపించింది. ఆలివియర్ ఆ మరణాన్ని వూహించుకుని భయపడుతున్నప్పటికీ – అతనిహృదయం పూర్తిగా అచంచలంగా వుండిపోయింది. కాని, అతని ప్రతిభంగిమా వేదనాపూరితమైన ఆశ్చర్యాన్ని ప్రకటిస్తున్నది. తన అలవాటు చొప్పున మాత్రమే లారెంట్ యొక్క ముఖాన్ని తేరిపారచూచాడు. అతనికి వాస్తవ రాక్షసాన్నిగురించి ఈషణ్మాత్రపు టనుమానమూ లేదు. మైకాడ్ – భయాన్నీ, జాలినీ, ఆశ్చర్యాన్నీ తెలియజేసే క్లుప్తవాక్యాలుచ్చరిస్తున్నాడు. కుర్చీలో అటూ ఇటూ జరుగుతున్నాడు. చేతులు బిగించుకుని కళ్ళెత్తి చూస్తున్నాడు.

ఆయన మధ్యమధ్య నిట్టూర్పులు విడుస్తూ-"అయ్యో, భగవంతుడా!...అయ్యో, దేవుడా! ఎంతభయంకరసంఘటన! ...షికారుగా బైటికివెళ్ళి,హఠాత్తుగా - అలాచనిపోవడం... ఘోరం...పాపం,మేడమ్ రేఖిన్,ఆదురదృష్టమాత...పాపం, ఆమెకేమనిచెప్పగలం! ...నిజంగా నువ్వీక్కడికిరావడంలో మంచిపనిజేశావ్ ... మేంకూడా వస్తాం, పద" అన్నాడు.

ఆయన లేచి చేతికర్ర, టోపీలకోసం భారంగా గదంతా తిరుగుతూ - లారెంట్‌ను మళ్ళీ ఆవిషాదగాథను చెప్ప మన్నాడు. ఆ ప్రమాద వివరాలలో ప్రతీదానికీ మళ్ళీ ఆశ్చర్య విషాదాలు వెలిబుచ్చసాగాడు. ఆనలుగురూకలసి మెట్లుదిగి వెళ్ళారు. షాంట్ - నూఫ్‌దోవ మొగను; మైకాడ్, లారెంటును ఆపి -

'లోపలికి రాకు. నీవుకనబడ్డం ఒక క్ర్యూరప్రత్యక్ష సాక్ష్యంలా వుంటుందిగనుక, మనం దాన్ని ఎడనాడాలి... నిన్నుచూడగానే ఆఅభాగ్యమాత ఏదోప్రమాదం జరిగిందని వూహించుకుని వెంటనేచెప్పుమని గల్లంతుచేస్తుంది...మనం ఆరాక్షసం ఎంతనెమ్మదిగా చెబితే అంత మంచిదిగదా...ను వ్విక్కడే వుండు, మేం వస్తాం' అని చెప్పాడు.

ఆ షాపులో ప్రవేశించాలంటే తల్లడిల్లిపోతున్న ఆహంతకునికి, ఈయేర్పాటు చాలా బాగుంది. అతడు దిటవు తెచ్చుకుని, వీథిఅంచునే అటూయిటూ పచార్లుచేయసా గాడు. ఒకోక్షణానవంజరుగుతున్నదికూడా మర్చిపోతున్నాడు- షాపు వంకా, తనను రాసుకుపోతున్న ఆడవాళ్ళవంకా తిరిగి

తిరిగి చూస్తున్నాడు. అత నావీధిలో అరగంటకుపైగావుండే సరికి—అతని ఆత్మ స్థైర్యం అంతకంతకు యినుమడించింది.

అత డుదయంనుంచీ భోంచెయ్యలేదు. హఠాత్తుగా యిప్పు డాకలైన ట్లుంది. ఒకమిఠాయికొట్లోకి వెళ్ళి పొట్టపట్టి నన్ని కేకులు తిన్నాడు.

గొండెలోని షాపులో హృదయవిదారక దృశ్యం జరుగుతున్నది. వృద్ధ మైకాడ్ ఎంతో జాగ్రత్తగా, మృదువుగా, స్నేహధర్మంగా మాటలుచెబుతున్నప్పటికీ – మేడమ్ రేఖన్ మాటలసందర్భాన్నిబట్టి తనకొడుకు కేదో మహా విపత్తు సంఘటిల్లిందని గ్రహించింది. ఆమె వెంటనే అసలు విషయం చెప్పవలసిందిగా – నిరాశావేశంతో, కన్నీటితో, శోకాలకేకలతో పట్టుబట్టేసరికి ఆమె మిత్రుడు మెత్తబడక తప్పలేదు. నిజంవినేసరికి ఆమెశోకం మరింత విషాదభరిత మయింది. మందంగా వెలువడేవెక్కిలు ఆమెను కదిలించాయి. హఠాత్తుగా దుఃఖం పెల్లుబికినప్పు డామెశరీరంనిటారుగా నిలచేది. ఆమె భయంతోనూ, దుఃఖాతిరేకంతోనూ ఉన్మాదినియైపోయింది. దుఃఖం తనలోతుపానులారేగుతుంటే ఆమె విలవిలలాడుతూ, ఒకోసారి కెవ్వుమని కేకలువేస్తూచాలా సేపు వుండిపోయింది. సుజానే ముసలావిడనడుమును చుట్టి గట్టిగాపట్టుకుంది. ఆవిడ మోకాళ్ళమీద తనతలనుంచి, ముసలావిడముఖంలోకిచూస్తూ కన్నీరుపెడుతున్నది. సుజానే అలాపట్టుకుని వుండకపోతే ముసలావిడ నేలమీదపడి మెలికలు తిరుగుతూ పొర్లాడేది. ఆలివియర్, ఆతని తండ్రీ ఆ

దృశ్యాన్ని చూడలేక తలలటు తిప్పుకుని, తమ కెంతో మనోవికలత కలిగి, మౌనంగా అలానే నిల్చునివున్నారు.

అభాగ్యురాలైన ఆతల్లి- తన కొడుకు సీనేనది బురద నీటిలో మునుగుతూ కాళ్లుచేతులు తన్నుకుంటున్నట్లూ; అతని శరీరం భయంకరంగా ఉబ్బి బిగుసుకుపోయినట్లూ మనోనేత్రాలతో చూస్తున్నది. అదే సమయంలో - అతడు శిశువుగా ఊయెలలో వున్నట్లూ, తాను మృత్యుదేవత నతనినుంచి దూరంగా వుంచుతున్నట్లూకూడా వూహించుకుంటూంది. ఆమె పదిసార్లకుపైగా అతన్ని మృత్యువునుండి రక్షించి పుట్టించి..ది. తాను ముప్పదేళ్ళపాటు అతనిమీద కురిపించిన ప్రేమ మొత్తంతో యిప్పుడొకేసారిగా ప్రేమిస్తున్నది. ..ప్పుడు, హఠాత్తుగా, తనకు దూరంగా, మురికి చన్నీటిలో.. గతిలేని కుక్కలాగా చనిపోయాడు. అప్పుడామెకు ..నతనికి ఎలా వెచ్చనికంబళ్లు కప్పేదో గుర్తుచేసుకుంది. ..తానతన్ని ఎంత జాగ్రత్తగా సాకింది- బాల్యాన్ని ..ంత వెచ్చదనంతో నింపింది. ఎంత లాలనచేసింది- తన ..వాత్సల్యాన్నంతటినీ ఎలా వర్షించింది - అవన్నీకూడా అ.. ..డు భయంకరంగా నీటిలో మునిగిపోయే ఈ రోజు క్రూరకే..నా! ఇవన్నీ తలచుకుంటూంటే - మేడమ్ రేఖిన్ తన గొ..ంతు బిగుసుకుపోతున్న దనుకుంది; నిరాశతో గొంతు పిసుక..ండి తాను చనిపోతే బాగుండుననుకుంది.

వృద్ధ.. మైకాడ్ ఎప్పుడు వెళ్ళిపోదామా అని తొందర పడుతున్నాడు. అతడు సుజానేని మేడమ్‌దగ్గర వదిలి, ఆలివి

యర్‌నూ లారెంట్‌నూ తీసుకుని సెంట్- ఓవెన్ కు బయలు దేరాడు.

దోవలో వాళ్ళు మాట్లాడుకోలేదు. అద్దెకారులో వెనక్కు-వాలి కూర్చున్నారు. కారు రాళ్ళమీద ఎగిరెగిరి పడుతున్నది. చీకటిగావున్న కారులో వాళ్లు నిశ్చలంగా, నిశ్శబ్దంగా వుండిపోయారు. అప్పుడప్పుడు వీధిలోని గేస్ లాంతర్ల కాంతిరేఖలు వాళ్ళ ముఖాలమీద పడుతున్నవి. వాళ్ళ నలా జతకూర్చిన ఘోరసంఘటన, వాళ్ళపై శోకభరిత మౌనపుముసుగును కప్పింది.

వాళ్ళు నదీతీరపు హోటలుకు చేరుకునేసరికి - థెరెసా మంచంలోనే వుంది ఆమెతల[illegible], చేతులూ కాలిపోతున్నాయ్. హోటలు యజమాని ఆమెకు[illegible] జ్వరం తీవ్రంగావున్నదని చెవిలో చెప్పాడు. అసలు వి[illegible]షయం ఏమిటంటే - థెరెసా తా నే ఆవేశాతిరేకంలోనో హ[illegible]త్యావిషయం వెల్లడిచేస్తానే మోనని భయపడింది. తను బలహీ[illegible]తగిలినట్లు ఎత్తు వేసింది. కోల్పోయినట్లూ అనుకుని - జబ్బు[illegible]దర్శి చూడకుండా, నోరూ, కళ్లూ ఘట్టిగా మూసుకుని - ఎ[illegible] మౌనంవహిం మాట్లాడేందుకు భయపడుతూ - శవం[illegible]క్కుని, ముఖాన్ని చింది. దుప్పటి ముసుగును గడ్డం కంటా లా[illegible] - తనచుట్టూ దిండులో దూర్చుకుని, శరీరం ముడుచుకు[illegible] - తన కను జరుగుతున్న మాటలన్నీ వింటూంది. ఆమె[illegible]త్రిలో - కేమి రెప్పలగుండా పొడుచుకువస్తున్న జేగురుకాం[illegible]తూన్నట్లూ, లన్, లారెంటులు పడవఅంచున పెనగులాడ[illegible]లేడు బ్రదికి భర్త బురదనీటిలోంచి పైకిలేస్తున్నట్లూ, [illegible]

యున్నప్పటికంటే పెద్దశరీరంతో, భయంకరంగా, తెల్ల మొఖంగావున్నట్లు దృశ్యాలు చూడసాగింది. ఎడతెగకుండా కానవస్తున్న ఈదృశ్యాలు ఆమెరక్తంలోని జ్వరాన్ని మరింత రెట్టించుతున్నాయి.

వృద్ధ మైకాడ్ ఆమెతో మాట్లాడాలనీ, ఊరడించాలనీ ప్రయత్నించాడు. ఆమె విసుగ్గా చేతినూపి, పెడతిరిగి పడుకుని, మళ్ళీ వెక్కి-వెక్కి-ఏడ్వసాగింది హోటల్ యజమాని "ఆమెను ఏకాంతగా వుండనీయుండండీ... కాస్త సద్దయినా ఆవిడ వణికిపోతూంది...ఆమెకొక్కవలసింది విశ్రాంతియేనని మీకూ తెలుస్తూందిగా' అన్నాడు.

క్రింద అంతస్థులో, అతిథులగదిలో కూర్చుని ఒక పోలీసుఅ ప్రమాదాన్నిగురించినివేదికవ్రాస్తున్నాడు. మైకాడ్ కుమారునితో క్రిందికి దిగాడు. లారెంట్ వాళ్ళవెనకే వెళ్ళాడు. ఆలివియర్ తనకు పోలీసుశాఖలోగలవుద్యోగాన్ని, పలుకుబడినీగురించి చెప్పేసరికి - పనంతా పదినిముషాల్లో ముగిసింది. ఆ కళాసు లింకా అక్కడే వున్నారు. నీటిప్రమాదాన్నిగురించి ప్రతీవివరాన్నీ విపులంగా చెపుతున్నారు. తాము కళ్ళారా చూచినట్లుగా - ఆ ముగ్గురూ ఎలా నీళ్ళలో పడిపోయిందీ వర్ణిస్తున్నారు. ఒకవేళ ఆలివియర్‌కూ, అతనితండ్రికీ ఏమాత్రం అనుమానం వుండియున్నప్పటికీ - ఇటువంటిప్రత్యక్షసాక్ష్యంముందు అదిపటాపంచలైపోయింది. కాని, వాళ్ళు ఈషణ్మాత్రమైనా ఎప్పుడూ లారెంట్‌ను అనుమానించియుండనే లేదు. పైగా - వాళ్ళతన్ని, చనిపోయినవానికి ఆత్మమిత్రుడని పోలీసువానికి పరిచయం

చేశారు. కేమిలస్ రేఖన్‌ను రక్షించేందుకు లారెంట్ నీటి లోకి దూకాడని ఆ నివేదికలో పోలీసు వ్రాసేట్లుచేశారు. మర్నాటివుదయం, పత్రికలు — ఈ ప్రమాదవార్తను పూర్తి వివరాలతో ప్రాముఖ్యంగా ప్రకటించాయ్. ఆవృత్తాంతం లో — అభాగ్యురాలైన తల్లీ, ఊరడిల్లలేని భార్యా, ఉత్త ముడూ ధైర్యవంతుడూ నగు మిత్రుడూ — అందరూ వివ రింపబడ్డారు. పేరిస్ పత్రికలన్నీ వరుసగా ఈ వృత్తాంతం ప్రకటించిన తర్వాత, దూరపురాష్ట్రీయ పత్రికలలోకూడా యెక్కి — ఈ వార్త చచ్చిపోయింది.

అధికారనివేదిక పూర్తికాగానే — లారెంట్ వెచ్చని ఆనందం, తనశరీరంలో నవజీవితాన్ని పూరిస్తున్నట్లు అను భూతిచెందాడు. ఆ బాధితుడు తనమెడమీద కరచినప్పటి నుంచీ — తాను లోలోన చచ్చినట్లుగా వున్నాడు. అంతకు ముందెప్పుడో సిద్ధంచేసుకున్నపథకాన్ని అనుసరిస్తూ — యంత్రవతుగా ప్రవర్తిస్తున్నాడు. ఆత్మసంరక్షణాగుణమే అతన్ని ముందుకు నెట్టింది. అతనినోటిలో మాటలు పెట్టింది. అతనిచేష్టలను నడిపింది. ఇప్పుడు — తాను శిక్షింపబడకుండా తప్పించుకోవడం ఖాయమనే నమ్మకం కుదరగానే — మళ్ళీ రక్తం అతనినరాల్లో మెల్లగా, లయుబద్ధంగా ప్రవహించ సాగింది. పోలీసులు తననేరాన్ని విచారణచేశారు. వారి కేమీ కనిపించలేదు. తను పోలీసుల్ని మభ్యపెట్టాడు — పోలీసులు తనను నిర్దోషిగా వదలివేశారు. ఆ వూహాతో అతనిశరీరమంతా సంతోషకరమైన తేమ ఉరికినట్లయింది. వెచ్చనిఅలలు అతనినరాలకూ మనస్సుకూ పూర్వపుచురుకు

దనాన్ని కలిగించినట్లయింది. అతడు గొప్ప తెలివితేటల తోనూ, దృఢంగానూ - ఊరటలేనిమిత్రునివలె - చక్కగా నటిస్తున్నాడు అంతరంగంలో ఒకరకమైన పాశవిక తృప్తిని పొందాడు పైన గదిలో మంచంమీద పడుకుని వున్న థెరెసానుగురించి తలపోశాడు.

మైకాడ్‌తో "ఆ అభాగ్యబాధితురాల్ని మనం ఇక్కడే వుంచరాదు. ఆమెకు ఏ ప్రమాదజ్వరమో ముంచుకు రావచ్చు. ఏమైనాసరే మనం ఆవిణ్ణి పేరిస్ చేర్చాలి... నాతో రండి, మనతో రాకతప్ప దని నచ్చచెబుదాం" అన్నాడు

పైగదిలో - తనంత తనే; థెరెసాను లెమ్మనీ, తమను పాంట్-నూఫ్ దోవకు తీసుకువెళ్ళనీయమనీ బ్రతిమాలాడు. అతని కంఠస్వరంవినగానే ఆ యువతి వణికిపోయింది. ఆమె కళ్ళు బాగా తెరిచి, అతన్ని చూచింది వణుకుతూ, నిర్ఘాంత పోయింది. మాట్లాడకుండా, భారంగా లేచి కూర్చుంది. ఆమెను హోటలు యజమానిభార్యతో వదలి, మగవాళ్లు బైటికి వెళ్ళారు. దుస్తులు ధరించాక, తూలుతూ మెట్లు దిగి, ఆలివిఁయర్ సాయంతో కారులో కెక్కింది.

ప్రయాణం మౌనంగా జరిగిపోయింది. లారెంట్ సంపూర్ణసాహసమూ, సిగ్గులేమితనాలతో తనచేతిని థెరెసా లంగామీద వేసి ఆమెవేళ్ళను పట్టుకున్నాడు. కదులాడే చీకటిలో అత డామె కెదురుగా కూర్చున్నాడు. ఆమె తల మరీవంచుకున్నందువల్ల ఆమెముఖం అతనికి కనిపించడం లేదు. అత డామెచేతిని పట్టుకోగానే, గట్టిగా అదిమాడు.

రూ మజారిన్ చేరేవరకూ అలాపట్టుకునే వున్నాడు. ఆమె చేయి వణుకుతున్నదని గ్రహించాడు. కాని ఆమె దాన్ని వెనక్కు లాక్కోలేదు. అంతేగాక తనచేతిని వేడిగా దువ్వుతున్నది. పెనవేసుకున్న వాళ్ళచేతులు కాలిపోతున్నయ్. తేమగా వున్న ఆ చేతులుఅతుక్కున్నాయ్. గట్టిగాపెనవేసుకున్న వేళ్లు కారు కదులుతున్నప్పుడల్లా నొప్పిపెడుతున్నాయ్. లారెంట్ థెరెసాలిద్దరికీకూడా - పట్టుకున్న చేతుల్లోగుండా తమరక్తం పరస్పరహృదయాల్లోకి ప్రవహిస్తున్నదనీ; తమచేతులుమండే కొలుములై అందులో తమ జీవితాలు కాలిపోతున్నాయనీ అనిపించింది. తమచుట్టూవున్న చీకటి, గుండెలుచీల్చే నిశ్శబ్దాల మధ్య - తమచేతుల తీవ్రకలయిక - కేమిలస్‌ను నీటిపైకి లేవకుండా తలపగిలేట్లు మోదడానికి తగ్గబరువున్నట్లుగా వుంది

కారు ఆగగానే ముందుగా మైకాడ్, ఆలివియర్‌లు దిగారు. లారెంట్ తన వుంపుడుగత్తెవైపు వంగి,రహస్యంగా "ధైర్యంగా వుండు థెరెసా...మనం చాలాకాలం వేచివుండాలి...గుర్తుంచుకో" అన్నాడు.

ఆమె ఇంతవరకూ మాట్లాడనేలేదు. భర్త మరణానంతరం,మొట్టమొదటిసారిగా ఇప్పుడు నోరువిప్పింది. వణుకుతూ, వూపిరిపీల్చినంత స్వల్పధ్వనితో - "ఆ! నే గుర్తుంచుకుంటాను" అంది.

ఆమెను కారు దింపేందుకు ఊతగా ఆలివియర్ చేయి జాచాడు. లారెంట్ ఈసారి షాపులోకి వెళ్ళాడు. మేడమ్ రేఖిన్ మంచంలోపడుకుని, తీవ్ర సంధి ప్రలాపంలో వుంది.

థెరెసా అతికష్టంమీద తన పడకదగ్గరకు వెళ్ళింది. ఆమె దుస్తులను పడుకునేందుకు అనువుగా మార్చేందుకు కావలసిన వ్యవధి సుజానేకు చిక్కలేదు. ఆమె ముసలావిడతోనే సతమతమవుతున్నది. లారెంటు - ప్రతీవిషయమూ తానునుకున్నట్లుగా సమకూడుతున్నందుకు మరెంతధైర్యపడి - శెలవు తీసుకుని వెళ్ళిపోయాడు. రూసేంట్- విక్టర్‌లోని తనచీకటి గదివైపు మెల్లగా నడిచాడు.

అప్పటికి అర్ధరాత్రి దాటింది. నిర్జనంగా, నిశ్శబ్దంగా వున్న వీధులగుండా చల్లనిగాలి మందంగా వీస్తున్నది. రోడ్డు ప్రక్కనుగల రాళ్ళ కాలిబాటమీద - లారెంటు తన కాళ్ళ చప్పుళ్ళను తప్ప మరేమీ వినలేదు. ఆ చల్లదనం అతన్ని ఖులాసాపరచింది. నిశ్శబ్దమూ, చీకటీ అతనిలో కామోద్రేక విద్యుత్తరంగాలను ప్రవహింజేసినయ్. అతడు తాపీగా నడుస్తున్నాడు.

ఎలాగైతేనేం, ఆఖరికి - తాను, నేరాన్ని విజయవంతంగా ముగించాడు. కేమిలస్‌ను హత్యచేశాడు. అది ఇంక పూచీ, పేచీలేని గతచరిత్ర. ఇక దాన్నిగురించి మాట్లాడడం వుండదు. తానింక ప్రశాంతంగా బ్రతుకుతూ, థెరెసాను స్వంతంచేసుకోగల సమయంకోసం ఎదురుచూస్తాడు. లోగడ యీ హత్యనుగురించి ఆలోచించేటప్పుడు అతడు ఊపిరాడనంతబాధ పడేవాడు. ఇప్పు డది జరిగిపోయింది గనుక - తన గుండెలమీదనున్న బరువు తగ్గిపోయినట్లయింది. హాయిగా వూపిరి పీల్చాడు. తటపటాయింపూ, భయమూ లోగడ అతనికి కలిగించిన బాధలన్నీ ఇప్పుడు తొలగిపోయాయ్.

అంతరంగంలో అతడు కొంత నిర్ఘాంతపోయాడు. అలసట-అతని అవయవాలనూ, ఆలోచనలనూ భారంచేసింది. అతడు తన గదిలోకివెళ్ళి మత్తుగా నిద్రపోయాడు. నిద్రపోతూండగా - అతని ముఖంమీద అక్కడక్కడా నరాల అదురుడు ప్రారంభమయింది.

13

లారెంట్ మర్నాటి వుదయం నిద్రలేచేసరికి ఖులాసాగా, సౌష్టవంగావున్నాడు. అతడు గాఢంగానిద్రపోయాడు. కిటికీలోనుంచి ప్రవహించే చలిగాలి అతని మంద్రరక్తాన్ని ఉత్తేజపరచింది. అతనికి నిన్నటి విషయాలు గుర్తులేవు. మెడమీదిగాయం కారంరాచినట్లు బాధపెట్టకపోతే - తాను గత సాయంకాలం ప్రశాంతంగా గడిపి, రాత్రి పదింటికి నిద్రపోయానని అనుకునేవాడే. కేమిలస్ కఱపు తన శరీరంమీద కాల్చిన ఇనుం తగులుతున్నట్లుగావుంది. ఆ గాయంవల్ల కలుగుతున్న బాధనుగురించి ఆలోచించి నప్పుడల్లా క్రూరమైనబాధ పడుతున్నాడు. ఒక డజను సూదులు ఒకేసారిగా పొడుచుకుంటున్నట్లున్న దాబాధ.

రాత్రి తొడుక్కున్నచొక్కా కాలరును క్రిందికి మడిచాడు. గోడకు వేలాడుతున్న గీతలుపడిన ఒక చవుకబారు అద్దంలో గాయాన్ని చూచుకున్నాడు. ఆ గాయం ఎర్రని బెజ్జంలాగా, బేడకాసంత వెడల్పున వుంది. చర్మం చీల్చబడి రాలిపోయినందున లోపలిమాంసభాగం గులాబిరంగుమీద నల్లనిమచ్చ లున్నట్లుగా కనిపిస్తున్నది. అందులోనుంచి రక్తం సన్ననిచారలుగా భుజంవరకూ కారి ఎండిపోయింది.

తెల్లని మెడమీద ఆగాయం ముదురు గోధుమరంగుగా మసక మసగ్గా వుంది. అది కుడి చెవికి క్రిందుగా వుంది. నడుంవంచి, మెడ ముందుకు సాచి ఆ గాయాన్ని చూచుకున్నాడు. ఆ పచ్చనిఅద్దంలో అతనిముఖం క్రూరంగా వికృతమయినట్లు కనిపించింది.

అతడు తనమీద నీళ్లు జల్లుకున్నాడు. తన లెఖ్ఖతో తృప్తిపడి - వారంరోజుల్లో గాయం నయమైపోతుం దనుకున్నాడు. తర్వాత దుస్తులు వేసుకుని మామూలుప్రకారం నిశ్చింతగా ఆఫీసుకు వెళ్ళాడు. గద్గదికస్వరంతో ఆ ప్రమాద విశేషాలను తోటివారికి చెప్పాడు. వాళ్లు ఆ వివరాలన్నీ వార్తాపత్రికలలో కూడా చదివినందున - అత డొక గొప్ప వీరుడై పోయాడు. ఆ ఆర్లియన్స్ రైల్వేలో పనిచేసేవారు వారంరోజులవరకూ ఇంకోసంగతే మాట్లాడుకోలేదు. తమ తోటివా డొకడు మునిగిపోయినందుకు వాళ్ళ కెంతో గర్వంగా వుంది. ఒక వంతెనమీద నుంచుని సీనేనదీజలాన్ని చూస్తూ ఆనందించే అవకాశంవుండగా, పడవను నమ్ముకోవడం వట్టి తెలివితక్కువ అని గ్రివెట్‌గారు బల్లగుద్ది వాదిస్తున్నారు.

లారెంట్‌కు ఒక్కరహస్యాందోళనమాత్రం మిగిలి వున్నది. కేమిలస్ మరణం - అధికారపూర్వకంగా ధృవపడలేదు. థెరెసాభర్త చనిపోయినమాట నిజమే. కాని, హంతకుడు అతనిశవాన్ని గాలించి పైకి లాగితే మరణధృవ పత్రాన్ని పొందవచ్చు ననుకుంటున్నాడు. ప్రమాదం జరిగిన మర్నాటివుదయం శవంకోసం ఎంతగాలించినా దొరకలేదు.

ఆదీవులవద్దున వుండే ఏసుడిగుండమో ఆశవాన్ని మింగేసి వుంటుందని అధికారు లనుకున్నారు. దాన్ని కనుక్కొని, పైకి లాక్కొవస్తే ప్రభుత్వంయిచ్చే బహుమతికాశపడి అనేకమంది గజ ఈతగాళ్ళు సీనేనదంతా కలియదిరుగుతున్నారు.

లారెంట్ ప్రతీవుదయమూ శవశాలలో కాస్సేపు ఆగడం ఒకపనిగాపెట్టుకున్నాడు. ప్రారంభించిన పని తానే పూర్తయ్యేవరకూచూడాలని నిశ్చయించుకున్నాడు. నీటిలో మునిగి చనిపోయినవారిశవాలను శవశాలలో నాపరాళ్ళ మీద పడుకోబెడతారు. వాటినిచూచినప్పుడు కడుపులో డోకువచ్చినట్లు త్రిప్పినప్పటికీ,ఒకోసారి తనశరీరం ఝల్లుమని వణికినప్పటికీకూడా - వారంరోజులపాటు రోజూ వెళ్ళిచూచేవాడు.

అందులో ప్రవేశించేసరికి ఒకమలినవాసన - కడుగబడ్డశరీరాలవాసనతగిలి అసహ్యంవేసేది. చర్మంమీద ఝల్లున చలితగిలిన ట్లుండేది. గోడల తేమ తనదుస్తులలోకి యింకి, వాటిని క్రమక్రమంగా బరువుపెంచుతున్న ట్లయ్యేది. శవాలకూ, చూచేవాళ్ళకూమధ్యగా గాజుపలకలతో చేసిన అడ్డుకూర్పు వుంటుంది. లారెంట్ సరాసరి అక్కడకు వెళ్ళి, తన తెల్లముఖాన్ని గాజుపలకలకుఆనించేవాడు. ఎదురుగా బూడిద రంగు నాపరాళ్లు వరుసగావుండేవి. ఆరాళ్ళమీద అక్కడక్కడాపడివున్న నగ్నశవాలు - ఆకుపచ్చగా, నీలిగా, తెల్లగా, గులాబిరంగుగా ముద్దలుముద్దలుగా కనిపించేవి. కొన్నిశవాలు మరణంవల్ల బిగిసిన తమగుర్తులేని చర్మాన్ని కలిగివుండేవి. అనేకశవాలు రక్తంతో, కుళ్ళిపోతున్న

మాంసపుపోగుల్లాగావుండేవి. వాటి వెనుక,గోడమీద-విషాద కరమైన దుస్తులు - లాగులూ, లంగాలూ, చొక్కాలూ, గౌనులూ వ్రేలాడుతుండేవి. అవి తెల్లనిగచ్చుమీద చని పోయినవారిని గుర్తుచేసే భూతాల్లా వుండేవి. మొదట్లో లారెంట్ కళ్ళకు, ఒకవరుసలోగలనాపరాళ్ళూ, గదిగోడలూ- శవాలు, దుస్తులచే - జేగురు, నల్ల రంగుల మాసికలుపడి వున్నట్లుగా అస్పష్టంగా కనిపించేవి. పంపుల్లో ప్రవహిస్తున్న నీరు పాడుతున్నట్లు వినిపించేది.

క్రమక్రమంగా అతడు శవాలను గుర్తించగలిగాడు. అప్పుడు ఒకదానిముందునుంచి మరోదానిదగ్గరకుకదిలేవాడు. నీటిలో మునిగిన శవాలుమాత్రమే అతని కాసక్తిని కలిగిం చేవి. ఉబ్బిన నీలిరంగుశవాలు అనేకం వున్నప్పుడు, అతడు వాటి నెంతో ఆదుర్దాగా చూచేవాడు- కేమిలస్‌శవం వున్న దేమో నని పరిశీలించేవాడు. తరచుగా అనేక శవాలకు-తల మీదచర్మం వూడిపోతూవుండేది. ఎముకలుమెత్తనిచర్మంలో గుండా పొడుచుకువచ్చేవి, ముఖాలు నీళ్ళలోవుడికిపోయి నట్లూ, బొమికలులేనట్లూ కనిపించేవి. లారెంట్ ఆశవాలను పరికించుతూ,అందులోతనబాధితునివికృతశవంతవుంటుందేమో గుర్తుపడదామని అటూఇటూ తచ్చాడేవాడు. కాని, నీళ్ళ లో మునిగి చచ్చినశరీరాలన్నీ బొద్దుగానేవుంటాయి. వాటి పొట్టలుమరింతలావూ,తొడలుమ్రానులూ,చేతులు స్తంభాలూ అవుతాయి. అతనికేం ఆలోచించాలోకూడా తెలిసేది కాదు. ఆ ఆకుపచ్చని ఛిద్రశరీరాలు తన వైపు ఎగతాళిగాచూస్తూ

వికృతంగా భయంకరంగా నవ్వుతున్న ట్లనిపించి, వణికిపో తూ నుంచునేవాడు.

ఒకరోజున అతను నిజంగా భయవిహ్వాలుడై పోయాడు. కొన్ని నిమిషాలనుంచీ ఒకజలగండశరీరాన్ని చూస్తున్నాడు. దానిఆకారం పొట్టిది. భయంకరంగా అస్తవ్యస్తమైపోయి వున్నది. దానిమాంసంమరీమెత్తబడి, జావగారినట్లయి-దాని మీాద పడుతున్న నీటిజాలువెంట చిన్నిచిన్ని ముక్కలుజారి పోతున్నాయ్. శవంముఖంమీాద గాలినికొడుతున్నయంత్రం ముక్కుకు ఎడమవైపునఒకగుంటనేర్పరుస్తున్నది.హఠాత్తుగా, ఆముక్కు అణగారి చదునైపోయింది. పెదవులువెనక్కు విరు చుకున్నాయ్. తెల్లనిపళ్లు బైటపడ్డాయ్. ఆశవంతల పకపకా నవ్వుతున్నది.

తాను ఆశవాల్లో కేమిలస్‌ను గుర్తుపట్టాననుకున్నప్పు డల్లా లారెంట్ గుండెల్లో యీాటె గుచ్చుకున్నట్లుంటుంది. తాను తన బాధితుని శవాన్ని తొందరగా కనుక్కోవాలని అనుకునేవాడు - కాని అది తనఎదుటనే వున్నదనుకున్న ప్పుడు పిరికితనం ఆవహించేది. అత డా శవశాలకు వెళ్ళడం వల్ల - భయంకరమైన కలలువస్తున్నాయ్! శరీరం ఆ యాస పడేంతగా వణికిపోయేది. అతడు తనభయాలను విద్దలించు కునేవాడు తాను కుర్రికుంకలా ప్రవర్తిస్తున్నాననుకునేవాడు. దృఢంగా వుండాలని ప్రయత్నించేవాడు. ఎంతప్రియత్నించి నప్పటికీ ఆ హీనవాసనల, తేమ శవశాలలో ప్రవేశించగానే- ఒళ్ళుజిగేలుమనేది, నిరాశాభయాలు ఆవహించేవి.

శవశాలలోని చివరివరుసలో కొత్తజలగండశవాలేవీ లేనప్పుడు – అతనిజుగుప్సతగ్గి, హాయిగా వూపిరిపీల్చేవాడు. అతను – విచారభరితంగా చోద్యమైన, వికృతాకారాలు ధరించిన మృత్యుచెయిదాలను – విచిత్రానందంతో తిలకించే ప్రేక్షకుడయ్యేవాడు. ఆదృశ్యం – ముఖ్యంగా రొమ్ములుబికి కనిపిస్తున్న స్త్రీలశవా లున్నప్పుడు–అతనికెంతో సంతోషం కలిగించేది. క్రూరంగా ప్రదర్శింపబడిన ఈ నగ్నకళేబరాలు రక్తపుమరకలతో, గాయపుగాట్లతో అతన్నిపూర్తిగా ఆకర్షించి, నిలబెట్టేవి. ఒకసారి అతను ఒక ఇరవైయేళ్ళయువతి శవాన్ని చూచాడు. ఆమె రైతుబిడ్డవలె – భారీగా, బలంగా వుంది. నాపరాతిమీద నిద్రోతున్నట్లు కనిపించింది. ఆమె వత్తరి శరీరం స్వచ్ఛందంగా తెల్లగా మెరుస్తున్నది. అనన్యమైన సౌకుమార్యమూ, మృదుత్వమూ ఆమెలో కనిపించాయి. ఆమె – తలకొంచెంవంచి, రొమ్ములు కన్పించేట్లుగా విరుచుకుని, చిరునవ్వు నవ్వుతున్నట్లుగావుంది. ఆమె కంఠంచుట్టూ, నల్లని నెక్లేసులాగా, నల్లనిగీత కనిపించకపోతే – ఆమె తన శరీరాన్ని మనకీయజూపుతున్న వేశ్యఅని మనంఅనుకోవచ్చు. ఆమెప్రేమ విఫలంకావడంవల్ల అప్పుడే వురివేసుకున్న యువతి. లారెంట్ భయమ్మిళితవాంఛతో వున్నట్లు, ఆమె శరీరాన్ని ఎగాదిగాచూస్తూ చాలాసేపునిలుచున్నాడు.

ప్రతీ ఉదయమూ, తానక్కడున్నపుడల్లా – అనేకమంది ప్రేక్షకులు రావడమూ, తనవెనుకనుంచే తిరిగి వెళ్ళడమూ పదాలచప్పుడువల్ల గ్రహించేవాడు.

ఆ శవశాల ప్రతీఒక్కరికీ అందుబాటులోవున్న ప్రదర్శనశాలవలె వుంది. దోవే పోయేవాళ్ళంతా - బీదసాద భేదాలు లేకుండా ఆ ప్రదర్శనను ఏ ఖర్చూ లేకుండా చూచి పోతారు. దాని తలుపు ఎప్పుడూ తెరిచేవుంటుంది. ఎవరైనా లోనికి రావచ్చు. మృత్యుదేవత యేర్పాటుచేసిన యీ నాటకంలో ప్రతీదాన్నీ చూడాలనే విచిత్రవస్తు సంపాదకులవలె, అలవాటుగా వచ్చి ప్రతీశవాన్నీ చూచి వెళ్ళేవాళ్ళుంటారు. నాపరాళ్ళు ఖాళీగావుంటే - తాము మోసగింపబడినట్లు గొణుక్కుంటూ నిరాశగా వెళ్ళిపోయే వాళ్ళుకూడా వున్నారు. అవి నిండుగావున్నప్పుడు, మానవ మాంస కండరాలు పూర్తిగా ప్రదర్శింపబడుతున్నప్పుడు - ప్రేక్షకులు ఒకరినొకరు నెట్టుకుంటూరు, చౌకబారు ఆవేశాలకు లోనవుతారు. వాళ్ళు ఏదో నాటకశాలలోవున్నట్లుగా పిల్లికూతలు కూస్తారు, భయం నటిస్తారు, హాస్యాలాడతారు, చప్పట్లు చరుస్తారు. ఆరోజున శవశాల మంచిప్రదర్శన నిచ్చిందని చెప్పుకుంటూ, తృప్తిగా వెళ్ళిపోతారు.

లారెంట్‌కు త్వరలోనే అక్కడికి తరచుగా వచ్చేజనం పరిచయస్తుల్లా అయిపోయారు. సానుభూతీ, ఎగతాళీకూడా ప్రదర్శించే రకరకాల మానవసమూహం అది. కూలీలు తమ పనుల్లోకి వెళుతూ - తమభోజనపు రొట్టెలూ; పనుల పకరిరాలు చంకలకింద పెట్టుకుని శవశాలలోకి వచ్చేవారు. వాళ్ళకు మృత్యువు పరియాచకంగా కన్పించేది. వికృత ముఖ భంగిమగల ఒక్కొక శవాన్నీ అనుకరిస్తూ, ప్రతీసారీ తోటి వారినందర్నీ కడుపుబ్బ నవ్వించే హాస్యగాళ్ళుకూడా వుండే

వారు. వాళ్లు కాలిపోయిన శవాలను "బొగ్గు మనుషులు" అనే వాళ్ళు. వురిపోసుకున్నవాళ్లు, హత్య చేయబడినవాళ్లు, నీటమునిగినవాళ్ళు, పొడువబడ్డవాళ్ళు, చితుకగొట్టబడ్డవాళ్లు ఈ తరగతి ప్రేక్షకుల వాక్చమత్కారధోరణికి ప్రోద్బలం కలిగించేవారు. వళ్ళు జలదరించేంత నిశ్శబ్దంగా వుండే ఆ గదిలో వాళ్ళ కంఠస్వరాలు - కొంచెం తొట్రుపడుతూ - హాస్యాస్పదమైన రీతిలో నవ్వులు, ఎగతాళి నానుడులను ప్రతిధ్వనించేవి. అక్కడికి తక్కువజీతాలతో పింఛను పుచ్చుకునే వృద్ధులు కూడా వచ్చేవాళ్ళు. బక్కగా, ఎండిపోయినట్లుండే ఆవృద్ధులకు మరేమీ చేసేపనిలేక కాలంగడిపేందుకు ఇక్కడికి వచ్చేవాళ్ళు. శవాలను కళ్ళింతింతచేసుకు చూస్తూ - కొంచెం అసహ్యపడినట్లు ముఖంపెడుతూ - తాము ప్రశాంతంగా, నాగరికంగా బ్రదికినట్లు తోపింపజేసేవారు. చాలా మంది ఆడవాళ్ళుకూడా వచ్చేవారు. కాయకష్టంచేసే యువతులు గులాబిరంగు ముఖాలతో, శుభ్రమైన లంగాలతో వచ్చి - పెద్దషాపులోని ప్రదర్శనా గవాక్షాలను చూచినట్లుగా, ఈ శవశాలలో ఈ మూలనుంచి ఆమూలకు మునివ్రేళ్ళమీద నడుస్తూ శ్రద్ధగా చూచేవారు. ఇంకా - నిర్ఘాంతపోయేవాళ్ళూ; ఏడుపు ముఖాలవాళ్ళూ; ఖరీదైన గుడ్డలు చక్కగా అలంకరించుకుని సిల్కుకొంగులు నేలమీద జీరాడుతున్నా నిర్లక్ష్యంగా నడిచేవాళ్ళూకూడా వుంటారు.

ఒకరోజున ఇలాంటిస్త్రీ ఒకతె, గాజు అడ్డుగూర్చుకు కొంచెం ఎడంగానుంచుని, లేసుఅల్లికలజేబుగుడ్డతో ముక్కు మూసుకుని వుండడం - లారెంట్ చూచాడు. ఆమె బూడిద

రంగుగల పచ్చని సిల్కుదుస్తులు ధరించింది. నల్లని లేసు అల్లికగుడ్డను మెడచుట్టూ కట్టుకుంది. ముఖంమీద చిన్నముసుగుంది. తొడుగులలోవున్న ఆమెహస్తాలు చిన్నవిగా, సున్నితంగావున్నట్లు కనిపించాయ్. ఆమెచుట్టూ వయలెట్ పూల వాసనలు మందంగా ప్రసరిస్తున్నాయ్. ఆమె ఒక శవాన్ని చూస్తున్నది. ఎదురుగా ఒక నాపరాతిమీద ఒక బలిష్ఠ దీర్ఘకాయుని శవం పరుండబెట్టివుంది. అతను ఒక పెద్దభవన నిర్మాణంలో, ఒక లాడుమీదినుంచి నేలగూలి మరణించిన తాపీపనివాడు. విశాలమైన రొమ్మూ, పొట్టిగా లావుగావున్న కండరాలూ, తెల్లగా బొద్దుగావున్న శరీరం గల అతడు మృత్యువువల్ల పాలరాతి విగ్రహంలాగా మారిపోయాడు. ఆస్త్రీ అతన్ని పరిశీలిస్తున్నది. తన చూపుతోనే అతన్ని తిప్పిచూస్తూ బరువు తూకం వేస్తూన్నట్లున్నది. అతన్ని చూడ్డంలోనే నిమగ్నమైపోయింది. ఆమె తనమేలిముసుగు అంచును ఎత్తి, కొంచెంసేపుచూచి, వెళ్ళిపోయింది.

ఒకోసారి పదిపదిహేనేళ్ళ మధ్యవయస్సుగల బజారు బిడ్డలు గుంపులుగా వచ్చేవారు. గాజు అడ్డుకూర్పు ప్రక్కనే పరుగెత్తుకెళుతూ, ఆడశవాలముందుమాత్రమే ఆగేవారు. చేతులు గాజుపలకలమీద ఆన్చి, ఉబ్బొంగిన శవాలరొమ్ములను చూసేవారు. మోచేతులతో పక్కవాళ్ళను పొడుస్తూ, మోటు సర్మోక్తులాడేవారు. వాళ్లు మృత్యుపాఠశాలలో దుష్కర్మలు అభ్యసిస్తున్నా రన్నమాట. ఇలాంటిశవశాలల లోనే యువకులకు ప్రప్రథమంగా వేశ్యలు తారసపడతారు.

ఇలా ఒకవారం గడిచేసరికి లారెంట్‌కు అసహ్యమూ, నిరాశాకలిగాయ్. తనకుతానుగా ప్రతినిత్యమూ విధించుకుంటున్న ఈ వ్యథా, యీ జుగుప్సలు - అతన్ని పూర్తిగా కలచివేసేసరికి - ఇంక రెండుసార్లుమాత్రమే తాను శవశాలకు వెళతాననే నిశ్చయానికొచ్చాడు. మర్నాటి వుదయం అతడు శవశాలలో ప్రవేశించేసరికి రొమ్ములో ఏదోబలంగా తగిలినట్లయింది. అక్కడ ఒక రాతిమీద, కేమిలస్ పడుకుని నిలువునా బారజాపుకుని, తలకొంచెం పైకెత్తి, సగంతెరచిన కళ్ళతో తనను చూస్తున్నాడు.

హంతకుడు అతనిమీదినుంచి దృష్టిని మరల్చలేక, ఏదోశక్తి లాగుతున్నట్లుగా ముందుకు నడిచాడు. అతడు పశ్చాత్తాపపడలేదు. తనలో మంచుగడ్డ జారినంత చలి కలిగినట్లూ, చర్మం సూదులతో పొడువబడినట్లూ మాత్రమే అనుభూతిచెందాడు. తా నంతకంటే ఎక్కువ భయపడి కలగుండుపడతానేమో ననుకున్నాడు! అయినా సుదీర్ఘ నిమిషాలకాలం అతడు నిశ్చలంగా వుండిపోయాడు. అంతరంగానికి తెలియకుండానే శవాన్ని పరికిస్తూ, తన కళ్ళముందున్న చిత్రంలోని భయంకరరేఖలనన్నింటినీ, అసహ్యపురంగులన్నింటినీ - ఇష్టంలేకుండానే తనహృదయంమీద ముద్రించుకుంటూ నిలచిపోయాడు.

కేమిలస్ మరీఏహ్యంగా వున్నాడు. అతడు నీటిలో రెండువారాలున్నాడు. అతనిముఖం ఇప్పటికీ దృఢంగానూ, బిగువుగానూవుంది. ఆకారరూపరేఖలన్నీ చెక్కుచెదరకుండా వున్నాయ్. కాని, చర్మంమాత్రం పసుపుపచ్చగా బురద

రంగుగా మారిపోయింది. తల - జీర్ణమైపోయి, కొంచెంగా వుబ్బి, ఎముకలు కనిపిస్తూ పెదవులు వికృతంగా పెట్టినట్లుంది. ఆ తలకొంచెం పక్కకు వంగింది. తలజుత్తు చెక్కిళ్ళ వరకూ అతుక్కు పోయింది. కనుబొమలు తెరచుకుని, ఉబికిన తెల్లగుడ్లనుకనుపింపజేస్తున్నాయ్. విరచుకున్న పెదవులు, ఒక ప్రక్కకువంగి - రాక్షసంగా, ఎగతాళిగా నవ్వుతున్నయ్. తెల్లని పళ్ళమధ్యగా నల్లబడిన నాలుకకొస కనిపిస్తున్నది.

రంగుమాసి ముడుతలుపడిన ఆ ముఖం - భయంతోనూ, బాధతోనూ ఒక రకమైన మానవత్వాన్ని స్ఫురింపజేస్తూ భయంకరంగా వుంది. ఆ శరీరం ఎంతో బాధపడి, జారిపోయిన మాంసపు ముద్దలావుంది. దానిచేతులు వూడిపోయినట్లు భుజంక్రింది ఎముకలు భుజంమీాది చర్మంగుండా పొడుచుకువచ్చినట్లు కనిపిస్తున్నది. ఆకుపచ్చగావున్న వక్షస్థలంమీాద, పక్కటెముకలు వెడల్పాటి నల్లనిచారలను సృష్టించాయ్. ఎడమ పార్శ్వంలో ఎముకలుపొడుచుకువచ్చి మాంసం ఎర్రని చీలికలుగా ప్రేలాడుతున్నది. ఉదరభాగమంతా కుళ్ళిపోతున్నది, కాస్తబలంగా ఆదుకునివున్న కాళ్ళు బారజాపివుండి, దుర్వాసనగొట్టే డాగులు పడివున్నాయ్. పాదాలు బిర్ధలైరాలిపోతున్నవి.

లారెంట్ కేమిలస్వైపు చూచాడు తాను చూచిన శవాలేవీకూడా అంత భయంకరంగాలేవు. అంతేగాక - ఈ శవం వాడివత్తలైనట్లూ, ఆకలిబాధతో జీర్ణించిపోయినట్లూ కనిపించింది. అది తన ఏహ్యతలోనికి తానే కుదించుకుని, స్వల్పపుగుట్టలాగా పడివుంది. అది చూడగానే - మనకళ్ళ

ముందు, సాలుకు పన్నెండు వందల ఫ్రాంకులు సంపాదించే హీనపుగుమాస్తా, మూలికాకషాయాలతో తల్లిచే పెంచబడ్డ కుర్రాడు కనిపిస్తాడు. వెచ్చని కంబళ్ళమధ్య పెంచిబడిన ఆ దురదృష్టకాయం ఆ చలిరాత్రిమీద వణుకుతున్నట్లున్నది.

అతనిలో నీచకౌతుకాన్ని కలిగించి, నిశ్చలంగా, కళ్ళు తెరచుకుని చూచేట్లుచేసిన ఆ దృశ్యంనుంచి లారెంట్ అతి ప్రయత్నంమీద కళ్ళు మరల్చుకుని ఈవలికి రాగలిగాడు. అతను శవశాలను వదిలి నదీతీరం వెంబడే త్వరితంగా నడువ సాగాడు. నడుస్తూ, పదేపదే "నేనతన్ని యిలా చేశాను. అబ్బ! ఎంత వికృతంగావున్నాడూ!" అనుకోసాగాడు. ఏదో ఘాటైన చేదువాసన తనవెంట పడుతున్నదనుకున్నాడు. అది వికావికలవుతున్న ఆ శవం వదుల్తున్న వూపిరివాసనే నేమో!

ఆతడు సరాసరి వృద్ధ మైకాడ్ దగ్గరకు వెళ్ళి, శవ శాలలో కేమిలస్‌శవాన్ని తాను గుర్తించినట్లు చెప్పాడు. తరువాతజరుగవలసినఅధికార తతంగమంతా జరిగిపోయింది. శవాన్ని పాతిపెట్టారు. మరణధృవపత్రం వ్రాసియిచ్చారు. లారెంటు – తన కష్టాలన్నీ ఈడేరినందున – తను చేసిన నేరాన్నీ, హత్యతరువాత జరిగిన వ్యథాకలిత దృశ్యాలనూ నిశ్చింతగా మరచిపోసాగాడు.

పాంట్-నూఫ్ గొందెలోని ఆషాపు మూడురోజుల పాటు మూసేవుంచి. మళ్ళీ తెరిచేసరికి అది మరింతచీకటి గానూ, ఇబ్బడితేమగానూ కనిపించింది. ప్రదర్శనార్థం పెట్టినవస్తువులు దుమ్ముగొట్టుకుని, ఆకుటుంబముతోపాటుశో

కిస్తున్నట్లున్నాయ్. మురికికిటికీలలోని ప్రతీవస్తువూ నిరాదరంగా వుండిపోయింది. తుప్పుబట్టిన ఊచలకు వేలాడుతున్న గుడ్డ పూవులవెనుకగా థెరెసాముఖం మరింత మౌనంగా, మరీ పాలిపోయి-నిశ్చలంగా, ప్రశాంతంగా, వికృతంగా కనిపించింది.

ఆగొందెంలో షాపులుగలవారిలో ప్రతీమంచిస్త్రీ జాలి పడింది. నకిలీనగలమ్మేఆవిడ - ఈ యువ వితంతువు యొక్క పాలిపోయిన ముఖరేఖను వచ్చిన వారికి ఆకర్షణీయమూ, శోకభరితకుతూహలమూ గల విషయంవలె చూపుతున్నది.

మూడురోజులపాటు థెరెసా, మేడమ్ రేఖిన్ లు మంచాలమీదే వుండిపోయారు. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడంగాని అసలుచూచుకోవడంగాని జరగలేదు. ముసలావిడ, ఎత్తుగాపేర్చినదిండ్లను ఆనుకుని, మంచంమధ్య కూర్చుని వెర్రిదానిలాగా శూన్యంలోకి చూస్తూండేది. కుమారుని మరణం ఆమెతలమీద బలంగాతగిలి, ఆదెబ్బతో ఆమె నేల కూలిపోయినట్లయింది. ఆమె గంటలతరబడీ నిశ్శబ్దంగా, పడుకునివుండేది. అంతులేని విషాదాగాధంలోపడి, ఒకోసారి సంధిప్రలాపాలు పలికేది, ఏడ్చేది, కేకలువేసేది, పిచ్చి దానిలా తన్నుకునేది. ప్రక్కగదిలోవున్న థెరెసా నిద్ర పోతున్నట్లుండేది. ఆమె తలను గోడవైపుతిప్పుకుని, దుప్పటి నిండాముసుగెట్టుకుని, బిగుసుకు పోయినంత నిశ్చలంగా, మౌనంగా వుండేది. ఆమెకప్పుకున్న దుప్పటిని ఒక్క నిట్టూర్పుకూడా కదిలించేదిగాదు. తనను దృఢంగాబంధించిన తనపాపపు ఆలోచనలను దాచేందుకే ఆమె పడకగదిలో ఓ మూల తలదాచుకునేటట్లు చేశాయనుకోవచ్చును. ఆయిద్దరు

స్త్రీలకూ సేవచేస్తున్న సుజానే - ఒకరిదగ్గరనుంచి మరొకరి దగ్గరికి మెల్లగానడచివెళుతూ, మైనపుబొమ్మవంటి తన ముఖాన్ని ఆమంచాలమీదికి వంచిచూచేది. ఆమె థెరెసాను సానునయపరచబోతే - అవితంతువు విసుగ్గా ప్రవర్తించేదే గాని ఇటు తిరిగేదే గాదు. ముసలావిడను ఓదార్చబోతే - ఏకాంతస్వరంవిన్నా దుఃఖం మరింత కట్టలుతెంచుకుని ప్రవహించేదేగాని, తగ్గేది కాదు.

మూడవరోజున థెరెసా హఠాత్తుగా ఏదోనిశ్చయానికివచ్చినట్లు దుప్పటిముసుగు పవతలికి నెట్టివేసి, పక్కమీద లేచికూచుంది. జుట్టును బాగా వెనక్కుతోసి, చెక్కిళ్ళకు చేతులుజేర్చి, ఏదోఆలోచిస్తున్నట్లుగా దీర్ఘంగాచూస్తూ కాస్సేపు అక్కడేకూర్చుంది. తటాలున మంచందిగింది. ఆమె అవయవాలు జ్వరంవల్ల ఎర్రబడి, వణుకుతున్నాయి. చర్మంమీద అక్కడక్కడా ఎర్రని డాగులుపడి, ఒకోచోట మాంసంఎండిపోయినట్లుగా ముడతలుపడ్డాయి ఆమె వయసు మీరినట్లుంది.

అప్పుడాగదిలోకివచ్చిన సుజానే, ఆమె లేచి తిరుగబోవడంచూచి ఆశ్చర్యపోయింది. మృదుస్వరంతో ఆమెను మళ్ళీపడుకుని విశ్రాంతితీసుకోమని బ్రతిమాలింది. థెరెసా ఆమెమాటలమీద ఆసక్తిలేకుండా, వణికేఅవయవాలతో హడావుడిగా తిరుగుతూ, తన దుస్తులు తీసుకుని తొడుక్కుంది. అద్దంవద్దకువెళ్ళి ముఖంచూచుకుంది. కళ్ళు నులుముకుంది తనకళ్ళముందున్న దేనినో తుడిచివేస్తున్నట్లుగా, ముఖమంతా తుడుచుకుంది. తర్వాత ఒక్క



మాటైనా మాట్లాడకుండా, చరచరా భోజనశాలనుదాటి మేడమ్ రేఖిన్ వున్నగదిలోకి వెళ్ళింది.

వృద్ధురాలు అప్పుడు అయోమయ పరిశాంతస్థితిలో వుంది. థెరిసా తనగదిలో అడుగుపెట్టగానే ఆమెవైపు తల తిప్పింది. ఆమె సలికళ్ళు తనదగ్గరకువచ్చి, మౌనంగా, వ్యథాకలితంగా నిలచినయువతినుంచి మరలలేదు. కొన్నిక్షణాలసేపు ఒకరినొకరుచూచుకుంటూ వుండిపోయారు కోడలిఆతురత పెరిగిపోతున్నది. అత్త ఏమిటియూమెను గుర్తించేందుకు బాధాపూర్వకంగా ప్రయత్నిస్తూంది. ఆఖరి కామెగుర్తించి, వణికేచేతుల్ని సాచి, థెరిసా మెడను కావిలించుకుని 'అయ్యో నాబిడ్డా – అయ్యో నాకేమిలస్' అని శోకాలు పెట్టింది.

థెరిసా కార్చినకన్నీరు, ముసలావిడ ఎండిపోయిన చర్మంమీదపడి ఆరిపోయింది. ముసలావిడ తన పొడికళ్ళను దుప్పటిమడతల్లో దాచుకుని వుండిపోయింది. థెరిసా ముసలావిడవైపుదికి వంగి, ఆ తల్లిఏడుపు ఆగిపోయేవరకూ అలానేవుంది. ఆమె ఆహత్యనాటినుంచీకూడా యీప్రథమసమావేశం ఎంతభయంకరంగావుంటుందోనని అలంకతోనే వుంది. ఈ సమావేశాన్ని సాధ్యమైనంత ఆలస్యం చేసేందుకే తను మంచంమీద వుండిపోయింది. తను నిర్వర్తించవలసిన పాత్రను నిర్ణయించుకునేందుకు తీరుబడిగా ఆలోచించుకుంది.


మేడమ్ రేఖిన్ శాంతపడినట్లు తెలియగానే, తను తాపత్రియపడుతూ – ముసలావిడను లేచి, పాప్రలోకివెళ్ళి కూచోమని సలహాయివ్వసాగింది. ముసలావిడ దాదాపు

పసిపిల్లనునస్త్ర్వం లోకి దిగిపోయింది. మేనత్త హాఠాత్తుగా కన్పించడంతో - ఆమెమనోస్థితి సుగమం మారింది. ఆమెజ్ఞాపకశక్తి తిరిగి మేలుకుని - చుట్టూవున్న ప్రజల్ని: విశేషాల్ని గమనింపజేసింది. ఆమె సుజానే చేసిన సేవకు కృతజ్ఞత తెలియజేసింది. పిచ్చిధోరణిలో కాకుండా, నీరసంగా, ఒకోసారి ఉక్కిరిబిక్కిరయ్యేంతవిచారంతో మాట్లాడసాగింది. అటూఇటూ నడుస్తున్న థెరెసానుచూచి తటాలున ఏడ్వసాగింది. ఆమెను తనదగ్గరికుపిలిచి, ముద్దుపెట్టుకుని, ఏడుస్తూ - తన కీప్రపంచంలో ఆమెతప్ప ఎవరూలే రంది.

ఆరాత్రి; లేచేందుకూ, నాలుగుమెతుకులు తినప్రయత్నించేందుకూ వప్పుకుంది. మేనత్త ఎంతటిఆఘాతాన్ని పొందిందో థెరెసా అర్ధంచేసుకుంది. పాపం, ఆముసలావిడ కాళ్ళు మొద్దుబారిపోయినయ్. భోజనశాలకు నడిచేందుకు కర్రఆసరా కావలసివచ్చింది. కర్రమీద భారంమోపి అక్కడికి వెళ్ళటానికి - చుట్టూవున్న గోడలు వూగిపోతున్నట్లయింది.

అయినప్పటికీ - మర్నాటివుదయం తను పావును తెరిచితీరాలంది. ఆమె తనగదిలో ఒంటరిగావుండిపోతే పిచ్చెక్కిపోతుందని భయపడింది. ఆమె ప్రతిమెట్టుమీదా రెండుపాదాలనూ వుంచుతూ, భారంగా క్రిందికిదిగి, అమ్మకాలబల్లదగ్గరికు వెళ్ళి కూర్చుంది. ఆరోజునుంచీ ఆమెఅక్కడే స్థిమితవిషాదంతో, అలా కూర్చుండిపోయింది.

ఆమె ప్రక్కనే కూర్చునివుండే థెరెసా ఆలోచిస్తూ, వేచివుంది. ఆషాపు తిరిగీ తనచీకటిప్రశాంతిని పొందింది.



15

లారెంట్ రెండుమూడురోజులకోకసారి, సాయంకాలపు వేళ ఆషాపుకువస్తున్నాడు. షాపులోనే మేడమ్ రేఖిన్‌తో ఓ అరగంటసేపుమాట్లాడి, థెరెసావైపైనా చూడకుండానే వెళ్ళిపోతున్నాడు. మేడమ్ - అతడు తనకోడలిని రక్షించిన వీరుడనీ; తనకుమారుని రక్షించేందుకు చేతనైనన్ని ప్రయత్నాలూ చేసినఉత్తమమిత్రుడనీ భావించింది. అతన్ని తమ షాపుకు ప్రేమతో, దయతో ఆహ్వానించేది.

ఒకగురువారంనాటిరాత్రి, లారెంట్ షాపులోవుండగానే - వృద్ధమైకాడ్, గ్రివెట్‌లుకూడా వచ్చారు. అప్పు డేనిమిదయింది. ఆయిద్దరూ, ఎవరికి వారే తమ పురాతన ఆనందపుటలవాటును తిరిగి కొనసాగించవచ్చునని నిశ్చయించుకున్నారు. ఒకేశక్తితో నడుపబడినట్లు ఇద్దరూ తమ ఇళ్ళనుండి బయలుదేరి ఒకేక్షణాన షాపులో ప్రవేశించారు. వాళ్ళతర్వాత సుజానే, ఆలివియర్‌లుకూడావచ్చారు.

అంతాకలిసి పైభోజనశాలకు వెళ్ళారు. మేడమ్‌రేఖిన్ అనుకోకుండావచ్చినమిత్రులకోసం హడావుడిగా లాంతరువెలిగించి, సెగడు మండించే పనిలో వుంది. అంతా బల్లచుట్టూ కూర్చుని, తలోకప్పుతోనూ టీతాగుతూ, పాచికలను పెట్టెలోనుంచి తీసేసరికి- ఆముసలావిడకు గతం గుర్తుకువచ్చి అతిథుల్ని చూచి, భోరున ఏడ్వసాగింది. ఆమెకుమారునికుర్చీ ఖాళీగా వుంది.

ఆమెశోకం మిత్రులకు విసుగూ, నిస[illegible]యమూ కలిగించింది. వాళ్ళముఖాల్లో స్వీయఅసంతృప్తి [illegible]ఫలించింది. వాళ్ళహృదయాల్లో కేమిలస్‌నుగురించినగుర్తు [illegible]షణ్మాత్ర)మూ మెదలనందున- ఎబ్బెట్టుగావుంది.

వృద్ధమెకాడ్ కొంచెంవిసుగుగా - "ఊరుకో, వూరుకోవమ్మా రేఖిన్...నువ్విలా అధైర్యపడకూడదు. ఇలాగైతే జబ్బుపడిపోతావ్" అన్నాడు

గ్రివెట్ - "మనమందరమూ అశాశ్వతమేగదా!" అన్నాడు.

ఆలివియర్ - "నీ కన్నీరు, నీకన్నకొడుకును తిరిగి తీసుకురాలేదుగా!" అన్నాడు.

సుజానే "ఇదిగో - మమ్మల్నికూడా ఏడ్చేట్లు చెయ్యకమ్మా" అంది.

మేడమ్‌రేఖిన్ కన్నీటినాపుకోలేక మరింతబిగ్గరగా ఏడ్వసాగింది. మైకాడ్ - "వూరుకో, వూరుకో - కొంచెం ధైర్యం తెచ్చుకో! మేమంతా ఇక్కడికి వచ్చింది- నీమనసును మరల్చడానికే. వూరుకో - మమ్మల్నికూడాశోకంలో ముంచకు- మర్చిపోయేందుకు ప్రయత్నించు...మనం ఆటకు రెండుసౌలపందెంవేసుకుని ఆడదాం; ఏం?నీవుద్దేశ మేమిటి?" అన్నాడు.

వృద్ధురాలు బలవత్తరప్రయత్నంమీద కన్నీటినాపుకుంది. బహుశా తన అతిథులస్వార్థాభినివేశం ఆమె గ్రహించి వుండవచ్చు. ఆమె అల్లల్లాడే హృదయంతోనే, కన్నీరు తుడుచుకుంది. ఆమెచేతిలోనిపాచికలు వణికినయ్. కనురెప్ప

లలో మిగిలి న నీటిబిందువులగుండా ఆమె కేమీ కనిపించ డంలేదు.

వాళ్ళంతా ఆడారు.

జరిగినదృశ్యాన్ని లారెంట్, థెరెసాలు తమకుపట్టనట్లు, గంభీరంగా తిలకించారు. గురువారపురాత్రులు యథాస్థితికిరావడం ఆ యువకునికి సంతోషంగా వుంది. తన లక్ష్యాన్ని చేరుకునేందుకు ఇలాంటిసమావేశాలు ఆవశ్యకం గనుక - ఇవి జరిగితీరాలని మనసారా కోరుకున్నాడు. అంతేగాక - తానెరిగిన ఇందరిమధ్యా వున్నప్పుడు, ఎందువల్లనో అతని కెంతోహాయిగా వుంటుంది. థెరెసానుతలెత్తి సూటిగా చూడగల్గుతున్నాడు.

నల్లనిదుస్తులుధరించి, పాలిపోయి, ముకుళించుకున్నట్లున్న థెరెసా - అతనికి లోగడఎరుగనిసౌందర్యాన్ని పొందినట్లు కనిపిస్తూంది. ఆమెకళ్ళు తనకళ్ళతో కలవడం, ఆమె కళ్లు నిశ్చలంగా ధైర్యంగా చూడడం, అతని కెంతో సంతోషంగావుంది. థెరెసా ఇప్పటికీ - శారీరకంగా, మానసికంగా కూడా - తనదే!

16

సంవత్సరంమీద మూడునెల్లు గడిచాయ్. మొదటి విషాద తీవ్రత తగ్గిపోయింది! రోజురోజుకూ నూతనశాంతీ, ఉదాసీనతా ఎక్కువవుతున్నాయ్. జీవితగమనం విరామ రహితంగా భారంగా గడుస్తున్నది. గొప్పగొప్పఅవాంత

రాలతర్వాత ఏర్పడే ఉదాసీనత భరింపరా[...] లారెంట్, థెరెసాలు ప్రథమంలో ఈ ప్రవాహంవెంటే [...]జీవితాలను తేలిపోనిచ్చారు. ఇది వారిని మారుస్తున్నది-వా[...]అంతరాత్మలలో ఒకరకమైన పరిణామక్రియ జరుగుతున్నది. ఆ పరిణామాన్ని మనం సునిశితంగా అర్థంచేసుకోవాలంటే - సున్నితమైన దానిరూపాలనన్నింటినీ పూర్తిగా విమర్శించుకోవాలి.

లారెంట్ గతంలోవలెనే, ప్రతీరాత్రి షాపుకు వస్తున్నాడు. కాని, అక్కడ భోంచెయ్యడమూ లేదు, సాయంకాలమంతా వుండడమూ లేదు. రాత్రితొమ్మిదిన్నర ప్రాంతంలో వచ్చి, షాపుమూయగానే వెళ్ళిపోతున్నాడు. అలా రావడంలో ఆ స్త్రీలిద్దరికీ సేవజేసి, తన బాధ్యతను నిర్వర్తించుకుంటున్నాడని మనంఅనుకోవచ్చు. ఒకరోజున ఇలా చేయలేకపోయినట్లయితే, మర్నాడు నౌకరంతదీనంగా తన అశక్తతను వెల్లడించి, క్షమించమనికోరేవాడు. గురువారపు రాత్రులందు నెగడు వెలిగించడంలోనూ, అతిథులసౌకర్యాలు చూడడంలోనూ మేడమ్ రేఖిన్‌కు సాయపడేవాడు. అతని మానసేవాధోరణి ఆవృద్ధురాలి నెంతో సంతోషపెట్టేది.

థెరెసా, తనపరిసరాల్లో అటూయిటూ తిరుగుతూండే లారెంట్‌ను గమనిస్తూవుండేది. ఆమెముఖంలోని తెలిరంగుపోయి ఆరోగ్యపుష్టికలిగినట్లూ, లోగడకంటే ఎక్కువఆనందాన్నీ, స్థాయీభావాన్నీ పొందినట్లూ కనిపిస్తున్నది. అరుదుగా, అప్పుడప్పుడూమాత్రం - ఆమెపెదవులు బాధతో, భయంతో వణుకుతూ, ముఖంమీద రెండుముడుతల్ని ఏర్పరచేవి.

ఆ ప్రేమికులిద్దరూ ఏకాంతంగా కలుసుకునేందుకు ఎన్నడూ ప్రయత్నించలేదు. చాటుగా, హడావుడిగా ముద్దు పెట్టుకోవడమూ జరగలేదు. ఆ హత్య, తమ శారీరక కామ ప్రజ్వలనాన్ని తాత్కాలికంగా చల్లబరచినట్లుంది. తాము పరస్పరం ఎముకలు విరిగేంత గట్టిగా కౌగలించుకున్నప్పుడు కూడా తృప్తిపడని – తీవ్రకోర్కెలను – కేమిలస్‌ను చంపడంతో విజయవంతంగా తీర్చుకున్నట్లయింది. వారికి, తమ నేరమే – బలవత్తరమైన శారీరక అనుభూతియై; ఇక, తమ కౌగిలి అనేది విసుగు పుట్టించేదిగా కనిపించింది.

ఎలాంటి స్వేచ్ఛా ప్రణయం కోసం తాము హత్యగావించారో – ఆ అవకాశం యిప్పుడు పూర్తిగా యేర్పడింది. శక్తివిహీనగా, నిర్వీణ్ణగా వున్న మేడమ్ రేఖిన్ వాళ్ళకు అడ్డంకే కాదు. ఇల్లంతా వాళ్ళ యిష్టం వచ్చినట్లు వాడుకోవచ్చు. లేదా దాన్ని వదిలి ఇష్టం వచ్చినట్లు వెళ్ళిపోవచ్చు. కాని, ప్రణయం వాళ్ళను ప్రలోభపెట్టడం లేదు. వాళ్ళ శారీరక తృష్ణలన్నీ అదృశ్యమైపోయినయ్. వాళ్లు నిర్లిప్తంగా మాట్లాడుకుంటున్నారు. లోగడ తాము బిగి కౌగిళ్ళలో పొందిన అనుభూతులన్నింటినీ మరచిపోయినట్లున్నారు. పరస్పరం చూచుకుంటున్నప్పుడు–ప్రణయకారణమైన నునుసిగ్గుగాని, హృదయస్పందనంగాని వుండడం లేదు. వాళ్లు ఏకాంతంగా వుండేందుకు కూడా భయపడుతున్నారు. అలావున్నప్పుడు పరస్పరం చెప్పుకునేందుకు మాట లేకనిపించడం లేదు. ఒకవేళ, మాటల్లో నిరుత్సాహమే ఎక్కువగా ద్యోతకమవుతుందేమోనని భయ

పడుతున్నారు. వాళ్లు మర్యాదపూర్వకంగా [illegible]లుకలుపు కున్నప్పుడు - ఒకరిచర్మం ఒకరికి బెరుకుగా తగ[illegible]లున్నది.

ఏమైనప్పటికీ, తామింత నిరుత్సాహంగా [illegible]ండడానికి కారణం తమకు తెలుసునను కుంటున్నారు. తమకుగలదూరా లోచనవల్లనే ఇలా ప్రవర్తిస్తున్నా మనుకున్నారు. వాళ్ళ దృష్టిలో-తమమేధాశక్తి గొప్పతనంవల్లనే తాము ప్రశాంతం గానూ, అవకాశాలు వినియోగించుకోకుండానూ వుండడం జరుగుతున్నది. తమ శరీరాలు ఇంతశాంతంగా వుండడమూ తమహృదయాలునిద్రపోతూండడమూ తమయిచ్ఛప్రకారం జరుగుతున్నవే. పైగా, యీ ఎబ్బెరికం - తామనుభవించిన భయంవల్లా, తమనేరంబైటపడి శిక్షింపబడతామనే వణుకు వల్లా ఏర్పడిందనికూడా అనుకున్నారు.

ఒకోసారి తాము లోగడఅనుభవించిన కామవిశేషా లను మనసులో సృష్టించుకోవాలని యెంతో ప్రయత్నించే వారు. కాని, వాళ్ళవూహాలు ఆ దృశ్యాల్ని పునః సృష్టి చేయలేనందున ఆశ్చర్యపడేవారు. అలాంటప్పుడు - తాము పెండ్లిచేసుకుంటే, మళ్ళీ ఆ కామజ్వలనం కలుగుతుందని ఆశించేవారు. ఆ ఘడియకోసం ఆశతో, ఓర్మితో ఎదురు చూస్తున్నారు.

థెరెసామనసు ఇప్పుడున్నంత ప్రశాంతంగా ఎప్పుడూ లేదు. వాస్తవంగానే బాగుపడుతున్నది. ఆమెలోని తీవ్ర వాంఛాశక్తులన్నీ విశ్రాంతితీసుకుంటున్నట్లున్నాయి. రాత్రులు ఒంటరిగా పరుండియున్నప్పుడు ఆమె కెంతో సుఖంగా వుంటూంది. జుగుప్సాకరమైన కేమిలస్ తనప్రక్కను ఇంక లేదు.

తానొక ...ననీ, యిప్పటికీ కన్యనేననీ అనుకుంటున్నది. ఎత్తయిన ...తో, చీకటిమూలలతో తేమగావుండే తన పడకగది ...డా యిప్పు డామెకు సంతోషాన్నిస్తూంది. కిటికీకి ఎదురుగా ఆకాశంలోకి లేచియున్నగోడకూడా యిప్పు డామెకు అసహ్యంగాలేదు. దాన్నిచూస్తూ గంటలుగంటలు గడపగలుగుతున్నది. ఏచెడుకలో కంటేనేగాని లారెంట్‌ను కూడా తలచుకోవడంలేదు. అలాంటికల వచ్చినప్పుడు తటా లున లేచి, మంచంమధ్య దుప్పట్లన్నీకప్పుకుకూర్చుని భయం తో వణికిపోయేది. ఒక పురుషుడుకూడా తనప్రక్కలోవుంటే తనకీభయం కలగదనుకునేది. ఇప్పు డామె తనప్రియునిగురించి-తనను కాపలాగాస్తూ రక్షించే 'కుక్క' గా మాత్రమే తల పోస్తున్నది. చల్లబారి, శాంతించిన ఆమెఅవయవాలలో - కోర్కెఅనే నిప్పురవ్వ లేనేలేదు.

పగటివేళ షాపులో కూర్చుని, చుట్టూవున్నవిశేషాల యందు శ్రద్ధచూపసాగింది. ద్వేషం, పగ, కసి, తిరుబాటు, ఆలోచనలనేవితొలగిపోయినందున ఆమెపూర్వపుమ్లానగంభీర స్వభావాన్ని విసర్జించి - సాధారణంగా ప్రవర్తించసాగింది. ఆలోచించడమంటే విసుగుపుట్టింది. ఎప్పుడూ ఏదో ఒకటి చూస్తూండాలని, చేస్తూండాలని అనిపిస్తున్నది. ప్రొద్దుపొడిచి నప్పటినుంచి, ప్రొద్దుకుంకేవరకూ-ఆగొందె వెంటవచ్చేపోయే జనాన్ని గమనిస్తూవుండేది. ఆ రొదా, ఆధ్వనీ ఆమె కిప్పుడు సంతోషాన్నిస్తున్నాయ్. ఒక్కమాటలో చెప్పాలంటే ఆ యువతి - 'స్త్రీ' అయింది.

ఆమె ఆ గొందెను గమనించే సందర్భంలో ఒక యువవిద్యార్థిని ప్రత్యేకంగా పరిశీలించింది. అతను ఆ పరిసరాల్లో ఒక చౌకబారుహోటల్లో వుండేవాడు. పగలు అనేక సార్లు ఆ గొందెవెంట అటూయిటూ వెళుతూ కనిపించేవాడు. తెల్లనిముఖం, కవులకుండే పొడవైన జుత్తూ, సైనికునికుండే చక్కనిమీసం అందగాడు. థెరెసా కతడు ప్రత్యేక విశిష్టసౌందర్యవంతుడుగా కనిపించాడు. ఆమె ఒకవారం రోజులపాటు అతన్ని ప్రేమించింది. ఆ ప్రేమ విద్యార్థినుల ప్రేమవంటిది ఆమె ఇటీవల నవలలు చదువుతున్నది. ఆ విద్యార్థిని లారెంట్‌తో పోల్చుకుంది. లారెంట్ అతని ముందు మూర్ఖుడుగా, అనాకారిగా కనిపించాడు. ఆమె కింతకుముందు తెలియని అనేక ప్రణయప్రపంచాలు - పుస్తకాలు చదవడంవల్ల - ఇప్పుడామెకు అర్థమవుతున్నాయ్. ఆమె లోగడ తనరక్తంతోనూ, అవయవాలతోనూ ప్రేమించేది. ఇప్పుడు మనసుతో ప్రేమించడం ప్రారంభించింది. తర్వాత - ఆ విద్యార్థి ఒకరోజున కనిపించకుండాపోయాడు. బహుశా అతడు హోటలును మార్చుకుని వుండవచ్చు. థెరెసా అతన్ని కొన్నిగంటల్లోనే మర్చిపోయింది.

ఆమె పుస్తకాలు ఇంటికి యిచ్చే గ్రంథాలయంలో సభ్యురాలయింది. పుస్తకాలు ఎక్కువగా చదువుతూ, ప్రతీ కథలోని నాయకుని ప్రేమించసాగింది. హఠాత్తుగా పుస్తకాలమీద కలిగిన ఈ ఆసక్తి - ఆమె మానసిక స్థితిని విపరీతంగా మార్చివేసింది. ఆమె అంతకు ముందు అలవరచుకున్న గంభీరత తల్లక్రిందులయింది. ఆమె

నిష్కారణంగా నవ్వడం, ఫూరికే ఏడ్వడం ప్రారంభించింది. దీర్ఘాలోచనల్లో మునిగిపోసాగింది. ఒకోసారి కేమిలస్‌ను తలచుకోగానే వణికిపోయేది. లారెంట్‌ను ఇప్పుడు భయమూ అనుమానమూగల కోర్కెతో చూడసాగింది. అందువల్ల మళ్ళీ జీవితం అశాంతికలితంపోయింది. ఒకక్షణాన - తన ప్రియుని వెంటనే పెళ్ళిచేసుకునేమార్గంకోసం ప్రయత్నించేది. మరుక్షణాన్నే - అతన్నింక ఎప్పుడూచూడకుండా ఎక్కడికైనా పారిపోదామనుకునేది. నవలలు ఆమెకు పాతివ్రత్యాన్ని గురించీ, పరువుప్రతిష్ఠలనుగురించీ తెలియజెప్పినందువల్ల - ఆమె వాంఛలకూ మనసుకూమధ్య అడ్డంకిఏర్పడింది.

ఒకవిధంగా- ఆమె పూర్వపు అడవిజంతువులవలెనే- సీనేనదిని ఈది జయించాలనీ, పూర్తిగా వ్యభిచరించి తృప్తి పడాలనీ కాంక్షించినదానివలెనే వుండిపోయింది. కాని,మరో విధంగా - ఆమె మంచినీ, నమ్రతనూ అర్థంచేసుకోగలుగుతున్నది· ఆలివియర్ భార్య అలా నమ్రతతోనూ, 'నిర్జీవంగానూ వుండడం యెందువల్లనో థెరెసాకు ఇప్పుడు అర్థమయింది. ఒక స్త్రీ సుఖించాలంటే - భర్తను చంపవలసిన అవసరంలేదని ఆమె గ్రహించింది. ఇంక తనపరిస్థితి ఎలాంటిదోమాత్రం ఆమె కర్థంకాలేదు. అందువల్ల ఆమె క్రూరమైన అనిశ్చితస్థితిలో బ్రతుకసాగింది.

లారెంట్‌కూడా వివిధప్రశాంతులనూ, ఆందోళనాజ్వరాలనుగడిచాడు. మొదట్లోతనమీదనుంచి ఏదో మోయలేనిభారంతగ్గిపోయినట్లు హాయిననుభవించాడు. ఒకసారిఆశ్చర్యంగా-తాను నిజంగానే కేమిలస్‌ను చంపాడా, ఆశవాన్ని

నాపరాతిమీద చూచింది నిజమూ-అని ప్ర[illegible]నుకునేవాడు. తననేరం గుర్తువచ్చి విచిత్రాశ్చర్యానుభూ[illegible]ందేవాడు. తాను అలాహత్యచేయగలననే నమ్మకం కలిగే[illegible] గాదు. తన నేరం బైటపడివుండేదనీ, తనతల నరుకబడేదనీ వూహించు కున్నప్పుడు -అతనిదూరాలోచనా, పిరికితనంతల్లడిల్లిపోయేవి. అలాంటప్పుడు అధికారఖడ్గం తనమెడమీద ఆనుతున్నట్లే వుండేది. అతడు నటించినంతకాలమూ- మొండిజంతువంత గుడ్డిగా, నిర్భయంగా ముందుకు సాగాడు. ఇప్పుడు వెనక్కు తిరిగి, తను దాటిన అగాధాన్ని చూచుకుని భయవిహ్వలు డౌతున్నాడు.

అతడు తనలో-"నే న్నిజంగా తాగుబోతుగా సంచరించాను. ఆమె తనలాలనతో నాకు మత్తెక్కించింది. అయ్యో దేవుడా! నే నెంతటిమూర్ఖపుగాడిదను! అలాంటిపనిచేసి మెడమీదికి కత్తితెచ్చుకున్నాను- సరే, అదేదో అదృష్టంగానే జరిగిపోయింది. కాని, మళ్ళీ అలాంటిపనిచేయ్యాలంటే - ఊహు! ప్రయత్నమే చెయ్యలేను" అనుకున్నాడు.

ఇంక - లారెంట్ ఈ వేదనవల్ల జావగారిపోయాడు. లోగడకంటే మరీ దూరాలోచనచేస్తూ, మరింతపిరికివాడై పోయాడు. లావుగా, శుభ్రతమరచినవాడుగా తయ్యారయ్యాడు. ఎముకలూ నరాలూ లేనట్లు, వంగినమాంసపు ముద్దలా వున్న అతనిశరీరాన్నిచూచినవా ళ్ళెవరూ- అతడంతటి కౄరనేరాన్నిచేశాడంటే నమ్మలేరు.

అతడు మళ్ళీ పాతజీవితంలో పడిపోయాడు. అనేకనెలలు ఆదర్శమైన గుమస్తాగా పనిచేశాడు. రాత్రులందు రూ -

సేంట్ - విక్ట[illegible]న ఒకచౌకబారు హోటల్లో భోంచేసే వాడు. రొట్టె[illegible] సాధ్యమైనంతసన్నసన్నగా - కోసుకొని, సాధ్యమైనంత [illegible]క్కువసేపు తినేవాడు తర్వాత కుర్చీని గోడ కానించి, తాపీగా పైపుతాగేవాడు పగటివేళ ఏమీ ఆలోచించేవాడుకాడు. రాత్రిలందు కలతేమీలేకుండా గాఢంగానిద్రపోయేవాడు. ఎర్రగా లావుబారిన ముఖంతో, నిండినకడుపుతో, ఖాళీయైన బుర్రతో-సుఖంగా వుండేవాడు.

ఆతని కోర్కెలు చచ్చిపోయినట్లున్నాయ్. అతడు థెరిసాను గుర్తే తెచ్చుకోవడంలేదు. తాను ముందెప్పుడో పెండ్లిచేసుకోబోయే బాలికనుగురించి యువకుడూహించు కున్నట్లు - ఎప్పుడన్నా ఆమెనుతలచుకునేవాడు. తనవివాహ ఘడియకోసం ఓర్పుగా ఎదురుచూస్తున్నాడు. రాబోయే స్త్రీనిగురించిగాక-తన కేర్పడబోయే నూతనపరిస్థితిని గురించి ఎక్కువగా తలపోస్తున్నాడు. ఆ పెళ్ళికాస్తా అయితే - తను వుద్యోగానికి రాజీనామాయిస్తాడు. ఖులాసాకోసంచిత్రలేఖనం చేస్తాడు. వీధులవెంట హాయిగా తిరుగుతాడు. ఈఆలోచనలే అతన్ని ప్రతీరాత్రి ఆగొందెలోని చీకటిపొంపుకు రప్పించు తున్నాయ్.

ఒక ఆదివారంనాడు, ఏమీతోచక విసుగుపుట్టి, తన కాలేజీమిత్రుడు తనను స్టూడియోలో వుండనిచ్చినవాడూ, చిత్రకారుడూనైన యువకునిచూచేందుకు వెళ్ళాడు. ఆ చిత్ర కారుడు ఏదో పోటీకి పంపేందుకు ఒక నగ్నస్త్రీ చిత్రం గీస్తున్నాడు. ఈచిత్రశాలలో వెనుకభాగాన నమూనాగా ఒకస్త్రీ పరుండివుంది. ఆమె తలవెనక్కు వాల్చింది, శరీ

రాన్ని బిగిచింది పిరుదులు కొంచెం పైకి ...ది. లారెంట్ ఆమెవైపు తిరిగిచూస్తూ, పొగ త్రాగుతూ ... మిత్రునితో మాట్లాడుతూ - ఆమెనే చూస్తున్నాడు. ఆ దృశ్యం అతని రక్తాన్ని వేడెక్కించి, ఆవేశం రేకెత్తించింది. సాయంకాలందాకా వుండి. ఆస్త్రీని తనతో ఇంటికి తీసు కెళ్ళాడు. ఒకసంవత్సరంకాలంవరకూ ఆమెను వేశ్యగా వుంచుకున్నాడు. ఆ అభాగ్యురాలు అతడెంతో అందగాడనే భ్రమతో, ప్రేమలోపడిపోయింది. ఆమె పొద్దున్నే వెళ్ళి, సాయంకాలందాకా చిత్రశాలలో నమూనాగా వుండి, రాత్రికి తిరిగివచ్చేది. తనకిండీ, బట్టా, ఖర్చులూ తనసంపా దనమంచే గడుపుకునేది. అందువల్ల లారెంట్‌కు భారమని పించలేదు. లారెంట్‌కు- తనవద్దలేనప్పుడామెఏంచేస్తున్నదా, ఎక్కడున్నదా అనే చింతే లేదు. అతడామెను ఉపయోగ కరమైన అవసరవస్తువుగా- తనశరీరానికి శాంతినీ, ఆరో గ్యాన్నీ చేకూర్చేదిగా స్వీకరించాడు. అంతేగాని తాను పోషిస్తున్నదీ లేనిదీ తెలియదు. తాను థెరెసాకు ద్రోహం చేస్తున్నాననే ఆలోచనే అతనిబుర్రలో ప్రవేశించలేదు. అతడు సుఖంగా లావుబారుతూంటున్నాడు. అంతే - కావలసింది!

ఇంతలో- థెరెసా శోకంగాగడవవలసినగడువు దాటి పోయింది. ఆమె నల్లదుస్తులుమాని, లేతరంగులదుస్తులు వేసుకోసాగింది. ఒకనాటిరాత్రి ఆమె లారెంట్‌కు మరెంత యౌవనవతిగా, సుందరంగా కనిపించింది. కాని, అతని కామె యెదుట 'ఏదో బెరుకుగా వుంటున్నది. కొంతకాలంనుంచీ

ఆమె ఏదోవి- జ్వరంతో బాధపడుతున్నట్లు - హఠాత్తుగా నవ్వడం, అ లోనే విచారంలో మునిగిపోవడం మొదలైనవి అతడు గమనిస్తున్నాడు ఆమెను సగం అర్థంచేసుకోగలుగు తున్నాడు. ఆమె ఒకనిశ్చయానికి రాలేక అలా ప్రవర్తిస్తున్న దనుకున్నాడు. ఆమె అనిశ్చితస్థితి అతనికి భయంగొల్పింది. అంతపిరికినరాలస్త్రీతో జీవించడంవల్ల - తనతృప్తికరమైన జీవితానికి భంగంకలుగుతుందేమోనని ఆందోళపడుతున్నాడు. శాంతంగావుండడం, కోర్కెలనుతృప్తిపరుచుకోవడమే తన కావలసినజీవితం. థెరెసాను తనదిగాపొందడంవల్ల తన జీవితం అస్తవ్యస్తంఅవుతుందేమోననే అనుమానం వదలడం లేదు.

అసలు-తా నామెను పెళ్ళిచేసుకునేవిధానాన్నిగురించి తీవ్రంగా ఆలోచించవలసివున్నదనేవాస్తవం గుర్తుకురాగానే అతనికి హఠాత్తుగా పిడుగుపడ్డట్లయింది కేమిలస్ చనిపోయి సంవత్సరంమీద మూడునెల్లయింది. కొంతసేపు - థెరెసా విషయంలోచేతులుదులుపుకుని, ఆచిత్రకారులనమూనాతోనే తృప్తిగా కాలంవెళ్ళబుచ్చుదా మనుకున్నాడు. కాని, తా నంతటిఘోరహత్య చేసింది ఇందుకోసమేనా? తా నామెను పెళ్ళాడకపోతే, తనయెత్తులూ, హత్యా, తర్వాతపడిన హృదయవిదారక భయాందోళనలూ- నిష్ఫలం, నిరర్థకం, హాస్యాస్పదం అవుతాయిగదా! అదీగాక- తాను థెరెసాతో రక్తసాక్షిగా, జీవసాక్షిగా ఒకబప్పందంచేసుకుని, దానికి కట్టుబడివున్నాడుగదా! ఆమె తనలోనేవుండి- తనను పిలుస్తు న్నట్లూ, విలాసంగా మెలికెలు తిరుగుతున్నట్లూ, ఆమె

తనదేనన్నట్లూ అనుభూతిచెందాడు. తా ... ను పెండ్లాడక పోతే- ఆమె కోపంతో, ఈర్ష్యతో తనహా... హాస్యాన్ని వెల్లడిస్తుందేమోనని భయపడ్డాడు. ఈ ఆలో...నలు మెదడులో సుళ్ళుతిరగడంవల్ల- మళ్ళీజ్వరపడినట్లు, అశాంతిపాలైపోయాడు.

ఇదేసమయంలో ఒకఆదివారంనాడు తనవేశ్య హఠాత్తుగా పరారయింది. బహుశా ఆమెకు తనగదిలోకంటే వెచ్చనిపక్క-, సుఖమైనస్థితీ లభించివుంటుంది. దాని కతడంతగా విచారించలేదు. కాని, రాత్రిలందు తనప్రక్కలో ఒక స్త్రీ వుండడానికి అలవాటుపడినందున కొంత అసంతృప్తిగానే వుంది. ఒక వారం ఒంటరిగాగడిపేసరికి శరీరం తిరుగుబాటుచేసింది. ఇంక - పాంట్-నూఫ్ గొందెలోనిపాపుకు పెందరాడే వెళ్ళి సాయంకాలమంతా అక్కడే గడపడం; వాంఛాజ్వలితనేత్రాలతో థెరెసాను చూడడం ఎక్కువయింది. ఎంతోకాలం పుస్తకాలు చదవడంలో నిగ్నమౌతున్న ఆ యువతి అతనిముందు ప్రణయాతిరేకంతో, కోరికలూరించేటట్లుగా ప్రవర్తిస్తున్నది.

ఆవిధంగా ఆయిద్దరూ - సంవత్సరానికిపైగా నిర్లిప్తంగాగడిపి - మళ్ళీ యిప్పుడు కోర్కెలకూ, ఓర్మిలేమికీ వశమైపోయారు. ఒకనాటిరాత్రి షాపుకుకట్టివేస్తూ లారెంట్ థెరెసాను హాలులో ఆపేశాడు. ఉద్రేకంలేని స్వరంతో - 'నే నీరాత్రికి నీగదిలోకి రానా?' అని అడిగాడు.

ఆవె యాన్నిత పింపజేసేట్లుగా సైగ చేసింది. 'వద్దు వద్దు. మన తమాయించాలి... వెనకా, ముందూ ఆలోచించి ప్ర ంచాలి' అంది.

లారెంట్ – 'నేను చాలాకాలంనుంచీ వేచిచూస్తున్నట్లే వుంది... నా కింక విసుగ్గావుంది......నాకు నువ్వు కావాలి' అన్నాడు.

థెరెసా అతనివైపు భయంకరంగా చూచింది. ఆమె చేతులూ, ముఖమూ వేడిగా కాలిపోతున్నాయ్. ఆమె తటపటాయిస్తున్నట్లు కనిపించింది. తర్వాత, ఖచ్చితంగా– 'మన పెళ్ళి కానియ్. అప్పుడు నీదాన్ని అవుతాను' అంది.

17

లారెంట్ అక్కడనుంచి వెళ్ళేటప్పుడు అతనిమనసు ఆందోళనగానూ, శరీరం వశంతప్పినట్లూ వుంది. థెరెసా వదలిన వెచ్చనినిశ్వాస్, ఆమెచేసిన వాగ్దానం అతనిలో పూర్వపుతీవ్రాతురతను ప్రజ్వలింపజేసినయ్. టోపీతీసి చేత బట్టుకుని, చల్లగాలి తనవేడిమిని శాంతపరచాలని, నదీతీరం వెంబడే నడచివెళ్ళాడు.

అతడు రూ–సేంట్ విక్టర్‌లోని తనహోటల్‌ద్వారం దగ్గరకు వెళ్ళినతర్వాత – పైకెక్కడానికీ, ఒంటరిగా తన గదిలోవుండేందుకు భయపడ్డాడు ఇదమిత్థమని చెప్పలేని భయం, పసిపిల్లలకు కలిగినట్లుగా, అనుకోకుండా అతనిలో

కలిగింది. తనచీకటిగదిలో ఎవరో తనకోసం [illegible]చివున్నా రనుకున్నాడు. అత డింతకుముందెన్నడూ ఇలాం[illegible] అకారణ పిరికితనాలకు లోనుగాలేదు. తన కిప్పుడు ఆవేశించిన దుర్భ్రమను పటాపంచలుచేసేందుకు అతడు సహేతుకప్రయత్నం చెయ్యలేదు. ఒకసారాపాపులోకి వెళ్ళి ద్రాక్షసారాయము గ్లాసులాదిగా తాగుతూ అర్ధరాత్రివరకూ గడిపాడు. అతడు ఆరాత్రికి థెరెసా తనను ఆమెగదిలో పడుకోనిస్తే ఈభయం కలిగేదికాదుగదా అనుకున్నాడు. ఆమె అంగీకరించనందుకు కోపంకూడా వచ్చింది.

సారాపాపు మూసినందున, అతడు తిరిగి హోటలుకు వెళ్ళిపోవలసివచ్చింది. తన హోటలుమేనేజరుదగ్గరకు వెళ్ళి అగ్గిపెట్టె తీసుకున్నాడు. కొవ్వొత్తికావాలంటే పొడవైన వరండావెంటే వెళ్ళి, ఒక మెట్లవరుసఎక్కి వెళ్ళాలి. ఆవరండా ఆ మెట్లవరుసా చిమ్మచీకటిగావుండి అతనికి భయంవేసింది. మామూలుగా అయితే నిశ్చింతగా ధైర్యంగా నడచివెళ్ళిపోయేవాడు. కాని, ఈరాత్రి భయంతో వణికిపోతున్నాడు. ఆ మెట్లవరుసకు మూలగావుండే గూట్లో హంతకు లున్నారనీ, తనమీదదూకి చంపేస్తారనీ భయపడుతున్నాడు. ఆఖరికి ఒకఅగ్గిపుల్ల వెలిగించి వరండావెంటే నడిచాడు. అది ఆరిపోయింది. అతడు కదలకుండా నిల్చుండిపోయాడు. వగర్చుతున్నాడు. పారిపోయే ధైర్యంకూడా లేదు. తేమగోడమీద అగ్గిపుల్లలుగీస్తున్నాడు. వెలగడం లేదు. తనముందు ఎవరివో పదధ్వనులూ, కంఠస్వరాలూ వినిపిస్తున్న వనుకున్నాడు. చేతులు వణికిపోతున్నాయి. అగ్గిపుల్లలు విరిగిపోతున్నాయి.

ఆఖరి కెలా... నేం ఒకపుల్ల వెలిగించి. భాస్వరం చురచుర మంది. పుల్ల ...ంటుకుంది. కాంతి వికసించింది. మసగ వెలుతురులో భూతాకారాలుచూచినట్లయింది తర్వాత వెలుగులో ఏమీ కనిపించకపోయేసరికి హాయిగావూపిరిపీల్చి, జాగ్రత్తగ మెట్లెక్కి వెళ్ళి కొవ్వొత్తితీసుకున్నాడు. దాన్ని వెలిగించి ప్రతిచీకటిమూలనూ జాగ్రత్తగాచూస్తూ తనగదిలోకి వెళ్లాడు.

గదిలోకి రాగానే తలుపుకు తాళంవేసుకున్నాడు. మంచంకిందా మూలల్లోనూ ఎవరన్నా దాక్కున్నారేమోనని ఆమూర్ధాగా వెదికాడు. ఆకాశగవాక్షంగుండా ఎవరైనా లోనికి దిగవచ్చునని దాన్నికూడా మూసేశాడు. అప్పటికి గుండెలు కుదుటబడి దుస్తులుమార్చుకున్నాడు. తనపిరికితనం తనకే ఆశ్చర్యంగా వుంది. హఠాత్తుగా ఇలా భయం ఆవేశించడానికి అతనికి కారణం తెలియలేదు.

పడుకున్నాడు. వెచ్చనిదుప్పటిక్రింద హాయిగావుండే సరికి థెరెసా గుర్తుకొచ్చింది. అతడు బలవంతంగా కళ్ళు మూసుకుని నిద్రపోవాలని ప్రయత్నించాడు. కాని మనసు తనయిష్టంలేకుండానే పనిచేయసాగింది. అనేకఆలోచనలు - ఒకదానికీ మరొకదానికీ లంకెలు- తను తొందరగా పెళ్ళి చేసుకుంటే రాగల సకలలాభాలు-అన్నీ మనసే చెబుతూంది. మధ్యమధ్య మరోవైపుకు వత్తిగిలి “ఇంక ఆలోచించను- నిద్రపోతాను- రేపు ఎనిమిదింటికే లేచి ఆఫీసుకు వెళ్ళాలి” అనుకుంటున్నాడు. నిద్రపోవాలని ఎంతప్రయత్నించినా, ఆలోచనలు వాటంతటవే చుట్టుముట్టుతున్నాయ్. అతడు వాటికి వశుడై-పెండ్లిచేసుకోవడానికితగ్గకారణా లేమిటో,

థెరెసాను పెళ్ళాడినందున లాభనష్టా లేమిటో నిర్మొహ మాటంగా అంచనా వేసుకుంటున్నాడు.

ఇంక నిద్రరాదని తెలిసి, తననిద్రలేమిజబ్బుకు కోప గించుకుని వెల్లకింతలుగాతిరిగాడు.కళ్ళు తెరచి చీకట్లోకిచూస్తూ తనమనసును థెరెసానుగురించిన ఆలోచనలతో నింపు కున్నాడు. స్థిరభావంపోయి, పూర్వపుకామజ్వరం ప్రజ్వలిం లించింది. తను వెంటనే పాంట్-నూఫ్‌దోవకు వెళదామను కున్నాడు. అతనివ్యూహాలు ఆశ్చర్యపడేంతస్పష్టంగావున్నాయ్. కళ్లు తెరచే తనముందు ఆ యా దృశ్యాలు సృష్టించుకుంటు న్నాడు - తను వీధుల్లోనడుస్తున్నాడు. వేగంగా నడుస్తు న్నాడు. ఇళ్ళు దాటుతున్నాడు, "ఆమలుపు తిరుగుతాను, ఫలానావీధిని వెళతాను, అలాగైతే తొందరగా చేరగలను" అనుకుంటూ నడుస్తున్నాడు. గొందెమొగనున్న గేటు కిర్రుమని మోగింది. చీకటిగా, నిర్జనంగా వున్న గొందె వెంట నడిచాడు. నకిలీసరకులమ్మేఆవిడ చూడకుండా తను థెరెసాగదికి వెళ్ళే మెట్లు ఎక్కుతున్నందుకు, తనను తా నభినందించుకున్నాడు. తా ననేకసార్లు ఎక్కిన ఆచీకటియిరుకుమెట్లెక్కుతున్నాడు. పూర్వం అనుభవించినసంతోషం, వెచ్చనికోర్కెలూ విజృంభించాయి. ఆఖరికి మెట్లమీదితలుపును సంజ్ఞగా గీకాడు. తలుపు తెరుచు కుంది. అదుగో థెరెసా - తెల్లగా, చిన్ని చొక్కాతో, ద్వారంలోనిలిచి తనకోసం యెదురుచూస్తున్నది. 'అయ్యో ఆమె నాకోసంఎంతో ఆదుర్దాగా ఎదురుచూస్తున్నది. వెళ్లాలి' అనుకుని ముందుకు నడుస్తూ - నిజంగానే కాళ్లుసాచాడు.

హఠాత్తుగా [illegible]డలా మంచంమీదనుంచి దిగేసరికి - ఆ పగటికలంత[illegible] అదృశ్యమయింది. కాళ్ళక్రింద నేల చల్లగా తగిలింది.

చెప్పుల్లేని కాళ్ళతో, నిశ్చలంగా అలాగేనిల్చుని చెవులురిక్కించి వింటున్నాడు. బైటమెట్లమొగనుఏదోసవ్వడి అయినట్లుంది. తను థెరెసా దగ్గరకు వెళ్ళాలంటే - అంతకుముం దెక్కివచ్చిన మెట్లు దిగాలి. అక్కడగూడుంది. అందులో హంతకులు... ఈ ఆలోచనకలిగేసరికిభయంపితుడై పోయాడు. చుట్టూగదంతా తెల్లని వెలుతురుతో నిండివుండటంచూచాడు. జాగ్రత్తగా మంచమెక్కి ఆదుర్దాగా దుప్పటిముసుగుపెట్టుకున్నాడు. ఏకత్తిపోటునుంచో, ఏమారణాయుధంనుంచో తప్పించుకుని దాక్కున్నంత తృప్తి కలిగింది.

ఆతృప్తితో బాగావూపిరిపీల్చేసరికి రక్తం త్వరితంగా ప్రవహించింది. మెడ మరింతవేగంగా చలించింది. మెడమీద ఏదో కాలినట్లయింది. చెయిపెట్టి చూచుకున్నాడు. కేమిలస్ కరచినచోట ఏర్పడిన మచ్చ అది. దాన్ని అతడు మరిచేపోయాడు. అది తనచర్మాన్ని వదలకుండా, అక్కడే వుండి మెల్లగా తినివేస్తున్నదని భయవిహ్వలుడైపోయాడు. చేతిని టటాలున అక్కడినుంచి తీసివేశాడు. అయినప్పటికీ అది మండడంమానలేదు. అది మాంసాన్ని నములుతూ, కంఠంవైపు తొలుస్తున్నట్లున్నది. ఆ మచ్చను గోటితో మెల్లగా గోక్కుంటే బాధతగ్గుతుందనుకున్నాడు. కాని రెండింతలు పెరిగింది. ఇంక చర్మం చీల్చుకోకుండా- రెండుచేతుల్ని మోకాళ్ళమధ్య బిగించి అణచి

పెట్టాడు. మెడ మరడపుడుతున్నది- భయం... పళ్ళు గజ గజలాడుతూ కొట్టుకుంటున్నాయ్.

ఇంక అతనిఆలోచనలు కేమిలస్‌తో నిండిపోయాయ్. ఇంతవరకూ నీటమునిగిపోయిన అతడు లారెంట్‌నిద్రను భంగపరిచింది లేదు. థెరెసానుగురించి ఆలోచనపెరిగేసరికి ఆమెభర్తభూతం ప్రత్యక్షమవుతుంది. లారెంట్ కళ్ళు తెరిచేందుకు భయపడుతున్నాడు. తనుచంపినవాడు ఏమూలో వున్నాడని అనుకోసాగాడు. ఒకక్షణాన తనపక్క విపరీతంగా కదిలినట్లయింది. కేమిలస్ ఆ పరుపుకింద దాక్కుని, దాన్ని వూపుతున్నాడనీ, హంతకుణ్ణి క్రిందికిపడదోసి, రొమ్ముమీద ఎక్కి కూర్చుని చంపుతాడనీ అనుకున్నాడు. కిందపడకుండా పరుపును గట్టిగా కరుచుకున్నాడు. రోమాలు నిక్క బొడిచినయ్.

కొంతసేపటికి - పక్కకదలడంలేదనేసంగతి గుర్తించాడు. అతనిలో గొప్పమార్పు కలిగింది. లేచి, ఆరిన కొవ్వొత్తివెలిగించి తనమూర్ఖతకు తనే నిందించుకున్నాడు. గ్లాసుడుమంచినీళ్ళు తాగాడు. ఆ ద్రాక్షసారా తాగడం తప్పయింది. ఇవ్వాళ నాకేం జరిగిందో తెలవడంలేదు... అసలు నేనివేమీ ఆలోచించుకోకుండా పడుకోవలసింది. రేపు ఆఫీసుకు వెళ్ళడం ఆలస్యమవుతుందేమో... ఇక నిద్రపోతాను' అనుకుని, కొవ్వొత్తిఆర్పేశాడు. తలదిండ్లోదూర్చి కొంతనిదదీరినట్లయి, ఆలోచించరాదనే నిశ్చయంతో, నిద్రపోవయత్నించాడు. అలసటవల్ల నరాలుసడలసాగినయ్.

అతని అలవాటుప్రకారం గాఢనిద్రలో పడలేదు; శరీరం సడలి నిద్రపోతున్నట్లూ; మనస్సు సగం మెలకువగానే వున్నట్లూ వుంది. తనకు వస్తున్న ఆలోచనలను పారద్రోలు తున్నాడు. మెలకువతనంతో పోరాడుతున్నాడు. కొంచెంమగత నిద్రపట్టేసరికి-అతనిశక్తి నిద్రపోయింది. మనసూ స్వాధీనం తప్పింది. అంతరంగంలో పూర్వపు ఆలోచనలు ఒకటొకటే వరుసగా తలెత్తి, వివశమైన అతన్ని స్వాధీనంచేసుకుంటు న్నాయ్. కళ్ళు తెరచి చీకట్లోవూహిస్తూచూచిన దృశ్యాలు ఇప్పుడు మళ్ళీ జరుగుతున్నాయ్. మళ్ళీ ఆవీధులూ, మలుపులూ త్వరత్వరగానడిచాడు. పాంట్-నూఫ్ గొందెలోప్రవేశించి, చీకటి వరండాలోగుండా, మెట్లుసమీపించాడు. తేమ గోడలుతాకుతూ, అస్పష్టపుజీర్ణవాసనలు పీలుస్తూ మెట్లెక్కి-తలుపుకొట్టాడు. ఈ సారితలుపుతీసింది థెరెసా కాదు - కేమిలస్. తను శవశాలలో చూచినట్లు ఆకుపచ్చగా, భయంకర వికృతాకారంతో, తెల్లనిపళ్ళమధ్యగా సాచిన నల్లనిమచ్చల నాలుకతో, జుగుప్సాకరంగా నవ్వుతున్న కేమిలస్ శవం తనవైపు చేతులు చాచి ఆహ్వానిస్తున్నది.

లారెంట్ కెవ్వున కేకవేసి, దిగ్గునలేచికూర్చున్నాడు. మంచువంటి చెమటతో తడిసిపోయాడు. మళ్ళీ తనమూర్ఖాలోచనలకు తననే తిట్టిపోసుకుని, దుప్పట్లు నిండాముసుగు పెట్టుకుని, నిద్రపోప్రయత్నించాడు. మళ్ళీక్రిందటిసారివలెనే మెల్లమెల్లగా అర్ధనిద్రాస్థితికి వచ్చేసరికి మళ్ళీప్రయాణం ప్రారంభించాడు. థెరెసాకూ తనకూ మధ్యనున్న దోవను క్రమంగానడిచాడు. మెట్లెక్కి తలుపుకొట్టాడు. మళ్ళీ

తలుపు తెరిచిందికూడా థెరెసాకుబదులుగా–[illegible]లస్ శవమే. మళ్ళీ భయవిహ్వలుడై లేచికూర్చున్నాడు. ప[illegible]కున్నప్పుడు ఆభూతాన్ని పారద్రోలేశక్తి వుంటున్నది. నిద్రపడుతూండ గానే శక్తులన్నీదూరమై ఎడతెగని ఆ చెడుకలకు వశమై పోతున్నాడు. ఆ కల రాకుండా చేసేశక్తి ఏదైనావుంటే దాని కోసం ఏదైనా యిచ్చేస్తా ననుకున్నాడు. మళ్ళీ నిద్రించ ప్రయత్నించాడు.

ఈవిధంగా పదిపన్నెండుసార్లకుపైగా జరిగింది. కునుకుపట్టగానే అంతరంగం థెరెసాను కామేచ్ఛతో కోర సాగేది. అతడు మళ్ళీ ప్రయాణంచేసి, థెరెసాకుబదులుగా కేమిలస్‌భూతాన్ని కలుసుకుని కెవ్వుమనడంతో నిద్ర తేలి పోయి భయం మిగిలేది. చివరి కా భయం భరింపరానిదై పోయింది. నిద్రపోవడమే భయ మనిపించింది. ఇంక వేగలేక, లేచి, అస్పష్టమైనకోపంతో, పగటిదుస్తులు ధరించాడు ఆకాశగవాక్షంలోనుండా ఆకాశం బూడిదరంగుగామారడం కనిపించింది. రాత్రంతా నిద్రలేనందుకూ, తానట్టివెర్రికలలకు లోనై పిరికితనంప్రదర్శించినందుకూ పట్టరానంత కోపంగా వుంది.

లాగూతొడుక్కుని వళ్ళువిరుచుకున్నాడు. మొఖమూ కళ్ళూ రుద్దుకున్నాడు. "నే నివన్నీ ఆలోచించకుండా వుండ వలసింది. నిద్రపోవలసింది. ఆఫీసుకు వేళకువెళ్ళేట్లు ప్రవర్తించ వలసింది... అబ్బా! థెరెసాగనుక రాత్రి నాకోర్కెను ఆమోదించివున్నట్లయితే, ఆమె నాతో పడుకునివున్నట్ల యితే..." అని మళ్ళీ తనలో తా ననుకున్నాడు.

థెరెసా న కిలాంటి చెడుకలలూ, భయమూ రాకుండా చేసిదనే విశ్వాసం అతన్ని కొంతదిటవుపరిచింది. మొఖం నిండా నీళ్ళుకొట్టుకున్నాడు. దువ్వెనతో జుత్తు వెనక్కి తోసుకున్నాడు. ఈస్వల్పపుముస్తాబే అతనిభయాలను పోద్రోలింది. మనసును తేరుకొనజేసింది. ఇప్పుడు సహేతుకంగా ఆలోచించసాగాడు. అతనిశరీరంలో బడలికతప్ప భయమనేది లేకుండాపోయింది.

తనలోతాను– "కాని; నేను పిరికిపందను కాను. నాకు కేమిలస్ అంటే గడ్డిపోచంత లెఖ్ఖకూడా లేదు... ఆ బక్క కుంకనాపరుపుకింద వున్నాడనుకోవడంహాస్యాస్పదం. బహుశా యింక ప్రతీరాత్రీ అలానే భ్రమపడతానేమో... నిజంగా, సాధ్యమైనంతతొందర్లో పెళ్ళిచేసుకోవాలి.... థెరెసా నన్ను కౌగలించుకుంటే– నేను కేమిలస్‌ను గురించి ఆలోచించలేను... ఆమె నాకంఠాన్నీ మెడనూ ముద్దుపెట్టుకుంటుంది. కాలుతున్నట్లున్న ఆ బాధను అప్పుడనుభవించను... ఆ మచ్చ ఎలావుందో చూద్దాం" అని అనుకున్నాడు. అద్దం వద్దకు వెళ్ళి మెడను చూచుకున్నాడు. అది పాలిపోయిన గులాబిరంగుగా వుంది. దానిమీద కేమిలస్ పండ్లగుర్తులున్నాయని లారెంట్ గుర్తించాడు. ఆవూహతో అతనిలో ఒకరకమైన ఆవేశం ప్రవహించి, రక్తం తలవైపు పరుగెత్తింది. ఆమచ్చ పైకిరేగి రక్తపుటలవల్ల ఎర్రబడింది. రక్తమంతా ఎరుపురంగుకు తిరిగింది. తెల్లని తనమెడమీద ఆమచ్చ ముదురు ఎరుపురంగుతో కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నది. వెంటనే ఆప్రాంతంలో ముళ్ళుగుచ్చుకున్నట్లయింది.

వేలాదిసూదులు గాయంలోకి దిగుతున్నం[illegible]ధ కలిగింది. అతడు హడావుడిగా కాలర్ పైకిలేపి గాయం[illegible]పించకుండా కప్పుకున్నాడు.

'అర్థంలేనివ్యథ... థెరెసా దీన్ని పూరికే మాన్పేస్తుంది... ఆ ముద్దులే దీన్ని నయంచేస్తాయ్... అస లివన్నీ ఇలాఆలోచించే నే నెంతమూర్ఖుణ్ణి!' అనుకున్నాడు. టోపీ పెట్టుకుని క్రిందికి దిగాడు. మెట్లమూలనున్న ఆ గూడును దాటేటప్పుడు నవ్వువచ్చింది. అయినా - చీకట్లో ఏమీ దాక్కునిలేదనే ధైర్యం కలిగాకనే చకచకా క్రిందికిదిగాడు. బైటపడ్డాక, నిర్జనమైన వీధులవెంట మెల్లగా నడువసాగాడు. అప్పుడు ఉదయం అయిదుగంటలయింది.

లారెంట్ ఆ పగలంతా ఎంతో బాధగా గడిపాడు. నిద్ర తోసుకువస్తూంటే, కుర్చీలోనే కునుకుతూ - ఏ అధికారో వస్తున్నచప్పుడు కాగానే తోలుబొమ్మలా తలెత్తి నాలుగుకాగితాలు చదివేవాడు. మళ్ళీతనకు తెలియకుండానే కళ్ళుమూతలుబడేవి, తలవూగుతూవుండేది. ఈ ఎడతెగని కృత్యంతో మరీ అలసిపోయి, భరించలేనంత ఆందోళనతో పగలంతా గడిపాడు.

ఆరాత్రి, ఎంతబడలికగావున్నప్పటికీ - థెరెసాను చూడాలని షాపుకువెళ్లాడు. ఆమె జ్వరంతగిలినట్లుగా, అలసిపోయినట్లుగా తనవలెనే నిరుత్సాహంగా కనిపించింది. అతను కూర్చోగానే, మేడమ్ రేఖన్ - "పాపం! మనథెరెసా రాత్రంతా సరిగా నిద్రేపోలేదు. పీడకలలుగన్నట్లున్నది...

ఆమె వె[illegible]లు పెట్టడం చాలాసార్లు వినబడింది... తెల్ల వారేసరికి [illegible]రాజబ్బుగావున్నట్లు కనిపించింది'' అని చెప్పింది.

అత్త మాట్లాడుతూండగా, థెరెసా తనకళ్ళనీ లారెంట్ మీదే వుంచింది. వాళ్ళఇద్దరిముఖాల్లోనూ ఒకేరక మైన నరాలవణుకు ప్రసరించింది. తమ ఇద్దరిభయమూ పర స్పరం తెలిపోయినట్లయింది. వాళ్లెదురెదురుగా రాత్రి పది గంటలవరకూ కూర్చునేవున్నారు. పిచ్చాపాటీమాట్లాడు కుంటున్నప్పటికీ - కళ్ళతోనే పరస్పరం నిశితంగా పరీక్షించు కున్నారు ఒకరినొకరుఅర్థంచేసుకున్నారు; నీటిలో మునిగి చచ్చినవానిదండయాత్రకు వ్యతిరేకంగా, తామిరువురు ఏక మయ్యేఘడియను తొందరగాచేరాలని చూపులతోనే చెప్పు కున్నారు.

18

థెరెసాకూడా గతరాత్రంతా కేమిలస్ భూతంచేత బాధింపబడింది.

లారెంట్ వృద్దేకంతో చేసినసూచన- సంవత్సరానికి పైగా ఏమీపట్టనట్లుండి ఒక్కసారిగా కలయికనుకోరిన అతని చర్య - ఆమెను వెచ్చగా కదిలించివేసింది. ఒంటరిగా పక్కమీద పడుకుని, తమపెండ్లి త్వరలోనే జరక్కతప్పదని ఆలోచించేసరికి ఆమెశరీరం దురదపెట్టినట్లయింది. తర్వాత అర్థనిద్రావస్థలోవుండగా- కేమిలస్ ఎదురయ్యాడు. లారెంట్

వలెనే ఆమెకూడా కామవాంఛతోనూ, భూ[illegible]నుంతోనూ గిజగిజతన్నుకుంది. అతనివలెనే - తమ పెండ్లిజ[illegible]తే, తన ప్రియుడు తనకౌగిలిలోవుంటే - ఇలాంటి [illegible] పీడకలలు రావనుకుంది.

ఆ స్త్రీపురుషులలో - ఒకేసమయంలో-శక్తియుక్తులు దెబ్బతిన్నట్లయింది. రక్త, కామ బాంధవ్యం ఏదో ఆ యిద్దర్నీ ఏకంచేసింది. వాళ్ళిద్దరు ఒకేకారణంగా ఒకేసారి వణికిపోతున్నారు. ఒకేరకంగా వ్యధలుపడుతున్నారు. ఇలాంటి మానసిక శారీరక మమైక్యత - హఠాత్పరిణామ ఆఘాతాల ఫలితంగా ఏకమైన ఇద్దరిమధ్యా ఏర్పడడం సహజమే. తమఅవయవాలకు అతికించబడి, ఇద్దర్నీ బంధించిన గొలుసును వాళ్లు సులభముగా మోస్తూ సంవత్సరకాలం గడిపారు. హత్య చేశారు. తర్వాత పదిహేనునెలలకాలం తమ సంకెలలు విడిపోయాయనీ, స్వతంత్రులమనీ అనుకున్నారు. ఎవరికివారుగా చేతనైనవిధంగా ఇతరులను ప్రేమించడం కూడా జరిగింది. కాని; వాస్తవవిషయాలప్రోద్బలంతో - వాళ్ళిద్దరూ సన్నిహితమైన రహస్యాలు మాట్లాడుకోవడం జరిగింది. ఆగొలుసు బిగుసుకున్న ట్లయింది. హఠాత్తుగా ఈ సత్యం తెలిసేసరికి - ఆ యిద్దరూ శాశ్వతంగా పరస్పరం బందీలమని గ్రహించి నిర్ఘాంతపోయారు.

ఆమర్నాడే-థరెసా, లారెంట్‌ను పెండ్లిచేసుకునే అవకాశంకోసం రహస్యపుటెత్తులు ప్రారంభించింది. అది అనేక అపాయాలతోకూడినకష్టకార్యం. ఆప్రేమికులు-తాము అనాలోచితంగా పొరపాటుపనిచేస్తామేమోననీ, ఇతరులలో అను

మానం కలు[illegible]స్తామేమోననీ, కేమిలస్‌మరణంవల్ల తమకు గలలాభాని[illegible] తేలిగ్గా బట్టబయలుచేస్తామేమోననీ వణికి పోయారు. [illegible]తమకుతామై పెండ్లిసంగతి ప్రస్తావించరాదని గ్రహించారు. మేడమ్‌రేఖిన్‌గాని, గురువారపురాత్రులు వచ్చేఅతిథులుగాని తమయిరువురికీ పెండ్లిజరగాలని సూచించే టట్లుచెయ్యాలనే మహాతెలివైనయెత్తువేశారు. తాము చెయ్యవలసిం దేమిటంటే - ఈపెద్దమనుషులబుర్రల్లో, థెరెసా పునర్వివాహంచేసుకోవడం మంచి దనే వూహను ప్రవేశపెట్టడం. ముఖ్యంగా - ఆ వూహ తమమెదడుల్లోనే పుట్టిందనీ, అది పూర్తిగా తమస్వంతసూచనేననీ వాళ్ళు విశ్వసించేటట్లు చెయ్యాలి.

అది అత్యంతసమర్థతతో నటించవలసినసుదీర్ఘ హాస్యనాటకం. థెరెసా, లారెంట్‌లు తమపాత్రలను చక్కగా తగినట్లుగా ఎన్నుకుని, తమ ప్రతీచర్యనూ, ప్రతీస్వల్ప వాక్యాన్నీ తూచితూచి ప్రదర్శించసాగారు. వాళ్ళఅంతరాత్మలు- ఓర్మినశించి- తొందరపెడుతున్నా - వాళ్ళపిరికితనం బలవత్తరమై, చిరునవ్వులప్రశాంతిని నటించేట్టు చేసింది.

ప్రతీరాత్రి కేమిలస్‌భూతం కలలోవచ్చి వాళ్ళను నిప్పుల్లో పొర్లిస్తున్నది. థెరెసా చీకటిపడినతర్వాత తనపడక గదిలోకి వెళ్ళలేకపోతున్నది. ఆ పెద్దగదిలోని చీకట్లలో ప్రతీఅంగుళానా ఆ భయంకరభూతఆకృతులు కన్పిస్తూ ఆమెను నరకయాతనకు గురిచేస్తున్నాయ్. అందువల్ల ఆమె లాంతరుఆర్పకుండా, తలుపులు బిగించుకుని,

తెల్లవార్లూ నిద్రపోకుండా, కళ్లు తెరచు గడప వలసివచ్చింది. అయినా నిద్రాభారంతో నురెప్పలు వాలేసరికి- కేమిలస్ శవం తటాలునమాకి చేతులుచాస్తున్నది. ఆమె కెవ్వుమని కళ్ళు తెరుస్తున్నది. తెల్లవారేసరికి, హీన నిద్రతో డస్సిపోయి - భారంగా శరీరా న్నీడ్చుకుంటూ పగటిపనులలో నిమగ్నమవుతున్నది

లారెంట్ అవస్థ మరీ దుర్భరంగావుంది. రాత్రులు నిద్రించలేకపోవడమేగాక, గదిలోనే అడుగుపెట్టలేనంత భయగ్రస్తుడై పోయాడు. అనేకరాత్రులు వీధులవెంట తిరుగుతూనే గడిపాడు. ఒకరాత్రి, విపరీతంగా వర్షం కురుస్తుండగా ఒక వంతెనకింద తలదాచుకున్నాడు. ముణగదీసుకుకూర్చుని చలితో నరాలు గజగజలాడుతూంటే, వంతెనమీాదనుంచి పడుతున్న బురదధారలను చూస్తున్నాడు. ప్రతిధారా ఒక కేమిలస్ శవంలాగా వ్రేలాతున్నట్లు కనిపించి గుండెలు పీచుపీచుమంటూ- తెల్లవారేవరకూ, ఆరుగంటలసేపు అలానే వున్నాడు. తెల్లవారినతర్వాత విపరీతజ్వరంతో గదికిచేరుకున్నాడు.

ఒకోరాత్రి తలుపుకు రెండేసితాళాలు వేసి పడుకునేవాడు. అయినాఆభూతం నిరాఘాటంగా ప్రవేశించి, అతన్ని నరకయాతనలో పడవేసేది. థెరెసా వెచ్చనికౌగిలి తలుచుకుంటే - కేమిలస్ భూతపుకౌగిలిలో నలిగిపోతున్నట్లు మారి గుండెలవిసిపోయేవి.

ప్రతీరాత్రి ఆప్రేమికులభయం ఎక్కువవుతూన్నది. తమఆలింగనాలూ ముద్దులూ మాత్రమే తమ నీ పీడకలలూ,

భయాలనుండి విముక్తులనుచేస్తాయనే ఆశతో వాళ్ళు ఆతురత పడుతున్నారు. కాని, దూరాలోచనతో తమభావాలను పైకిపొక్కనీయకుండా తమపాత్రలను చక్కగా నిర్వర్తిస్తున్నారు. వాళ్ళలో - ఆ హత్యకుపూర్వం వుండిన కామవాంఛలు మళ్ళీ మేలుకున్నాయ్. తామే ఫలితంకోసం ఆహత్య చేసిందీ గుర్తు తెచ్చుకున్నప్పుడు వాళ్ళమనసులు కామోద్దీపన పొందుతున్నాయ్. కాని వాళ్లు రహస్యసమావేశాలను ఏర్పాటుచేసుకోలేదు. దొంగచాటుగా ముద్దులుగొనడం గాని, కౌగలించుకోవడంగాని మానివేసి - పూర్తి అమాయక పవిత్రులవలె నటిస్తున్నారు.

తమపెండ్లివల్ల ఇద్దరికీ పశువాంఛలు తీరతాయనీ, పీడకలలు పోతాయనీ, సుఖనిద్ర లభిస్తుందనీ ఆశిస్తున్నారు. కాని, తమమనఃప్రవృత్తులు విపరీతంగామారిపోయినట్లూ, తమకు ఆశించినంతసుఖం లభించడందుర్లభమనీకూడా వాళ్లు గ్రహించారు. అయినప్పటికీ - ఒకపెద్దఅగాధానికి ఇరువైపులా చెరొకరూవుండి కలుసుకోబోతున్నట్లూ; అలా కలుసుకుని ఒకరికొకరు ఆసరాకాకపోతే ఆ అగాధంలోపడిపోవడం తప్పదన్నట్లూ భావిస్తున్నారు. థెరెసాచదివిననవలలు అనేకవిశేషాలతోపాటు పశువాంఛలను తీర్చుకోమనికూడ నేర్పుతున్నాయ్. లారెంట్ ఆశయం - సోమరితనంగా సర్వసుఖాలూ అనుభవించాలనేజీవితాదర్శం - థెరెసాను పెండ్లాడమంటోంది.

19

ఇలా వుండగా - థెరెసా, లారెంట్‌ల రహస్యపు ఎత్తులు ఫలించ నారంభించాయి. థెరెసా మౌనవిచారాన్నీ నిరాశావ్యథనూ నటించసాగింది. కొద్దిరోజు లలావుండేసరికి మేడమ్‌రేఖిన్ చాలా ఆందోళనపడింది. తనమేనకోడల్ని బాధపెడుతున్నసమస్య ఏమిటో చెప్పమనిపట్టుబట్టింది. థెరెసా దిగులుపడుతున్న వితంతువువలె తగినంత మెలకువతో నటించింది. ఏమీ తోచడంలేదనీ, నీరసంగా వుంటూందనీ, నరాలు నొప్పులు పుడుతున్నవనీ, అస్పష్టంగా, వివరాలు లేకుండా చెప్పింది. మేనత్త మరింతవివరంగా చెప్పమని నొక్కి అడిగితే - తనఆరోగ్యం చాలాబాగుందనీ, తనదిగులుకు కారణ మేమిటో తనకే తెలియదనీ, అకారణంగా ఏడుపు వస్తున్నదనీ చెప్పింది.

థెరెసా అలా హఠాత్తుగా ఏడుస్తూ, కంఠాని కేదో అడ్డంపడినట్లు వెకివెక్కి, ఆగి, జాలికలిగించే మౌనాన్ని వహించేది. ఈయువతి పాలిపోతూ, ముడుచుకుపోతూ, ఏదో ఒకఅంతుతెలియని జబ్బుతో చనిపోతున్నట్లు కన్పించేసరికి- మేడమ్‌రేఖిన్ పూర్తిగాఆందోళనపడింది. తన కీ కోడలుతప్ప ప్రపంచంలో ఎవ్వరూలేరు. ప్రతీరాత్రీ - ఈ పిల్లను తన కోసమైనా రక్షించమనీ, తానుచనిపోయేసమయం వచ్చినప్పుడు - తనకై కన్నీరుకార్చే ఈ ఒక్కనలుసునైనా లేకుండా చెయ్యవద్దనీ భగవంతుని ప్రార్థించేది తను థెరె

సాను కోల్పోయి, చీకటిషాపులో గతిలేని ఒంటరిచావు చస్తున్నట్లూహించుకుని భయపడిపోయేది. ఆయువతిరహస్య వ్యాధిని నివారించే ఔషధంకోసం, మానంగా అగాధమైన దిగులును పొందుతున్న ఆమెను రక్షించడంకోసం పరిపరి విధాలుగా ఆ వృద్ధురాలు ఆలోచించసాగింది.

ఇలాంటి క్లిష్టసమస్య సంఘటిల్లినప్పుడు తనమిత్రుడు మైకాడ్‌నే సలహాఅడగాలని నిశ్చయించుకుంది. ఒక గురువారంనాటిరాత్రి - ఆయన్ని ఒక్కడినే ఆవలికితీసుకెళ్ళి తన ఆందోళ తెలియపరిచింది. ఆయన పూర్వవృత్తిలో అలవాటు చేసుకున్నస్వచ్ఛందధోరణిలో, 'అవునవును! థెరెసా కలగుంకుపడుతున్నసంగతి, నేను చాలాకాలంనుంచీ గుర్తిస్తున్నాను. ఆమెముఖం అంతనీరసంగా, దిగులుగా కనిపించడానికి కారణమేమిటోకూడా నాకుతెలుసు' నన్నాడు.

మేడమ్‌రేఖన్ ఆదుర్దాగా 'ఎందుకో నీకు తెలుసా? చెప్పు, చెప్పు! మనం ఆమెకు స్వస్థత చేకూర్చితే చాలు' నంది. మైకాడ్‌నవ్వుతూ 'ఆ - మందు దేముంది - చాలా సులభం! నీమేనగోడలు తనగదిలో ఒంటరిగా వుండడం వల్లనే అంతనిస్సారంగా వుంది. దాదాపు రెండు సంవత్సరాలనుంచీ ఒంటరిరాత్రులే నయ్యె. ఆమె కొకభర్త అవసరం. ఆమెముఖంచూచిన ఎవరైనా ఈసంగతి యిట్టే చెప్పగలరు' అని జవాబిచ్చాడు.

మాజీపోలీస్ సూపరింటెండెంట్‌గారు నిర్మొహమాటంగా కుండబ్రద్దలుగొట్టినట్లుచెప్పిన ఈ మాటలు - మేడమ్ రేఖన్ తలమీదపిడుగుల్లాపడ్డాయ్. ఆ భయంకరపదవప్రమాదంవల్ల

మేనగోడలిహృదయంలో ఏర్పడినగాయం- ఇప్పటికీ అలాగే వున్నదనీ, నేటికీ అంతబాధనూ కలిగిస్తున్నదనీ ముసలావిడ విశ్వసించింది. తనకొడుకు చనిపోయినందున - తనకోడలికి మరోభర్త వుండాలనేవూహే ఆమె కట్టలగలేను. ఇప్పుడీ మైకాడ్ మనసారా నవ్వుతూ, థెరెసాకు మగనిఅవసరం వల్లనే జబ్బుగావున్నదని, ఘట్టిగా చెబుతున్నాడు. వృద్ధ మైకాడ్ ఆరాత్రి వెళ్ళిపోయేటప్పుడుకూడా మళ్లీ చెప్పాడు: 'ఆమెకు సాధ్యమైనంత తొందరగా పెళ్ళిచేసేయ్. ఆమె పూర్తిగా ఎండి మోడై పోకుండా వుండాలంటే అదే మార్గం. స్నేహితురాలా, అదే నా సలహా - ఇదే ఉత్తమోపాయం!'

తనకొడుకును అందరూ మరచిపోయారనేవూహకు ఆ తల్లి అలవాటుపడలేకపోయింది. వృద్ధమైకాడ్ అతనిపేరైనాయెత్తక, థెరెసాపెండ్లినిగురించి హాస్యధోరణిలో మాట్లాడాడు. తనుమాత్రమే అంతరాత్మలో కొడుకును సదా గుర్తుపెట్టుకుంటున్నది. అందరూ మర్చిపోయారనుకునే సరికి - కేమిలస్ రెండోసారి చనిపోయినట్లనిపించి ఆమె దుఃఖం పెల్లుబికింది ఆ శోకభారం కొంతతగ్గినతర్వాత - తన చిరమిత్రుడు చెప్పినమాటలను పునరాలోచించింది. థెరెసాకు మళ్ళీపెళ్ళిచేస్తే - తనకొడుకును పూర్తిగామరచిపోవడం అవుతుందనీ, అతనిస్థానంలో మరొకపురుషుడుండడం తను సహించలేనేమోననీ భయపడింది. కాని, ఆమె వస్తుతః కరుణామయి. ప్రేమించడం, ఎదుటివారి తృప్తితో తాను ఆనందించడం ఆమె ముఖ్యగుణాలు. అందువల్ల తన కళ్ళెదుట నిస్సారంగా నిట్టూర్పులతో భారంగా రోజులు

గడుపుతున్న మేనగోడలిని చూస్తూవుండలేకపోయింది. పెండ్లి అనే మూలధనంతో, కొంతసుఖానందాన్ని కొందామనుకుంది. థెరెసా మళ్లీ ఆనందంగా జీవించగలిగితే – కాటికికాళ్ళు చాచుకునివున్న తన అంతిమక్షణాల్లో ఇంతదిక్కూ-వుంటుంది, తనబిడ్డల్లో ఒకరన్నా హాయిగావున్నార నేతృప్తికలుగుతుంది. అందువల్ల పెండ్లిచెయ్యడానికే నిశ్చయించుకుంది.

పెళ్ళికొడుకును ఎన్నుకోవడం అంతతేలికైన పని గాదు. ఆవృద్ధురాలు థెరసా యిష్టాయిష్టాలనుగురించి కంటె తన స్వార్థాన్నిగురించి ఎక్కువగా ఆలోచిస్తూంది. థెరెసాకు మళ్ళీ పెళ్ళిచేయడంద్వారా తనకుసుఖం లభించాలనుకుంది. కొత్తగా ప్రవేశించే యువకుడు తను జీవితవిధానాలను అస్త వ్యస్తంచేయరాదు. కొత్తమనిషిని తీసుకురావడమంటేనే భయంగా వుంది. అందువల్ల థెరెసాతో పెళ్ళివిషయం చెప్ప లేకపోయింది.

థెరెసా పూర్తిగా అమాయకవిచారగ్రస్తురాలివలె నటిస్తూండగా – లారెంట్ సానుభూతీ, సేవాశక్తీ గల మిత్రునివలె చక్కగా నటిస్తున్నాడు. అత డెప్పుడూ ఆ స్త్రీ లిద్దరికీ సేవకునివలె సిద్ధంగావుంటున్నాడు. ముఖ్యంగా వృద్ధురాలిని అత్యంతవాత్సల్యంతో సేవిస్తూ – షాపులో తను లేకపోతే ఏపనీ సాగదన్నభావాన్ని కలిగిస్తున్నాడు. అత డొక్కనాడైనా రాకపోతే – ముసలావిడ కేదో వెలితిగా వుండేది. అతడు తనయం దామెకు మరింతఅభిమానం కలిగేందుకే అప్పుడప్పుడు షాపుకురావడం మానేవాడు. అతడు ప్రతిసాయంకాలమూ ఆఫీసునుంచి సరాసరి ఆషాపుకు

వచ్చి వాళ్ళ కవసరమైనసేవలూ, సాయాలూ చేసి, కొట్టుమూసి ఆతర్వాత తనగదికి వెళ్లేవాడు. థెరెసా విచారధోరణికి జాలి పడుతున్న మిత్రునివలె ఎంతో ఆందోళనను నటించేవాడు. ఒకరోజున ముసలావిడను ఒకప్రక్కకు తీసుకువెళ్ళి, రహస్యంగా "మనం థెరెసాను కోల్పోతాం... ఆమె విపరీతమైనజబ్బులోవున్నద నేసంగతి గ్రహించకుండావుండలేం... అయ్యో, మనసుఖానందాలు – మనసాయంకాలపుసంతోషాలన్నీ ఇక ధ్వంసంఅయిపోతాయ్" అని ఏడుపుకంఠస్వరంతో చెప్పాడు.

మేడమ్‌రేఖిన్ ఎంతో మనోబాధతో యీమాటలు వింది. లారెంట్ మరింతఆత్మగర్వంతో 'చూడు... నా ప్రియమిత్రునిమరణం ఆమెకు పిడుగులా తగిలింది. ఈరెండేళ్ళనుంచీ ఆమె చస్తూనేవున్నది. కేమిలస్‌నుగురించినదుఃఖం మరువజేసే దేమీలేదు... ఇంక ఆమె మనకు దక్కదు... అంతా, మనదురదృష్టం' అని డగ్గుత్తికతో చెప్పాడు. అతడింత సిగ్గుమాలిచెప్పినమాటలు ఆవృద్ధురాలిని శోకసాగరంలో ముంచివేశాయ్. లారెంట్ తనమాటలతోనే, ఆమె కొడుకుపేరును వుచ్చరించడంతోనే ఆవిడను ఏడ్పించగల శక్తి తనకున్నదనీ – తనయిష్టంవచ్చినప్పుడల్లా తా నామెను ఏడ్పించగలడనీ గ్రహించి, తనయీశక్తిని విరివిగా దుర్వినియోగంచేస్తూ ఆమెదుఃఖాతిరేకంతో ఏమీతోచనిపిచ్చిదయ్యేట్లు చేసివాడు. తనమాటలు వింటున్నప్పుడు థెరెసా ఆదోకరకంగా, ఏహ్యంగా తనవంకచూచేది. తాను కేమిలస్‌గుణగణాలన్నీ దొడ్డవసి పొగడుతూంటే – ఆమె

ఆ కేమిలస్‌నే ఎక్కువ ప్రేమిస్తున్నదేమోనని ఈర్ష్యకూడా కలుగుతున్నది. కాని, నటించక తప్పదు.

ఒకగురువారపురాత్రి లారెంట్ రాకముందే-మైకాడ్, గ్రివెట్‌లు వచ్చి భోజనాలగదిలో కూర్చున్నారు. లారెంట్ రాగానే థెరెసావద్దకువెళ్ళి ఆరోగ్యవిషయాలు పరామర్శించాడు. ఆదరాభిమానాలుగల మిత్రుడుగా ఎదుటివారికి కనిపించేందుకు, కొంచెంసేపు ఆమెవద్ద కూర్చుని నాలుగైదు మాటలు మాట్లాడాడు. వాళ్ళిద్దరూ అలాకూర్చునివుండగా పరిశీలించినమైకాడ్, మేడమ్‌రేఖన్ చెవిలో "అదుచూడు! నీమేనగోడలికి కావలసినభర్త అతడే. సాధ్యమైనంతతొందరగా వాళ్ళపెళ్ళికి యేర్పాటుచెయ్యి... అవసరమైతే మేంకూడా సాయపడతాం" అన్నాడు.

ఈ సూచన మేడమ్‌రేఖన్‌కు అన్నివిధాలానచ్చింది. చీకటిలో వుండగా ఆశాకిరణం వెలుగొందినట్లయింది. ఈ పెండ్లివల్ల - తను కొత్తమనిషిని ఇంట్లోకి తేనవసరంలేదు. తనపుత్రుని చిరమిత్రుడు, తమయందెంతో భక్తిశ్రద్ధలు చూపే ఉత్తముడు - తనమేనగోడలిని చేసుకుంటే, ఇంక ఏలోపమూ వుండదు. తనసానుభూతి, సేవలతో కొడుకువంటివాడైన లారెంట్, ఈ పెండ్లివల్ల శాశ్వతంగా తనకొడుకైపోతాడు. సామెతచెప్పినట్లు థెరెసా "కుటుంబంలోనే వుండిపోతుంది."

ఆరాత్రి అతిథులంతా పాచికలాడుతున్నంతసేపూ, మేడమ్‌రేఖన్ ఆ యువతీయువకులజంటనే ప్రేమతో, వాత్సల్యంతో, తృప్తిగా చూస్తున్నది. ఆచూపులనుబట్టి-లారెంట్

థెరెసాలు తమరహస్యనాటకం ఫలించిందని గ్రహించగలి గారు. వెళ్ళిపోయేముందు మైకాడ్ కొద్దిసేపు మేడమ్‌తో ఏవో రహస్యమంతనాలు జరిపాడు. శెలవుతీసుకుని బయలు దేరుతూ లారెంట్‌ను సగందూరం సాగనంపుతానని, చేయి పుచ్చుకుని తీసుకువెళ్ళాడు.

దోవలో మాజీపోలీసుఅధికారి పెండ్లిసంగతి స్పష్టంగా చెప్పేశాడు. లారెంట్ ఆశ్చర్యమూ, అయిష్టతా ప్రకటించాడు. తాను థెరెసాను సోదరిలా ప్రేమిస్తున్నాననీ, మిత్రుని భార్యను పొందడం పాపమనీ సంకోచం వెలిబుచ్చాడు. వృద్ధమైకాడ్ తనవాదనాపటిమనంతటినీవుపయోగించి-మిత్రుని తల్లినీ, మిత్రునిభార్యనుకూడా రక్షించి, సుఖపెట్టవలసిన బాధ్యతను స్వీకరించవలసిందిగా నచ్చజెప్పాడు. క్రమక్రమంగా లారెంట్ మెత్తబడి- అది దైవదత్తమైన బాధ్యతగా, తన పవిత్రబాధ్యతగా స్వీకరించినట్లు పెండ్లికి ఆమోదించాడు మైకాడ్ అది తనవిజయంగా భావించి పొంగిపోయాడు.

ఆదేసమయంలో మేడమ్‌రేఖన్ మేనగోడలి దిగులుకు కారణంచెప్పవలసిందిగా అనేకరకాల బ్రతిమాలింది. ఆమె అస్పష్టంగామాత్రమే జవాబు లీయుడంవల్ల- అత్త, కోడలిని పునర్వివాహంచేసుకోమని అడిగింది. థెరెసా పిచ్చెక్కినంత కోపంగా తనకిష్టంలేదనీ, కేమిలస్‌ను మరువలేననీ అంది. మేడమ్ తనఅంతరాత్మకు వ్యతిరేకంగా- ఏయువతీ శాశ్వతంగా వితంతువుగా వుండరాదనీ, జీవితం మోడుకారాదనీ చెప్పింది. థెరెసా తన కేమిలస్‌స్థానంలో మరొకరిని అంగీక

రించలేనంది. అత్త తటాలున లారెంట్ పేరును బైటపెట్టింది. ఇంక కోడలుమాట్లాడే అవకాశంయివ్వకుండా- ఆపెండ్లివల్ల జరుగగలలాభాలన్నీ వందరెట్లుగా వర్ణించింది. తన జీవిత చివరిదశ శాంతంగా, సుఖంగా గడవాలంటే ఈపెండ్లి ఒక్కటే మార్గమంది. థెరెసా సాధువుగా, తలొంచుకుని వింటూ, అత్తగారిఅంతిమకోర్కెను తీర్చేందుకు మాత్రమే తా నీపెండ్లికి వప్పుకుంటున్నా నంది. "నేను లారెంట్ను అన్నవలె ప్రేమిస్తున్నాను. మీ రిప్పుడు కావాలంటున్నారు గనుక- అతన్ని భర్తగా ప్రేమించే ప్రయత్నం చేస్తాను. నా కావలసింది మీరు సుఖంగా వుండడమే... నన్నిలా ఒంటరిగా ఏడ్వనిస్తే చాలనుకున్నాను. కాని మీఆనందం భంగం అవుతున్నందున- నా కన్నీటిని తుడిచివేసుకుంటాను" అంది.

ముసలావిడ ఆరాత్రంతా ఎంతోఏడ్చింది. కొడుకును తనే ముందుగా విస్మరిస్తున్నట్లూ, థెరెసా తనసంతోషం కోసమే పెండ్లికివప్పుకున్నట్లూ యెంచింది. మర్నాటివుదయమే ముసలావిడా, మైకాడ్లు కలుసుకుని - తమప్రయత్నాలు ఫలించినట్లు చెప్పుకున్నారు. ఆ సాయంకాలమే ఆ పెండ్లి విషయం ప్రకటిద్దామని నిశ్చయించుకున్నారు. సాయంకాలం 5 గంటలకే మైకాడ్ షాపుకు వచ్చాడు. లారెంట్ ఆఫీసునుంచి రాగానే - 'థెరెసా వప్పుకుం' దని రహస్యంగా చెప్పాడు. ఆ గుసగుసలు థెరెసా వింది. ఆయువతీయువకులు కొన్నిక్షణాలపాటు ఒకరినొకరు చూచుకున్నారు. ఇద్దరూ కూడా పరిస్థితులకు లొంగిపోయినట్లు నటిస్తూ- ఆమూడు ముఖ్యా తొందరగా పడితేచాలు ననుకున్నారు. లారెంట్

లేచి, మేడమ్ రేఖిన్ వద్దకు వెళ్ళి, ఆమె చేతిని పట్టుకుని - 'అమ్మా! నీసుఖంసంగతి మైకాడ్ మహాశయునితో చర్చించాను. నీబిడ్డలు నిన్ను సంతోషపెట్టేందుకే నిశ్చయించుకున్నారు' అన్నాడు.

'అమ్మా' అనే పిలుపు వినగానే ఆమెహృదయం ద్రవించి మాట్లాడలేకపోయింది. ప్రేమార్ద్రితతో థెరెసాచేతిని పుణికిపుచ్చుకుని, లారెంట్ చేతిలో పెట్టింది. ఆ ప్రేమికులు తమశరీరాలస్పర్శ తగిలేసరికి మొదట్లో కొంచెం వణికారు. కాలేహస్తాలను గట్టిగా బిగించి పట్టుకున్నారు. లారెంట్ తొట్రుపడేకంఠంతో -'థెరెసా, మనం మీ మేనత్తగారికోసం - సంతోషసుఖప్రదమైనజీవితాన్ని సృష్టించడం - నీకు సమ్మతమేనా?' అని అడిగాడు. ఆమె హీనస్వరంతో - "అవును. మనం నిర్వర్తించవలసినబాధ్యతగదా" అంది. అప్పుడు లారెంట్, మేడమ్ రేఖిన్ వైపు తిరిగి - "నామిత్రుడు కేమిలస్ చనిపోయేముందు 'నాభార్యను రక్షించు. ఆమెను నీచేతుల్లో పెడుతున్నాను' అన్నాడు. ఈమెను పెండ్లిచేసుకోవడంలో నేను నాపవిత్రబాధ్యతను నిర్వర్తించి, నాచిరమిత్రునిఆత్మను సంతోషపెడతాను" అన్నాడు

మేడమ్ రేఖిన్ డగ్గుత్తికతో- "అవును, అవును. మిత్రుడా, ఆమెను పెళ్ళిచేసుకో. మమ్మల్ని సంతోషపెట్టు. నాకొడుకు స్వర్గంలోనుంచి నిన్ను చూచి కృతజ్ఞత వెల్లడిస్తాడు" అంది. కన్నీరుతుడుచుకుని - "మీరిద్దరూ ముద్దుపెట్టుకోండి - పెండ్లినిశ్చయమైనట్లే" నంది. థెరెసాయొక్క రెండుచెక్కిళ్ళమీదా లారెంట్ ముద్దుపెట్టుకున్నాడు అతని

కేదో బెరుగ్గావుంది ఆమె ప్రియునిచే బహిరంగంగా ముద్దులు పొందడం అదే మొదలు. అవి కాల్చినంతబాధగావున్నాయ్. రక్తం వేగంగా ప్రవహించి ఎన్నడూలేని సిగ్గు ఆవరించింది.

ఆరాత్రి మైకాడ్ తనమిత్రులతో - ఈ పెండ్లిని గురించి మొదటినుంచీ ఆలోచించిందీ, కృతకృత్యుడయిందీ తనేననీ; ఈవిజయం తనదేననీ పదేపదే చెప్పుకున్నాడు.

ఆప్రేమికులు తమనటనను సర్వాంగసౌష్టవంగా నటించారు. ఏదో మహత్తరబాధ్యతను నిర్వర్తిస్తున్న త్యాగజీవులుగా కనిపించారు. ఆచారప్రకారం తండ్రి అనుమతికోసం లారెంట్ ఒకవుత్తరం వ్రాశాడు. ఆయన తన కొకకొడుకున్నాడనేసంగతే మరచినరైతు. తనజవాబులో - తన ఆస్తిలో చిల్లిగవ్వకూడా లారెంట్‌కు దక్కనీయదలచుకోలేదుగనుక, వాడు గంగలోకలిసినా తనఅభ్యంతరంలేదని వ్రాశాడు. లారెంట్ అంతకుముందే - తనకు వుద్యోగం చెయ్యాలని లేదనీ, చిత్రలేఖనంలోగల అభిరుచిని పెంపొందించుకోవడం తనఆశయమనీ స్పష్టంగా చెప్పేశాడు. అందువల్ల ముసలావిడ తనమూలధనంఅంతా థెరెసాకు కట్నంగా వ్రాసియిచ్చేసింది. తనజీవితాన్ని ఆ యువదంపతుల దయాధర్మాలకు లోబరచివేసింది.

పెళ్ళియేర్పాట్లు చురుకుగా సాగుతున్నాయ్. అనేక ఆచారలాంఛనాలు తగ్గించివేశారు. ఆ మిత్రబృందంలోని అందరూకూడా - థెరెసాను ఎప్పుడు లారెంట్‌కౌగిలిలోకి తోసివేద్దామా అని తొందరపడుతున్నట్లు వ్యవహరించారు. చివరికి ఆరోజు రానే వచ్చింది.

0

20

ఆనాటిప్రదయం లారెంట్, థెరెసాలు తమతమ గదుల్లో అమితోల్లాసంతో మేలుకున్నారు. ఇంక తాము భయపడుతూ గడపవలసిన చివరిరాత్రికూడా ముగిసిం దను కున్నారు. వాళ్ళు ఇంక విడివిడిగా పడుకోనక్కర లేదు. ఇద్ద రూకలిసి ఆ భూతాన్ని ఎదుర్కుంటారు.

థెరెసా లేచి చుట్టూచూచింది. తనమంచం కావలసి నంత విశాలంగా వుండడంగమనించినవ్వుకుంది. సుజానేవచ్చి తను పెళ్ళికూతురుగా ముస్తాబుచేస్తుందనిఎదురుచూస్తున్నది. లారెంట్ లేచి చాలాసేపు మంచంమధ్యనే కూర్చున్నాడు. ఈఅసహ్యకరమైన చీకటిమిద్దెగదిలో ఇంకపడుకోవలసినఅవస రం లేదనకున్నాడు. అది డిసెంబరు నెల. చలిచలిగావుంది. ఇంక తన కొకస్త్రీ ప్రత్యేకంగా వుంటుందనీ, తను ఆరాత్రి నుంచీ వెచ్చగావుంటాననీ అనుకుని చివాలున మంచందిగి, పెళ్ళిదుస్తులు వేసుకోసాగాడు.

వారంరోజులకిత్రితం- మేడమ్ రేఖిస్ అతని ఆర్థిక లేమిని గుర్తించి, తను అప్పుడప్పుడు దాచివుంచిన అయిదువందల ఫ్రాంకులు ఒకపర్సులోపెట్టి అతని కందించింది. అత డే సిగ్గూ, వాదనా లేకుండా దాన్నితీసుకుని కావలసిన మంచి మంచిబట్టలు కుట్టించుకున్నాడు. పెళ్లికూతురుకు ఈయవల సినలాంఛనబహుమతులుకూడా ఆడబ్బులోనుంచె కొన్నాడు. పెళ్ళికి ధరించవలసిన దుస్తుల్ని కుర్చీమీద వేసి, స్నానం చేశాడు. ఒకసీసా "ఉడుకొలోన్" వళ్లంతా రాసుకున్నాడు.

జాగ్రత్తగా ముస్తాబయ్యాడు. చొక్కా తొడుక్కొని. కాలర్ గుండీ బిగించుతూండగా మెడ చుర్రుమంది. గంజిపెట్టిన కాలర్ చర్మాన్నికోస్తున్నట్లయింది. అమాంట—యేమిటో చూద్దామని, గడ్డం పైకెత్తి, కాలర్ వదులుచేసి అద్దంలోచూచుకున్నాడు. నీటిలోమునుగబోతున్న కేమిలస్ పళ్ళతోచీల్చిన చర్మపుమచ్చ ఎర్రబారినట్లు కన్పించింది. కాలర్ ఆ పాత మచ్చను కోసి గాయంచేసిం దనుకున్నాడు. భయంతో పెదవులు కరచుకున్నాడు. ముఖం తెల్లబోయింది. చెమట పట్టింది.

ఆ కాలర్‌ను గుప్పెటలో నలిపినలిపిపారవేశాడు. మరో మెత్తని కాలర్ తీసి మెడకుతగలకుండా పెట్టుకున్నాడు. మెడను ఎటూ కదల్చకుండా జాగ్రత్తగా మెట్లుదిగి, అద్దె కారులో ఎక్కాడు. ఏమాత్రం కదిలినా మెడమీదిమచ్చపుండుమీద కారంపడినట్లుగా బాధపెడుతున్నది. పెళ్లికూతురు యింటికి జేరేముందు, తనతోటినౌకరునొకడిని, వృద్ధమైకాడ్‌నూ వివాహసాక్షులుగా కారులో ఎక్కించుకున్నాడు. పాంట్-నూఫ్ గొందెలోనికి వెళ్ళేసరికి అంతా సిద్ధంగావున్నారు. గ్రివెట్, ఆలివియర్‌లు థెరెసాతరఫున సాక్షులు. సుజానే- బాలికలు తా మప్పుడే అలంకరించిన ఆటబొమ్మల్ని చూచినట్లుగా— థెరెసావంక ఆనందంగాచూస్తున్నది. మేడమ్ రేఖిన్ నడిచేఓపిక లేనప్పటికీ తనబిడ్డలవెంట రాకమాననని బయలుదేరింది.

ఈ గుంపంతా కారులోఎక్కి మునిసిపల్ ఆఫీసులోకి వెళ్ళారు. వివాహాలరిజిష్ట్రారు వధూవరులచేత ప్రమాణాలు

చేయించాడు. వాళ్లు ఎంతో ఆవేశంతో ప్రతీదానికీ "అవును-అవును" అన్నారు. వారిముఖభంగిమలను గమనించిన గ్రివెట్ కూడా వాళ్ళఅణకువకు మురిసిపోయాడు. లారెంట్, థెరెసాలు ప్రక్క-ప్రక్కనే ఆనుకుని కూర్చున్నప్పుడూ, దేవుని ముందు మోకరించి ప్రమాణంచేస్తున్నప్పుడూ- వాళ్ళహృదయాలలో విచిత్రమైన భయంకరాలోచనలు కదలసాగినయ్. వాళ్ళు పరస్పరంతలెత్తిచూచుకునేందుకే భయపడుతున్నారు. వాళ్ళు మళ్ళీ కారులో ఎక్కేసరికి- పెండ్లివల్ల సన్నిహితులమయ్యాం అనుకోవలసిందిపోయి- మరింతఎడమైనట్లుగా విచిత్రానుభూతి పొందసాగారు.

వివాహపువిందుకు అనేకమందిని పిలవకుండా, ఈ ఏడుగురుమిత్రులే వెళ్ళి - ఒకకొండమీాది చల్లనిహోటల్లో అనుభవిద్దామని ముందే నిర్ణయించుకున్నారు. సాయంకాలం ఆరుగంటలదాకా కారులో షికార్లుతిరిగి, భోజనవేళకు ఆ హోటలుకు వెళ్ళి విందుగుడిచారు. వధూవరులు ఎదురుబొదురుగాకూర్చుని ఎవరిఆలోచనల్లో వారున్నారు. ఉదయం నుంచీ ప్రతినిముషమూ వారికి భారంగా, దీర్ఘంగానే గడిచిందిగాని, పెండ్లినాటిసంతోషం స్ఫురించలేదు. తోటివారికోసం క్లుప్తంగా సమాధానాలిస్తున్నారు, తింటున్నారు, తాగుతున్నారు. అన్నీ యంత్రవతుగాచేస్తున్నారేగాని - వుండవలసినమానసికోత్సాహం కలగలేదు. వాళ్ళ కింకా ఆ హత్యే ముందువలెనే-తమకలయికకు ఏదో అడ్డంకివున్నట్లే వుంది. లారెంటుకు ప్రతిక్షణానా ఆ కేమిలస్కరచినమచ్చ పుండులా కలకవేస్తున్నది. థెరెసా అర్థంకాని ఆందోళనలకు

వివశమైపోతున్నది. తమకు పెండ్లిజరిగిందనీ, పరస్పరం ప్రేమసల్లాపాలు జరుపుకుంటూ బహిరంగంగాకూడా ఆనందించడం తమహక్కనీ వాళ్ళమనసులు విశ్వసించడంలేదు.

అతిథులు తమయెదుటనే వాళ్ళు 'నీవు, నీవు' అని సంబోధించుకుని మమైక్యతను చాటాలని పట్టుబట్టారు. అలా చేసినా ఆత్మీయత ఏర్పడలేదు. తమయిద్దరిమధ్యా ఏదో అగాధం ఏర్పడి వెడల్పుగా పెరుగుతున్నట్లుంది. వాళ్ళంత ముభావంగా వుండడం అతిథులకునచ్చలేదు. మేడమ్ రేఖిన్ కు ప్రతినిముషాన కొడుకు గుర్తువస్తూండడంవల్ల బహిరంగోల్లాసాన్ని సహించేస్థితిలో లేదుగనుక - ఈ దంపతులముఖభంగిమలు ఆమెకు బాగానచ్చాయి. అఖరికి గ్రివెట్ వాళ్ళ నానందపరిచేందుకై, సారాపాత్రను చేతఎత్తి పైకిలేచాడు- "మనయువమిత్రులబిడ్డల సుఖానందాలకోసం ఈ పానీయం సేవిద్దాం" అని ప్రకటించాడు. ఈమాట వినేసరికి ఆ ప్రేమికులగుండెల్లో సుడిగుండాలు లేచినయ్. వాళ్ళఆలోచనల్లో తనుకు పిల్లలుపుడతారనేసంగతి ఎన్నడూ కలుగలేదు. ఇది జీర్ణించుకోలేనిఆశ్చర్యంగా వెగటువేసింది. కాని, మర్యాద లాంఛనాలకోసం తాము సారాపాత్రలు గిలించి త్రాగక తప్పలేదు.

విందు పెందరాళే ముగిసింది. అతిథులు వాళ్ళను శోభనపుగదిలోకి పంపిగాని ఇళ్ళకు పోమన్నారు. వాళ్లు గొందెలోనిపాపుకు చేరేసరికి తొమ్మిదిన్నరైనా కాలేదు. వెంటనే పెళ్ళికూతురుదుస్తులుమార్చేందుకు అత్తా, సుజానేలు ప్రక్కగదిలోకి వెళ్ళారు. పెళ్ళికొడుకుతో అతిథులు

మోటుసరసాలు సాగించారు. ఆడవాళ్ళు దగ్గరలో లేనందున వాళ్ళతైంగిక సూచనలకు అంతులేకపోయింది. చివరికి సుజానే, ముసలావిడా శోభనపుగదినుంచి ఇవతలికి వచ్చి - పెళ్ళి కొడుకుకోసం, పెళ్ళికూతురు ఎదురుచూస్తున్నదని చెప్పారు. లారెంట్ ఝుకుపుకున్నట్లుగా ఒక్కసారిగా తలెత్తి శూన్యం లోకి చూచాడు. ఏదో ఆందోళనగా, ఎబ్బెట్టుగా వుంది. మిత్రులు చాచిన హస్తాలను అభినందనపూర్వకంగా స్వీకరించి మెట్లెక్కి వెళ్ళాడు.

థెరెసావున్నగదిలోకి - త్రాగిమత్తెక్కినవాడిలాగా ప్రవేశించి, తూలిపడిపోకుండా తలుపుకు జేరగిలబడి నిల్చు న్నాడు.

21

లారెంట్ జాగ్రత్తగా తలుపుగడియవేశాడు. ఎబ్బె ట్టుగా, కష్టంగా వున్నట్లుగా గదంతా కలయజూచాడు. నెగడు చక్కగా మండుతూంది. బల్లమీద లాంతరూ, నెగడు మంటలూ తెల్లని, పసుపుపచ్చనికాంతిని గదంతా విరజిమ్ము తున్నాయి. మేడమ్ రేఖిన్ ఆగదిని శోభనానికితగ్గ అందంగా అలంకరించింది. పూవులూ, లేసులూ, సువాసనలూ, చాందినీలూ, కొత్తదుప్పట్లూ - అన్నీ అమరిన ఆగది - భోగ్య యోగ్యమైన ఏకాంతంగా, ఏసవ్వడీచొరని ప్రశాంతప్రదే శంగా, వెచ్చగా, నవ్యప్రేమపక్షులగూడుగా వుంది. అందలి

అందాలూ, సువాసనలూ బలీయమైన కామవాంఛలు రేకెత్తించడానికి అనుగుణంగా వున్నాయ్.

థెరెసా ఒక లోతుకుర్చీలో, నెగడుకు కుడివైపుగా కూర్చునివుంది. గడ్డంకింద చేయిపెట్టుకుని, నెగడులోనికి దీర్ఘంగా చూస్తున్నది. చిన్నిలంగా, కురుచజాకెట్టూ ధరించిన ఆమె నెగడుమంటలకాంతిలో మంచుగడ్డంత తెల్లగా కనిపిస్తున్నది. ఆజాకెట్టు పై అంచు క్రిందికి జారి, గులాబీరంగు భుజం మెత్తగా కనిపిస్తూంది. ఆప్రదేశాన్ని నల్లనిజుట్టుపాయ ఒకటి కొంచెంగా కప్పుతున్నది. లారెంట్ ప్రవేశించినప్పుడు ఆమె తలతిప్పిచూడనైనాలేదు.

లారెంట్ మాట్లాడకుండా అక్కడకు వెళ్ళి-కోటూ, నెక్‌టై వగైరా తీసివేశాడు. వదులుగావున్న చొక్కాతో థెరెసాను సమీపించాడు. ఆమె నిశ్చలంగా, దీర్ఘాలోచనలో వున్నట్లు గ్రహించాడు. ఆచ్ఛాదనతొలగినభుజాన్నిచూచాడు జలదరింపుతోవంగి, ఆ మెత్తనిభుజంస్థలంమీదముద్దుపెట్టుకోబోయాడు. థెరెసా చివాలున భుజాన్ని వెనక్కులాక్కుంది. ఆమె ఏహ్యామూ, భయమూ కలిసినచూపుతో సూటిగా, విచిత్రంగా చూసేసరికి-లారెంట్‌కుకూడా భయమూ విసుగూ కలిగినట్లు వెనుకంజవేశాడు. నెగడుకు ఎడమవైపుగా, థెరెసా వైపుతిరిగి, ఒకకుర్చీలో కూర్చున్నాడు. అయిదు నిమిషాలకుపైగా మౌనంగా, నిశ్చలంగా అలా కూర్చుండిపోయారు. మధ్యమధ్య నెగడులోనికట్టెలు బ్రద్దలై ఎర్రనిమంటలు లేస్తున్నాయ్. వాటికాంతి ఈ హంతకుల ముఖాలపై రక్తమేఘంలా పడుతున్నది.

ఆ ప్రేమికులు ఒకే గదిలో ఏకాంతంగా గడిపి రెండు సంవత్సరాలకు పైనే అయింది. థెరెసా, రూ-సేంట్ విక్టర్ లోని మిద్దెగదికి వెళ్ళి గడిపివచ్చినతర్వాత మళ్ళీవాళ్ళ ప్రణయకలాపానికి అవకాశం చిక్కలేదు. తాము ఏరాత్రి కోసమై ఇన్ని నెలలుగా కలలుగన్నారో, కేమిలస్‌ను హత్య చేశారో, మానసికనరకబాధ లనుభవించారో - ఆరాత్రి యిప్పుడు లభించింది. వాళ్ళు చేతులుచాస్తే చాలు - ఒకరి కౌగిలిలో ఒకరు ఇమిడిపోవచ్చు. కాని, ఏదో శక్తి తమచేతు లలో నరాలులేకుండా చేసింది. తమశరీరాన్ని కాల్చిన కోర్కెలు హఠాత్తుగా చల్లారిపోయినట్లయింది. ఒకరిముఖం ఒకరు చూచుకుంటూ నిస్సారంగా, వెగటుగా, మందమ తులుగా కూర్చుండిపోయారు. లారెంటు పెదవులు థెరెసా భుజాన్ని తాకకముందే- వాళ్ళకామం నశించిపోయింది. ఒక రకమైన అసహ్యతా, భయకంపనా కలిగాయి.

వాళ్ళిద్దరూ తమమనసులో కామం ప్రజ్వలింపజేసు కోవాలని ప్రయత్నించారు. లేకపోతే తాము రెండేళ్ళుగా ప్రదర్శించిన ప్రహసనం నిరుపయోగమూ, హాస్యాస్పదమూ ననిపించింది. కాని, తమశరీరాలలోని మాంసమూ, నరాలూ కూడా కరిగిపోయినట్లయింది. నెగడుకుచేరోవైపునాకూర్చుని గతితోచని బాధితుల్లావున్నారు. అప్పుడు లారెంటు-తా మొకప్పుడు గడపిన గాఢకామాతురప్రణయవిశేషాలను గుర్తు చేసి, తనవ్యూహాలద్వారా మరల ప్రణయకాంక్షకలిగించా లని ప్రయత్నించాడు. థెరెసావైపు వంగి - థెరెసా! మనం ఈగదిలో గడిపిన మధ్యాహ్నాలు గుర్తున్నాయా ... నేను

ఆ వొడ్డిపోవడు వచ్చేవాడిని. ఇప్పుడు ముఖద్వారంగుండా వచ్చాను... మనం స్వతంత్రులం. ఇంక మనం ఏ ఆటంకమూ లేకుండా హాయిగా ప్రేమించుకోవచ్చు' నన్నాడు.

అతను సంకోచిస్తూ మాట్లాడుతున్నాడు. మాటల్లో జీవంలేదు ఆమె కుర్చీలో నిశ్చలంగా కూర్చుని, సాలోచనగా నెగడులోకి చూస్తున్నది. ఆమాట లామె వినడంలేదు. లారెంట్ మళ్ళీ చెబుతున్నాడు. "ఇది నీకు గుర్తున్నదా? నా కొక కలవచ్చిందని చెప్పలేదూ... ఒకరాత్రంతా నీతో గడపాలనీ, నీతో పాటు పడుకుని, నీకౌగిలిలోనే నిద్రపోయి, నీముద్దులతో మేల్కొవాలనీ కలగనలేదూ! ఆ కలను మనం నిజంచేసుకోబోతున్నాం" అన్నాడు. థెరెసా తనచెవికింద గొణుగుతున్నస్వరం ఎవరిదాఅని ఆశ్చర్యపోతున్నట్లు అతన్ని చూచింది. అదేసమయంలో కొత్తమంటలకాంతిలో అతని ముఖంమీద ఎర్రనికాంతిపడింది.ఆదిరక్తసిక్తమైన హంతకుని ముఖంగా కన్పించి- థెరెసా వణికిపోయింది. అతడు మరింత దిగులుగా, మరింతకష్టంగా చెప్పసాగాడు. "మనం విజయం పొందాం, థెరెసా! అడ్డంకులన్నీ గడిచాం. మనం ఒకరి కొకరం స్వంతమయ్యాం...ఇక భవిష్యత్తంతా మనదే గదూ!... స్థిమితమైనసుఖాలు, తృప్తికరమైన ప్రేమ నిండిన భవిష్యత్తు... కేమిలస్ ఇకలేడు..."

లారెంట్ మాటపూర్తిచెయ్యలేదు. నాలుక పిడచ గట్టుకుపోయింది. మెడ బిగిసిపోతున్నట్లయి ఆగిపోయాడు. కేమిలస్ పేరు థెరెసాను నఖశిఖపర్యంతం కుదిపివేసింది. ఆహంతకులిద్దరూ తెల్లబోయి,వణుకుతూ, ఒకరినొకరుచూచు

కున్నారు. వాళ్ళజ్ఞాపకాలన్నీ ఒక్కసారి వర్షాకాలపు ఉసుళ్ళ లాగా లేచినయ్. లారెంట్ ఆ పేరు నుచ్చరించగానే కేమిలస్ భూతంవచ్చి ఆదంపతులిద్దరిమధ్యా తిష్ఠ వేసుకూర్చుంది. వాళ్ళమనస్సుల్లో ఆ భయంకరహత్యోదంతం దృశ్యాలుగా కనిపించసాగింది. ఒకరికళ్లొకరికి ఆ కథను వర్ణించుకుంటున్నాయ్. మాటలఅవసరంలేకుండానే గతానికిసంబంధించిన ప్రతివివరాన్నీ వర్ణించుకుంటున్నారు. ఆభయంకరసంభాషణను ఆపివేసేందుకుగాను లారెంట్ కోపంగా లేచి, కాళ్ళు నేలమీద బాదుతూ గదంతా తిరిగాడు. బూట్లువిడిచి, చెప్పులు తొడుక్కువచ్చి కూర్చున్నాడు.

వాళ్ళు తమవూహాల్ని దూరంచేసేందుకు పిచ్చాపాటీ మాట్లాడుకోసాగారు. అతని కోరికను ఆమె గ్రహించింది. ఏదో క్లుప్తంగా సమాధానాలిస్తున్నది. అతడు గదిలో ఉక్కగా వుందన్నాడు. ఆమె తలుపుకిందిసందులోనుంచి చలిగాలి వస్తుందిలే అంది. ఇద్దరూ అప్రియత్నంగా తలుపువేపుచూచారు. అకారణంగా భయవిహ్వలులైపోయారు. లారెంట్ త్వరత్వరగా గులాబీలనూ, మొక్కలనూ పొగడసాగాడు. తోచినప్రతిదాన్నిగురించీ ఏమేమోకల్పించి చెబుతున్నాడు. ఆమె "అవును, కాదు, ఆ, ఊ" అని మాత్రం సమాధానం యిస్తూ సంభాషణ ఆగిపోకుండా పొడిగిస్తోంది. వాళ్ళమాటలకు తలా, తోకా లేదు. ఆ మాటల నిర్లక్ష్యంవెనుక-భయంకరమైన ఆలోచనలపరుగునుఅరికట్ట ప్రయత్నిస్తున్నారు. కాని, తమకళ్ళు ఆకథను వల్లిస్తూనేవున్నాయి. అవి చెబుతున్నకథకు కామాలూ, ఫుల్‌స్టాపులూ లేవు. నోళ్ళు పలుకు

తున్నమాటలకంటే- కళ్ళు మౌనంగా చెబుతున్నమాటలు పరస్పరం స్పష్టంగా అర్థంచేసుకుంటున్నారు. హఠాత్తుగా తమహృదయాలలోని ఆలోచనను బైటికి మాటల్లోచెప్పడం ప్రారంభిస్తే- ఎదుటివారికి తేలిగ్గా అర్థంకాగలదు. కళ్ళ సంభాషణే వాస్తవంగా జరుగుతున్నట్లున్నది. ఒకరిమాట లొకరికి కంఠతావచ్చినటీనటుల్లాగావున్నారు ఆదంపతులు.

లారెంటు గులాబీలను మాటల్లో వర్ణిస్తున్నప్పుడు- అతనికళ్ళు కేమిలస్ బోటులోంచి పడిపోవడాన్నీ, మునుగు తూ వేసిన కేకల్నీ చెబుతున్నాయని థెరెసాకు తెలుసు. ఆమె "అవును" అన్నప్పుడు- ఆమెకళ్ళు హత్యాసమయం లో తాను ఫలానావివరాన్ని చూచానని చెబుతున్నాయని లారెంటు అర్థంచేసుకుంటున్నాడు. తమమనసులోనిమాటలు పరస్పరం తెలుసునని గ్రహించినప్పటికీ వాళ్లు అనవసరసం భాషణ ఆపలేదు. అలామాట్లాడ్డం మానివేస్తే- మనసులోని వూహాలే- తమయిష్టంలేకపోయినా, నోటివెంట వెలువడతా యని భయం.

వాళ్ళకళ్ళసంభాషణ - మిత్రునిజలవంతాన లారెంట్ షాపులోప్రవేశించడంతో ఆరంభమై, రహస్యప్రణయోద్రే కాలూ, హత్యాలోచనలూ, హత్యావివరాలూ గడిచి - శవశాలవరకూ సాగింది. హఠాత్తుగా థెరెసా మనసులోని ప్రశ్నను బైటికి అనేసింది. "నువ్వతన్ని శవశాలలో చూశావా?" లారెంట్ ఆ ప్రశ్న వస్తుందని ఒకనిమిషం క్రితమే తెలుసుకున్నాడు. వూపిరాడనిస్వరంతో 'అవును' అన్నాడు. వాళ్ళు ఆలోచనలతో మంచగడ్డలాగైపోయారు.

వెచ్చదనంకోసం చేతుల్ని నెగడువైపుచాచుకున్నారు. కొద్ది సేపటికి మళ్ళీ థెరెసా 'అతను మరీబాధపడినట్లు కనిపించాడా?' అని అడిగింది. ఆపేరునుమాత్రం ఉచ్చరించలేదు. లారెంటు సమాధానమివ్వలేక, భయభ్రాంతుడై, లేచి పక్క-వైపు నడిచాడు. మళ్ళీ చరచరా వెనక్కు-వచ్చి, చేతులు సాచి, థెరెసాదగ్గరకు వెళుతూ - 'ముద్దుపెట్టు' అన్నాడు.

థెరెసా లేచి, నెగడుప్రక్క-నువుండే గోడఅంచును ఆనుకుని,తల వెనక్కు-వంచుకుంది. లారెంటు ఆమెకు మెడను చాచి చూపుతున్నాడు. తెల్లనిమెడమీాది గులాబిరంగు మచ్చను ఆమె ఇప్పుడే చూచింది. అతనిలో పురకలెత్తిన రక్తం వేగంగాప్రవహించి ఆమచ్చఎఱ్రనై, పెద్దదయింది. ఆతడు 'ముద్దు...ముద్దుపెట్టు' అని మెడను మరీదగ్గరకు జాపుతున్నాడు. ఆమె తనతలను మరింత వెనక్కు- వంచుకుని- 'అ దేమిటి? నీ కక్క-డ ఒకమచ్చ వుందని నాకు తెలియదే!' అంది. తనవ్రేలికొనతో ఆ మచ్చను తాకింది. లారెంట్‌కు ఆవ్రేలు తనమెడలో దిగుతున్న ట్లనిపించింది. ఆమెస్పర్శ తగలగానే, అతడు హఠాత్తుగా తలను వెనక్కు-లాక్కు-న్నాడు. బాధామయంగా కేవ్వుమన్నాడు. 'అదా... అదా...' అని తొట్రుపడ్డాడు. అబద్ధంచెప్పలేక - "కేమిలస్ నన్ను కరిచింది అక్క-డే - నీకు గుర్తులేదూ - ఆపడవలో... అదేముందిలే, నయమైపోయిందిలే... ముద్దుపెట్టు - ముద్దు" అంటూ ఆ అభాగ్యుడు కాలిపోతున్నతన మెడను సాచాడు. థెరెసా విపరీతమైనఅసహ్యాన్ని కోపంగా

వెళ్ళగక్కుతూ - 'ఛీ - అక్కడ కాదు... దానిమీద రక్తంవుంది' అంది

ఆమె మళ్ళీ కుర్చీలో వాలిపోయింది. లారెంట్ నిర్ఘాంతపోయాడు. తటాలునవంగి, పశుబలంతో ఆమెతలను రెండుచేతుల్లో పట్టుకుని ఆమెనోటిని తనమెడమచ్చమీద అదుముకున్నాడు. ఒకక్షణంసేపు ఆమెతలను కదలనివ్వలేదు. ఆమె జావగారిపోయింది. వూపిరాడనినిట్టూర్పులు విడుస్తూ, లారెంట్ మెడమీద బిగుసుకున్నది. తర్వాత అతనిపట్టును వదిలించుకుని, నోటిని గట్టిగా తుడుచుకుని, నెగడులోనికి తుపుక్కున వుమ్మివేసింది. ఆమె ఒక్కమాటైనా పలకలేదు.

లారెంట్ తనపశుత్వానికి సిగ్గుపడ్డాడు. ఆ మచ్చ ఎంతోదురదపుట్టి భయంకరాలోచనలను రేకెత్తించినందున- వాటినిపోగొట్టేసమర్థత థెరెసాముద్దులో వున్నదని ఆశించి అలాచేశాడు. కాని, ఆమె ముద్దు చలిగా, నిర్జీవంగా తగిలే సరికి అతనికి దుర్భర మనిపించింది. ఇంక తా నామెముద్దును సహించలే ననుకున్నాడు. తాను బలవంతంగా పొందిన ఆ ముద్దే, అతన్ని పీడించింది. తర్వాత ఆయిద్దరూకూడా భయంకరనిరాశాకూపంలో పడిపోయినట్లయింది. తమ వాంఛలూ, ప్రయణరక్తమూ శాశ్వతంగా చల్లారిపోయా యనుకున్నారు. ఆమె పులిముందు లేడిలా అల్లల్లాడే హృదయంతో, నిశ్చలంగా కూర్చుంది. అతడు గదంతా కలయ దిరుగుతున్నాడు.

లారెంట్ కిటికీవద్దనుంచి వెనక్కుతిరిగేసరికి భూతం ప్రత్యక్షమయిం దనుకున్నాడు. నెగడుకూ, బట్టలబీరువాకూ

మధ్యగలచీకటిమూలలో కేమిలస్ కనిపించాడు. అతనిముఖం ఆకుపచ్చగా, వంకరటింకరగా, – తను శవశాలలోచూచిన విధంగా వుంది. లారెంట్ ప్రాణప్పుడే నిల్చుండిపోయాడు. మూర్ఛాగతుడవుతున్నట్లుగా, కుర్చీని ఆనుకున్నాడు. వూపిరిఆగిపోతున్నట్లు మూలిగేసరికి థెరెసా తలెత్తిచూచింది. లారెంటు భయకంపితస్వరంతో – 'అక్కడ – అక్కడ!' అని వ్రేలుతో చూపించాడు. అతనిభయం ఆమెనుకూడా అంటురోగంలా ఆవేశించింది. ఆమె తటాలునలేచి వచ్చి అతన్ని ఆనుకునుంచుంది.

కొంతసేపటికి తెప్పరిల్లి, ఆమె "అది, అతనిబొమ్మ" అని గొణిగింది. తనమాట ప్రస్తుతభర్తకుతప్ప పూర్వభర్తకు వినిపించరా దనుకుంది. నిక్కబొడిచినవెంట్రుకలతో లారెంటు "అతనిబొమ్మా?" అన్నాడు, విశ్వసించనట్లు. ఆమె "అవును, నీకు గుర్తులేదూ? నువ్వేగా ఆచిత్రాన్ని గీసిందీ? మాఅత్తయ్య దాన్ని యీగదిలోనుంచి తీసివేసి, తనగదిలో పెట్టుకుంటాసంది ... మర్చిపోయిం దేమో–" నని చెప్పింది. అతడు "అవునవును. అతనిబొమ్మే" నని విశ్వాసం ప్రకటించాడు. ఆచిత్రపుకొయ్యచట్రం కనిపించి ధైర్యంవహించాడు. కాని తాను చిత్రించినబొమ్మవివరాలు తనకే గుర్తులేక భయంగొల్పుతున్నది. ఆచిత్రం ఆచీకటిలో శవంపురెలాగా భూతంలాగా భయంగొల్పుతున్నది. అచ్చంగా తాను శవశాలలో చూచినదానిలాగానే వున్న దా తల. భయం విపరీతమై గుండెలు పీచుపీచుమన్నాయ్. వూపిరితిరక్క ఆయాస

పడుతున్నాడు. ఇంక భరించలేక-"వెళ్ళి, దాన్ని తీసెయ్" అని యువతిని కేకపెట్టాడు.

ఆమె వణికిపోతూ "ఊహు... నాకు భయం" అంది. లారెంటు ఆచిత్రాన్ని చూడకుండా తలతిప్పుకోలేకపోతున్నాడు. చూస్తూంటే ఆపచ్చనిముఖంలోని తెల్లనికళ్ళు తన కళ్ళను చిల్లులుపడజేస్తున్నంతపదునుగాభయపెడుతున్నాయి. భార్యను బ్రతిమాలుతూ "ఇదుగో- బ్రతిమాలుతున్నాను. దణ్ణంపెడతాను- వెళ్ళి, దాన్ని తీసెయ్" అన్నాడు. ఆమె చేయలేనంది. అతడు "దాన్ని గోడవేపు తిరగేద్దాం. అప్పుడు మన కేభయం వుండదు" అన్నాడు. "వద్దు- నే ముట్టలేను" అంది.

ఆ హంతకుడు పిరికిపందగా, నిర్వీణ్ణుడుగా థెరెసా వెనుక దాక్కున్నాడు. ఆమెను గట్టిగా పట్టుకుని, ఆచిత్రం వైపు బలవంతాన నడిపించాడు. తనకూ, ఆచిత్రానికీ మధ్య ఆమెను కవచంలా వుంచుకున్నాడు. గోడదగ్గరకు వెళ్ళిన తర్వాత, చేతినిఎత్తి మేకుకోసంవెదికాడు. ఆచిత్రంచూపులో చూపుకలపలేక తలదించుకున్నాడు. చేయివణికింది. "అవును. నువ్వుచెప్పిందే నిజం థెరెసా! మీామేనత్తతీసేస్తుందిలే రేపు" అన్నాడు. ఆమెను వదిలి వెనక్కుపరుగెత్తాడు. మళ్ళీ గదంతా కలయదిరుగసాగాడు. కేమిలస్ ఆగదిలో పొంచి యుండి, తమమీాదపడి పగతీర్చుకో ప్రయత్నిస్తున్నాడనే ఆలోచన అతన్ని వదలడంలేదు. ఏమాత్రంచప్పుడువినిపించినా కంపించిపోతున్నాడు. నిప్పుతొక్కినట్లు గంతేస్తున్నాడు.

కొంత సేపటికి మెట్లమీద ఏదో నడుస్తున్న చప్పుడు సన్నగా వినిపించింది. లారెంట్ ... "ఇదుగో, ఎవరో మెట్లెక్కుతున్నారు. అవి నారహస్యమార్గపుమెట్లు- వాటిని ఈ సమయంలో వాడుకునే దెవరు ?" అన్నాడు. థెరెసాకూడా నీటమునిగినభర్తనుగురించే అనుమానిస్తూ భయపడుతున్నది. ఇద్దరికీ ముచ్చెమటలుపోసినయ్. ఇద్దరూ లేచి గదిఅవతలి పక్కకు పరుగెత్తి, ఏక్షణాన కేమిలస్‌భూతం తలుపు తెరుచుకు వస్తుందోనని మిడిగుడ్లుపెట్టి చూస్తున్నారు.

ఆ మెట్లమీదిశబ్దం దగ్గరై, స్పష్టమై, ఆయిదునిమిషాలకు 'మ్యావ్' అనే ధ్వనితో, తలుపుగీరుడు వినిపించింది. వాస్తవానికి పొరపాటున ఆగదిలో బంధించబడిన పెంపుడు గండుబిల్లి "ఫ్రెంకోయిస్" బైటికివెళ్ళ ప్రయత్నంచేస్తూ యీ ధ్వనులను కలిగించింది. ఫ్రేంకోయిస్‌కు లారెంట్ అంటే మొదటినుంచీ ఎంతో భయం. ఆతని ఆవేశధోరణిని చూచి, దానికి భయంవేసి, బైటికి పో ప్రయత్నిస్తున్నది. దాన్ని లారెంట్ ఇప్పుడే చూచాడు. "ఆపిల్లిలో కేమిలస్‌భూతం ప్రవేశించింది. దాన్ని చంపితీరతాను... అది మనల్ని పొంచిచూచి, గూఢచారిలా వ్యవహరిస్తున్నది" అన్నాడు. తాము లోగడ ప్రణయడోలికల్లో వూగినపుడు ఆపిల్లినిగురించి థెరెసా ఆడినహాస్యోక్తులుకూడా గుర్తుకువచ్చినయ్. దానికి తమరహస్యాలన్నీ తెలుసుగనుక దాన్ని వుంచరాదనుకున్నాడు. ఒక్కతన్నుకు చంపేద్దామనుకున్నాడు. కాని దాని కళ్లు కేమిలస్‌కళ్ళవలె కన్పించి భయంగొల్పడంవల్ల కాలెత్త

లేకపోయాడు. తలుపుతీయగానే అది బుసకొట్టినట్లు అరిచి తుర్రుమని పారిపోయింది.

ఇంక వాళ్ళకు నిద్రపట్టలేదు. తమ కూపిరాడనంత ఇరుగ్గా, వేడిగా వున్న ఆగదిలోనుంచి ఎప్పుడు బైటపడదామా అని ఇద్దరూ తహతహలాడుతున్నారు. కళ్ళయినా మూయకుండానే భళ్ళున తెల్లవారింది. వణికిపోతున్న లారెంట్ నిర్భయంగా కేమిలస్ చిత్రపటాన్ని చూచాడు. తనమూర్ఖత్వాన్ని నిందించుకుంటూ దాన్ని తీసివేశాడు. థెరిసా కుర్చీమీదినుంచి లేచి - తాము సుఖంగా కామకేళితో రాత్రి ననుభవించినట్లు యితరులకు తెలిపేందుకై - ప్రక్కనూ, దిండ్లనూ నలిపివేసింది.

లారెంట్ నూతనధైర్యంతో - 'ఇదేం బాగుండలేదు ... నేను పెళ్ళిచేసుకున్నది సుఖంలేకుండా మేలుకునేందుకు గాదు ... మనం పసిపిల్లల్లా ప్రవర్తిస్తున్నాం ... అసలు నువ్వే ఈ భయపుటూహాలన్నీ నాలోకూడా ప్రవేశపెడుతున్నావు. ఈ రాత్రికన్నా సంతోషంగావుండి, సుఖపెట్టేందుకు ప్రయత్నించు' అన్నాడు క్రూరంగా. ఎందుకో తెలియకుండానే వికటంగా నవ్వాడు. ఆమె బితుకుబితుకుగా అతన్నిచూస్తూ - 'అలాగే ప్రయత్నిస్తాను' అంది. ఆప్రేమికుల శోభనపురాత్రి అలా గడిచింది.

22

ఆతర్వాతి రాత్రులుకూడా ఇంతభయంకరంగానే గడువ సాగినయ్. ఏభూతాన్నుంచి రక్షించుకునేందుకు తామిద్దరూ పెళ్ళిచేసుకుని ఏకమయ్యారో - ఆభూతం యిద్దరూకలిసి వున్నప్పుడు మరింత నరకయాతన పెడుతున్నది. ఏచిన్నిసద్దయినా భూతమే నడచివస్తున్నట్లున్నది. ఏనీడను చూచినా భూతమేనవ్వుతూ కత్తులుదూస్తున్నట్లున్నది. ఏసంభాషణ చేసినా వాళ్ళకు అపాయమే ఎదురైనట్టు వెక్కిరిస్తున్నది. ఒక్కొక్క ప్రత్యేకపరిస్థితి - ఒకోరకమైన మానవులలో ఎలాంటిమార్పులను తెస్తాయో తెలుసుకుంటే చాలా విచిత్రంగా వుంటుంది. ఈమార్పులు శారీరకంగా ప్రారంభమై, మానసికంగా విస్తృతమై, వ్యక్తిత్వాన్ని ఆవరిస్తాయ్.

థెరెసాతో సంబంధంలేకముందు లారెంట్ పశుతుల్యుడు. కడుపునిండా తిండి, వంటినిండా బట్ట, ఉద్రేకాన్ని చల్లార్చేందుకు ఏదోఒకఆడది వుంటే అతనికి సరిపోయేది. స్వార్ధంతప్ప మంచిచెడూ ఆలోచించేవాడే గాడు. థెరెసా ప్రణయంతో అతనిలో మానవత్వం మేలుకుంది. శరీరంతో పాటు, మనసుకూడా కొన్ని ఆకళ్ళను అలవరచుకుంది. మనసు సున్నితమయింది. ఆసున్నితత్వంవల్ల అతనికోర్కెలు పశుతుల్యంగా తీరడంలేదు - మానసికతృప్తి ముఖ్యం అనిపిస్తున్నది. ఈ సున్నితమనస్తత్వంవల్లనే ప్రతీదానికీ పసిపిల్లవాడిలా హడలిపోతున్నాడు. ఇది థెరెసావల్ల అతనిలో

ప్రవేశించిన ఒకదీర్ఘవ్యాధి. ఈవ్యాధివల్లనే అతడు నరకయా తనకులోనవుతున్నా ఇప్పటికీ అతనిఅంతరాత్మలో దయా దాక్షిణ్యాలుగానీ పశ్చాత్తాపంగాని లేవు. తనకు సుఖం లభిస్తుందంటే హత్య చేసేందుకూడా సిద్ధమేకాని, ఆలోచనలు వైవైపై భయానికి దాసుణ్ణి చేస్తున్నాయ్. పగలంతా తన భయానికి తనే ఎగతాళిచేసుకునేవాడు. కాని, పొద్దుగ్రుంకేసరికి థెరెసాను చూచేసరికి సన్నిపాతజ్వరం ప్రారంభమై భయంతో కలకవేసేది.

థెరెసాకు గొప్పమార్పుకు లోనయింది పదేళ్ళ వయసునుంచీకూడా ఆమె ప్రత్యేక ఉత్సాహ, శక్తులు సద్వినియోగం కానందుకు - పొంగిననదిలాగా వుండేది. లారెంటుతో సంబంధంకలవడంతో ఆప్రత్యేకత, శక్త్యుత్సాహాలు సద్వినియోగం అయినట్లు, నిండిన నది యిచ్చవచ్చినట్లు కట్టలు తెంచుకుని ప్రవహించినట్లయింది. అప్పుడు కామం కోసమే జీవిస్తున్న స్త్రీలాగా ప్రవర్తించింది. తన్వాతిహత్యా ఆతర్వాతి భయంకరదినాలూ ఆమె నరాలను - తుపాను చెట్లను భీభత్సంచేసినట్లు - మొదలంటా కదలించివేసినయ్. ఆమెకు జన్మతఃగల ఆలోచనాశక్తీ, సన్నితమనస్తత్వమూ ఆదెబ్బలనుండి కోలుకోలేకపోయినవి. ఒకోసారి కేమిలస్ భూతంముందు మోకరిల్లి క్షమాపణవేడుకుందా మనుకోసాగింది.

ఈయువతీయువకులలో జరిగిన మరొకపరిణామంకూడా గమనించదగ్గది. వారికి ప్రణయంకలిసినప్పుడు ఒకరికొకరు బంగారవెలిగారంలా అవసరంగా అతుక్కుపోయేవారు. ఒకరి

లోపాన్ని మరొకరు పూరించేవారు. అతనిబలిష్ఠపుంస్త్వాన్ని ఆమెసౌకుమార్యం పూరించేది. ఆమె... వవాంఛాతిరేకాన్ని అతనిరసికత్వం తృప్తిపరిచేది. కాని, ... ఆమెతీవ్రత నశించింది. అతనిసున్నితత్వం పోలేదు. ...వల్ల ఆమె ప్రభావం బలవత్తరం అయింది. అందువల్ల ...జంగా ఆమె మానసికవ్యథ చెందడమేగాక – అత డ...ముందెరుగని మానసికఅలజడికి వశమైపోయాడు.

మొదట్లో కొన్ని వారాలవరకూ ... వాళ్ళకు మొదటి రాత్రివలెనే గడిచింది. నిద్రతో, కేమి... భూతభయంతో పోరాడుతూ, కుర్చీల్లో కూర్చునే తెల్లవార్చేవాళ్లు. చివరికి అలసిపోయి తెల్లవారినతర్వాత గంటో, గంటన్నరో కుర్చీలలోనే కునికేవారు. మరికొన్ని వారాలకు – కూర్చునే ఓపిక నశించింది. అవయవాలు బిగుసుకుపోతున్నట్లు బాధ పడుతున్నారు. ఇంక ఏదోఒకవిధంగా మంచంమీద పడుకోక తప్పదనుకున్నారు. థెరెసా ముందుగా మంచమెక్కి, గోడవైపుకు ముఖంపెట్టి, పట్టెనుకావిలించుకు పడుకునేది. ఆమె అలాపడుకున్నతర్వాత లారెంటు ధైర్యంచేసి ఈవలి ప్రక్కను పడుకునేవాడు. ఇద్దరూ ఒకేదుప్పటి ముసుగుపెట్టుకునేవారు. ఇద్దరిమధ్యా ఖాళీగా వుండేది. కాని, ఆఖాళీలో కేమిలస్ పడుకున్నట్లే వుండేది. అతని తడిశరీరం తమకు తగిలినట్లే, ఆ శవవాసనలు ముక్కుపుటలు బద్దలుచేసినట్లే వణికి పోయేవారు ఎంతధైర్యంతెచ్చుకున్నా ఆ శవం తమమధ్య నుంచి కదిలేది గాదు.

జనవరి నెలల్లో ...కలుకొరికే చలిగావుంది. ఆచలినీ, మధ్యనున్న శ... ...లించుకునేందుకు లారెంటు – తటాలున థెరెసా... ...దులుపెట్టుకునేవాడు. ఆ మెను ఎగతాళిగా రెట్టించి, ...ద్దుపెట్టుకో మనేవాడు. కాని ఆముద్దులు చలిచలిగా, ...గా వుండేవి. ముద్దులనే సంతోషభావమే వుండేదిగాదు. ...ంతచలితో వణిపోయేవారు. లారెంట్ తన భయాన్ని కప్పి...చ్చుకునేందుకు ప్రగల్భాలు పలికేవాడు.

భార్యతో ...'ఎందుకూ అంతభయం! కేమిలస్‌ను తలుచుకుని భయ...డుతున్నావ్‌గదూ? ఛీ – వట్టిపిరికిదానివి. వాడు చచ్చి శిథిలమైపోయికూడా వుంటాడులే!' అనేవాడు. కాని, ఆపే రుచ్చరించగానే తనే మరింత భయంతో మనసులో కొట్టుమిట్టాడేవాడు. ఎన్ని చెప్పినా, ఎన్ని ముద్దులాడినా తమఇద్దరికీకూడా భయంతప్ప కోర్కెలు ప్రజ్వలించేవికావు. తాను వితంతువును పెళ్లిచేసుకోలేదు – నీటిలోమునిగిచచ్చిన భర్తగల ఒకపరస్త్రీని పెండ్లాడినట్లయింది.

23

క్రమక్రమంగా ఆయిద్దరికీ పిచ్చెక్కేపరిస్థితి దాపురించింది. లారెంట్ తనభయకారణాన్ని సహేతుకంగా విమర్శించుకుని – ఇంక థెరెసాను పొందకుండా వుండలేననుకున్నాడు. ఆమెను గట్టిగా కౌగిలించుకుంటే కేమిలస్ భూతం పారిపోతుందనీ, తమపూర్వవాంఛలు మేలుకుంటాయనీ అనుకున్నాడు. అప్పటికి థెరెసాకూడా అదే ఆలోచన

చేస్తున్నది. హత్యకూ, నరకయాత... లోనై కూడా - తాము సుఖంచే ప్రయత్నం చెయ్య... వెర్రితనమను కుంది. ఏమైనాసరే లారెంట్‌ను కా... భయాన్ని పార ద్రోలుకోవడమో, ఆ కౌగిలిక్ర్యార... పోవడమో చెయ్యాలిగాని, ఇలా ఎడమెడంగా వుండ... పుతున్నది.

ఆయిద్దరూ ఒకరాత్రి గాఢంగాక... చుకున్నారు. ఎముకలు పెటపెటలాడేంత బిగువుగా ... చుకున్నారు. కామవాంఛకు బదులుగా - బాధా, భ... రేకెత్తినయ్. తమఅవయవాలు స్పృశించుకునేసరికి - ...డుతున్న బొగ్గులు తగిలినట్లయింది. తమశరీరాలమధ్య భ...నికి తావీయ రాదని, బాధతో మూల్గుతూ మరింతగట్టిగా కావిలించు కున్నారు. అయినప్పటికీ కేమిలస్ శవం తమ శరీరాలమధ్య అతుక్కుపోయినట్లే వుంది. తమశరీరాలు కలుసుకున్న భాగాలు చలికి వణుకుతున్నట్లూ - మిగతా శరీరభాగాలు వేడిగా కాలుతున్నట్లూ వుంది.

వాళ్ళముద్దులు క్రూరంగావుండేవి. థెరెసా భర్తమెడ మీదగలమచ్చను ముద్దుపెట్టుకుని అతనిబాధను దూరం చేద్దామనీ, కేమిలస్‌చిహ్నం తమకడ్డురాకుండా ఆమచ్చను మాయంచేద్దామనీ ప్రయత్నించేది. ఆమచ్చకోసం పెదవులు సాచేసరికి, లారెంటు ఆమెను వెనక్కు నెట్టివేసేవాడు. ఆమె పెదవులు చుర్రునకాలినంతబాధపెట్టేవి. తానా మచ్చను కొరికివేస్తే- కేమిలస్‌గుర్తులుపోయి, తనపండ్లగుర్తులు మిగు ల్తాయనీ- తను చేసినగాయంగా అది మారుతుందిగనుక నిశ్చింతగా ముద్దులుపెట్టుకోవచ్చుననీ అనుకునేది. ప్రతిసారీ ఆమె

ఆప్యాయంగా ము[illegible]కోబోవడం- ప్రతిసారీ లాగెంటు ఏహ్యంగా భ[illegible]ట్టివేయడం జరుగుతున్నది ఆవిధంగా వాళ్లు ఘర్ష[illegible]పెనగులాడి, డస్సిపోయి, వగరుస్తూ దూరమై, చె[illegible]చునా పడుకునేవారు.

ఎంతకె[illegible]ంచుకున్నా, ఎంత పెనగులాడినా తమలో వెచ్చనిరక్తం [illegible]వహించడంలేదనీ, తమబాధలే పెరుగుతున్నాయనీ వా[illegible] గ్రహించారు. కాని గత్యంతరంలేక బలవత్తరంగా శ[illegible]లు హత్తుకుంటున్నారు. ఆబిగికౌగిలిలో నలిగిపోతూకూడా తమకాళ్ళను కేమిలస్‌వచ్చి లాగుతున్నాడనీ, క్రిందపడవేస్తున్నాడనీ భయకంపితులై పోయేవారు. వెంటనే కౌగిలిసడలించి దూరంగా జరిగేవాళ్లు. అసహ్యం ఆవరించేది. నరాలబాధ వేయినాల్కలతో మూలిగేది. మళ్ళీ బలవంతంగా సంతోషపడేప్రయత్నంగా కౌగిలించుకోవడం, ముద్దు లాశించడం- మూతులుకాలడం, భయంపెరగడం, బాధఇనుమడించడం- దూరందూరంగా జరిగి చెమటలు కక్కుతూ, మూలుగుతూ, నిట్టూర్పుతూ వేగడం... ఇలా సహస్రాలుగా ప్రయత్నాలు విఫలంఅయ్యాయి. అందువల్ల వెక్కివెక్కి ఏడ్చేవారు.

ఆవెక్కిళ్ళలో కేమిలస్ వ్యంగ్యంగా నవ్వుతున్నట్లు వినిపించేది. తమభయాలను పోగొట్టుకునే ప్రయత్నాలన్నీ భయాలనుపెంచడంవల్ల ఇంక రక్తాన్నే కన్నీరుగా కార్చుతున్నారు. ఇంక తమ కా నరకంనుంచి ముక్తిలేదనుకున్నారు.

24

వృద్ధమెకాడ్ ఆశించినట్లుగా [illegible]గురువారపువిం దులు సంతోషోల్లాసాలతో జరుగసాగిన[illegible] యీ యువవితంతువు యింక నవ్వలేదనీ, ఎప్పు[illegible]షాపుకాస్తా మూసేసి మళ్ళీవెర్నన్ వెళ్ళిపోతుందనీ ఆ[illegible]సులబృందం భయపడ్డారు. వాళ్ళకు అలవాటైన సమావే[illegible] ఆగిపోతే వూపిరే ఆగిపోయినట్లుంటుంది. అందువల్ల [illegible]కాడ్ తెలివి తేటలుపయోగించి థెరెసా, లారెంటుల వి[illegible]హాన్ని సమకూర్చినందుకు అతిథిబృందమంతా ఎంతో [illegible]భినందించారు. మళ్ళీపూర్వపు పాచికలాటలూ, బ్రాందీ, టీ పానీయాలూ హాయిగా జరుగుతున్నాయ్.

మొదట్లో ఆ ముసలి అతిథులు నూతనదంపతుల రాత్రిసుఖాలనుగురించి సరసాలు సాగించారు. గ్రివెట్ నర్మగర్భంగా మాట్లాడుతున్నా ననుకుంటూ ప్రణయవిశేషాలు కాస్తమొరటుగా వర్ణించసాగాడు. దాన్ని థెరెసా భరించలేక- ఈ గురువారపుసమావేశాలు ఆపేద్దామంది. లారెంటు ప్రతిదీ జోగడవలెనే జరిగిపోవాలనీ, ఏ పెద్దమార్పువచ్చినా ఇతరులకు తమహత్యోదంతంపై అనుమానం తగులవచ్చుననీ ఆమెకు నచ్చజెప్పాడు. అన్నిటికంటే- ఆ పోలీసులూ, ఆ మూర్ఖులూ తమమిత్రులుగావుండడం ముఖ్యావసరం అన్నాడు.

ఇదే సమయంలో ఆప్రేమికులిద్దరూ విచిత్రద్వంద్వ జీవితాలు జీవించసాగారు. రాత్రులందు పడకగదిలో వున్నంత

సేపూ వాళ్ళను [illegible] భూతం వదిలేదిగాదు. అందువల్ల భయంతో, బాధ[illegible]దలేమితో, ప్రిణయచేష్టలుకూడా రొరవనర కా[illegible]దుర్భరజీవులుగా రాత్రంతా వేగిపో తున్నారు. [illegible]సరికి లారెంట్ - గతరాత్రి భయాలకు కారణంలేదనీ, [illegible]వాళ్ళవలె ప్రవర్తిస్తున్నామనీ అనుకుని ధైర్యంపొందే[illegible]. థెరెసా లేచినదగ్గరనుంచీ పనిలోనిమగ్న మయ్యేది. వా[illegible]డిగా పలహారం, కాఫీ తయారుచేసి భర్త కిచ్చేది. భోజన[illegible]గదిలో కూర్చుని అతడు అమితంగా ఆకలైనట్లు కడుపు[illegible]డా తింటూంటే మేడమ్‌రేఖిన్ తృప్తిగా నవ్వుకునేది. రా[illegible]తా అలసిపోయి, ఆఫీసుపనికి వెళ్ళ బోతూ ఆమాత్రం తినకపోతే ఏం మగవాడులే అనుకునేది. కొడుకు ఒక్కనాడూ యింత కడుపారా తిననందుకు మన సులో యేర్పడినలోటు - ఈ కొత్తకొడుకు తిండి తినడం చూస్తే ఆమాతృహృదయంలోనుంచి తొలగిపోతూంది.

థెరెసా పనిమనిషినికూడా మాన్పించివేసింది. ఒకటికి పదిసార్లు పాచిపూడుస్తూ, పాత్రల లేనిజిడ్డునుకూడా పదే పదే కడుగుతూ పగలంతా పనిలోనే గడుపుతున్నది. అలా పనిచేస్తూంటేనే ఆమెమనోబాధలను మరచిపోగలుగుతున్నది. మధ్యాహ్నం ఒంటిగంటదాకాపనిచేసి భోజనంసిద్ధంచేసేసరికి భర్తవచ్చేవాడు. అత్తతోసహాకూర్చుని భోంచేసేవారు. అతఖ మళ్ళీ ఆఫీసుకువెళ్ళేవాడు. థెరెసా పాత్రలన్నీ మళ్ళీ కడిగి, క్రిందికిదిగి, షాపులో మేడమ్ ప్రక్కను కూర్చునేది. సాయంకాలం నాలుగుగంటలవరకూ, కునుకుతూ, అర్ధ నిద్రతో గడుపుతూ, మధ్యమధ్య వచ్చే కొనుగోలుదార్లకు

శ్రీ వేమన గ్రంథాలయము
తేలప్రోలు. (కృష్ణా జిల్లా)

కావలసినవి అందిస్తూ గడిపేది. మ[illegible]ంటపనిలో మునిగి పోయేది.

రాత్రిభోజనానంతరం యువతీ[illegible]రూ ముసలావిడతోనే కూర్చుని పిచ్చాపాటీమాట్లా[illegible]కుంటూండేవారు. తమ పడకగదిలోకి వెళ్ళకుండావుంటే చా[illegible]నట్లు ప్రవర్తించేవారు. ఆఖరికి అర్ధరాత్రి సమీపించే[illegible] ముసలావిడ మనసునొచ్చుకుని - తనకు నిద్రవస్తున్న[illegible] సాకుతో - ఆదంపతులను శోభనపుగదికి పంపించేది. [illegible]పం - ఆ అనూయిక మాతృహృదయానికి, వాళ్లు తన[illegible]తో గౌరవంగా, దయగా చూస్తున్న ఆదర్శదంపతులుగానే కనిపిస్తున్నారు. కాని, ఆ పడకగదిలో అడుగుపెట్టినప్పటినుంచీ వాళ్ళు పడుతున్న నరకయాతన ఆమె కేం తెలుసు?

ఇలా నాలుగైదువారాలు గడిచేసరికి- రాత్రివేళ ముసలావిడదగ్గర కూర్చుని అర్ధంలేని సంభాషణచేయడంలో కొత్తదనంలేక, కొంత తృప్తినశించింది. అందువల్ల వారానికి రెండుమూడు గురువారాలు వస్తే బాగుండు ననుకోసాగారు. గురువారం సాయంకాలంనుంచీ, రాత్రి 11 గంటలవరకూ నలుగురు అతిథులూ వుల్లాసంగా వుండడంవల్ల- యీ యువ దంపతులకు స్వేచ్ఛావాయువులు పీల్చినట్లుండేది. తాము కూడా వుల్లాసంలోపాలుపంచుకునేవారు. పగటిపూటవాళ్ళను చూచిన ఎవ్వరూకూడా- రాత్రులందు వారు అపరిచయుల్లాగా, విరోధుల్లాగా ప్రవర్తిస్తున్నారనిగాని; దాంపత్య సుఖం అనుభవించడంలేదని గాని అనుకోలేరు. థెరెసాకు నిద్రలేమివల్ల కళ్ళచుట్టూ యేర్పడిన నలుపువలయాలను

చూచి, గ్రి జ్జాయి నెత్తుకునే దెప్పుడు? భారసాల దెప్పుడు? మత్కరించేవాడు. మైకాడ్- "మన మిత్రులు మ ంటే అంతగా మాట్లాడుకోరుగాని- మనం మెట్లుదిగగా కరొకరు ముద్దులతో కొరుక్కుతినేస్తున్నా రని నాకు తె ు...పావురాలజంటలాంటివాళ్ళుగా!" అనే వాడు.

25

ఇంతలో ముసలావిడకు పక్షవాతం తగిలింది. ఒక రాత్రి తనబిడ్డలతో మాట్లాడుతూంటే మాటమధ్యలోనాలుక తడబడింది. ఇంక ఆవాక్యం పూర్తికాలేదు. నాలుక కొయ్యముక్కలా అయిపోయింది. కాళ్లు కొడుకుచచ్చినప్పటినుంచీ మొద్దుబారి, క్రమంగా మ్రానులై పోయినయ్. ఆమెపరిస్థితిని చూచి థెరెసా కన్నీరు కార్చింది. లారెంట్ కూడా తన కేదో ఒకకాలక్షేపం- ఆపడకగదిలోనే ఎక్కువసేపు గడపకుండా వుండేవరంలాగా ముసలావిడ సేవకుపూనుకున్నాడు. అతడు పొద్దున్నే లేవగానే మేడమ్ రేఖిన్ను పలకరించేవాడు. ఆమె బరువైన దేహాన్ని యెత్తుకుని, భోజనశాలలోకి మోసుకొచ్చి, ఒకపడకకుర్చీలో పరుండబెట్టేవాడు. ఆ లావుపాటికాయాన్ని మోయడం అంతసులభం గాదు తర్వాత థెరెసా ఆమెకు కావలసినవన్నీ చూచేది. స్నానంచేయించి, బట్టలుమార్చి తలదువ్వి- భోజనం తినిపించేది. మళ్ళీరాత్రి భోజనానంతరం

లారెంట్ ఆవిడను పక్కమీదకు [illegible]వాడు. దంపతు
లిద్దరూ ఆమెమంచం ప్రక్కనే చ[illegible] కూర్చుని
బాగా పొద్దుపోయేవరకూ మాటామంతీ [illegible], అర్థంలేని
సంభాషణలతో కాలంగడిపేవారు. వాళ్ళు [illegible]ంసారసుఖాలు
కూడా మానుకుని తనయందింతటి భ[illegible]లుంచి సేవ
చేస్తున్నందుకు- ఆమె సంతోషించడమే[illegible], కళ్ళతోనే
తన కృతజ్ఞతను వెల్లడించేది. తనఆత్మన[illegible] కోరికలనూ కళ్ళ
తోనే వెల్లడించేది.

మొదట్లో కొన్నివారాలు ఆమెచే[illegible]లు కదులాడేవి. అవసరమైనవి కళ్ళతోచెబితే థరెసా స్త్రీహృదయం అర్థం చేసుకుని అనుగుణంగా వర్తించేది. ఒకోసారి ముసలావిడ పలకమీద బలపంతోవ్రాసి తనకోర్కెను తెలియజేయడం కూడా జరిగేది. గురువారాల రాత్రులందు చిరమిత్రులంతా వచ్చినప్పుడు లారెంట్ ఆమెను బల్లపక్కనే మామూలు కుర్చీలో కూర్చోబెట్టేవాడు. ఈ మృతసమానురాలైన వృద్ధ మిత్రురాలిని ఎలాపలకరించాలా అని వృద్ధమైకాడ్, గ్రివెట్‌లు చాలాయిరుకునపడేవారు. సానుభూతెల్పితే ఏడుస్తుందేమో, ఉల్లాససల్లాపంగా మాట్లాడితే అసహ్యించుకుంటుందేమో ననుకునేవారు. రాగానే కుశలప్రశ్న లడిగి, ఆమె ఇంకఅక్కడలేనట్లే ప్రవర్తించేవారు. మధ్యమధ్య వాళ్ళ కళ్ళకు ఆ అర్ధమృతదేహం కనిపించినప్పుడు జాలీ, ఢోకూ కలిగేవి. ఆమెను అంత భక్తితాత్పర్యాలతో సాకుతున్న యువదంపతులను ఎంతో అభినందించేవారు. తామైతే ఆ ముసలికట్టెను, ఎండమోడైన వట్టిశరీరాన్ని సరిగ్గా చూడ

లేమనే అనుకునే [illegible] లవాటు ప్రకారం భోంచేసి, త్రాగి, పాచికలాడి [illegible] రు

పెళ్లి [illegible] లుగు నెలల తర్వాత- లారెంటు తానాశించిన [illegible] లాభాలను పొందాలని ప్రయత్నాలు సాగించాడు. [illegible] పత్యసుఖం ఎలాగూ లేదుగనుక, ముసలావిడ సొమ్ముతో తా [illegible] శించిన బాధ్యతలేని సోమరిసుఖలాలసజీవితాన్ని యేర్ప [illegible] సుకుందామని తహతహలాడాడు. ఒకరోజున థెరెసాతో [illegible] రెండువారాల్లో వుద్యోగం మానేస్తున్నాననీ, ఇక పేరుప్ర [illegible] తులకోసం చిత్రలేఖనం కొనసాగించదలచుకున్నాననీ చెప్పాడు. ఆమె భయపడింది. తన జీవితాధారంకోసం మేనత్తయిచ్చినడబ్బంతా, ఇతడు చేతగాని చిత్రలేఖనంకోసం తగలేస్తాడేమోననీ, తనజీవితం డబ్బులేని ఓటికుండఅయిపోతుందేమోననీ ఆందోళనపడింది. ఉద్యోగం లేకపోతే, కుటుంబభారంవహించినట్లుకాదనీ, పురుషుల కిది సిగ్గుచేటనీ ఆమె లారెంటుకు సూచించింది. అతడు పిడికిళ్ళు బిగించి భయంకరంగాచూచేసరికి అల్లల్లాడిపోయింది. కాదనలేకపోయింది.

ఈ సంగతి ముసలావిడకూడా చెప్పేసరికి, ఆమె - వాళ్ళ యిష్టమే తనయిష్టం అంది. థెరెసా మూలధనం తరిగిపోతుందని సూచించగా, పురుషుడు స్వయంప్రతిభను పెంచుకుని గొప్పకీర్తిని పొందడం ముఖ్యమనీ; కొంతడబ్బు అతనికిచ్చి మిగిలినదాంతో సరిపెట్టుకుందామనీ ముసలావిడ అంది. అందువల్ల రెండువేల ఫ్రాంకులు అతనికీయకతప్పలేదు. థెరెసా తెను ఇంక కానీ కూడా అతనికి యివ్వరాదనీ, ఆడబ్బులేక

పోతే తనస్వేచ్ఛకు భంగమనీ దృఢం[illegible]చయించుకుంది. అతడు కొడతాడేమోననీ, తనురప[illegible] బెటపెడతాడే మోననీ భయపడుతూనే వుంది. క[illegible]న కావడం ఇష్టంలేదు.

లారెంట్ నెలరోజులనుంచీచూస్తు[illegible] ఒక గదిని అద్దెకుతీసుకుని, ఉద్యోగం వదిలేశాడు. ఆ[illegible]మాజారిన్ మొగలో ఒక మేడపై అంతస్తులో వుంది. [illegible]పుగజాలచతురంగా, సున్నపుమట్టిలో తవ్వబడిన గుహ[illegible]గా వుంటుంది. ఒక గోడమీద మరీఎత్తున ప్రారంభమై[illegible]డో వైపునకిటికీ మీదికిదిగిన వసారాకప్పు. ఆపెద్ద కిటికీ [illegible]లే సజీవంగా కన్పిస్తూ వెలుతురునిచ్చేది. లారెంట్ రెండుపాతకుర్చీలూ, కాళ్ళు విరిగిన మేజాబల్లా కొనితెచ్చి-ఆగదిలో జాగ్రత్తగా అమర్చాడు. తాను సోమరిగా పడుకుని సుఖంచేందుకు మాత్రం ఒకపేముపడకమంచం వేలంపాటలో ముప్పైఫ్రాంకులకు కొనితెచ్చుకున్నాడు. ఒకచిన్నబల్లమీద కేన్వాసులూ, డ్రాయింగ్ కాగితాలూ, కుంచెలూ పెట్టుకున్నాడు.

ఉదయం కాఫీతాగగానే పనిముంచుకుపోతున్నట్లు హడావుడిగావచ్చి, ఆచిత్రశాలలో పడుకుని పైపుపీల్చుతూ కాలంగడిపేవాడు. రెండువారాలవరకూ కుంచెలుముట్టుకోనే లేదు. తర్వాత విసుగుపుట్టి ఒకకేన్వాస్‌తీసి ఏదో గీయడం ప్రారంభించాడు. నమూనాగా ఒకయువతిని అద్దెకుతెచ్చుకునేంత డబ్బులేనందువల్ల - తన వూహల్లోనుంచే చిత్రం గీద్దామని రంగులుకలిపాడు. ఒకరోజున థెరెసా చిత్రశాలకు వస్తానని పట్టుబట్టింది. అతడు వీల్లేదని ఖచ్చితంగాచెప్పేశాడు.

అయినా ఆమె ఒ[illegible] అక్కడకు రానేవచ్చింది. అతడు తలుపు బిడాయించు[illegible]కున్నాడు. ఆమె తలుపుకొట్టి కొట్టి, విసుగు[illegible]యింది. ఆసాయంకాలం యింటికి వచ్చినతర్వా[illegible]రోజంతా మంచి ప్రకృతిదృశ్యాలు చూచివచ్చేం[illegible] 'లావ్ రే'లో గడిపానన్నాడు. ఆమె నిజమే ననుకుం[illegible]తలుపుకు గడియలేదనీ, లోపల్నుంచీ బైట నుంచీకూడా త[illegible]తిప్పేదనీ అనుకుంది.

లారెంటు[illegible]నవ్వూహాకందిన ఒకతలను చిత్రించాడు. తర్వాత నాలుగు[illegible]ర్వేరరకాలతలలు గీశాడు. ఒకరోజున దోవలో పాత క[illegible]జమిత్రుడు ఎదురయ్యాడు. ఆ ప్రఖ్యాత చిత్రకారుడు లారెంటును చూడగానే విస్తుపోయాడు. లారెంటు పలచబడ్డాడు. అందమూ, నాగరికచిహ్నాలూ ఎక్కువయినాయ్. బొద్దుగా, బలిష్ఠంగా, వస్తాదువీరులను గుర్తుకుతెచ్చే లారెంటు- సన్నగా, నాజూకుగా, ఆడదానంతసున్నితంగా కనిపించేసరికి ఎవరికి ఆశ్చర్యంకాదు! మిత్రుడు సంగతేమిటన్నాడు. లారెంటు 'పెళ్ళిచేసుకున్నా' ననీ, స్వంతచిత్రశాల ప్రారంభించాననీ, చూడ రమ్మనీ ఆహ్వానించాడు. ఇది మరింతఆశ్చర్యంగా వుంది. ఈ బడుద్ధాయి చిత్రాలుగీయలేడని అతనికి తెలుసు. కాని, మిత్రుడు ఏవిధంగా పురోగమిస్తున్నాడో-ఎంతభాగ్యం మూలుగుతోందో తెలుసుకోవాలనే కుతూహలంతో అతడు లారెంటుగదికి వెళ్ళాడు.

అక్కడున్న కేన్వాస్ మీదిచిత్రాలను చూచేసరికి మిత్రుడు మూర్ఛపోయినంతపనయింది. ఆ కేన్వాస్ మీద అయిదుతల లున్నాయి. అవి లారెంటువంటి మొద్దువేళ్ళ

ప్రారంభకుడు గీయగలిగేవి గాదు. చిత్రకారుడు కూడా అలాగీయడం కష్టమే. జన్మతః వేశంగల ఉత్తమకళాకారునికుంచెమాత్రమే ర్భితమైన చిత్రాలు గీయగలదు. అందువల్ల ఆమిత్రు - 'హాస్యాలాడక, నిజం చెప్పు - వీటిని నువ్వే గీసా' అని అడిగాడు. లారెంట్ - 'ఏం? నే నెందుకు గీను? నావే నయ్యా! అవి నే గీయబోయే పెద్దచిత్రకి నమూనా స్కెచ్‌లు' అన్నాడు.

మిత్రుడు - 'నీ జన్మలో ఇలావి గీయలేవని పందెం వేస్తాను' అనబోయాడు. కాని, అనలేక - 'వాస్తవంగా ఇదేదో అద్భుతం అనిపించుతూంది నీవు గొప్పకళాకారుడివి కాగలవు. కాని, ఒక్కవిమర్శ వుంది. ఈఅయిదు ముఖాలూ ఒక్కపోలికగానే వున్నాయ్. కుటుంబంలో అందరూ ఒకేముఖాలు కలిగివుండరు. ఆడవాళ్ళవికూడా బలీయమైన మగముఖాలేనా?' అన్నాడు. అతనికళాభిరతిని అభినందించి సెలవుతీసుకుని వెళ్ళిపోయాడు.

లారెంట్ మిత్రుని మెట్లపైసగంవరకూ సాగనంపుతూ ఆలోచనలోపడ్డాడు. 'అవును. ఆఅయిదుతలలకూ ఒకే పోలికవుందనుకుంటాను' అని ఆలోచిస్తూ పైకి, చిత్రశాలలోకి వెళ్ళి చిత్రాన్ని సునిశితంగా చూచాడు. అవును - అయిదూ ఒకేపోలికముఖాలు - కేమిలస్‌ముఖాలు. కేమిలస్ ముఖానికే- ముసలిగడ్డం తగిలించివుంది, యువతిజుట్టు పూయబడివుంది, విద్యార్థిలాగా తలవంచివుంది, - అన్నింటా అతనిపచ్చముఖం, అతనినూటికళ్ళూ, ఆవికృతపు నవ్వే

ఫున్నాయి. ... ఆ కేన్వాస్ తీసి, చించిపారవేశాడు. మరో కేన్... ...గ్గుతో రేఖలుగీశాడు. ఇది మరీ కేమిలన్‌లాగా... ...యింది. దాన్ని చెరిపి, వణికే చేతులతో అడ్డదిడ్డంగా... ...లు గీశాడు. ఆగీతలుకూడా కేమిలన్ ముఖ రూపాన్నే... ...చినయ్.

అలా... ...నేకం అనేకరకాలుగా గీశాడు. అందంవద్దని వ్యంగ్యచిత్రా... ...లాగా వికృతంగా గియ్యాలని ప్రయత్నిం చాడు. ఆవ్యంగ్య చిత్రాలు కేమిలన్ముఖలక్షణాలను మరింత పెద్దవిగా చిత్రించినట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయ్. అతడు వద్దనుకున్నా కేమిలన్ముఖాన్నే గీస్తున్నది - చేయి, వళ్ళంతా చెమటతో తడిసి ముద్దయిపోయింది. వెంట్రుకలు భయంతో నిక్కబొడిచాయ్. ఉస్సురని - చిత్రశాలనుంచి పరుగెత్తాడు.

26

మేడమ్ రేఖన్ పక్షవాతంవల్ల అవయవాలుచచ్చుబడి పోయినప్పటినుంచీ ఒకరకమైన అమరానందాన్ని పొందు తున్నది. తాను ఆశించినట్లుగా మేనగోడలూ, పుత్రుని మిత్రుడూ స్వంతబిడ్డలకంటే యెక్కువగా తనకుసేవచేస్తు న్నారు. తనకళ్ళెదుట శృంగారం ఒలకబోస్తే తనకు గుర్తువచ్చి బాధగావుండేదే. కాని, వాళ్లు తనముందు చాలాగంభీరంగా ప్రవర్తిస్తున్నారు. అయినా తృప్తిగా

దాంపత్యసుఖానందాలు పొందుతున్నా [illegible] విశ్వాసం. లేకపోతే తన కింతకాలం తెలియకుండ [illegible] దనుకునేది.

ఆమెసేవ చేయడంలో ఆదంప [illegible] భయాన్ని పోద్రోలుకుంటున్నారుగాని. వస్తుతః పరి [illegible] ఆపని చేయడంలేదని ఆమెకు తెలియదు. అయితే [illegible] న్ని నెలలు గడిచేసరికి, ముసలావిడదగ్గరకూర్చుని, ఆవి [illegible] మాట్లాడు కోవడంకూడా విసుగ్గావుంది- ఆదంపతులకు. [illegible] వల్ల వాళ్ల మనసులలో మళ్ళీ అశాంతి చెలరేగింది. ఆత్మ [illegible] భయాలోచనలు ఉక్కిరిబిక్కిరిచేయసాగినయ్. [illegible] కేమిలన్ భూతాన్నే తలుచుకోసాగడంవల్ల- తమ [illegible] గదిలోవలెనే, ఈ ముసలావిడదగ్గరకూడా ప్రవర్తించసాగారు. అప్పుడప్పుడు మనసులో శూలాల్లా పొడిచే మాటల్ని పైకిఅనలేకుండా వుండలేకపోతున్నారు. ముసలావిడ వుండీ, లేనట్లేగనుక వాళ్లు మాటల్ని అణచుకోనవసరం లేకపోతున్నది.

ఆ మాటలసందర్భములో తమహాత్యోదంతంగురించి పైకి నాలుగైదుమాటలు అనుకునేవారు. లారెంట్ ఆ తప్పంతా థెరెసామీద తోయప్రయత్నించేవాడు. వాగ్వివాదం ప్రారంభమయ్యేది. లారెంట్ "నీ మూలకంగానే నేను హంతకుణ్నయ్యాను. నువ్వుదుర్మార్గురాలివి" అనేవాడు. ఆమె "హత్యచేసింది నువ్వు. నాకళ్ళారాచూశాను" అని ఎదురునిందించేది. అతడు "నువ్వు నాలో కామాగ్ని ని రగిల్చావ్. హత్యచెయ్యమని నువ్వే ప్రోత్సహించావ్. అసలు నువ్వే ఆహత్య అవసరమని నన్ను పిచ్చివాణ్ణిచేశావ్. నీ లంజరికానికి దాసుడనై నేను నా ముఖ్యమిత్రుని చంపు

కున్నాను'' అ ఆమె వెక్కి-వెక్కి ఏడుస్తూ "నువ్వు చేసినక్రూరహ ం నామెడకుకూడా చుట్టుకు. నన్ను పెండ్లాడి, గ్యాలన్నీ అనుభవించాలని, చేతు లారా స ్యమిత్రుని చంపివేశావ్. అతన్ని నే నెన్నడూ చూడలేదు. నన్ను అతనితల్లి పెంచినం దుకు కృతజ్ఞ , సోదరునివలె ప్రేమించాను. అందువల్ల నిన్ను భర్త అనుభవించడం తప్పుగాదు... నాసోదరుని చంపడం నీదె '' అని ఎదిరించేది.

లారెంట మెను వేశ్యయనీ,పతితఅనీ, కామవాంఛ లతో మగని పించిన రాక్షసి యనీ నిందించేవాడు. ఆమెను క్రూరంగా గుద్ది, తన్ని తనకోపాన్ని చల్లార్చుకునే వాడు. ఆమె కాదెబ్బలు ఒకరకమైనతృప్తి నిచ్చేవి. శరీరం లోగూడుకట్టుకునివున్న ఆవేశాలన్నీ ఆదెబ్బలతో చల్లబడిన ట్లుండేవి. ఇంకా తన్నమని అతనిముందు శరీరాన్నిసాచేది. ఆమె నిర్లజ్జగా అలాఅనేసరికి,అతనికి అసహ్యంవేసేది. ఎత్తిన కాలు దించేశేవాడు; బిగించిన పిడికిలి వదులుచేసుకుని జుట్టు పీక్కునేవాడు. అందువల్ల ఆమెఆశించిన క్రూరతృప్తికూడా లభించక, అతృప్తశరీరబాధలతో విలవిలతన్నుకునేది.అతన్ని మాటలతో నొప్పించి, కవ్వించి, సవాల్‌చేసి రోజు కొకసా రైనా దెబ్బలూ, తన్నులూ తినడం పరిపాటిచేసుకుంది. ఆరాక్షసచర్య ఇద్దరిలోనూ చల్లారి దాగివున్న కామావే శాన్ని తృప్తిపరచినట్లు, శాంతిని ప్రసాదించేది.

అయితే- ఈ వాగ్వివాదచర్యలన్నీ వింటున్న ముస లావిడకు- వూహించినస్వర్గమంతా ఒక్క-సారిపతనమై నర

కంలో కూలినట్లయింది. కరుణ, దం[illegible]క్తి, శ్రద్ధలు గల దేవత లనుకున్న లారెంట్, థెరెస[illegible] డామెను మోస గాళ్ళుగా, రాక్షసులుగా తెలిసి[illegible]మె మనస్సు రంపపుకోతకు గురయింది. వాళ్ళను మ[illegible] శపించడం కంటే ఏమీచేయ లేకపోతున్నది. తనచేతు[illegible]రిగిన థెరెసా-తనపుత్రినీ తననూ మైత్రితో ఆకర్షించిన[illegible]రెంట్- తన దయాధర్మాలతో దంపతులై, తనసా[illegible]కుతింటూ, తన బిడ్డనుచంపిన కిరాతకులుగా, తనకళ్ళను[illegible] తిరగడం ఏతల్లి సహించగలదు? మేడమ్‌రేఖన్ మనసు[illegible] పెల్లున బద్దలవు తున్న కోప, ఏహ్య, దుఃఖాగ్నిపర్వ[illegible]లు యెన్నో చెప్పలేము.

క్రమంగా లారెంట్, థెరెసాల వాగ్వివాదాలవల్ల వాళ్ళరహస్యకథంతా, రహస్యవివరాలన్నీ ముసలావిడకు తెలిసిపోయినయ్. ఇప్పుడు వాళ్ళసేవలు ఆమెకు విషతుల్యంగా వున్నాయ్. తనను ఎత్తుకుని ప్రక్కమీదికి చేరుస్తున్న లారెంట్‌ను ఆమె క్రూరంగా చూస్తున్నది. ఒకనాడు అతడు - 'చూడుచూడు. నీ యిష్టంవచ్చినట్లు చూడు - నీ చూపులు నన్నేంచెయ్యలేవులే ముసలిముండా' అంటూ మంచంమీదకు విసరివేశాడు. ఆమెహృదయం తటతటలాడినా శరీరం కదలలేదు. ఆమె హృదయంలో రేగిన శాపపువేడిని అతడు గ్రహించలేడు. ఆమె ఇంక చావుదగ్గరయిందని గ్రహించుకుంది. ఒక్కసారిమాత్రం తన కరచరణాలూ, నోరూ పనిచేసేట్లు కరుణించమని భగవంతుని ప్రార్థించసాగింది. ఆ ఒక్కసారీ తనువిజృంభించి-ఆకలిగొన్నసింగంలా

ఆక్ర్యారులను చీల్చి [illegible], చంపికసితీర్చుకుందామనుకుంది. కాని, దేవుడామె [illegible] వినలేదు.

27

ఆ హం[illegible]కథంతా తెలిసిపోయిన మరుసటి గురువారం లారెంట్ [illegible]రెసాలు మరీ భీతిగుడిచిపోయారు. అతిథులు వచ్చినతర్వా[illegible] ముసలావిడ తమనేరం కాస్తా బైటపెట్టేస్తుందేమోనని వ[illegible]యారు. లారెంట్- 'ఛా ఛ. ముసలిది వేలుకూడా కదల్చలేదు. ఇంకా ఏంబైటపెడుతుంది?' అన్నాడు. ధైర్యం తెచ్చుకుంటూ థెరెసా 'ఏమో - ఆమె కేమార్గమైనా కన్పిస్తుందేమో. ఆమె మరీ కసిగా చూస్తున్నది' అంది. లారెంట్ "లేదులేదు. ఆమె యింక ఏఅవయవాన్నీ కదల్చలేదని డాక్టరు ఘట్టిగా చెప్పాడు. కొనవూపిరి పోయేప్పుడు ఏమైనా కదలుతుందేమోగాని, ఈలోగా ఆమెఏమీ చెయ్యలేదు' అన్నాడు. మళ్ళీ 'ఆమెను గదిలో పెట్టి తాళం వేస్తే ఏమీ బాగుండదు. మిత్రు లనుమానిస్తారు. మన మనసులే భారం అవుతాయి. అనుమానంతో వేధిస్తాయ్' అన్నాడు.

థెరెసా - 'అవునవును. ఏమీమార్పు జరగరాదు. అన్నీ మామూలు గురువారంలాగానే జరిగిపోవాలి... ఏం జరుగుతుందో, అది జరగనిద్దాం' అంది. మేడమ్ రేఖిన్ మనసు ఆ గురువారంకోసం తహతహలాడింది. ఒకవేళ నేర

స్తులు తనను భోజనశాలలోనికి తీ రేమోనని భయ పడింది కూడా. కాని, అథులు రాక రెంట్ ఆమెను చిన్న పిల్లలా ఎత్తుకుతీసుకువెళ్ళి, మేజా వేడికలిగించే పొయ్యికీ మధ్యగల కుర్చీలోమామూలు గారోప్చబెట్టాడు. అతిథులువచ్చి మామూలుప్రకారం క ప్రశ్నలు వేసి, కూర్చున్నారు.

ఆమె తన మిత్రులవైపు అంద ను వ్యక్తంచేసే చూపులు చూచింది. కాని, వాళ్ళ క అర్థంకావడంలేదు. గ్రివెట్, తన కామె కళ్ళుచెప్పేమాటల్ని తెలుసుననడం అలవాటు. ఈరోజున 'అదుగో మేడమ్ ఏమంటున్నదో చూచారా! తొందరగాపాచికలు తీయమంటున్నది' అంటూ పాచికలపెట్టె తెరచి, బల్లమీాద గుమ్మరించాడు. లారెంట్ థెరెసాలు ఏదోకీడుమూడనున్నట్లు గుండెలు పిసుక్కుచస్తు న్నారు. ఆట మొదలయింది.

తన కొడుకును చంపిన హంతకులపై పగసాధించా లనే ఆవేశం - ఆ ముసలావిడలో క్రమక్రమంగా తీవ్రమై ఆమెమనసు వేగిరపడుతున్నది. ఆమె తన మనోశక్తినంతా వెచ్చించి తనకుడిచేతిని కొంచెంపైకెత్తగలిగింది. చాలా కాలంగా నిర్జీవంగా తొడమీాద వాలిపోయివున్న ఆచేయి మెల్లమెల్లగా పైకిలేవడం ఆమెకూ-డా కొంచెం ఆశ్చర్యం గానేవుంది. ఆచేతిని మేజాబల్లకానించి, దానివెంబడే క్రియ క్రమంగాపైకిజరిపింది. ఎలాగైతేనేం ఆచేయిబల్లమీాదపరచ బడిన మైనపుగుడ్డమీాది కెక్కింది. చుట్టూవున్నవారిదృష్టిని ఆకర్షించడంకోసం - ఆమె వ్రేళ్ళను బలహీనంగా అటునిటు

వూపుతున్నది. పా 'ఆ మిత్రబృందం తెల్లగా, నిర్జీవంగా వున్న చేసరికి ఆశ్చర్యపడ్డారు. పాచికలు వేస్తున్న గ్రివెట్ , లేచింది లేచినట్లేగాలితో ఆగిపోయింది. మైకాడ్ "చూ డి. చూడు థెరెసా! మేడమ్ రేఖిన్ వ్రేళ్ళు కదుపుతూంది. మె కేదో కావాలనుకుంటాను" అన్నాడు.

థెరెసా లేకపోయింది. ఆమె, లారెంట్‌తో సహా- ఆచేయిలె నిస్తూనేవున్నది. అది తమమీద నేరారోపణ జేసే, కారహస్తం అనుకున్నారు. ఆహంతకులిద్దరూ వూపిరిపీల్చకుండా, నిరీక్షిస్తున్నారు. గ్రివెట్, సంతోషంగా- "అవునవును...ఆవిడా నేనూ చాలాబాగా అర్థంచేసుకుంటూంటే... ఆమెకూడా పాచికలాడా లనుకుంటూంది...అంతేకదూ, మేడమ్!" అన్నాడు. మేడమ్‌రేఖిన్ కాదన్నట్లు కోపంగా కనుసైగచేసింది. అతికష్టంమీద చూపుడువేలును సాచి,మిగతా వేళ్ళను ముడుచుకుంది. మేజాగుడ్డమీద వ్రేలితో దుస్తరంగా అక్షరాలపోలికలు వ్రాయసాగింది. ఆవిడ గీతల్లాగా నాలుగైదుసార్లు వేలుకదపగానే- గ్రివెట్ : "నా కర్థమయింది!... నేను ఇట్లాగే ఆడడం సరైనదెత్తు అంటున్నది" అన్నాడు. ఆముసలిగుమాస్తాను ఆశక్తిహీనురాలు మింగేద్దా మన్నంతకోపంగా చూచింది.

ఆమె తనువ్రాయదలచుకున్నది మళ్ళీప్రారంభించింది. ప్రతిసారీ, గ్రివెట్ ఏదో కనిపెట్టినట్లుగా, తనకంతా తెలిసిందంటూ, ఏవేవో వూహించి చెబుతూ ఆమెప్రయత్నాన్ని నిష్ఫలంచేయసాగాడు. చివరికి, వృద్ధమైకాడ్ "నోర్ముయ్. ఆమెను చెప్పనీయ్... చెప్పవమ్మా, చెప్పు" అన్నాడు.

తీవ్రంగా మైనపుగుడ్డను చూడసాగా[illegible] ముసలావిడ వ్రేళ్లు పక్షవాత ప్రభావంతో మళ్ళీ [illegible]. ఆమె ఎంతోకష్టపడుతూ వ్రాసినమాట[illegible] వ్రాయ సాగింది. ఆ వ్రేలు అటూఇటూ [illegible]వణుకుతూ అక్షరాలు వ్రాస్తున్నది. మైకాడ్, ఆలివి[illegible] ముందుకు వంగి, శ్రద్ధగా చూస్తూకూడా ఆ అక్షరా[illegible]సరిగా గుర్తిం చలేక మరొకసారి వ్రాయించాడు. కొంత[illegible]కి ఆలివియర్ అర్థంచేసుకుని—"ఆ— అదే! ఆమె నీపేరే [illegible]ంది థరెసా... చూడు 'థరెసాయున్నా'— అని వ్రా[illegible]ది" అన్నాడు. ముసలావిడను "తర్వాత, తర్వాత" అని హెచ్చరించాడు.

థరెసా తనపేరు వినగానే భాధామయంగా ఏడ్వ సాగింది. మేనత్త, ఆ మేజాగుడ్డమీద తనపేరునూ, తన నేరాన్ని వివరంగా వ్రాస్తున్నదని కంపించిపోతూ చూస్తు న్నది. లారెంట్ చక్రాలకుర్చీమీదనుంచి లేచి, ఆ ముస లావిడమీదపడి మెడపిసికేద్దామా అన్నట్లు చూస్తున్నాడు. కాని కదలలేక నిలిచేవున్నాడు. ఇంక తమచరిత్ర ముగిసిం దనీ, శిక్షఅనుభవించడమే మిగిలిందనీ అనుకుంటూ—న్యాయ దండంలావున్న వ్రేలిని దీక్షగా చూస్తున్నాడు మేడమ్‌రేఖిన్ వ్రాస్తున్నది కాని, క్రమక్రమంగా వ్రేలు బిగుసుకుపోతున్నం దున ఆలస్యం అవుతున్నది.

కొంతసేపటికి ఆలివియర్ తర్వాతి మాటనుకూడా చదివాడు: 'థరెసాయున్నా, లారెంటున్నా'— "అతడు చదివింది యథార్థమన్నట్లు ముసలావిడ చేతితోనే సైగచే సింది. మళ్ళీ వ్రాయప్రయత్నించింది. కాని, తనవ్రేళ్ళను

కదలించిన మహ... ...శక్తి నీరసించిపోతున్నది. వ్రేళ్ళు బిగుసుకుపో... ...పక్షవాతం చేతిమణికట్టువరకూ మరల వా... ...కి వ్యాపించిన ట్లున్నది. ఆమె యింక ఆ... ...లేక, హడావుడిగా ఇంకొక్కమాట వ్రాసింది. ఈ... ...వృద్ధమైకాడ్ దాన్ని బిగ్గరగా: "ఇద్దరూ" అని చదివా...

ఆలివి... , ముసలావిడతో 'థెరెసాయున్నూ, లారెంటుస్నూ ... ఇద్దరూ' అని ఆ వాక్యాన్ని చదివి - 'ఇద్దరూ ఏంచే...? నీబిడ్డలకు ఏం జరిగింది?' అని ఆదుర్దాగా అడిగాడు. భయవిహ్వాలులై పోయిన హంతకులు అతని ప్రశ్నకు బిగ్గరగా సమాధానం యివ్వబోయారు. వెర్రెక్కినట్లయి, నోరుకదల్చలేదు. వాళ్ళు ఆప్రతీకారహస్తాన్ని నిర్విణ్ణులై చూస్తున్నారు. ఆచేయి ఒకసారి వణికింది. తటాలున బల్లమీదినుంచి జారి ముసలావిడఒడిలో పడిపోయింది. ఇంక కదల్లేదు. నిర్జీవపుమాంసపుముద్దలావుండిపోయింది. మైకాడ్, ఆలివియర్‌లు నిరాశతో కూర్చున్నారు. థెరెసా, లారెంటులు - ఆగిపోయినగుండెలలో హఠాత్తుగా రక్తం ప్రవహించినట్లయి, మూర్ఛపోయేంతపని జరిగింది. కుర్చీల చేతులమీద ఆనుకున్నారు.

గ్రివెట్ తనమాటలను మిగతావాళ్ళు లోగడ నమ్మనందుకు కోపంగా వున్నాడు. వాళ్ళంతా ముసలావిడ చెప్పబోయినమాట ఏమిటా అనేసంశయంలో సందిగ్ధంగా ఆలోచిస్తూవుండగా - గ్రివెట్ తనకుతెలిసినట్లు చెప్పాడు: "మేడమ్‌మాటలు నాకు పుస్తకంలో చదివినంతస్పష్టంగా

తెలిసినయ్. ఆమె వ్రాయనక్[illegible]మె చూపుల్నే నే చదివేశాను. ఆమె అనేదేమి[illegible]రాయున్నా, లారెంటున్నా, ఇద్దరూకూడా [illegible]గా సాకు తున్నారు' అని, ఈసారిమాత్రం అందరూ [illegible]మాటలను బలపరిచారు. వృద్ధమైకాడ్ - 'సందేహం[illegible] తనబిడ్డలు చేస్తున్న సేవకు - ముసలావిడ తనకృతజ్ఞ[illegible]నుఅందరి యెదుటా వెల్లడించుకోదలచింది. ఇది [illegible]ంబానికంతకీ గౌరవమే' నన్నాడు గంభీరంగా. మళ్ళీ "[illegible]వ్వండి- మనం ఆటలో ఎక్కడున్నాం? గ్రివెట్ పందెం వే[illegible]న్నాడుకదూ... కానియ్ గ్రివెట్" అన్నాడు. ఆట సాగింది.

ముసలావిడదీర్ఘంగా 'అసంతృప్తి'సూచకంగా నిట్టూర్చింది. మిత్రులందరూ ఆమెమనోభారం తగ్గి 'తృప్తిగా' వూపిరివదిలిం దనుకున్నారు.

28

థెరెసా,లారెంట్‌లసంబంధం నానాటికీ దుర్భరం కాజొచ్చింది ఒకరికొకరు బాధాకారణం అయ్యారు. ఎదురెదురుగా లేనప్పుడు అంత వ్యధకలగడంలేదు. అందువల్ల ఒకరికొకరికిసంబంధంలేకుండా విడిపోదామనికూడా వూహించారు. కాని; పోట్లాడుకున్నవిరోధులు- రహస్యంగా పొంచి వుండి ఎదుటివా డేమి చేస్తున్నాడా అనే కుయూహలంతో ఒకరికొకరు ఎమ్మైరెండ్లే; వాళ్ళు విడిపోలేకపోతున్నారు. లారెంట్ ఇన్నికష్టాలకు ఫలితంగా విడాకులూ, వీధిబతుకూ

అనుభవించేందుక[illegible]ా వప్పుకోలేదు. థెరెసా - తనులేనప్పు[illegible]ుఖపడిపోతా డేమోనని ఈర్ష్య పడుతున్న[illegible]మేనత్తబెడద వదలనిదయింది. ఆమె నలా ప[illegible]క్కైనాపారిపోతే తెలిసినవాళ్ళందరూ తిట్టిపోస్తారు. [illegible]ీగాదు తామేదో తప్పుజేశామని అనుమానించి, [illegible] నేరారోపణ చేయవచ్చు.

విడాకు[illegible] పలాయనమూ కూడా అసంభవం అని తేలినతర్వాత వా[illegible] పరస్పరం ద్వేషించకోసాగారు. వాళ్లు క్రూరపశువుల్లా[illegible]ేమించుకుని, వేడివేడిరక్తంతో గాఢంగా అనుభూతులు పొందినవారుగనుక - అంత తీవ్రంగానూ ద్వేషించుకుంటున్నారు. ప్రేమకుబదులు భయంకలగడం వల్ల, తమలోని ఆవేశాలను ద్వేషంలో వినియోగించుకుంటున్నారు. ఒకరికొకరెదురయ్యేసరికి, మనసుల్లో ఎదుటివారిమీద రాక్షసభావాలు ప్రజ్వరిల్లేవి; ఒకరినొకరు మింగేద్దామన్నంతకోపంగా చూచుకునేవారు.

వాళ్ళఅంతరాత్మలకు తమకోపావేశకారణం తెలుసు. తాముచేసినహత్యమీదనే తమకోపమంతా. ఆనేరమే తమ జీవితాలను ధ్వంసంచేసింది. ఆ పాపపంకిలాన్ని తా మింకా కడిగివేసుకోలేదు. కేమిలస్‌హత్యకు తాము చచ్చేవరకూ శిక్షననుభవించవలసిందే. ఎడతెగనిబాధతప్పదని తెలిసినందువల్ల కలిగేనిరాశ వాళ్ళకు వెర్రికోపం కలిగిస్తున్నది. ఆకోపాన్ని ఎవరిమీద ఉపయోగించాలో తెలియక తామే- ఒకరిమీద ఒకరు ప్రయోగించుకుంటున్నారు. ఇద్దరు శత్రువులు ఒకేచోట, ఒకేగొలుసుతో బంధింపబడినట్లు, ఆ బం

ధన విడరానిదై తమశరీరాలన[illegible]న్నట్లుగా వుంది. తామేర్పరచుకున్న పెండ్లియే [illegible]శాపమై, తమ ఆలింగనాలు అసహ్యాకరమై, [illegible] నరాలను చీల్చుతూంటే- ఆగాయాలను భరించలేక[illegible]ఒకరొకరు నిందించుకుంటూ, శపించుకుంటూ, కొట్లాడ[illegible]టూ బాధలనుపశమించుకోజూస్తున్నారు.

ఈ ఇద్దరికొట్లాటలనూ గమనిస్తూ [illegible]మ్ రేఖిన్ తన పగ దానంతటదే తీరుతున్నదనే [illegible]ప్తిపొందుతున్నది. వాళ్ళ వ్యభిచారమూ, పెండ్లీ, హత్యా-[illegible]న్నకూడా వాళ్ళకు శిక్షలుగానే పరిణమించినందుకు ఆమె సం[illegible]షిస్తున్నది ఒకోసారి థెరెసా పశ్చాత్తాపపడసాగింది. పంచనేవున్న ముసలావిడముఖాన్నీ, కదిలేకళ్ళనీ చూచి థెరెసా కన్నీరుకార్చసాగింది. ఆమెఎదుటనే తాముపోట్లాడుకోవడం బాగుండదని లారెంట్‌తో చెప్పేది. అతడు- "అయితే నేం? దానిభయమెందుకు? మనల్ని బైటపెట్టలేదుగా... నేనుమాత్రం దానికంటే సుఖిస్తున్నానా! దానిడబ్బు మనకు దక్కిందిగదా- అంతే-చాలు" అనేవాడు. దానిమీాద మాటలుపెరిగేవి. నిందలూ, దూషణలూ, కొట్లాటగా పరిణమించేవి. లారెంట్ చేతిలో దెబ్బలుతినడం ఆమెకు- బాధలను తగ్గించే మత్తుమందుగా వుండేది. ప్రతీచిన్నివిషయానికీ అతడు చిర్రుబుర్రుమనేవాడు. ఆఖరికి మంచినీళ్ళదగ్గరకూడా. పేచీయే.

ఒకనాడు థెరెసా కూజాలోని మంచినీళ్ళు తెచ్చియిచ్చింది. అతడు మంచుగడ్డవేసిననీళ్లు కావాలన్నాడు. ఆమె మంచుగడ్డ అయిపోయిందన్నది. "అట్లాగయితే నేనసలే

తాగను" అని లా ... కేశాను. ఆమె "ఈ నీళ్ళు మంచివేగదా" ... తడు - "పెచ్చగా, బురద వాసనగొడుత ... నీరులాగా వుంది" అన్నాడు. థెరెసా గుఁడ్లు ... "స... ..." అంది. వెక్కి-వెక్కి ఏడ్వ సాగింది. 'నద... నేనూట ఆమెమనసులో మరొకవ్యూహాను గుర్తు చేసింది. ... ర్త ఎందు కేడుస్తున్నావ్ ?" అని అరి చాను. ఆమె "... - నీనేనది- పడవలోహత్య" అని కేకలు పెట్టింది. అతడు ... రు బిగించుకున్నాడు. మెడమీదమచ్చ పుల్లపొడుచుకున్న ... ండులా బాధపెట్టింది. కేమిలస్ భూతం ఆ యిద్దర్నీ నరక యాత్రన పెడుతున్నది.

ఇలాగే ప్రతీవిషయమూ, ప్రతీమాటా కేమిలస్‌ను గుర్తుకుతెస్తున్నది. ప్రతీసంభాషణా కుమ్ములాటకు దారితీస్తున్నది. దాంతో కొద్దివారాలకే థెరెసాశక్తులన్నీ వివశమై పోయినయ్. ఇంక తనపాపాలకు పశ్చాత్తాపం ప్రకటించ సాగింది. ముసలావిడకాళ్ళమీాద పడి- పెంచినవారిబిడ్డనే పొట్టబెట్టుకున్న తన పాపాలకు ప్రాయశ్చిత్తంలేదనీ, తనను క్షమించమనీ ప్రార్థించేది. తన తప్పులలో ప్రతీవివరమూ చెప్పి, తల్లివంటి తనే క్షమించకపోతే తను పరలోకాల్లో కూడా సుఖంపొందలేనని ఏడ్చేది. ముసలావిడకళ్ళు చూచి ఆమె తనను క్షమించిందని బిగ్గరగా చెప్పుకునేది. క్షమాభిక్ష దొరికినందుకు తనజన్మ ధన్యమయిందని మురిసిపోయేది. ఇలా ఏడ్చిఏడ్చి, పశ్చాత్తాపం వెల్లడించి, ముసలావిడ క్షమావ రాన్ని పొందినట్లయి- థెరెసా కొంత ఆత్మశాంతిని పొంద సాగింది.

తనతోపాటు లారెంట్ ... శ్చాత్తాపపడమని ప్రోత్సహించసాగింది. అతడ ... దను గాదు. జరిగిందేదో జరిగింది... నీల ... ముసలిదాని కాళ్ళమీదపడి విలవిలతన్నుకోనవసరం న ... లేదు... ఫో - నీయిష్టంవచ్చినట్లు ఏడున్' అని నిరసించే ... ఆమె తమ యిద్దరినేరాలూ అతనికి వివరిస్తూ - ఆపాప ... రక నే విడువ దనీ, తమను మరింత నరకబాధకు లోను ... స్తుందనీ మంద లించేది. పశ్చాత్తాపంతో, కన్నీరుకార్చ ... తో తనహృదయ భారం తగ్గుతున్నదనీ - అతన్నికూడా ... అలాచేసి విముక్తి పొందమనీ చిన్నపిల్లవాడికిచెప్పినట్లు మందలింపుగా, కోపంగా గద్దింపుగా చెప్పేది. అతడు మగవాడి ననే ధీమాతో - ఈ స్త్రీలు చేసే బలహీనపుపిరికిపనులు చెయ్యలే ననేవాడు.

థెరెసా పశ్చాత్తాపం పెరిగినకొద్దీ మునుపటి ఆవేశాలూ, తీవ్రితా, దృఢత్వమూ పోయి - పూర్తిగా వంగిపోయినస్త్రీగా మారింది. ఇప్పుడు కేమిలస్‌ను గుర్తుకుతెచ్చుకుని, అతనిగుణగణాల నూహించుకుని మనసారా మెచ్చుకోసాగింది. తనమనోభావాలను చెప్పేందుకు మరెవరూ లేనందున లారెంట్ కే - కేమిలస్‌మంచిని శతవిధాల వర్ణించిచెప్పసాగింది. 'ఆయ నెంతఉత్తముడు! మనం ఎంతక్రూరరాక్షసులం గాకపోతే అంతమంచివాడిని హత్యచేశాం! ఆయనకు కనీసం వుద్దేశంలోనైనా 'చెడు' అంటే తెలియదు' అనేది,

లారెంట్ ఎగతాళిచేస్తూ - "అవు నవును... నాకూ తెలుసు. అతడంత మంచివా డంటే - నీవుద్దేశంలో మూర్ఖుడనేగా అర్థం? అతడు మాట్లాడే ప్రతీమాటా నీకు వహ్యంగా

వుండేదని అనేదా... యూవా? అతను నోరు తెరిస్తే, ఏదో ఒక వె... క్కనిమాట అనడం చేతగా దనేదానివే, ...న్నాడు.

థెరెస... పం అచ్చుకుని - 'ఎగతాళిమానెయ్... నువ్వింతవరకు ...ముని పాపం - ఆవుత్తముని నీవుహత్యచేసిన మంచివాణ్ని ...ంచకుండావుండడమే... నీకుస్త్రీహృదయం తెలియదు లారెంట్... నేనాయన్ని మనసారా ప్రేమించాను' అనేది. లారెంట్ మరింతవ్యంగ్యంగా - 'అవునవును! అలాంటిఆలోచన కలిగినందుకునిన్ను నే నభినందిస్తున్నాను... నువ్వతన్ని మనసారా ప్రేమించావుగనుకనే - నన్ను ప్రియునిగా చేసుకున్నావ్! అంత ప్రేమించబట్టే - అతడు చస్తేగాని తృప్తిలేదన్నావ్! ఆహాహా- నీవంటినటి ఈ ప్రపంచంలో వుండదు... నాఎదురొమ్ముమీద పడుకుని ఏంచెప్పేదానివో గుర్తున్నదా? నీ వ్రేళ్ళు అతనిశరీరంలో- బురదలో గుచ్చుకున్నట్లు దిగబడి, డోకువచ్చేదన్నావుగదూ! ఆనిర్భాగ్యనీరసునికంటే - బలిష్ఠవీరుని పొందు కావలసివచ్చింది గదూ - నీకు?' అనేవాడు. ఆమెకు ప్రతీమాటా కొరడా దెబ్బలా తగిలేది. ఆమె వెక్కివెక్కి ఏడుస్తూ -

'నే నతన్ని సోదరిలాగా ప్రేమించాను. నన్ను పెంచి పోషించి, పెద్దదాన్ని చేసిన మేడమ్‌యందు నాకుగల కృతజ్ఞతను తెలిపేందుకే, అతన్ని పెళ్ళిచేసుకున్నాను... అతను నన్నాక్రమించనే లేదు... ఎంతదయగా, ఎంతప్రేమగా, ఎంతఉత్తమంగా ప్రవర్తించేవాడు... అలాంటిదేవతను మనం చంపాం - అయ్యో భగవంతుడా! - మనమే చంపాం'

అని నె త్తీనోరూ బాదుకొనేది.
తూంటే, లారెంట్ హృదయ
దిన్న పక్షిలా- విలవిలతన్నుకు న
మని గద్దించేవాడు. మళ్లీ నిందలు, దూష
కొట్లాటగా పరిణమించేది. ఇదంతా చూ
రేఖన్ పాపులు శిక్షింపబడుతున్నా రనే
థెరెసావంటి రాక్షసి, వ్యభిచారిణి, మోసగత్తె,
తనకొడుకుపేరు నుచ్చరించడం, పొగడడంకూడా క
నని ఆమె బాధపడేది.

29

మేడమ్‌రేఖన్ యింక తనమనోవ్యధను భరించలేని స్థితికి వచ్చింది. తన ఆశలన్నీ అడుగంటిపోగా- తా నసహ్యించుకునే హంతకులసేవలే పొందడం ఆమెకు మరింత అపవిత్రవుకూడు తింటున్నట్లుగా అనిపించింది. ఆహంతకులు మాటిమాటికీ కేమిలస్‌నుపొగడడమో తెగనాడడమోచేస్తున్నందువల్ల ఆమెకడుపుకోత ఎక్కువవుతున్నది. ఇంక తనజీవితాన్ని సమాప్తం చేసుకోవడం మంచిదని ఆహారం తీసుకోవడం మానేసింది. థెరెసా ఎంతబతిమాలినా, ఆమె పచ్చిమంచినీళ్ళయినా ముట్టుకోకుండా రెండురోజులు గడిపింది.

థెరెసాహృదయం మరింత వికలమైపోయింది. తన పశ్చాత్తాపాన్ని వినేందుకూ, తన కొంకెంత మనశ్శాంతి చేకూర్చేందుకూ వున్న యీ ముసలిజీవికూడా పోతే తనబతుకు కుక్కలుగూడా ఒల్లవు అనుకుంది. లారెంటుతో- "ముస

ం సాలైనా తాగలేదు" అని
సాద అసహ్యంతప్ప మరేభావ
స్తుందనే నమ్మకం కలిగితే, ఆమె
నికి సంతోషమే లోగడ చేసిన హత్యాఫలి
ుడు గనుక, చేతులారా చంపలేదు. కాని
తన కభ్యంతరంలేదు. అందువల్ల- "ఓ-
వుంటుంది. శని విరగడైపోతుంది.... బహుశా
లితో కూడా చస్తే, తర్వాత మనం సుఖంగా
డవచ్చునేమో" నన్నాడు.

ఆమాట వినేసరికి ముసలమ్మమనసు మేలుకుంది. నిజమే- తనుకూడా లేకపోతే యీ హంతకులు నిజంగానే సుఖిస్తారేమో! తనకొడుకును హత్యచేసినహంతకులు నశిం చేవరకూ తను ఈ లోకాన్ని విడవరాదు. వాళ్ళు ఎన్ని విధాల నరకయాతన లనుభవిస్తారో చూచేందుకు తను కూడా వుండాలి. ఆత్మహత్యవల్ల తనకే నష్టం అనుకుంది. మళ్ళీ థెరెసా రొట్టే, పాలూ తెచ్చి బ్రతిమాలినప్పుడు ముస లావిడ తృప్తిగా తింది.

అప్పటినుంచీ థెరెసా తనపూర్వభర్తను పొగడడమే దినచర్యయా అన్నట్లు ప్రవర్తించసాగింది. ఇరవైనాలుగు గంటలూ "కేమిలస్ ఇలా చేసేవాడు. కేమిలస్ అలా అనే వాడు- ఇది వాడుకునేవాడు- అది తినేవాడు" అంటూ చెప్పసాగింది. అహరహమూ కేమిలస్ పేరునే వింటున్న లారెంట్, క్షణక్షణమూ చిత్రవధకు గురవుతున్నాడు. ఇం టిలోని ప్రతివస్తువూ కేమిలస్‌దే. చెంబూ, తువ్వాలూ,

అద్దమూ, దువ్వెనా కూడా [illegible]క తను చాటేవే. మంచంమీద, వరండాలో, [illegible]ప్పటిమీద. నీళ్ళ కూజావద్ద- అన్నింటా కేమిలస్[illegible]మే. ఆ ఖిక్ృతభూతమే కనిపిస్తూంది. అతన్ని తలుచుకోకుండా ఒక్క క్షణం గడవడం లేదు. ఇంక ఇంట్లో వుండడమే పీడకలగా వుంటూంది.

ప్రొద్దున్నే లేవగానే కాఫీతాగి బజార్న పడుతున్నాడు. కాసేపు తనచిత్రశాలలో కూర్చుని పైపు గుప్పుగుప్పున త్రాగుతూ పడుకుంటున్నాడు. ఈమధ్య నాలుగైదుసార్లు మళ్ళీ కుంచెపట్టాడుగాని, కేమిలస్ ముఖాన్ని తప్ప దేనినీ గీయ లేననే నిశ్చయానికి వచ్చి- కుంచెలూ, రంగులూ ఒకమూల పారవేశారు. ఇంక తనజీవితంలో చిత్రలేఖనం ప్రసక్తి వుండదు. చిత్రశాలలో సోమరితనంగా పడుకున్నా మనశ్శాంతి లభించేదిగాదు. లేచి, చుట్టుదోవను ఇంటికిచేరుకునేవాడు. కేమిలస్‌నామజపాన్ని వింటూ భయంభయంగా తిండితిని, అర్థాకలితోనే వీధులవెంటబడేవాడు. దూరదూరపుబజార్లు లన్నీ కలయదిరిగేవాడు సాయంకాలానికి రూ-గెన్‌గాడ్ వెంట కాళ్ళీడ్చుకుంటూ వెళ్ళి, రాతిరేవుదాటి, సీనేనదిఒడ్డునే తిరిగేవాడు. మధ్యాహ్నం వేసుకున్న పల్చనిగుడ్డలుమాత్రమే వున్నందున, సాయంకాలపు నదిగాలికి గజగజవణుకుతూ- ఎక్కడికి వెళుతున్నాడో, ఎందుకో తెలియకుండా నడిచే వాడు. ఏ ఎనిమిదింటికో తనకు తెలియకుండానే కాళ్ళు పాంట్-నూఫ్‌గొందెకు చేర్చేవి.

ఏదీ కావాలని చెయ్యడం లేదు. మనసు మనసులో వుండడంలేదు. ఇంటికీ, థెరెసానూ తప్పించుకు తిరిగితే

చాలుననుకుని వీ[illegible]రి)వానిలా తిరుగుతున్నాడు. తాను మొదటినుంచీ [illegible]ంచినసోమరిజీవితం ఇప్పుడు పూర్తిగా లభించింది. [illegible]దు, బాధ్యత లేదు. తిండి, బట్ట, వసతి, భార్య - అన్నీ కావలసినంతా లభించినయ్. సంపూర్ణస్వతంత్రుడు. అయినా, అత డాశించిన సుఖంగాని, తృప్తిగాని, బలంగాని, మత్తుగాని సూక్ష్మంగానైనా లభించడంలేదు. ఈ సోమరిజీవితం అనుకున్నట్లు హాయిగాలేదు. ఏలక్ష్యమూ, ఏపనీ లేదే అని భోరునఏడుస్తున్నాడు. సోమరితనమే గుదిబండఅయింది. తనజీవితంలో - థెరెసానుతిట్టడం కొట్టడంమాత్రమే కొంచెం హాయినిస్తున్నాయి. అందువల్ల వీలైనపుడల్లా థెరెసాను గొడ్డునుబాదినట్లు బాదడమే జీవితాశయమా అనేట్లు ప్రవర్తిస్తున్నాడు. ఏమాటఎవరుమాట్లాడినా అది కొట్లాటకు దారితీయడం పరిపాటిఅయింది.

థెరెసా పునర్వివాహంచేసుకున్న అయిదునెలలకు - ఆమెజీవితంలో ఎన్నడూ వూహించని పిడుగుపడ్డట్లయింది. హఠాత్తుగా ఆమె గర్భంధరించినట్లు తెలుసుకుంది. వధ్యశిల మీద, కసాయికత్తికి మెడనందిస్తున్న మేకలా విలపించింది. లారెంట్ ప్రథమవారాలలో బలవంతంగా కౌగిలించుకుని, నిర్జీవమైన తనకట్టెతో, క్రూరంగా ప్రవర్తించినఫలితంగా - తాను అతనిబిడను ప్రసవించాలనే వూహను ఆమె భరించలేకపోయింది. తనకు నీటిలో మునిగిచనిపోయిన శవంలాంటి బిడ్డే పుడుతుందని ఎందుకో అనుమానంగా వుంది. తమఇద్దరి జీవితాలే ప్రపంచం భరించలేకుండా వుంటే - మరోద్వంద్వ పాపిష్ఠిని కనడం దేనికి? ఆగర్భం ఫలించరాదని నిశ్చయించు

కుంది. మర్నాటిరాత్రి కేమిల... ...పొగడి, లారెం ట్ను రెచ్చగొట్టి, వాగ్వా... ...పెంచి అతనిమీదపడి రక్కింది. లారెంట్ ఫెడీఫెడీత... ...ాడు. ఆమె నేలమీద పడి, అతనితన్ను లుకడుపుమీద ల...ట్లు ముందుముందుకు వంగుతూ, శాపనార్థాలుపెట్టింది... మర్నాడు గర్భస్రావం అయింది. తాను చావవలసిందేగాని, పాపంపరిహారంకానందు వల్లనేమో, భగవంతుడింకా వూపిరివుంచాడు.

30

లారెంట్ మెడమీదిమచ్చ, పుండుకంటే యెక్కువగా బాధపెడుతున్నది. అది శారీరకంగాకంటె, మానసికంగా మాననిగాయమైపోయింది. ఆ మచ్చ తనశరీరాన్నంతటినీ ఆక్రమించిందనుకొంటున్నాడు. అతను జరిగేదంతా మరచి పోగలిగిన మరుక్షణంలోనే - ఆమచ్చ దురదపెట్టేది. వెంటనే కేమిలస్ శారీరకంగా మానసికంగాకూడా గుర్తుకువచ్చేవాడు. అద్దంలోకి చూచుకున్నప్పుడు అది యమదూతరంపపుకోతలా కనిపించేది. భయకంపితుడయ్యేసరికి, రక్తం వేగంగా ప్రవహించి, ఆ మచ్చ ఎర్రబడేది పలుచని లోపొరగుండా రక్తంచెమర్చినట్లయ్యేది. అది సజీవగాయంగా వుండి, అల్పమైనవత్తిడికికూడా పుండై, తనశరీరాన్ని తినివేస్తున్నరాక్షసిలాగా చిత్రవధచేసేది. అది తనశరీరానికి సంబంధించిందికాదనీ, కేమిలస్ కొరికేప్పుడు తనమెడమీద వదలివెళ్ళిన విషగుళిక యనీ అది తననరనరాలనూ క్రిమ

క్రమంగా తినివేస్తున్నా రెంట్ భయపడేవాడు. అది తననువిడువక ప్రతిచోటికీ వచ్చే శనిదేవత.

అతడు థెరెసాను పుడు, ఆమె సరిగ్గా ఆమచ్చ మీదే గోళ్ళతో గీరే క్తంచూడగానే కేమిలస్‌గుర్తొచ్చినట్లు మిడిగుడ్లు వేసి, అల్లల్లాడేది. అదిచూచి లారెంట్ మరింతబెంబేలుపడేవాడు. గడ్డంచేసుకునేటప్పుడు – కత్తితో ఆ మచ్చభాగమంతా కోసివేద్దామనీ, అప్పుడేర్పడే గాయం తనస్వయంకృతంగనుక కేమిలస్ గుర్తురాదుగదా యనీ, కత్తి నెత్తేవాడు. అదిచర్మానికి తగిలేసరికి శరీరంగుర్పొడిచి పిరికితనంఆవరించేది. వళ్ళువణుకుతూ చెమటలుగార్చేది. ఇంక ఆప్రయత్నంమానుకుని, పిరికివణుకు తగ్గినతర్వాత జాగ్రత్తగా గడ్డంచేసుకునేవాడు.

గండుబిల్లి ఫ్రేంకోయిస్‌కూడా లారెంట్‌కు శిక్షలో భాగంగానే కనిపించేది. అది ఇప్పుడు మేడమ్ రేఖిన్ ఒడిలోనే కూర్చుంటోంది. తానున్నప్పుడది ఆకోటలోనుంచి కదలడంలేదు. దానిచూపులుమాత్రం క్రూరంగా తనను భయపెడుతున్నాయ్. తమ రహస్యప్రణయమూ, హత్యోదంతమూ – మేడమ్, థెరెసాతోపాటు, ఫ్రేంకోయిస్‌కుకూడా తెలుసు. చేతనైతే, ఏదురదృష్టఘడియనో – ఆ పిల్లి తమ నేరాలను బట్టబయలుచేయగలదు. పైగా, దాని అరుపులు కేమిలస్‌శవం తమను శపిస్తున్నట్లుగా తోస్తున్నాయ్. అతడు ఆ మ్యావ్‌మ్యావ్ ధ్వనులను అలానే వింటున్నాడు. కోపం పట్టలేక కాళ్ళు నేలకేసి బాదుతున్నాడేగాని, ఆ పిల్లిని మేడమ్‌ఒడిలోనుంచి తీసేధైర్యం లేదు.

ఆఖరికి ఒకనాటిరాత్రి [illegible]పిల్లి తనను మరీనిశితంగా చూడడం సహించలేకపోయా[illegible]న్ని అంతమొందించాలనుకున్నాడు. భోజనశాలలోని[illegible]తెరచివచ్చి, పిల్లిమెడను గట్టిగా పట్టుకుని లాగాడు. అది 'మ్యావ్' మని కేకపెట్టింది. మేడమ్ రేఖిన్ దానికేంజరుగనున్నదో గ్రహించగలిగి - రెండు కన్నీటిబొట్లువదలింది. లారెంట్ దాన్ని కిటికీవద్దకు తీసుకెళ్ళాడు. అది వెనక్కుతిరిగి కరవాలని గుంజుకుంది. లారెంట్ పట్టువిడువకుండా దాన్ని అటూయిటూఊపి, ఎదురుగావున్న ఎత్తయినగోడకు వేసికొట్టాడు. దానినడుం విరిగి, బాధాకరంగా అరుస్తూ గాజుకప్పుమీద పడింది. దేకి దేకి క్రిందికికూలి మురుగుకాల్వలో మూలుగుతోంది. ఆ రాత్రంతా మేడమ్ రేఖిన్, కేమిలస్‌పోయినప్పుడు ఏడ్చినట్లే పిల్లిమరణానికికూడా దుఃఖించింది. థెరెసా లోలోన శోక సముద్రాలు నింపుకుంది. లారెంట్ నరనరానా పిల్లిగోళ్ళు గుచ్చుకుంటున్నట్లు బాధపడ్డాడు.

ఇదేరోజుల్లో థెరెసాలో గొప్ప మార్పు వచ్చినట్లు లారెంట్ గమనించాడు. ఆమె ముసలావిడకాళ్ళమీదపడి పశ్చాత్తాపపడడంగాని, ఏడ్వడంగాని, తనతో కేమిలస్‌ను గురించి వివాదపడడంగాని చాలా తగ్గించివేసింది. ఇప్పుడు గంభీరంగా,మౌనంగాఎక్కువకాలంగడుపుతోంది.మధ్యాహ్న భోజనానంతరం షాపుమూసివేసో, సుజానేనిపిలచి కూర్చోమనిచెప్పో ఎక్కడికో వెళ్ళి సాయంకాలందాకా తిరిగి రావడంలేదు. పైగా వారానికి నాలుగైదుసార్లు ఇలా చేస్తున్నది. కారణం దురూహ్యంగా వుంది. ముసలావిడయందు

శ్రద్ధకూడా చూపడంలేద[illegible] ఆమె బ్రతకడం నిరర్ధకమని గ్రహించినట్లు ప్రవర్తిస్తూ[illegible]ణాలుపోకుండా వుండేందుకుతగ్గ ఆహారంమాత్రమే నిర్ల[illegible] పడవేసి,అవతలికివెళుతున్నది,

ఆమె పోట్లాటలకంటె - ఇలా మౌనంగావుండడాన్ని లారెంట్ భరించలేకపోతున్నాడు. బహుశా థెరెసా పశ్చాత్తాపం మరొక కొత్తదోవను తొక్కిందేమో ననుకున్నాడు. దూరంగా పారిపోయి మౌనంగా తనలో తా నేడ్చుకుంటూ, తాపం చల్లార్చుకుంటున్నదేమో ననుకున్నాడు... లేక, మరొకనితోనే స్తంకలిపి, తమ కథనంతటినీ మెల్లగా ఆవ్యక్తికి చెప్పి, తమరహస్యాన్ని బైటపెట్టి, తనకు ద్రోహంచేస్తున్నదేమోనని తత్తరపడ్డాడు. ఆమెను వెంబడించి, నాలు గైదుగంటలసేపు ఎక్కడగడుపుతున్నదో తెలుసుకోవాలని రెండుమూడుసార్లు ప్రయత్నించాడు. కాని, ఆమెఏవీధిలోనో జనంలో కలసిపోయి - తనదృష్టికి అనకుండామాయమయ్యేది.

ఆమె పశ్చాత్తాపం హద్దుమీరి, ఎవరితోనో హృదయభారమంతా వెళ్ళబోసుకుంటే, తనమెడ కురిత్రాడుతప్పదు ఏవిధంగానైనాసరే కనిపెట్టి-ఆమె ఆరహస్యాన్ని వుచ్చరించకుండా గొంతుపిసికెయ్యాలని నిర్ణయించుకున్నాడు.

31

థెరెసా ఒకనాడు సుజానేను పిలిచి. తనషాపులో కూర్చోమని చెప్పింది. సుజానేకు థెరెసాఅంటే ఎంతోగౌరవ భావం వుండేది. భర్త ఆఫీసుకు వెళ్ళినతర్వాత, ఈషాపుకు వచ్చి థెరెసాతో ఎక్కువసేపు గడపగలిగితే ధన్యురాలై

నట్లు భావించేది. అంకువల్ల పి దే తడవుగావచ్చి కూర్చు
ని, లేసులల్లుకుంటూ పిచ్చా మాట్లాడేది. థెరెసా ఆ
బలహీనురాలిలోకాభిరామాయ దాంపత్యసుఖాల వివ
రాలూ, కుటుంబ పేమానుభూతు వింటూ - సుజానే ఎం
దువల్ల బానిసలాగా, బెదురుతూవుంటూకూడా తృప్తికరంగా
జీవించగలుగుతున్నదో గ్రహించింది థెరెసాకు ఇప్పుడుగాని
గృహిణీమధురిమ అవగాహనకు రాలేదు. తన కలాంటిది ఈ
జన్మలో దుర్లభంగదా!

గతరాత్రి థెరెసా మాటలసందర్భంలో "రేపు పెంద
రాళే బైటికివెళ్ళాలి- పొద్దుపోయేదాకా తిరిగిరాను" అని
చెప్పింది. అందువల్ల లారెంటు ఆమెపోకడను కనిపెట్టేందుకు
ముందుగానే వెళ్ళి, పాంట్-నూఫ్‌గొందెకు ఎదురుగా, రూ-
గెన్‌గాడ్‌లో ఒకసందుమొగను నుంచుని, ఆమె ఎప్పుడు
వస్తుందా అని ఎదురుచూస్తున్నాడు. సుజానే షాపులోకూ
ర్చున్నంతసేపటికీ తనభార్య బైటికి రాలేదు. ఒకవేళ మరో
దోవను 'రూమజారిన్' గుండా వెళ్ళిపోయిందేమో అను
కున్నాడు. ఇంక లాభంలేదని, విసుగుపుట్టి, షాపులోకి వెళ
దామనుకుంటూండగా థెరెసా ఆ గొందెలోనుంచి హడా
వుడిగా బైటికి వచ్చింది. లేతరంగుదుస్తులు వేసుకుంది. ఆ
దుస్తులధారణ వేశ్యలదుస్తులలాగా వున్నదని లారెంట్ మొట్ట
మొదటగా అప్పుడే గ్రహించాడు. ఆమె లంగావెనుకభాగం
తోకలాగా నేలను జీరాడుతున్నది.

ఆమె రోడ్డుప్రక్కనవుండే ప్లాట్‌ఫారంవెంట, పిరు
దులు వూపుకుంటూ- చూపరులను ఆహ్వానిస్తున్నట్లు వ్యవ

హరిస్తూ నడుస్తున్నది. ఆ[illegible] ముందుభాగాన్ని, తొడల క్రిందిభాగం కనిపించేట్టు [illegible] పట్టుకుని, మగవాళ్ళను ఎగా దిగాచూస్తూ నడుస్తున్న[illegible] బిసుబూట్లూ, తెల్లనిమేజోళ్లూ ధరించిన ఆమె 'రూమజారిన్' వెంట నడుస్తున్నది. లారెంట్ అర్థంకాని ఆందోళనతో అనుసరించాడు. ఆమెకు ఒకలక్ష్యం గాని, ఒక గమ్యస్థలంగాని లేనట్లు వీధులన్నీ కలయదిరుగు తున్నది. వెనుకకు చూడడమే లేదు. ఏదో పనిముంచుకు పోయినట్లు హడావుడిగా నడుస్తున్నది. ఆమె వెళ్ళినచోటికల్లా అతనూ అనుసరిస్తున్నాడు.

ఆమె 'లేకోల్ - డి - మెడిసిన్' రోడ్డుకు తిరిగేసరికి లారెంటు తత్తరపోయాడు. అక్కడ పోలీసుస్టేషన్ వుంది. థరెసా విచారవ్యధాతిరేకంతో, అక్కడికి వెళ్ళి తనహత్యలు బైటపెడుతుందని లారెంటువణకిపోసాగాడు. గుండెను గుప్పె ట్లోపెట్టుకుని, మొహంమీదినుంచి కళ్ళల్లోకి కారుతున్న చెమటనైనా తుడుచుకోకుండా—థరెసాను గమనించసాగాడు. ఆమె పోలీసుస్టేషన్‌సమీపించి ఆగింది. లారెంటు వెంటనే వెళ్ళి, ఆమెకంఠంపిసికేద్దామని పిడికిళ్ళు బిగించాడు. కాని ఏదో అపూర్వశక్తి అతన్ని నేలకు శీలవేసి బిగించినట్లయి-కదలలేకపోయాడు. థరెసా అటూయిటూచూచి, ముందుకు నడిచింది. ఆమె ఆతర్వాతివీధిలో కాలుపెట్టినప్పుడుగాని-లారెంటుకాళ్ళు కదలలేదు. 'హమ్మయ్య' అని ఊపిరిపీల్చు కుని ఆమెను వెంబడించాడు.

'సేంటుమైకేల్' ప్రాంతానికి వెళ్ళగానే థరెసా ఒక కాఫీహోటలు వైపు వెళ్ళింది. అక్కడ రోడ్డుపంచనే గల

ఆరుబైటిబల్లలమీద అనేకమం[illegible]చ్చునివున్నారు. ఎక్కు-
వగా స్త్రీలూ, విద్యార్థులే అక[illegible]న్నది. థెరెసా వాళ్ళం
దరితోనూ చేయికలిపి ఎంతో [illegible]చయమున్నట్లుగా మాట్లా
డసాగింది. ఆ బజారుహోటలువాళ్లను ఒకచౌకరకంసారా
తెమ్మనిచెప్పి ఆగుంపుమధ్య ఒకకుర్చీలో కూర్చుంది.

అక్కడ ఒకఅందమైనవిద్యార్థితో ఆమె అతిసన్ని
హితంగా మాట్లాడసాగింది. అతడెంతసేపటినుంచో, ఆమె
కోసమే యెదురుచూస్తున్నట్లు తెలుస్తూనే వుంది. ఇద్దరు
వేశ్యలు వచ్చి వాళ్ళతో బూతుసరసాలుమాట్లాడి, సారా
తెప్పించుకు తాగుతున్నారు. ఆబహిరంగప్రదేశంలోనే ఆడ
వాళ్లు సిగరెట్లు తాగుతున్నారు; మగవాళ్లు స్త్రీలను ముద్దు
పెట్టుకుంటున్నారు. చౌకరకంసారా గ్లాసులుగ్లాసులు ఖాళీ
అవుతున్నాయ్. మోటసరసాలు, బూతుసంభాషణలు,
సారా పొగాకూకలిసినవాసనలు - అన్నీ అవతలిగేటుచాటున
నిశ్చలంగా దాగివున్న లారెంట్‌కు చేరుతున్నాయ్.

థెరెసా సారాతాగడంపూర్తికాగానే - ఆవిద్యార్థి
చేతిని గిలించి, లేచి, అతనిఆధారంతో 'రూ-డీ-లా-హార్పే'
గుండా నడువసాగింది. ఆయిద్దరూ మరొకవీధినికూడా గడచి
గదులు గంటలచొప్పున అద్దెకిచ్చే ఒకమేడలోకి వెళ్ళగానే-
లారెంటు బైట ఆగిపోయాడు. కొంతసేపటికి మూడవఅంత
స్తులో ఒకకిటికీ తెరచుకున్నచప్పుడయింది. లారెంట్ తల
ఎత్తిచూచాడు. థెరెసాముఖం ఆకిటికీలో కనిపించింది.
ఇంతలో ఆవిద్యార్థిముఖంకూడా కనిపించింది. అతడు థెరె
సాను వెనకనుంచే కౌగిలించుకుని కిటికీమూసివేశాడు.

లారెంటు అర్థంచేసుకున్నా[illegible] ఏదోతృప్తికలిగినట్లుగా తిరిగి వెళ్ళిపోయాడు. "ఒక్కొ[illegible]కే బాగున్నట్లుంది. ఏమేమో ఆలోచిస్తూ, భయపడు[illegible]భయపెట్టడంకంటే - ఈవిధంగా నన్నా అన్నీమరచి కాలక్షేపంచేస్తున్నది...నిజంగా యీ దెయ్యమే నాకంటే తెలివైనపని చేస్తున్నది" అనుకున్నాడు.

లారెంటు వస్తుతః వ్యభిచారగుణం కలవాడు. అతనికి ఆఆలోచనరాకుండా - థెరెసాయే ఆపనిలో నిమగ్నమై కొంతశాంతిని పొందడం, అతనికే ఆశ్చర్యంగా వుంది. అతనిలోని పురుషత్వం చచ్చిపోయింది. ఇంక వ్యభిచార వాంఛ కలగడంలేదు. భార్య పాతివ్రత్యంచెడడం, మరొక పురుషునిచేతుల్లో వుండడం - అతనికి కోపతాపాలను కలిగించలేదు. మరొకమిత్రునిభార్యను తనువెంబడించినట్లూ, ఆమె వేరొకపురుషునితో సుఖిస్తున్నట్లూ - తను యీనాటకంలో ప్రేక్షకుడయినట్లూ ఆనందిస్తున్నాడు. ఇంక థెరెసాకు తన మనసులో పరిచయస్థానం లేనట్లయింది. తన కొకగంట శాంతిలభిస్తుందంటే - ఆమెను వందసార్లు అమ్మేటందుకు కూడా సిద్ధమే ననుకున్నాడు.

సాయంకాలం పొద్దువాలేవరకూ వీధులవెంట తిరిగి, ఇంటికివస్తూ- "వ్యభిచారం మగవాళ్ళకు ఖరీదైన కాలక్షేపం; ఆడవాళ్ళకు సంపాదనామార్గం' అనుకున్నాడు. మగవాళ్ళకు ఈపద్ధతి అన్యాయంచేస్తున్నట్లున్నది. ఆరాత్రి ఆమె ఇంటికిరాగానే కొంతపెద్దమొత్తం అడిగితీసుకుందామనీ, అది ఖర్చయ్యేవరకూ మత్తుగా తాగి విచారాలు

మరచిపోదామనీ నిశ్చయించు[illegible]డు. షాపులోకి వెళ్ళి కూర్చుని ఆమెకోసం ఎదురుచ[illegible]న్నాడు.

థెరెసా తిరిగివచ్చేసరికి [illegible]హానందం నటించాడు. తాను పొంచి కనిపెట్టినసంగతి చెప్పలేదు. ఆమె సారామత్తుతో తూలుతున్నది. గుడ్డలు అవయవాలను సరిగాకప్పేటట్లు ధరించలేదు. ఆమె శరీరనుంచి పొగాకు, సారాలవాసన గుప్పుగుప్పున కొడుతున్నది. పగటిపనులకు పూర్తిగాఅలసిపోయి, భారంగా శరీరాన్నీడ్చుకుంటూవచ్చి స్నానాలగదిలోకి వెళ్ళింది. ఆరాత్రి భోజనాలు మౌనంగా జరిగిపోయాయ్. థెరెసా అస లేమీ తినలేదు. లారెంటు మోచేతులు బల్లమీద ఆన్చి - 'నాకు అయిదువేలు కావాలి' అన్నాడు.

థెరెసా 'వీల్లేదు. నీకే డబ్బిస్తే, మానెత్తిమీద కప్పు కూడా లేకుండా చేస్తావ్...మనం ఇప్పటికే పేదవాళ్ళమైపోతున్నాం' అంది. అతడు - 'అయితే, నాకేం లెఖ్ఖలేదు. నా క్కావాలసింది డబ్బు. వెంటనే యివ్వు' అని గద్దించాడు. ఆమె వ్యాపారం పాడైపోయిందనీ, మూలధనమే ఇంటిఖర్చులకు వాడుతున్నాననీ, డబ్బుయివ్వననీ అంది. కావాలంటే నెలకు వందఫ్రాంకులుయిస్తా. నీ యిష్టంవచ్చినట్లు వూరేగు' అంది. లారెంట్ పళ్ళుబిగించి 'బాగా ఆలోచించుకో. లేదంటేవీల్లేదు. నాకు అయిదువేలు వెంటనేకావాలి. నే నవి తీసుకుతీరతాను. ఎంత ఎదిరించినా నువ్వే అవి యిస్తావు' అన్నాడు. అత డంత దృఢంగా, పత్తిడిగా మాట్లాడుతూంటే థెరెసా బిత్తరయిపోయింది.

'అవును... ...నువ[illegible]ఎలా జీవితం ప్రారంభించావో, అలానే చేద్దా మనుకుంటు[illegible]వ్. నాలుగేళ్ళక్రితం యీ యింట్లో కాలుపెట్టావ్. [illegible]జునుంచీ నీ మిత్రుని సొమ్ము తినడంతప్ప నువ్వేం చే[illegible] మా సొమ్ము పూర్తిగా తినేందుకు కావలసినపనులన్నీ చేశావ్. మిత్రుని భార్యనుదొంగిలించావ్. ఇప్పుడు భార్యసొమ్మును కాజేసి – చిప్ప చేతికివ్వాలను కుంటున్నావ్. కాని, ఒక పైసకూడా ఇచ్చేది లేదు. నువ్వు – నువ్వు –' తరువాత బూతుమాట అనలేకపోయింది. లారెంటు పకపకానవ్వుతుంటే ఆమాటకూడా అనేసింది.

లారెంటు కోరచూపులుచూస్తూ– 'నువ్వు యిప్పుడు కలిసి తిరుగుతున్న జనందగ్గర భలే మంచిమాటలు నేర్చుకున్నావ్ లే' అన్నాడు. థెరెసా చేస్తున్న పనినిగురించి యీ ఒక్క సూచనమాత్రమే అతడు చేశాడు. ఆమె రెటాలున తల పైకెత్తి పొంగేరోషాన్ని ఆపుకుంటూ–'అయితే నేం? నేను హంతకులతో మాత్రం తిరగడంలేదు' అని మొరాయించింది. లారెంటు తెల్లపోయాడు. నిమిషంసేపు గుడ్లుతేలవేసి, మౌనంగా వుండిపోయాడు. మళ్ళీ తొట్రుపడేకంఠంతో – 'ఏయ్ పిల్లా! నే చెప్పేది విను. మనం పోట్లాడుకుని ప్రయోజనంలేదు. నాధైర్యంనశించింది. మనం ఒప్పందానికి రావడం మంచిది. అలా రాలేకపోతే మనయిద్దరికీకూడా దురదృష్టమేనని తెలుసుకో... నే నడిగిన అయిదువేలూ యిచ్చెయ్. నాక్కావాలి. దాన్ని మనశ్శాంతికోసమే ఖర్చుచేస్తాననినమ్ము,' అన్నాడు. మళ్లీ చిరునవ్వునవ్వి 'బాగాఆలోచించి, చివరి

మాటచెప్పు' అన్నాడు. ఆశ[illegible]ంక ఆలోచించ నవసరం లేదు. దమ్మిడీకూడా ఇవ్వను' [illegible].

లారెంటు భయంకరం[illegible]చాడు. అతడు తనను కొడతాడని శరీరం ముకుళించుకుని, భీతిగా ఎదురుచూస్తున్నది. థెరెసా ఏమైనాసరే డబ్బుమాత్రం యివ్వరాదనే నిశ్చయించుకుంది. కాని, లారెంటు ఆమెను ముట్టుకోలేదు. జీవితంమీద రోతపుట్టినవానిలా నిశ్చలస్వరంతో- 'పోలీసు స్టేషన్‌కు వెళ్ళి, మన నేరం చెప్పేస్తాను' అన్నాడు. భార్య ఎగతాళిగా కేకలువేస్తూ- 'ఓ!, నన్ను భయపెడదా మనుకుంటున్నావా? నాకు నీకంటే విసుగ్గావుంది. జీవితం. నువ్వు వెళ్ళకపోయినా పోలీసుస్టేషన్‌కు నేను వెళతాను. నీవెంట వురికంబం ఎక్కేందుకు సిద్ధంగావున్నాను. నీఅంతపిరికిదాన్ని కాదు... పద పోలీస్‌స్టేషన్‌కు' అని లేచింది. మెట్లుదిగేందుకు అటు నడిచింది.

లారెంటుకూడా- 'సరే - పోదాం పద' అని లేచి వెంబడించాడు. వాళ్ళుచరచరా మెట్లు దిగి షాపులోకి వెళ్ళేసరికి, ఒకరినొకరు చూచుకున్నారు. నేలలో దిగబడిపోయిన మానుల్లాగా నిల్చుని ఒకరిముఖం ఒకరు అద్దంలోలాగా చదువుకోసాగారు. వాళ్ళమనసుల్లో తమచర్యవల్ల కలిగే ఫలితాలు క్రమంగా ప్రతిబింబించాయ్. పోలీసులు- జైలు - విచారణ - శిక్షాస్మృతి - ఉరికంబం - అన్నీ స్పష్టంగా కళ్ళముందు కనిపించాయ్. హృదయాలు బలహీనమయ్యాయ్. ఒకరికొకరు మోకరిల్లి, పోలీస్‌స్టేషన్‌కు పోవద్దని ప్రార్థించుకుందామనుకున్నారు. భయమూ, సిగ్గూ, ఆత్మగౌరవమూ

వాళ్ళను నాలుగైదు నిమి[...] ఎదురెదురుగా, అలానే నిల
బెట్టినయ్.

థెరెసాయే ము[...] మెత్తబడింది. 'సరే... ఈ చిన్నవిషయంలో నేను పట్టుదలచూపడం బాగుండలేదు. నువ్వడిగింది అయిదువేలేగదా! దాన్ని నువ్వొక్కరోజులోనే మాయంజేస్తావని నాకు తెలుసు. సరే - ఇప్పుడే ఇస్తాను - రా' అంది. తనపీటముడి వప్పుకున్నట్లయింది. షాపులో అమ్మకాలబల్లదగ్గరకూర్చుని అయిదువేలకు చెక్కు రాసి యిచ్చింది. ఆరాత్రికి ఇంక పోలీసుసేషన్‌ప్రసక్తి రాలేదు.

డబ్బు జేబులోకిరాగానే లారెంట్ తాగుడుకూ, వేశ్యలకూ, తిండికీ ఖర్చుపెట్టసాగాడు కాని, ఎంతతాగినా సీనే నదిబురదనీరులా వుంటూంది. వేశ్య ముద్దెట్టుకుంటూవుంటే, సంతోషానికిబదులు శవాలు గుర్తుకొస్తున్నాయ్. తిండి తింటూంటే శవశాలలోనిమాంసపుముద్దలు గుర్తుకొస్తున్నాయ్. డబ్బయిపోతున్నది. శాంతి లభించడంలేదు. గుంపులసందడిమధ్యవున్న - మనసులో శూన్యమానంగా వుంటున్నది. మెడమీదిమచ్చ అంకుశంలాగా ఎడతెగని పోట్లు పొడుస్తున్నది. స్త్రీనిసుఖించబోయినా బాధా, వ్యధా అధికమవుతున్నాయ్. అన్నింటా రౌరవనరకయాతనే గుర్తికివస్తున్నది.

థెరెసాకూడా అతనిలాగే ఇల్లువదిలి, బైట గడపసాగింది. పగలూ,రాత్రీ అనేవిచక్షణలేకుండా వీధులవెంట తిరుగుతూ శరీరానందాలుపొందుతూ గడిపింది. ఒకసారి

ఆ భార్యాభర్తలు నాలుగురో... కూ ఒకరినొకరు చూచు
కోలేదు. కాని, క్రమక్రమంగా ...జిల్లోనే థెరెసా బైటికి
వెళ్ళడం తగ్గించివేసింది. లా... కూడా తిరగడం తగ్గి
పోయింది. మళ్ళీ ఆ యిరుకుచీకట్లగ...ందెలోని, నరకకూపం
వంటియిల్లే - ఆ నికృష్టపుబందిఖానాయే వాళ్ళ కాశ్రయం
అయింది. మళ్ళీ వాగ్వాదాలు, పోట్లాటలు, కీచులాటలు,
తిట్లు, దెబ్బలు, ఏడ్పులు, పెడబొబ్బలు -ఇదే నిత్యజీవి
తంఅయిపోయింది. గురువారాలువచ్చే అతిధిమిత్రులకుకూడా
యీసంగతితెలియనందుకు - ఈ ద్వేషదంపతులు గురువారా
లనటించడం మరీకష్టంగా, విషమపరీక్షలాజరుగుతున్నది.

థెరెసా, లారెంట్‌లు తమపెండ్లితర్వాత ఇప్పుడు
ఎక్కువసేపు ఒకేచోటగడపడంలేదు. అయితే - ఇప్ప
టికంటె ఎక్కువగా వారెప్పుడూ పరస్పరం ద్వేషించు
కోలేదు. ప్రతీనిముషమూ ఒకేచోట, ఎదురెదురుగావుండి -
ప్రతీక్షణమూ ద్వేషాన్ని వెళ్ళగ్రక్కుకునే విషసర్పాలలా
వున్నది వాళ్ళపరిస్థితి. ఈఅనుక్షణ నరాలసంఘర్షణ ఎక్కువ
కాలం కొనసాగడం దుస్తరం

ఆయిద్దరూకూడా తమకష్టజీవితాలను అంతంచేసే
వుపాయాన్నిగురించి - ఎవరికివారే ప్రత్యేకమైనకలలు
గంటున్నారు. కొన్నిరోజులకు - ఇద్దరిలో ఒకరు అదృశ్య
మయితే; రెండోవారు హాయిగా బ్రతుకవచ్చుననేవూహ
కలిగి బలపడింది. ఇద్దరూకూడా ఎదుటివ్యక్తిని హత్యచేసేం
దుకు అహరహమూ ఆలోచిస్తున్నారు. ఆపథకాలు వేసు
కుంటూంటె కొంత శాంతి లభించింది. మొదటుకు నిర్దిష్టమైన

పని దొరికింది. మొదటిసా[illegible]ద్దరూకలిసిచేసిన హత్య బైటికి తెలియరాదనే జాగ్రత్త[illegible]ఆలోచించబడింది. ఈహత్య ఆయిద్దరిలోనే - ఎవరి[illegible]సువారు ఎదుటివారికి తెలియరాదనే ఆలోచనలుచేస్తున్నారు. అయితే - బైటివాళ్ళకు తెలిసినా ఫరవాలేదనుకున్నారు. ఏదో ఒకవిధంగా ఎక్క-డికోపారిపోయి సాధ్యమైనంతకాలం బతుకుదామని వాళ్ళ ఆలోచన. అంటే ఒకరుచంపబడితే - రెండోవారు ఇలా చెయ్యాలని కోరుకుంటున్నా రన్నమాట. మేడమ్‌రేఖిన్‌ను గురించి వాళ్ళ కాలోచనే లేదు.

ఒకరోజున లారెంటు వీధుల్లోతిరుగుతుండగా ఒక కాలేజిమిత్రుడు తటస్థపడ్డాడు. అతడిప్పుడు ఒక రసాయన శాస్త్రివేత్తవద్ద పనిచేస్తున్నానని, తీసుకువెళ్లి- తమ రసాయన పరిశోధనశాలనుచూపించాడు. అక్కడవున్న విషపదార్థాలనుగురించికూడా వివరించాడు. ఆ మిత్రుడు తననుగమనించకుండా మరోవైపుకుతిరిగివున్నప్పుడు ఒక విషపుసీసా తీసి కోటుజేబులో దాచుకున్నాడు. అలాంటిరోజున-లారెంటు ఇంట్లోలేనప్పుడు- థెరెసా బెల్లంనరికే ఒకకత్తికి బాగాపదును పెట్టించి, వంటగదిలోని చిన్నబీరువాలో దాచివుంచింది.

ఆమె బ్యాంకులోనిలవవున్న మూలధనమంతా తీసుకువచ్చి ఒక సొరుగులో దాచుకుంది. ఆసంగతి లారెంటు కూడా గుర్తించాడు. ఆమె ఏసదవకాశంలోనో లారెంట్‌ను హత్యచేసి, ఈ డబ్బుతో పారిపోయి, తలదాచుకు బ్రదుకుదామనుకుంది.

32

...ళ్ళ గురువారం వచ్చి... ఆ రాత్రి అతిథిబృందం విందును చాలా మెచ్చుకుంది. ...వెట్ తన జన్మలో అంత సంతోషం అనుభవించలేదనా... పడకొండున్నర అయ్యే సరికి అతిథులు శెలవుతీసుకుని వెళ్ళిపోయారు.

అస లారాత్రి వాళ్ళు పాచికలాట ఆడలేదు. ఏవో అనేకకబుర్లు చెప్పుకున్నారు. సుజానే గర్భవతిగావుంది. ఆమె తన భారాన్ని గురించీ, వాంతులనుగురించీ, పులకరింతలనుగురించీ చెబుతూంటే- థెరెసా ఎంతో శ్రద్ధగా వింది. లారెంట్ కూడా- మైకాడ్, ఆలివియర్ లు చెప్పిన విచిత్రమైన కథలు శ్రద్ధగావిన్నాడు. ఆటలోకంటే కథలుచెప్పడంలో ఆయిద్దరూ దిట్టలు. ఆ తండ్రీకొడుకుల మాటలమధ్య, గ్రివెట్ అప్పుడొకమాటా, ఇప్పుడొకమాటా వదులుతూనేవున్నాడు లారెంట్ కు ఆ పోలీసుఅధికారులంటే చాలా గౌరవం. వాళ్ళ కథలు తన కెంతో ఆనందపరిచాయని కృతజ్ఞత తెలిపాడు.

ఆలివియర్ ఆయిల్లు 'పవిత్రతకు ప్రతిరూపం' అన్నాడు. గ్రివెట్- "శాంతి దేవళం" అన్నాడు. ఎవ్వరికీకూడా ఆ ప్రశాంతత వెనుక, రహస్యంగా జరుగుతున్న ఆలోచనలు, నరక యాతనలు తెలియవు. థెరెసాముఖంమీదకనిపించినగాయాలు మచ్చలూ ఆమెభర్తచేసినవేనని వారికనుమానం కలగలేదు. ఒకసారి తాను పడిపోతే ఏవోగీచుకున్నవని థెరెసా చెప్పింది. ఆయింట్లో ప్రతీదీ సత్యధర్మ స్వరూపం అని మిత్రులనమ్మక.

మేడమ్ రేఖిన్ మళ్ళీ ఎన్నడూ- కొడుకుహత్యారహస్యాన్ని మిత్రులకు తెలిపే ప్రయత్నం చెయ్యలేదు. హంతకులు లెమచేతులారా తామే శిక్షవిధించుకుంటారనే నమ్మ

కంటో ఆమె పేరిక్షకురా ... వుండిపోయింది. వాళ్ళశక్ పూర్తిఅయ్యేవరకూ న ... తనను బ్రదికించి వుంచమని భగవంతుని ప్రార్థిస్తున ...

పదకొండున్నరకు అతిథులంతా ఆకుటుంబాన్ని చూరో కసారిపొగడి శెలవుతీసుకున్నారు. సుజానే లేచి "నేను మళ్ళీ రేప్పొద్దున తొమ్మిదింటికి వస్తానమ్మా" అంది. థెరెసా ఆతురతతో "వద్దు... బహుశా నేను వుదయమే బైటికి వెళ్ళవలసివుంది... సాయంకాలంవరకూ రావద్దు" అని చెప్పింది. ఆమెస్వరం బెరుకుగానూ, భయంగానూ తొట్రుపడింది. థెరెసా అతిథుల్ని గేటు వరకూ సాగనంపింది. లారెంట్ లాంతరుపుచ్చుకుని షాపువరకూ వచ్చాడు. ఆ భార్యాభర్తలు ఒకరినొకరు సూటిగా చూచుకోలేకపో తున్నారు. ఇద్దరూషాపుతలుపుమూసి, మౌనంగాపైకివెళ్లారు.

ప్రతీరాత్రీ మేడమ్ రేఖిన్ ను ఆమెమంచంమీదికి మోసుకెళ్ళి పడుకోబెట్టబోయేముందు - భోజనశాలంతా శుభ్రంగా అమర్చుకోవడం అలవాటు. రాత్రివేళ తాగేందుకు థెరెసా ఒకగ్లాసునీళ్ళలో పంచదారకూడా కలుపుకుని సిద్ధంచేసుకునేది. ఈ రాత్రి వాళ్ళిద్దరూ బల్లదగ్గర మౌనంగా కూర్చున్నారు. పెదవులు తెల్లబడుతున్నాయి. చూపులు కలుసుకోవడంలేదు- ఆఖరికి లారెంట్, కలలోంచి మేలుకున్నట్లుగా - 'సరే - మనం నిద్రపోవద్దా ఏమిటి?' అన్నాడు.

థెరెసా చలితగిలినటు వణుకుతూ 'అవునవును. పడుకుందాం పద' అని లేచింది. నీళ్ళకూజాతీసి బల్లమీద పెట్టింది. లారెంట్ సహజంగా మాట్లాడాలనే ప్రయత్నం

...ల్నా - తొట్రుపడే కం... ...ని కెంతు కా శ్రమ... నేను పంచదారనీళ్ళు కలుప... ...నువ్వు మామేనత్త సంగతి చూడు త్వరగా' అన్నా...

ఆమెచేతిలోని కూజాతీసుకుని, ఒకగ్లాసులో నిండా నీళ్ళుపోశాడు. తర్వాత ఆగ్లాసు థెరెసాకు కనిపించకుండా అడ్డంనిలుచుని, వెనుక జేబులోని సీసాలోని విషాన్ని నీళ్ళ గ్లాసులో గుమ్మరించాడు. మళ్ళీ యథాప్రకారం తిరిగి కొంచెం పంచదార వేశాడు. ఈలోగా థెరెసా వంటగది లోని సొరుగులో వున్న కత్తిని మెల్లగాతీసి, తనలంగాపై భాగానగల జేబులోదోపుకుంది. ముందురాబోయే ప్రమాదాన్ని సూచించే మనోశక్తి ఏదోవుంటుంది. ఆశక్తి ఇరువురిలోనూ ఒకేసారి పనిచేసింది. వాళ్లు తటాలున తలలెత్తి ఒకరినొకరు చూచుకున్నారు. లారెంట్ చేతిలోని సీసా థెరెసాకు కనిపించింది. థెరెసా లంగామడతల్లోనుంచి మెరుస్తున్నకత్తిని లారెంట్ చూచాడు.

కొన్ని నిమిషాలసేపు ఒకరినొకరు నిశ్చలంగా, మౌనంగా, ఎవరిస్థలాల్లోవారుండి పులుకు,పులుకూ చూచుకున్నారు. వాళ్ళకుఅర్థమయింది. తనలోని భావమే, ఎదుటివారిలోనూ కలిగినందుకు ఇద్దరూ ఆశ్చర్యపోయారు. ఎదుటివారి వికృతముఖంలో వారిఆలోచనల రహస్యం స్పష్టంగా కనిపించగానే- వాళ్ళలో జాలీ, భయమూ నిండిపోయినయ్.

మేడమ్ రేఖిన్ - తానాశించిన తుదిరంగం యిదేనని కళ్ళుప్పలించి, సునిశితంగా ఇదంతా చూస్తున్నది.

హఠాత్తుగా థెరెసా లారెంట్‌లు వెక్కి
సాగారు. ఈ తుదిప్రియత హదావేశం వాళ్ళను వివశుల్ని చేసింది. పసిపిల్లలంత సులై ఒకరికౌగిలిలోకి ఒకరు ఇమిడిపోయారు. తమహ యాలలో ఏదో తీయని, మెత్తని భావం మెదులుతున్నట్లయింది. తాము గడిపిన కల్మషజీవితాన్ని తలుచుకుని మౌనంగా ఏడ్వసాగారు. ఇంకా పిరికితనంతో బ్రతకాలనే ప్రియత్నంచేస్తే తమజీవితాలు మరింత కల్మషపూరితాలయిపోతా యని గ్రహించారు. తమగత జీవితం తమకే అసహ్యమై, విసిగిపోయినందున-ఇంకవిశ్రాంతి, సంపూర్ణవిశ్రాంతిశూన్యవిశ్రాంతికావాలనికాంక్షించసాగారు

ఆకత్తీ, ఆవిషమూ సాక్షులుగా - అవి అమర్చిన వారికి-పరస్పరం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు, చివరిసారిగ ఒకరినొకరుచూచుకున్నారు. థెరెసా ఆగ్లాసును తీసుకుని సగంతాగి, లారెంట్ కిచ్చింది. అతడు మిగిలింది త్రాగి వేశాడు. ఇద్దరిమీదా ఒకే పిడుగుపడ్డట్లుగా, ఒకరిమీా దొకరు వాలి నేలకూలిపోయారు. మృత్యువులో వారికి సానుభూతి గోచరించింది.

ఆ శవాలు- ఆభోజనశాల నేలమీద, వంకరటింకరగా పెనవేసుకుని, జారగిలబడి, లాంతరునుంచిపడుతున్న మ్లాన కాంతిలో తెల్లవార్లూ, మర్నాటిమధ్యాహ్నంవరకూ అలానే వున్నాయ్. మేడమ్ రేఖిన్ ఆ పదకొండుగంటలసేపూ - నిలువుగా కూర్చుని, మాటాపలుకూ లేకుండా - మిడిగుడ్లతో ఆదృశ్యాన్నిచూస్తూనేవున్నది. ఆమెకళ్ళలో ద్వేషమూ, ఆ దృశాన్నిసరిగ్గాచూడలేకపోతున్నఅసంతృప్తీవున్నాయ్.

స ం పూ ర్ణ ము



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA130B188
పుస్తకం పేరు	ధ ర సా
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	249
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	akshaya
పేజీలు విడదీసినది	Bonny
స్కాన్ చేసినది	Sailakshmi
పరీక్ష చేసినది	pragathi
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good